# సాంఘిక శాస్త్రము

## 1వ భాగము

# చరిత్ర మరియు రాజకీయ శాస్త్రము

**ఎనిమిదో తరగతి**

ఉపాధ్యాయ విద్యానిర్దేశాలయం మరియు
రాష్ట్ర పరిశోధన, శిక్షణా సంస్థ
ఒడిషా, భువనేశ్వర్

రాష్ట్ర విద్యా కార్యక్రమ యాజమాన్య బోర్డు
ఒడిషా, భువనేశ్వర్

# చరిత్ర మరియు రాజకీయ శాస్త్రము

ఎనిమిదో తరగతి

మాధ్యమిక శిక్షా పరిషత్, ఒడిశా ద్వారా ఎనిమిదో తరగతి
కొరకు ఆమోదించబడినది.

మొదటి సంస్కరణ 2022

మాధ్యమిక శిక్షా పరిషత్, కటక్, ఒడిశా

రచయితలు మరియు సమీక్షక మండలి:

ప్రొఫెసర్ డా. అశోక్ నాథ్ పరిడా (రివ్యూయర్)

మేజర్ డా. బ్రజేంద్రనారాయణ్ పట్నాయక్ (ప్రత్యేక సమీక్షకులు)

ప్రొఫెసర్ వైష్ణవ్ చరణ్ దాస్ ( సహ సమీక్షకులు)

డా. భగవాన్ కర్

శ్రీ ప్రఫుల్ల కుమార్ జెనా

శ్రీ దైతారి సాహు

సమీక్షక మండలి:

చరిత్ర - డా. కార్తీక చంద్ర రౌత్

శ్రీ సత్యజిత్ మహాపాత్రో

సమన్వయ కర్తలు :

డా. తిలోత్తమ సేనాపతి

డా. సబితా సాహు

అనువాదక మండలి:

శ్రీ యర్ర ధర్మారావు

శ్రీ బి షణ్ముఖరావు

శ్రీ కె. రామినాయుడు

శ్రీ యుకెడివి ప్రసాదరావు

ప్రచురణ : విద్యాలయ మరియు గణశిక్షా విభాగము, ఒడిషా ప్రభుత్వం

ముద్రణ సంవత్సరము : 2023

ప్రస్తుతి : ఉపాధ్యాయ శిక్షా నిర్దేశాలయం మరియు రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ పరిషత్ ఒడిషా, భువనేశ్వర్ మరియు ఒడిషా రాష్ట్ర పాఠ్య పుస్తక తయారీ మరియు ముద్రణాలయ సంస్థ, భువనేశ్వర్

ముద్రణ : పాఠ్యపుస్తక ఉత్పాదన మరియు విక్రయం, ఒడిషా, భువనేశ్వర్

# ప్రథమ సంస్కరణము

మానవుడు ఒక సామాజిక ప్రాణి. సమాజంలో అతని యొక్క జననము మరియు అభివృద్ధి జరుగుతాయి. మరి ఆ సమాజం గురించి తెలుసుకుంటనే సామాజిక శాస్త్రము అని అంటారు. ఎనిమిదవ తరగతి కోసం ఈ సామాజిక శాస్త్రము చరిత్ర మరియు రాజకీయ శాస్త్రము మరియు భూగోళశాస్త్రము అని పాఠ్య పుస్తకాలుగా ఏర్పడింది. జాతీయ విద్యా పరిశోధన మరియు ట్రైనింగ్ పరిషత్తు న్యూఢిల్లీ మరియు ఒరిస్సా ఎస్ సి ఎఫ్ - 2007 పై ఆధారపడి వ్రాయబడినది.

చరిత్ర యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా విద్యార్థికి తన యొక్క చుట్టుపక్కల పరిస్థితి నుండి ఆరంభించి ప్రపంచం నలుమూలల వరకు గల సంస్కృతి నాగరికత అలవాటు మరియు పరిపాలన విధానం గురించి తెలియజేయుట. అదేవిధంగా రాజకీయ శాస్త్రము చదువుట వలన విద్యార్థులు తమ యొక్క సమాజము స్థితి, పరిపాలనా విధానం, న్యాయము, అధికారులు మరియు కర్తవ్యం తదితర విషయాలు గూర్చి తెలుసుకోగలరు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని ఈ పాఠ్యపుస్తకము వ్రాయబడినది. ఇందులో మీ కొరకు పని మరియు తెలుసుకొనదగిన విషయాల గూర్చి రాయడం జరిగింది. ఒక వ్యక్తి చక్కగా పాఠ్య పుస్తకంలో గల అన్ని విషయములు గూర్చి తెలుసుకున్న యెడల మరియు రాజకీయ శాస్త్రం యొక్క అవసరాన్ని గూర్చి తెలుసుకోగలరు.

పుస్తకములో వ్రాయబడిన విషయములు రాష్ట్రంలో గల వివిధ అనుభవ సంపన్నులైన ఉపాధ్యాయులు, బుద్ధిమంతులు మరియు తెలివైన వారి అభిప్రాయాలను బట్టి వ్రాయబడినది. చివరిగా ఈ పాఠ్య పుస్తకం వ్రాయడంలో సహకరించిన ఉపాధ్యాయులు, అధికారులు, సమీక్షకులు, రచయితలు, సమన్వయకర్తలు మరియు ముద్రించిన వారికి నా యొక్క ధన్యవాదములు తెలియజేయుచున్నాను.

ఇట్లు

సభాపతి,

మాధ్యమిక శిక్షా పరిషత్తు, ఒడిస్సా

# మారిన సంస్కరణము

విద్యాలయ మరియు గణశిక్ష విభాగము ఒరిస్సా ప్రభుత్వము వారి యొక్క ఆదేశము ప్రకారము ఆదేశానుసారం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ కొన్ని విషయానుగత మార్పులు చేపట్టింది. అవసరాన్ని బట్టి కొన్ని భాషా సంబంధమైన, ప్రశ్న సంబంధమైన చిన్నచిన్న మార్పులు చేయబడినవి. చాలా తక్కువ సమయములో ఈ మార్పులు చేయబడినవి. ఎటువంటి తప్పులు లేకుండా విద్యార్థుల అవసరాన్ని బట్టి పాఠ్య పుస్తకాన్ని అధిక ఆకర్షణీయంగా చేయుటకు ప్రయత్నించబడినది. పాఠ్యపుస్తకము లో చేయబడిన మార్పులు విద్యార్థులకు మరింత ఉపయోగపడినచో సమీక్షకమండలి మరియు సమన్వయకర్తలు ఎంతో ఆనందిస్తారు.

సమీక్షక మండలి

# THE CONSTITUTION OF INDIA
# PREAMBLE

WE, THE PEOPLE OF INDIA, having solemnly resolved to constitute India into a [SOVEREIGN SOCIALIST SECULAR DEMOCRATIC REPUBLIC] and to secure to all its citizens :

- JUSTICE, social, economic and political;
- LIBERTY of thought, expression, belief, faith and worship;
- EQUALITY of status and of opportunity;
  and to promote among them all
- FRATERNITY assuring the dignity of the individual and the unity and integrity of the Nation.

IN OUR CONSTITUENT ASSEMBLY this twenty-sixth day of November, 1949, do HEREBY ADOPT, ENACT AND GIVE TO OURSELVES THIS CONSTITUTION.

1. Subs. by the Constitution (Forty second Amendment) Act, 1976, Sec.2, for "Sovereign Democratic Republic" (w.e.f.3.1.1977)
2. Subs. by the constitution (Forty second Amendment) Act, 1976, Sec.2, for "Unity of the Nation" (w.e.f., 3.1.1977)

## PART IV A
## Fundamental Duties

ARTICLE 51A

**Fundamental Duties** - It shall be the duty of every citizen of India-

(a) to abide by the Constitution and respect its ideals and institutions, the National Flag and the National Anthem;
(b) to cherish and follow the noble ideals which inspired our national struggle for freedom;
(c) to uphold and protect the sovereignty, unity and integrity of India;
(d) to defend the country and render national service when called upon to do so;
(e) to promote harmony and the spirit of common brotherhood amongst all the people of India transcending religious, linguistic and regional or sectional diversities; to renounce practices derogatory to the dignity of women;
(f) to value and preserve the rich heritage of our composite culture;
(g) to protect and improve the natural environment including forests, lakes, rivers, wild life and to have compassion for living creatures;
(h) to develop the scientific temper, humanism and the spirit of inquiry and reform;
(i) to safeguard public property and to abjure violence;
(j) to strive towards excellence in all spheres of individual and collective activity so that the nation constantly rises to higher levels of endeavour and achievement.
(k) Who is a parent or guardian to provide opportunities for education to his child or as the case may be, ward between the age of six and fourteen years.

# భారతీయ స్థల సైన్యము
# బ్రతుకు మరియు బ్రతుకునడత సహకారము

| క్రమ సంఖ్య | విషయ సూచిక | పాఠ్య ప్రణాళిక అనుసరించి భర్తీకాని స్థానములు | సమాన | అరహత | వివాహ స్థితి | మొట్ట మొదట వార్తలు వలన ప్రకటించ బడును | ఉద్యోగ ఎంపిక సంస్థ (S.M.B) వలన నిర్ణయించిన తేది | ప్రశిక్షణా ఎకాడమి పేరు | ప్రశిక్షణా కాల పరిమితి |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | వయో పరిమితి | అరహత | | | | | |
| 1 | (N.D.A) జాతీయ రక్షణ ఎకాడమీ | 300 స్థల సైనికులు 195 వాయు సైనికులు 39 ప్రతి సం॥ము జనవరి మరియు జూలై నెల | 16 సం॥ము ల 6 నెలలు నుండి 19 సం॥ము లు | 10 + 2 శిక్ష్యా వ్యవస్థతో ద్వాదశ తరగతి లేక సమతుల్య కేవలము స్థల సైనికులు కొరకు మరియు పదార్థ విజ్ఞానము మరియు గణితా శాస్త్రము కేవలము వాయు మరియు నౌక సైనికలు కొరకు. | పెళ్లికాని వాళ్ళు | కేంద్రియ మానవ అభివృద్ధి వనరల వలన మార్చి మరియు అక్టోబర్ నెలలో సూచన తెలియ జేయ వలెయను | సెప్టంబర్ నుండి అక్టోబర్ నెల. జనవరి నుండి ఏప్రిల్ నెల | జాతియ ప్రతి రక్షణ ఎకాడమీ (N.D.A) ఖడగ ఖాంసలా పూన | జాతియ ప్రతి రక్షణ ఎకాడమీ (N.D.A) లో 3 సం॥లు మరియు కేంద్రియ Milatary Acadamy (I.M.A) లో 1 సం॥ము |
| 2 | 10+2 స్థాయిలో సాంకేతిక విజ్ఞానం ప్రవేశ పథకము | 85 ప్రతీ సం॥వం జనవరి నెల నుండి జూలై నెల వరకు | 16 సం॥ల 6 నెలలు నుండి 19 సం॥ల 6 నెలలు వరకు | భౌతిక రసాయిని మరియు గణిత శాస్త్రము గల 10+2 ఉత్తీర్ణా లై 60 % పైగా మార్కులు పొందిన వారు ధరకస్తు పెట్టు గలరు | పెళ్లి కాని వారు | ఏప్రిల్ మరియు సెప్టంబర్ నెల | ఆగష్టు నుండి అక్టోబర్ మరియు ఫిబ్రవరి నుండి ఏప్రిల్ నెల | కేంద్రియ మిలటరీ ఎకాడెమి టెరాడూన్ | 5 సం॥ల కేంద్రియ మిలటరీ ఎకాడమా లో 1 సం॥ మరియు ఇంజనీరింగ్ డిగ్రీ లో 4 సం॥ల తరువత స్థాయి కమీశన్ |
| 3 | I.M.E (D.E) కేంద్రయ మిలటరీ ఎకాడమీ శిక్షణ ము అందించ బడును | 250 (ప్రతి సం॥ము జనవరి మరియు జూలై నెల) | 19 సం॥లు నుండి 24 సం॥లు | గుర్తింపు పోందిన విశ్వవిద్య లయము నుండి డిగ్రీ ఉత్తీర్ణులు అయుండ వలెయును | పెళ్లి కాని వారు | మార్చి ఏప్రిల్ మరియు అక్టోబర్ నేల | సెప్టంబర్ అక్టోబర్ మరియు మార్చ ఏప్రిల్ నెల | కేంద్రియ మిలటరీ ఎకాడెమి డెరాడూన్ | 1 సం॥ము 6 నెలలు |
| 4 | (S.S.C) (N.T) అల్పమైన సేవపిసన్ (సాధారణ పురుషులు) | 175 ప్రతీ నెల ఏప్రిల్ మరియు అక్టోబర్ | 19 సం॥లు నుండి 25 సం॥లు వరకు | గుర్తింపు పోందిన విశ్వవిద్య లయము నుండి డిగ్రీ ఉత్తీర్ణులు అముండ వలెయును | పెళ్లి కాని వారు / పెళ్లైన వారు | మార్చి ఏప్రిల్ మరియు సెప్టంబర్ అక్టోబర్ నేల వరకు | అక్టోబర్ నవంబర్ మరియు జూలై ఆగష్టు | (O.T.A Chenai) అధికారి ప్రశిక్షణ ఎకాడెమి Chenai | 49 వారములు |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 5 | S.M.C (N.T) అల్పమైన సేమిసన్ సాధారణ మహిళ స్పెసలిష్ట సాధారణ వ్యక్తులు పాటు ప్రవేశానికై అరుహతలు | ప్రతి సం\|\|ము ఏప్రిలు మరియు అక్టోబర్ నెలలో ఎన్ని పోష్టులు ఖాలిగావున్నచో వటికీ ప్రకటన వెలువడుతుంది | డిగ్రీ వాళ్ళకి 19 నుండి 25 సం\|\|లు మరియు డిగ్రీ / స్పెసలిష్టు / K.A.G కొరకు 21 సం\|\|లు నుండి 27 సం\|\|లు వరకు | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయము నుండి డిప్లోమా మరియు డిగ్రీ బిజి / మిగత డిగ్రీ ఉత్తీర్ణత | పెళ్లికాని వాళ్ళు | ఏప్రిల్ మరియు అక్టోబర్ నెల | నవంబర్ జనవరి మరియు మే, జూలై నెల | శిక్షణాధికార ఏకాడమి (O.T.A.) Chennai | 49 వరములు |
| 6 | N.C.C (సమగ్ర శిక్షణా సైనికులు) ప్రత్యేక పురుషులకు మాత్ర మె | 50 ప్రతి సం\|\|ము ఏప్రిల్ మరియు అక్టోబర్ నెల | 19 నుండి 25 సం\|\|లు | డిగ్రీ పొందిన వారి సరాసరి 50 % మార్కులు పొందిన ఉత్తీర్ణ అయిన వారు సమగ్ర శిక్షణా వాహినీ (స్థల వాహిని ) 2 సం\|\|లు సేవా తో పాటు సి సర్టిఫికేట్ పరీక్షలో బి తరగతి పొందిన వారై యుంటారు | పెళ్లికాని వాళ్ళు | ప్రకటనల తో తెలియ జేయుట | జనవరి మరియు ఆగష్టు కేవలం స్త్రీలుకి మాత్రమే నవంబర్ నుండి జనవరి మరియు మే నుండి జూలై పురుషులకు మాత్రమె | శిక్షణా ధికార ఏకాడమూ చెన్నాయి | 49 వారములు |
| | N.C.C (సమగ్ర శిక్షణా సైనికులు) ప్రత్యేక స్త్రీలకు మాత్రమో | జాలన్ని స్థానములు కొరకు ప్రకటనలు ఇవ్వబడును | | | | | | | |
| 7 | K. AG (విశిష్టమైన వ్యక్తి తో భర్తి చేయుట (పురుషులు) | ఎన్ని స్థానములు కొరకు ఏప్రిల్ / అక్టోబర్ నెలలో ప్రకటన ఇవ్వబడును | 21 నుండి 27 సం\|\|లు | డిగ్రీ తో పాటు సరాసరి 55 % మార్కులు యున్న డిగ్రీ / P.G లు భారత దేశములో ఏ రాష్ట్ర మైనైన బార్ Cousiling లో సోంత పేరు రెజిస్ట్రేషన్ చేయబడును | పెళ్లికాని వారు పెళ్లి కనివారు | మే | జనవరి మరియు ఆగష్టు | శిక్షాధికారి ఏకాడమూ చెన్నాయి | 49 వరములు |
| 8 | I.E.S (లాంటి ఇంజనీరింగ్ సేవలు) | 60 ప్రతి సం\|\|ము జూలై నెల | చివరి సం\|\|ము కొరకు 19 నుండి 25 సం\|\|ముల ప్రథమ చివరి సం\|\|ము కొరకు 18 నుండి 24 సం\|\|లు | ఇంజనీరింగ్ డిగ్రీ చివరి సం\|\|ము లేక ప్రథమ చివరి విద్యార్థి అయుండొచ్చు | పెళ్లికాని వారు | ఏప్రిల్ మరియు అక్టోబర్ | చివరి సం\|\|ము కొరకు జనవరి నుండి మార్చి పథమ చివరి సం\|\|ము కొరకు ఆగష్టు నుండి అక్టోబర్ నెల | కేంద్రియ మిలటరీ ఏకాడమి | 1 సం\|\|ము |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 9 | టి. కి. సి (ఇంజనీరింగ్) పట్టా పొందిన డిగ్రీ సైనిక (ఇంజనీరింగ్) | ప్రతి సం॥ము జనవరి మరియు జూలై నెలలో కొన్ని భర్తీ లేని స్థానము లకు ప్రకట నలు ఇవ్వబడును | 20 నుండి 27 సం॥లు వరకు | ఇంజనీరింగ్ రూపములో ప్రకటించ బడిన విషయమునకు B.E / B.Tech (ఇంజనీరింగ్) సాంకేతిక పరిజ్ఞాన డిగ్రీ | పెళ్లికాని వారు / పెళ్లైన వారు | పురుషుల కొరకు ఏప్రిల్ మరియు అక్టోబర్ మరియు స్త్రీ లకు జూన్, జూలై, డిశంబర్ జనవరి | మార్చి, ఏప్రిల్ సెప్టంబర్ అక్టోబర్ | కేంద్రియ మిలటరీ ఏకాడమూ | 1 సం॥ము |
| 10 | టి.కి.సి (శిక్షణ) A.E.C పట్టా పొందిన డిగ్రీ సైనిక (శిక్షణ) స్థల సైనికలు, శిక్షణ సైనికలు | ప్రతి సం॥ము జనవరి మరియు జూలై నెలలో ఎన్ని భర్తీ కాని స్థానములకు ప్రకటనలు ఇవ్వబడును | 23 నుండి 27 సం॥లు | గుర్తించ బడిన విశ్వవిద్యాలయ ములు నుండి ప్రకటించబడిన సమాచారములో Arts / Science డిగ్రీలుకి ఉత్తీర్ణులు | పెళ్లికాని వారు | మార్చి మరియు ఆగష్టు | మార్చి / ఏప్రిల్ మరియు సెప్టంబర్ / అక్టోబర్ | కేంద్రియ మిలటరీ ఏకాడమూ | 1 సం॥ము |
| 11 | S.S.C (T) / అల్ప సేవ, మొద లైన సేవలు కమిసన్ (సంకెతిక) విజ్ఞానం (పురుషులు) | 50 ప్రతీ సం॥ము ఏప్రీలు మరియు అక్టోబర్ | 20 నుండి 27 సం॥లు | ప్రకటించ బడిన సమాచారము లో ఇంజనీరిగు బిరుదము | పెళ్లికాని వారు పెళ్లైన వారు | ఏప్రీల్ జూలై | డిశంబర్ జనవరీ మరియు జూన్, జూలై | ప్రశిక్షణా ధీకారి ఏకాడమూ | 49 వారములు |
| 12 | S.S.C (T) అల్ప సేవ మొదలగు (సంకేతిక) విజ్ఞానము (స్త్రీలు) | ప్రతీ సం॥ము ఏప్రీల్ అక్టోబర్ నెలలలో ఎన్ని భర్తికాని స్థానములకు ప్రకటనలు ప్రకటించ బడును | 20 నుండి 27 సం॥లు | ప్రకటించ బడిన సమాచార ములో ఇంజనీరింగు బిరుదము | పెళ్లికాని వారు | జనవరి మరియు జూలై | ఏప్రిల్ పాఠ్యప్రణాలిక కొరకు నవంబర్ నుండి జనవరి మరియు అక్టోబర్ పాఠ్యప్రణాళిక మే నుండి జూలై వరకు | ప్రశిక్షణధీకారి ఏకాడెమీ | 49 వారములు |

# బ్రతుకు మరియు బ్రతుకు నడత సహకారము.

| క్రమ సంఖ్య | సం॥ము | విద్యఅరహాత | వయసు |
|---|---|---|---|
| 2 | 2 | 3 | 4 |
| 1 | సైనికులు (సాధారణ కర్తవ్యము) [స్థలసైనల సమస్త విభాగములు కొరకు] | ప్రత్యాక విషయంలో 32 శాతము మరియు సరాసరి 45% శాతము మార్కులు పొంది S.S.L.C మట్రిక్ ఉత్తీర్ణ లై యుండాలి మరియు దానికంటె ఎక్కువ | 17 సం॥ లు 6 నెలలు నుండి 21 సం॥ లు |
| 2 | సైనికుల [సంకేతిక విజ్ఞానము] [సంకేతిక విజ్ఞానము స్థలసైనకులు, గుప్త సైనికులు] | పదార్థ విజ్ఞానము, రసాయినిక విజ్ఞానము, లెక్కలు మరియు ఇంగ్లీసు విషయంలో ఉంచి 10+2 / Inter mediate విజ్ఞాన శాస్త్రము ఉత్తీర్ణవైయుండాలి. | 17 సం॥ లు 6 నెలలు నుండి 23 సం॥ లు |
| 3 | సైనిక గుమస్తలు సంకేతిక భాండాగారము రక్షకలు [స్థల సైనికల అన్ని విభాగములు] | ప్రతి విషయంలో 40% శాతము మరియు సుమారు 50% శాతము మార్కులు ఉంచి (Arts, Commerce, Science) ఏదైన stream యొక్క10+2/ Inter mediate pass అయిండవలెయును. అధిక అరహాతి కొరకు ఏ యొక్క నిర్ధారించ బడదు. | 17 సం॥ లు 6 నెలలు నుండి 23 సం॥ లు |
| 4 | సైనికల, సంఘసీవ కార్యకర్తులు [స్థల సైనికల చికిత్స సైనికలు] | పత్యాక విషయములో40% శాతము మరియు హరహరి 50% శాతము మార్కులు యున్న పదార్థ విజ్ఞాలము, రాసాయినిక విజ్ఞానము జీవ విజ్ఞానము మరియు ఇంగ్లీసు విషయము లో 10+2/ Inter mediate పరీక్ష పాస్. | 17 సం॥ లు 6 నెలలు నుండి 23 సం॥ లు |
| 5 | సైనిక కార్మికలు [స్థల సైనిక ప్రత్యాక విభాగము] | మెట్రిక్కులేషన్ క్రిందివారు. | 17 సం॥ లు 6 నెలలు నుండి 23 సం॥ లు |
| 6 | సైనికల [సాదాణ కర్తవ్యము] స్థలసైనికల ప్రత్రీ విభాగము | మెట్రిక్కులేషన్ క్రిందివారు. | 17 సం॥ లు 6 నెలలు నుండి 23 సం॥ లు |
| 7 | Surveyer Auto Cardiographer [స్వయం హృదస్పందన లిఖితసర్వేక్షలు] (ఇంజినీయర్సు) | మెట్రిక్కు మరియు 12వ తరగతి (10+2) తరగతులు లో గంగితము మరియు విజ్ఞాన ముతో డిగ్రీ Arts విజ్ఞానములో లెక్కలు తో పాస్అయిన వారు | 20 సం॥ లు నుండి 25 సం॥ లు |
| 8 | K.C.O[ధార్మిక ఉపధ్యాయులు/కనిష్ట కమీషనర్ అధికారి](ధార్మిక ఉపధ్యాయులు)(స్థలసైనిక అన్ని విభాగములు) | ఏదైన Stream లో డిగ్రీ తో సోవంత ధర్మజాతి సంప్రదాయిల అరహాత | 27 సం॥ లు నుండి 34 సం॥ లు |
| 9 | K.C.O[Cataring] కనిష్ట కమీషనర్ అధికారి [Food Surveyer] (స్థల సైనికల సైనికల సెవా వాహిని) | (10+2)ఏదైన గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయములు నుండి వంటలు చాతుర్యము, హోటెల్ పరిచాలనము మరియు ఆహర సరఫరా తో సంకీతిక విజ్ఞానము గల ఒక సం ము లేక దానికంటె కాలిపరిమితి ప్రమాణముగల పాఠ్యకమము డిప్లోమాA.I.CTE (సర్వభారతీయ పరిజ్ఞానము శిక్ష పరిశోధనము) నుండి గుర్తించబడి అక్కరలేదు. | 21 సం॥ లు నుండి 27 సం॥ లు |
| 10 | హవల్దార్ ఉపధాయాయులు | G.P.S. (సదారాణ పదవులు - Ex) - Arts / విజ్ఞాన డిగ్రీలు లేక శిక్షా పట్టిక పాఠ్య క్రమతో Arts / Science Degree G.P.O (సాదారాణ పదవి - O) ఉపద్యాయలలు తలీము పాఠ్యక్రమ లేని Arts / Science Degree | (సర్వభారతీయ సంకేతిక శిక్ష పరిశోదము) 20 సం॥ లు నుండి 25 సం॥ లు |

క్లుప్తము:– శిక్షదాన చేయుట కొరకు సైనిక (సాధారణ కర్తవ్యము) లో భర్తి చేయుట తీపాటు ప్రభాత్వము ద్వారా గుర్తించిబడిన కొన్ని రాష్ట్రము/దార్మము/జాతి మరియు సాంప్రదాయితో కొరకు కేవలము అవసరం.

చిట్ట చివరి వరణము దగ్గర గల స్థలసేన నిజుక్తి కార్యలయము/ భర్తి కార్యలయము లో దోరుకును. ఈవివరము కేవలము సమాన్య సుచన కొరకు మరియు మారుపులు కొరకు చిట్ట చివరి వివరణము కొరకు భర్తిచేయుడిన ఉద్యోగులు తొ పాటు సంప్రదింపలు చేయలి. www.joindianaing.nic.in-e.mail : recruitingdirecolorade@vsnl net చుడండి.

## విషయ సూచిక

## చరిత్ర


| అధ్యాయము | విషయము | పుట |
|---|---|---|
| ఒకటవ | భారతదేశములో కంపెని పరిపాలన స్థాపన | 1-13 |
| | ◆ బ్రిటీష్ పరిపాలన స్థాపీనకు ముందు భారతదేశ రాజకీయ పరిస్థితి | |
| | ◆ వాణిజ్య వాదము మరియు వ్యాపార సంఘుర్షణ | |
| | ◆ భారతీయ కరిపాలకులతో సామ్రాజ్య విసర్తణకొలకు సంఘర్షణ | |
| | ◆ పరిపలనా విధానము | |
| రెండవ | భారతదేశమునందు ఆంగ్ల పరిపాలనా ప్రాభావము | 14-22 |
| | ◆ విద్య నూతన విద్యా విధానము (పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయము, సాంకేతక విద్య), దేశీయ విధానము యొక్క మూర్పు. దేశీయ విధనము యొక్క మార్పు, జాతీయ విద్యయొక్క అభివృద్ధి | |
| | ◆ స్త్రీ మరియు సంస్కరణ సతీసహగమనము, వితంతు వివాహము, బాల్యవివాహము మరియు సంస్కరణ | |
| | ◆ భారతీయ, సమాజిక, మత సంస్కరణోద్యమములు | |
| మూడవ | ఆంగ్ల పరిపాలనకు వ్యతిరేకత | 23-35 |
| | ◆ జయ రాదగురు | |
| | ◆ ఒడిషానందు పాయక విప్లవము (1817) మరియు బక్సీ జగబందు యొక్క పాత్ర | |
| | ◆ ఒడిషానందు ఆదివాసీ విప్లవము - కొంధ, భుయ్యా, కొహ్లా మరియు సంతాల | |

◆ 1857 యొక్క విప్లవము – కారణము, ఫలితములు
మరియు ఒడిషా యొక్క పాత్ర

◆ మీర సురేంద్ర సాయ

నాల్గవ బ్రిటీష్ ఆర్థిక విధానము మరియు భారత దేశములో దీని ప్రభావము 00–00

◆ వ్యవసాయము మరియు పరిశ్రమలపై ప్రభావము

◆ కుటీర పరిశ్రమల అధోగతి

◆ ఇరువదివ శతాబ్దమునందు భారత దేశములో
ఆధునిక పరిశ్రామికాభివృద్ధి

ఐదవ భారతదేశములో జాతీయోద్యమములు 41 – 48

◆ భారత దేశములో జాతీయోద్యమముల
అభివృద్ధిక గల కారణములు

◆ భారత జాతీయ కాంగ్రెస్

◆ బెంగాల్ విభజన స్వదేశి ఉద్యమము

ఆరవ అమెరిక మరియు వెరోపా యందు జాతీయోద్యమములు
మరియు విప్లవములు 49 – 60

◆ అమెరికా స్వాతంత్ర్య ఉద్యమము

◆ ఫ్రెంచి విప్లవము (1789)

◆ జర్మనీ ఏకీకరణ మరియు ఇటలీ ఏకీకరణ


## రాజకీయ శాస్త్రము


| అధ్యాయము | విషయము | పుట |
|---|---|---|
| ఒకటివ | కేంద్ర ప్రభుత్వము<br>కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ<br>మరియు న్యాయ వ్యవస్థ –<br>రాష్ట్రపతి, ఉప–రాష్ట్రపతి, మంత్రి మండలి మరియు<br>ప్రధాన మంత్రి లోకసభ, రాజ్యసభ, అత్యున్నత న్యాయస్థానము | 62 – 85 |
| రెండవ | రాష్ట్ర ప్రభుత్వము<br>◆ కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, శాసన వ్యవస్థ<br>మరియు న్యాయ వ్యవస్థ – | 86 – 103 |

| | | |
|---|---|---|
| | గవర్నరు, మంత్రిమండలి మరియు, ముఖ్యమంత్రి, విధాన సభ మరియు విధాన పరిషత్, ఉన్నత న్యాయస్థానము మరియు దిగువ న్యాయస్థానములు | |
| | ◆ కేంద్ర - రాష్ట్రముల సంబంధము శాసనపరమైన, పరిపాలనా పరమైన మరియు ఆర్థిక పరమైన సంబంధములు | |
| మూడవ | జిల్లా పరిపాలన | 104 - 109 |
| | ◆ జిల్లా కలెక్టర్ యొక్క పాత్ర జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ యొక్క పాత్ర | |
| నాల్గవ | భారతదేశమునందు రాజకీయ పార్టీలు మరియు వత్తిడి వర్గములు | 110 - 115 |
| | ◆ జాతీయ మరియు ప్రాంతీయా రాజకీయ పార్టీలు | |
| | ◆ వత్తిడి వర్గములు ఆర్థిక మరియు రములలో భేదము. | |


◆

# చరిత్ర

## ఒకటివ అధ్యాయము

## భారతదేశములో కంపెనీ పరిపాలన స్థాపన

**బ్రిటీష్ పరిపాలన స్థాపనకు ముందు భారతదేశ రాజకీయ పరిస్థితి:**

భారతదేశ రాజకీయ చరిత్రనందు మార్పు ఒక సాధారణమైన ప్రక్రియ. మధ్యయుగ రాజకీయ దృశ్యపటమునందు మొగలు సామ్రాజ్య స్థాపకునిగా బాబరు అవిర్భవించియుండెను. ఈ మొగలు సామ్రాజ్యము ఔరంగజేబు మరణిచిన తరువాత కూడ సుమారు 150 సంవత్సరములు యుండెను. రాజకీయ వైపరీత్యముల మధ్య స్థాపించబడిన విశాలమైన సామ్రాజ్యము ముక్కముక్కలైయుండెను. 18వ శతాబ్దము యుక్క మొదటి భాగము నందు మొగలు సామ్రాజ్యము యుక్క పతనము మరియు విభజన, రెండవ భాగమునందు పాశ్చాత్య శక్తుల అవిర్భావము జరిగియుండెను. దీనితో పాటు భారతదేశమునందు ఆధునిక యుగము ప్రారంభమయ్యెను.

మొగలు చక్రవర్తి ఔరంగజేబు పరిపాలనా కాలములో మరాఠీలు, సిక్కులు మరియు జాట్‌లు తిరుగుబాటు చేసియుండిరి. తిరుగు బాటును అణచివేయుట మరియు శాంతిని స్థాపనయందు విఫలమై ఔరంగజేబు తుదిశ్వాస విడిచియుండెను. అతని యొక్క వారసులు బలహీనులు మరియు అసమర్థులు. వారు అమీరుల సహాయముతో పరిపాలన నిర్వహించుచుండిరి. వారి బలహీనతలను అవకాశముగా తీసుకొని అమీరులు లేదా సామంతులు తమ స్వార్థ ప్రయోజనములు కొరకు ప్రాకులాడి యుండిరి. ఈ అమీరులు దురానీ, ఇరానీ మరియు హిందుస్థానీ మొదలగు వర్గములుగా విడిపోయి మొగలు దర్బారును బలహీనపరిచి రాజకీయ ప్రయోజనములను పొందియుండిరి. అందువలన కేంద్ర పరిపాలన బలహీనమయ్యెను. ప్రాంతీయ పరిపాలకులు స్వతంత్ర రాజ్యములు ఏర్పాటుకు ప్రయత్నించసాగిరి.

దక్షిణాదియందు సుబా నిజాం-ఉల్-ముల్క్ యొక్క ప్రయత్నము వలన స్వతంత్రము పొంది యుండెను. అతను మొగలుల సైన్యవాహినియందు ఉన్నత పదవినందు యుండి "కులి ఖాన్" బిరుదును పొంది యుండెను. మొగలు పరిపాలకులచే అతను దక్షణాదియొక్క గవర్నరుగా నియమించబడియుండెను. తరువాత దక్షిణాదియందు తన ప్రాబల్యమును విస్తరింపజేసి యుండెను. అతని యొక్క ప్రవర్తనకు అసంతృప్తిచెంది మొగలు చక్రవర్తి హైదరాబాదుయుక్క పరిపాలకుడైన ముబారిజ ఖాన్ ను దక్షిణాదికి పంపిచెను.

నిజామ్-ఉల్-ముల్క్ ముబారజ ఖాన్ ను హత్యచేసి "అసఫ్ జాహా" అను బిరుదుపొంది స్వతంత్రముగా దక్షిణాదిని పరిపాలించెను. అతని మరణము తరువాత వేరోకా కంపెనీలు. ఈ సుబా నందు రాజకీయ జోక్యము చేసుకొని యుండిరి.

అయోధ్య, బెనారస్ (వారణాసి), అలహాబాద్, మరియు కాన్పూర్ లతో అయోధ్యా యుక్క సుబా ఏర్పడియుండెను. దీనియొక్క సుబాదారుగా సాదత్ ఖాన్ యుండెను. అతని తరువాత సఫదరజంగ్ అయోధ్య యొక్క పరిపాలకు డయ్యెను. తరువాత కాలమునందు అతను ఢీల్లీ యుక్క వాజిర్ (ప్రధానమంత్రి) అయియుండెను. అతని తరువాత అతని కుమారుడు సుజాఉద్దౌలా అయోధ్య యొక్క నవాబు అయ్యెను. ఒక శక్తివంతమైన సైన్యమును ఏర్పాటు చేసి ఉత్తర భారత దేశ రాజకీయాలలో తన ప్రభావమును విస్తరింపజేసియుండెను.

**మీకు తెలుసా ?**

మొగలు చక్రవర్తులు పరిపాలనా రంగము నందు కొన్ని పదవులను సృష్టించియుండిరి. వాజిరు పదవిలో యున్నవ్యక్తి ప్రధానమంత్రిగా పనిచేయుచుండెను. ఆర్థిక మరియు రెవెన్యూ విభాగములు అతని వద్ద యుండెడివి. చక్రవర్తి లేని సమయములో అతను పరిపాలనను నిర్వహించుండెడివాడు. ఇతర మంత్రులను నియమించుట మరియు తొలగించుట చేయగలుగు చుండెను.

మొగలు చక్రవర్తులు సాధారణముగా ప్రాంతీయ పరిపాలనా బాధ్యతలను రెండు రకములలైన ఉద్యోగులపై యుంచెడివారు. వారు – సుబాదారు మరియు దివాను, రక్షణ, పోలీసు మరియు క్రిమినలు కేసులను పర్యవేక్షించుట సుబాదారుల పని మరియు దివానులు రెవెన్యూ మరియు తత్సంబంధ మైన విషయములను పర్యవేక్షంచు చుండిరి.

ఢిల్లీకు ఉత్తరభాగమునందుగల లాహోర్ మరియు ములతాను మొగలుల అధికములో యుండెను. మొదట సామ్రాజ్యము యొక్క అంతర్గత కలహములను అవకాశముగా తీసుకొని పారశీక రాజు నాదిర్ షా క్రీశ. 1739 లో భారతదేశముపై దండెత్తి యుండెను. అతను లాహోర్‌ను జయించి ఢిల్లీవైపు ముందుకు సాగెను. పానిపట్టుకు కొద్ది దూరములో గల కర్నల్ వద్ద మొగలు సైన్యము అతనిని ఎదిరించియుండెను.

ఎదిరించియుండెను. నాదీర్షా మొగలు సైన్యాన్ని ఓడించి, ఓడిపోయిన మొగలు చక్రవర్తి మహమ్మద్‌షా ను తీసుకొని ఢిల్లీ నగరములో ప్రవేశించెను. చాలా కాలము ఢిల్లీని పరిపాలించి అచ్చట దోపిడీలు మరియు హత్యలను చేయించి యుండెను. ఢిల్లీ నగరము ఒక శ్మశానముగా మారియుండెను. ఢిల్లీ దోచుకున్న తరువాత చివరకు షాజహాన్ చె తయారుచేయించిబడిన నెమలి సింహాసనము మరియు కోహినూరు వజ్రము, ఏనుగులు మరియు గుర్రములలో పారశీకము తిరిగి వెళ్ళియుండెను.



(నాదీర్షా)

**మీకు తెలుసా ?**
నెమలి సింహాసనమును షాజహాను తయారుచెయించి యుండెను. వజ్రములు, నీలములు, మణులు, ప్రాణిక్యములతో పొందించబడిన ఈ సింహాసనము ఒక లక్ష కోట్ల రూపాయిల ఖర్చుతో ఏడు సంవత్సరముల కాలము తయరు చెయబడినది.

అక్బరుయొక్క పరిపాలనా కాలములో రాజపుత్రులు మొగలు చక్రవర్తులకు అండగా యుండెడివారు. కాని ఔరంగజేబు యుక్క సంకుచిత మరియు మత విద్వేష విధానముల వలన రాజపుత్రులు మొగలులకు శత్రువ్రైయుండిరి.

ఔరంగజేబుహ మరణము తరువాత రాజపుత్రులు మేవాడ (ఉదయపూర్), మార్వాడా (జోధ్‌పూర్) మరియు అంబర (జయపూర్)పేరుగల స్వతంత్ర రాజ్యములను ఏర్పాటు చేసి యుండిరి. మార్వాడా రాజైన అజత్ సింహ గుజరాతు మరియు ఆజ్మీర్ యుక్క పరిపాలకుడయ్యెను. అతను ఆగ్రా యొక్క పరిపాలనా బాధ్యతలను కూడ స్వీకరించియుండెను. అతను ఢిల్లీ, జయపూర్, బెనారస్, మధుర మరియు ఉజ్జయనీలయందు జ్యోతీశ్శాస్త్ర పర్యవేక్షణ కేంద్రములను స్థాపించియుండెను. రాజపుత్రులకు మరాఠాలు మరియు జాటులతో సంబంధ బాంధవ్యాలు యుండుట వలన వీరియొలక్క ఎదుగదల సాధ్యము కాలేదు.

**మీ కొరకు పని :**
నాదర్షా ఏ మార్గము గుండా ఢిల్లీ నగరములోకి ప్రవేశించియండె నో దానిని ఒక రేఖలతో గీయబడిన పటము నందు చూపుము.

గురుగోవింద సింగ్ శిక్కులను వెక్కపరచి ఒక పోరాట దళమును తయారు చేసి యుండెను. అతని తరువాత బందా బహాదూర్ శిక్కులకు నాయకత్వము వహించి లాహోర్‌ను వశపరచుకొనియుండెను. శిక్కులు జీలం నుండి సట్లేజ్ నది వరకు వ్యాపించియున్న భూభాగమును తమయొక్క ఆధీనమునకు తెచ్చియుండిరి. కాని రాజ్యమును స్థాపించుటకు సామర్థ్యమును లేకుండిరి. శిక్కులు పన్నెండు సంఘములుగా ఏర్పడియుండిరి. ప్రతీ సంఘమును 'మిస్‌ల' అని పిలిచెడివారు. అఫ్ఘనీ రాజైన అహమ్మద్‌షా అబ్బాలీ ఈ 'మిస్‌ల' లను ధ్వాసము చేయుటకు ప్రయత్నించి విఫలమై స్వదేశమునకు తిరిగి వెళ్ళియుండెను. 18 వ శతాబ్దముయొక్క చివరి భాగమునకు మహారాజ రంజిత్ సింగ్ ఈ మిస్‌లను ఏకము చేసి ఒక శక్తవంతమైన రాజ్యమును ఏర్పాటు చెసియుండెను.

**మికు తెలుసా**
శిక్కు సర్దరులు జీలం నుండి సట్లెజ్ నది వరకు గల భూభాగమును తమ ఆధినమునకు తెచ్చిమన్న కూడ ఒక రాజ్యము కూడ ఏర్పాటుచెయ లేకపోయిరి. కాని శిక్కులు పంన్నెండు లంఘములుగా ఏర్పడి యుండిరి. ప్రతి సంఘమును మిస్‌ల అని పిలుచుచుండిరి.

ఔరంగజేబు సమయములో శివజీ మరాఠా శక్తులను ఏకము చేసి మరాఠా రాజ్యమును ఏర్పాటు చేసి యుండెను. అతని తరువాత అతని కుమారుడు శంభుజీ ని మొగలులు హత్యచేసి యుండిరి. మరియు అతని కుమారుడు శాహూజీ ని బంధించి యుండిరి. ఔరంగజేబు తరువాత మరాఠాలు శక్తివంతులై శాహూజీని కారాగారము నుండి విడిపించియుండిరి. మరియు శివాజీ రెండవ కుమారుడైన రాజారాంను రాజుగా చేసియుండిరి. రాజారాం మరియు శాహూజీల మధ్య సింహాసనము కొరకు గృహ యుద్ధము జరిగియుండెను.పీష్వా బాలాజీ విశ్వనాధుని సహాయముతో శాహూజీ సింహాసనమును అధిష్ఠించియుండెను. రాజారాం మరణించిన తరువాత అతని భార్య తారాబాయి తన కుమారుడైన మూడవ శివాజీని కొల్హాపురము యొక్క సింహాసనముపై ఆసీనుని గావించి బాలుడైనందున రాజ ప్రతినిధిగాఆమె పరిపాలన సాగించు చుండెను. ఆమె నేతృత్వమునందు మరాఠా సైన్యము సాహసము మరియు ఉత్సాహముతో మొగలులకు వ్యతిరేకముగా యుద్ధము చేయు చుండిరి.

మరాఠారాజ్యాధికారము కొరకు తారాబాయి మరియు శాహూజీల మధ్య గృహ యుద్ధము జరిగియుండెను. శాహూజీ తనకు విశ్వాసపాత్రుడైన పీష్వా (ప్రధానమంత్రి) బాలాజీ విశ్వనాధుని సహాయముతో సింహాసనమును.

వశపరచుకొనెను. శాహూజీని పేరుకు మాత్రమే రాజుగా చేసి బాలాజీ పరిపాలించసాగెను. ఆ రోజునుండి పీష్వా పదవి వంశపారంపర్యము అయ్యెను. బాలాజీ తరువాత మొదటి.

**మీకు తెలుసా ?**
మరాఠీ పాలకులు వారి రాజ్యపరిపాలన కొరకు నియమంచబడి ప్రధానమంత్రిని పీష్వా పదవి యిచ్చెడివారు. పరిపాలన పనులు మరియు ప్రజాసంక్షేమ కార్యక్రమములు బాధ్యతను అతనికి యిచ్చెడివారు. ప్రజల యొక్క ప్రతీ ఆదేశములపై అతను సంతకము చేసెండవాడు.

బాజీరావు మరాఠీలకు పరిపాలకు డయ్యెను. అతను తరువాత మరాఠీల శక్తి బలహీనపడి యుండెను. అఫ్గన్ రాజైన అహమ్మద్షా అబదాలీ మరాఠీ రాజ్యమును వశపరచు కొనెను. చివరకు క్రీ.శ. 1761 లో మూడవ పానిపట్టు యుద్ధమునందు మరాఠీలు ఓడిపోయి యుండిరి.

ఫలితముగా మరాఠీ సామ్రాజ్య నిర్మాణ ఆశ క్షీణించి యుండెను. **వాణిజ్యవాదము మరియు వ్యాపార సంఘర్షణ:-**

ప్రాచీన యుగమునుండిభారత దేశముతో వెరోపా దేశీయుల వర్తక వ్యాపారములు స్థలమార్గము మరియు జల మార్గముల గుండా జరుగు చుండెను. అరబ్బు వర్తకులు భారత దేశమునుండి సరకులను కొని తీసుకొని వెళ్ళి రోము నందు వర్తకులకు అమ్ముచుండిరి. రోము వర్తకులు వాటిని పశ్చిమ వెరోపానందు అధిక ధరకు అమ్ముచుండిరి. కానిష్టంట్ నోపిల్ మీదుగా వెరోపాతో వర్తక వ్యాపారము జరుగుచుండెను. క్రీ.శ.1453 లో తురష్కులు కానిష్టంట్ నోపిల్ను వశపరచుకొన్న తరువాత భారతదేశము మరియు వెరోపా మధ్య వర్తక వ్యాపారము నకు ఆటంకము ఏర్పడియుండెను. అందువలన వారు భారతదేశముతో నేరుగ వర్తక వ్యాపారములు చెయుటకు ప్రయత్నములను ప్రారంభించియుండిరి. పోర్చుగీజు వారు మొదట భారతదేశమునకు వచ్చి వెరోపా దేశీయుల అభిప్రాయమును విజయవల్ంతము చేసియుండిరి.

**మీకు తెలుసా ?**
కానిష్టాంట్ నోపిల్ (ఆధునిక ఇస్తానాబుల్) టర్కీ రాజ్యము యొక్క ప్రాచాన విద్య, సంస్కృతి మరియు వర్తక కేంద్రముగా యుండెను. ముస్లిములు ద్వారా స్థాపించబడిన అటోమాన సామ్రాజ్యము యొక్క సుల్తాను రెండవ మహమ్మద్ క్రీ.శ.1453 నందు కానిష్టాంట్ నోపిల్ ను వశపరచుకొని యుండెను. వెరోపానందు నవజాగరణ సృష్టి కొరకు కానిష్టంట్నోపిల్ యుక్క పతనము విశేషముగా సహాయపడి యుండెను.

**పోర్చుగీజువారు** :- క్రీ.శ 1498 లో వాస్కోడాగామా ఉత్తమాశ ఆగ్రమును దాటి భారతదేశము యొక్క పడమర తీరమున గల కాలికట్ (కోఝికోడ్) వద్దకు చేరుకొని యుండను. జామోరిన్ బిరుదు పొందిన ఒక హిందురాజు ఈ ప్రాంతమును పాలించుచుండెను. వాస్కోడాగామా జామోరిన్ యొక్క ఆస్థానమునకు వెళ్ళి పోర్చుగీజు వారికి వ్యాపారము చేయుటకు అనుమతిని కోరియుండెను. రాజుగారు అతని కోరికను అంగికరించి


(వాస్కోడాగామా)

పోర్చుగీజు వారిని వ్యాపారము చేయుటకు అంగీకరించియుండెను. దీని వలన పోర్చుగీజు వారు భారతదేశమునందు వ్యాపార కేంద్రములను స్థాపించి యుండిరి. భారత దేశమునందు గోవా, డామన్, దయ్యు, సాలెసెట్ బేసిన్, బొంబై (ముంబాయి) మరియు బెంగాల్ నందలి హుగ్లీ మొదలగు చోట్ల వాణిజ్య కేంద్రములను నిర్మించి భారత దేశమునందు పోర్చుగీజు వారి వలసలను స్థాపించియుండిరి. భారతదేశమునందు పోర్చుగీజు వారి ఆధీనములో గల ప్రాంతము యొక్క గవర్నరుగా ఆల్బుకర్క్ ను నియమించియుండిరి. అతను ఒక గొప్ప నౌకాదళాన్ని ఏర్పాటు చెసి పోర్చుగీజు వారి పరపతిని పెంచియుండెను.

పదిహేడవ శతాబ్దము యొక్క మొదటి భాగమునందు పోర్చుగీజు వారు సముద్రపు దొంగలు వృత్తిగా మరియు యితర దేశముల వాణిజ్య స్థావరములను దోచుకొని తమయొక్క వ్యాపారమును అభివృద్ధిపరచుకొనుచుండిరి. భారతీయులను క్రైస్తవ మతమును స్వీకరింపచేసి క్రైస్తవ మతమును వ్యాప్తిచేయు చుండిరి. అందువలన మొగలు చక్రవర్తులు వారికి యిబ్బందులను కలుగజేయుచుండిరి చివరకు ఆంగ్లేయులు మరియు డచ్చి వారితో గొప్ప పోటీని ఎదుర్కొని వారు వ్యాపారములను పోగొట్టుకొనిరి. క్రీ.శ 1961 వరకు గోవా, డామన్, దయ్యు అనునవి వారియొక్క అధికారములో యుండెడివి. ఆ సంవత్సరము స్వాతంత్ర్య భారత ప్రభుత్వము ఈ ప్రాంతమును వశపరచుకొన్నిందువలన పోర్చుగీజు వారి యొక్క వలస రాజ్యములు భారత దేశమునందు అంతరించినవి.

> **మీకు తెలుసా ?**
> ఇతర దేశములయందు వసతిని ఏర్పాటు చేసుకొని వ్యాపారాభివృద్ధి కొరకు వర్తక కేంద్రములను స్థాపించుకొనుటతో పాటు సామ్రాజ్యాభివృద్ధిని చేసుకొనుటకు వలస రాజ్యముల స్థాపన అని అందురు.

**డచ్చివారు** :- పదహారవ శతాబ్దము యొక్క చివరి భాగమునందు హాలాండ్ (ప్రస్తుతము నెదర్లాండు) దేశ ప్రజలైన డచ్చి వారు భారత దేశముతో వ్యాపారము చేయుటకు ప్రయత్నించి నౌకా యాత్రము ప్రారంభించి యుండిరి. క్రీ.శ. 1602 లో వారు డచ్ ఈస్టిండియా కంపెనీ ఏర్పాటు చేసియుండిరి. భారత దేశములో ప్రవేశించిన తరువాత వారు పోర్చుగీజువారితో గొప్ప పోటీని ఎదొర్కొని యుండిరి. వారు పోర్చుగీజువారితో సంఘర్షణ చేసి వారియొక్క అనేక వ్యాపార కేంద్రములను వశపరచుకొనిరి. గుజరాతు, కోరమండల తీరము, బెంగాల్, బాలేశ్వర్, కొచ్చిన్ మొదలగుచోట్ల వారు వర్తక కేంద్రములను స్థాపించియుండిరి. భారత దేశములో తాము ఒక్కరే వ్యాపారము చేసి సామ్రాజ్యాన్ని వ్యాప్తి చేయటకొరకు ప్రయత్నము చేయుచుండగా ఆంగ్లేయులతో వారికి పోరాటము జరిగియుండెను. చివరకు ఆంగ్లేయుల చేతిలో ఓడిపోయి భారతదేశాన్ని విడిచిపెట్టి ఇండోనేషియా నందలి జావా మరియు సుమాత్రా మొదలగు ప్రాంతములకు వ్యాపారము చేయుటకు వెళ్ళిపోయిరి.

**దినామార్**:- డెన్మార్క్ ప్రజలైన డెన్సేలకు ఒడియాలో దినామార్ అని అందురు. వారు ఒక వర్తక కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొని భారతదేశమునందు వ్యాపారమును చేయుటకు వచ్చియుండిరి. వారు బెంగాల్‌నందలి శ్రీరామపురము వద్ద వర్తక కేంద్రమును స్థాపించియుండిరి. తరువాత అంగ్లేయులకు తమ వర్తక కేంద్రమును విక్రయించి భారత దేశన్ని విడిచిపెట్టి యుండిరి.

**బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీ** :- ఇంగ్లాండు యొక్క రాణియైన మొదటి ఎలిజాబెత్ పరిపాలించు కాలముయొక్క చివరిభాగములో ఇంగ్లాండుకు చెందిన కొంతమంది వ్యాపారులు మరియు నావికులు ప్రాచ్య(తూర్పు)దేశములతో వ్యాపారము చేయుటకొరకు రాణిగారియొక్క అనుమతిని కోరియుండిరి. క్రీ.శ. 1600లో రాణిగారు వారి కీరికను మన్నించి ప్రాచ్య దేశములతో వ్యాపారము చేసుకొనుటకు అనుమతిని యిచ్చియుండెను. రాణిగారియొక్క అనుమతిని పొందిన కంపెనీ – బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీ పేరుతో పిలువబడినది. క్రీ.శ. 1609లో ఇంగ్లాండు యొక్క రాజైన మొదటి జేమ్స్ కంపెనీ యొక్క కెప్టెన్ అయిన హాకిన్స్‌ను జహంగీరు యొక ఆస్థానమునకు పంపించియుండెను. హాకిన్స్ యొక్క విన్నపమును మన్నించి జహంగీరు ఆంగ్లేయలను సూరత్ వద్ద ఒక శాశ్వత వసతిని ఏర్పాటు చేయుట కొరకు అనుమతి పత్రమును యిచ్చి యుండెను. దీనికి కొన్ని దినముల తరువాత క్రీ.శ.1615లో ఆంగ్ల రాయభారి సర్ థామస్‌రో జహంగీరు యొక్క ఆస్థానమునకు వచ్చి జహంగీరుతో సన్నిహిత సంబంధమును ఏర్పరచుకొని యుండెను. మరియు అనేక విధములైన వ్యాపార సదుపాయములు కొరకు స్థావరములను నిర్మించుటకు అధికారములను పొంది యుండెను. దీనివలన ఆంగ్లేయ కంపెనీ భారతదేశముయొక్క తూర్పు మరియు పడమర తీరములయందు మరియు దూర ప్రాంతములయందు కూడ వాణిజ్య కేంద్రములు నిర్మించి యుండెను. వాటిలో మచిలీపట్టణము, మహానదీ ముఖద్వారము నందు గల హరిపురము, బాలేశ్వర్ హుగ్లీ, పాట్నా మరియు కాశిమ బజారు మొదలగునవి చెప్పుకోదగినవి. మద్రాస్ (చెన్నై), బాంబే(ముంబాయి) మరియు కలకత్తా (కోల్‌కత్త) అనునవి ఆంగ్లేయుల ముఖ్యమైన




(పదిహేడవ శతాబ్దము చివరిభాగమునందు భారతదేశములో విదేశీ వలస రాజ్యములు)

వర్తక కేంద్రములుగా యుండెడివి క్రీ.శ 1639లో ఆంగ్లేయులు మద్రాసువద్ద పోర్టుసెంట్ జార్జ్‌ను నిర్మించియుండిరి.

ఇది ప్రస్తుతము తమిళనాడునందలి చెన్నై వద్ద గలదు. అదేవిధముగా పోర్చుగీజువారి ఆధీనమునందు గల బోంబే ను పోర్చుగీజురాజు ఇంగ్లాండు రాజైన రెండవ చార్లెస్ కు వరకట్నము రూపముగా యిచ్చియుండెను. రెండవ చార్లెస్ బోంబేను ఈస్టిండియా కంపెనీకు అప్పగించుట వలన క్రీ.శ.1668లో యిచ్చట ఈస్టిండియా కంపెనీయొక్క ఒక వర్తక కేంద్రము వెలసియుండెను. క్రీ.శ. 1690లో ఈస్టిండియా కంపెనీ బెంగాల్ నందు హుగ్లీ నదీ తీరములో 'పోర్ట్ విలియం దుర్గము' ను నిర్మించియుండెను మొగలు చక్రవర్తులుకు ప్రభావితము చేసి మరియు ఆంగ్ల ఉద్యోగులకు లంచమును యిచ్చి సుతానటి, కలకత్తా మరియు గోవిందపూర్ గ్రామముల జమీందారీ అధికారమును పొందగలిగెను.

**ఫ్రెంచి ఈస్టిండియా కంపెని** :- ఫ్రెంచి యొక్క చక్రవర్తియైన పద్నాల్గవ లూయి యొక్క మంత్రియమైన కోల్బర్ట్ యొక్క నేతృత్వములో క్రీ.శ1664 లో ఫ్రెంచి ఈస్టిండియా కంపెనీ ఏర్పడియుండెను మొగలు చక్రవర్తియైన ఔరంగజేబు యొక్క అనుమతిని పొంది ఫ్రెంచి ఈస్టిండియా కంపెనీ సూరత్ వద్ద కేంద్రమును నిర్మించి యుండెను. తరువాత ఈ కంపెనీ మచిలీపట్టణము, పాండిచేరి (పుదుచ్చేరి) మరియు బెంగాల్‌నందలి చందననగరము వద్ద వర్తక కేంద్రములును నిర్మించియుండెను. ఫ్రాంకోయిమార్టిన్ అను పేరు గల ఒకఫ్రెంచి వ్యక్తి బీజాపూర్ రాజు వద్దనుండి పాండిచేరి (పుదుచ్చేరి) ని పొంది అచ్చట ఐరోపా సైన్యము మరియు ఐదువందల మంది భారతీయులకు పాశ్చాత్య యుద్ధ రీతులను నేర్పించియుండెను. పాండిచేరి (పుదుచ్చేరి) ఫ్రెంచివారి యొక్క యుద్ధ శిబిరముగా వియోగించ బడినది. తరువాత ఫ్రెంచికి చెందిన విలక్షణమైన రాజనీతి కోవిదుడు అయిన డూప్లే చందన నగరము యొక్క పరిపాలకునిగా నియమించ బడెను. ఆంగ్లేయులను ఓడించినే యడల భారతదేశములో.

**మీ కొరకు పని :**

ఐరోపా పటమునందు ఇంగ్లాండు, హాలాండు, ఫ్రాన్స్, పోర్చుగల్ మరియు డెన్మార్క్ దేశములను మరియు వాటియొక్క రాజధానులను గుర్తించుము.



**(డూప్లే)**

సామ్రాజ్య స్థాపన సులభమగునని అతను భావించియుండెను. అందువలన ఆంగ్లేయులు మరియు ఫ్రెంచివారి మధ్య రాజకీయపోరాటము ప్రారంభమయ్యెను.

**వర్తక సంఘముల సంఘర్షణ** :- భారత దేశమునందు వ్యాపారము చేయుట మరియు రాజ్యమును విస్తరింపజేయుటకు ఆంగ్లేయులు మరియు ఫ్రెంచి వారి మధ్య సంఘుర్షణలు ప్రారంభమయ్యెను. ఈ సంఘుర్షణ కర్ణాటక రాజ్యమునండి ప్రారంభమయ్యెను. తమిళనాడు రాజ్యములో మద్రాసు(చెన్నై) నందు ఆంగ్లేయులు వర్తక కేంద్రము మరియు పాండిచేరి(పుదుచ్చేరి) నందు ఫ్రెంచివారు వర్తక కేంద్రములు యుండెను. దక్షిణాది యందు తమయొక్క ప్రాబల్యమును విస్తరింపజేయుట కొరకు ఉభయులు ప్రయత్నించి యుద్ధరంగములో తలపడియుండిరి.

**మొదటి కర్ణాటక యుద్ధము(1740-1748)**:- ఆస్ట్రియా యొక్క వారసత్వము గూర్చి ఐరోపానందు యుద్ధము జరిగియుండెను. ఈ యుద్ధమునందు ఆంగ్లేయులు మరియు ఫ్రెంచివారు రెండు వ్యతిరేక పక్షములుగా యుద్ధమునందు పాల్గొనియుండిరి. దానియొక్క ప్రభావము భారతదేశమునందు ప్రతిబింబించి యుండెను.

ఆంగ్లేయులు మొదట ఫ్రెంచివారి యొక్క దుర్గమైన పాండిచేరి(పుదుచ్చేరి)ని వశపరచుకొని యుండిరి. ఫ్రెంచి సైన్యమునకు డూప్లే నాయకత్వము వహించి ఆంగ్లేయులను పారద్రోలి మద్రాస్(చెన్నై) దుర్గమును వశపరచుకొనెను. సరిగ్గా అదేసమయములో ఐరోపానందు ఆంగ్లేయులు మరియు ఫ్రెంచివారి మధ్య శాంతిసంధి జరిగియుండెను. ఈ సంధి ప్రకారము భారతదేశమునందు ఆగ్లేయులు మరియు ఫ్రెంచివారి మధ్య యుద్ధము విరమింపబడియుండెను. డూప్లే తప్పనిసరియై ఆంగ్లేయులు యొక్క మద్రాసు(చెన్నై) తిరిగి యిచ్చివేసెను.

**రెండవ కర్ణాటక యుద్ధము(1750-1754)**:- శాంతి సంధి ప్రకారము భారతదేశములో ఆంగ్లేయులు మరియు ఫ్రెంచివారి మధ్య శతృత్వము సమసిపోయియున్నను కూడ హైదరాబాదు మరియు కర్ణాటక యొక్క నవాబుపదవుల కొరకు వారు మరల సంఘర్షణలను ప్రారంభించి యుండిరి. కర్ణాటక యొక్క నవాబు పదవి కొరకు ఆంగ్లేయులు అన్వర్ ను సమర్థించుచుండగా ఫ్రెంచివారు చందాసాహెబును సమర్థించి యుండిరి. ఫలితముగా యుద్ధము ప్రారంభమయ్యెను. యుద్ధము నందు అన్వర్‌యుద్దీన్ ఓడిపోయి మరణించి యుండెను. చందాసాహెబ్ కర్ణాటక నవాబు అయ్యెను. ఈ వైపు హైదరాబాదు సింహాసనము కొరకు నిజాం కుమారుడైన నాసిరజంగ్ మరియు మనుమడైన ముజాఫర్‌జంగ్ మధ్య కలహము ప్రారంభయుండెను. ఆంగ్లేయులు నాసిరజంగ్ కు మరియు ఫ్రెంచివారు

ముజాఫర్‌జంగ్‌ను సమర్థించి యుద్ధములో పాల్గొనియుండిరి. ఫ్రెంచి గవర్నరు డూప్లె యొక్క కుట్రవలన నాసిరజంగ్ ఓడిపోయి మరణించియుండెను. ముజాఫర్‌జంగ్ హైదరాబాదు నిజాం అయ్యెను. దీని వలన భారతదేశము నందు ఫ్రెంచివారి బలము పెరిగియుండెను. ఆగ్లేయుల బలము తగ్గియుండెను. ఈ సమయములో ఆంగ్లేయులకు చెందిన చతురత, విచక్షణ గల యువకుడైన క్లైవు ఆంగ్లేసైన్యము యొక్క నిర్వాహణ బాధ్యతలను స్వీకరించి యుండెను. క్లైవు యొక్క పర్యవేక్షణలో ఆంగ్లే సైన్యము కర్ణాటక యొక్క రాజధాని ఆర్కాట్ ను వశపరచుకొనేను. అన్వరుద్దీన్ యొక్క కుమరుడు మహమ్మదీ అలీను కర్ణాటక నవాబుగా చేసియుండిరి. క్లైవు యొక్క నాయకత్వములో ఆంగ్లేయుల ప్రభావము పెరిగి యుడెను. ఈ సమయములో ఫ్రెంచి ప్రభుత్వము డూప్లే ను ఫ్రెంచిక తిరిగి తీసుకొని వెళ్ళి యుండిరి. డూప్లే భారత దేశమును విడిచిపెట్టి వెళ్ళిన తరువాత ఫ్రెంచి వారి సామర్థ్యము తగ్గియుండెను.



(క్లైవు)

**మూడవ కర్ణాటక యుదంధము(1758)** :- క్రీ.శ.1556 నందు ఐరోపాలో ఇంగ్లాండు మరియు ఫ్రెంచి మధ్య ఏడు సంవత్సరములు పాటు యుద్ధము జరిగియుండెను. దీనియొక్క ప్రతిచర్య భారతదేశమునందు ప్రతిబింబించి యుండెను. ఆంగ్ల సైన్యాధ్యక్షుడు క్లైవు క్రీ.శ. 1757లో ఫ్రెంచి వర్తక కేంద్రమైన చందన నగరము వశపరటుకొనెను. ఫ్రెంచి ప్రభుత్వము యుద్ధము కొనసాగిందుట కొరకు కౌంట్ డి లాలీను భారత దేశమునకు పంపించియుండెను. కౌంట్ డి లాలీ క్రీ.శ. 1758లో సెంట్ డేవిడ్ దుర్గమును వశపరచు కొనెను. క్రీ.శ. 1760లో ఆంగ్ల సేనాపతి ఆయర్ కూట్ వాండివాస్ యుద్ధమునందు కౌట్ డి లాలీను ఓడించియుంచెను. పాండిచేరి మరియు మహే లు ఆంగ్లేయుల వశమయ్యేను. దక్షణాదియందు ఆంగ్లేయుల అధికారము పెరిగియుండెను. క్రీ.శ.1763 లో ఐరోపానందు ఏడు సంవత్సరముల యుద్ధము ముగిసినందున ఫ్రెంచివారు సంధి షరతుల ప్రకారము వారియొక్క వలస రాజ్యములన్నియు తిరిగి పొందియుండిరి. ఈ కర్ణాటక యుద్ధము తరువాత ఆంగ్లేయులు అధిక శక్తివంతులై బెంగాల్‌నందు అధికారాన్ని వ్యాప్తిచేయుటకు ప్రయత్నించి యుండిరి.

**భారతీయ పరిపాలకులతో సామ్రాజ్య విస్తరణ కొరకు సంఘర్షణ**:- క్రీ.శ 1740లో అలివర్దిఖాన్ తనకు తాను బెంగాల్ నవాబుగా ప్రకటించుచుకొనెను. క్రీ.శ. 1740 నుండి క్రీ.శ. 1756 వరకు అతను బెంగాల్, బీహారు మరియు ఒడిషాలను పరిపాలించి యుండెను. అతను ఐరోపా వర్తకులను తన ఆధిపత్యములో యుంచగలిగి యుండెను. తన రాజ్యములో శాంతిభద్రతలు స్థాపించుట కొరకు ప్రయత్నించి 1756 ఏప్రియల్ నెల 9వ తేదీన మరణించియుండెను. అతని మరణము తరువాత అతని మనుమడు సిరాజవుద్దౌలా బెంగాల్ నవాబు అయ్యేను. నవాబు అయిన తరువాత అతని సంబంధీయులు విరోధులయ్యిరి. సిరాజ్ తన యొక్క బుద్ధి బలమును ప్రయోగించి వారిని ఓడించి, బంధించియుండెను కాని ఆంగ్లేయులు ప్రవర్తన అతనికి నచ్చలేదు ఆంగ్లేయులు అతని అనుమతి లేకుండా కలకత్తా నందు దుర్గము నిర్మాణము మరియు దానిని వ్యాప్తిచేయు పని చేయసాగిరి. వ్యాపార నదుపాయములను దుర్వినియోగపరుచసాగిరి. ఈ దుర్గముయొక్క నిర్మాణము నిలిపివేయుటకు సిరాజ్ ఆదేశించి యుండెను. ఆంగ్లేయులు అతని ఆదేశాన్ని పాటించనందుకు సిరాజ్ క్రీ.శ.175 లో కలకత్తా (కోల్‌కత్తా) నువశపరచుకోనెను. సిరాజ్ యుక్క దండయాత్రకు భయపడి ఆంగ్లేయ గవర్నరు డ్రెక్ మరియు అతని అనుచరులు నదిని దాటి పారిపోయిరి. డ్రేక్ యొక్క స్థానములో హల్‌వేల్ క్రొత్త గవర్నరుగా కలకత్తా (కొల్‌కత్తా) వచ్చియుండెను. సిరాజ్ హల్‌వేల్ మరియు మరికొంత మందిని బంధీలుగా తెచ్చి ఒక భవనములో బంధించి యుంచెను. బంధీలు ఆ భవనములో ఊపిరాడక ప్రాణములను విడిచిపెట్టియుండిరి. ఇది 'చీకటి గది హత్య' గా పేర్కొనబడినది.



(సిరాజవుద్దౌలా)

**మీకు తెలుసా ?**

సిరాజవుద్దౌలా 25 జూన్ 1756లో ఫోర్టు విలియం దుర్గములో 18 అడుగుల పొడవు మరియు 14 అడుగుల 10 యించీలు వెడల్పు గల ఒక చీకటి గదిలో 146 మంది ఆగ్నేయులకు బంధీలుగా యుంచి యుండెను. అధిక వేడి మరియు దాహము వలన ఊపిరాడక 123మంది ప్రాణ త్యాగము చేసియుండిరి. దీనిని ఆంగ్లేయులు చీకటి గది హత్య అని పేరు పెట్టియుండిరి.

సిరాజ్ కలకత్తాను వశపరచుకొన్న వార్తను తెలుసుకొని క్లైవు మరియు ఆంగ్లే సేనాపతి వాట్సన్ లు మద్రాసు నుండి కలకత్తా(కోల్‌కత్తా) కు వచ్చి యుండిరి కలకత్తా (కోల్‌కత్తా) కు చేరుకొని క్లైవు చందన నగరమును వశపరచుకొనెను. తరువాత సిరాజ్ తో సంధి చేసుకొనెను. ఈ సంధి వలన ఆంగ్లేయులు కలకత్తానందు దుర్గమును నిర్మించుటకు అనుమతిని పొందియుందిరి.

సిరాజవుద్దౌలా యొక్క సైన్యాధ్యక్షుడు మీర్జాఫర్ మరియు రాయదుర్లభ లు సిరాజును సింహాసనము నుండి తొలగించుట కొరకు కుట్ర చేసియుండిరి. సిరాజ్‌ను తొలగించిమీర్జాఫర్ ను నవాబు చేయుటకు క్లైవు మాట యిచ్చియుండెను.

**ప్లాసీ యుద్ధము** :- ఆంగ్లేయులకు మరియు సిరాజుద్దౌలాకు మధ్య జరిగిన సంధికి సిరాజు మన్నించలేదను నెపముతో క్లైవు నవాబునకు వ్యతిరేకముగా సైన్యమును నడిపించియుండెను. భాగీరథీ నదీ తీరములో ప్లాసీ అను స్థలమువద్ద 1757 జూన్ 23 వ తేదిన సిరాజ్ మరియు క్లైవు కు మధ్య యుద్ధము ప్రారంభమయ్యెను. యుద్ధభూమిలో మీర్జాఫర్ మరియు రాయదుర్లభులు నమ్మించి మోసము చేసియుండిరి. వారు యుద్ధము చేయకుండా చేసినట్లు నటించియుండిరి. ఈ యుద్ధములో సిరాజ్ ఓడిపోయను. ఆంగ్లేయులు సిరాజ్‌ను ముర్షదాబాద్ వద్ద బంధీచేసి యుండెను. మీర్జాఫర్ కుమారుడు మిరన్ బంధీఖానాలో సిరాజ్‌ను హత్యచేసియుండెను. ఈ యుద్ధము ప్లాసీ వద్ద జరిగిందువలన దీనిని ప్లాసీ యుద్ధము అని అందురు. ఈ యుద్ధము తరువాత ఆగ్లేయులు మీర్జాఫర్ ను బెంగాల్ నవాబును చేసియుండిరి. మీర్జాఫర్ నవాబుఅయిన తరువాత క్లైవు మరియు యితర ఆంగ్లేద్యోగులకు అధిక ధనమును యిచ్చియుండెను.

ఆంగ్లేయలకు ఇరువదినాలుగు పరగణా ప్రాంతమును జమిందారీగా యిచ్చియుండెను కంపెని ఉద్యోగులకు సంతృప్తి చేయుట



మీర్జాఫర్

కొరకు మాటిమాటికి ధనమును యిచ్చుట వలన అతనియుక్క ఆర్థిక పరిస్థితి అతి శోచనీయముగా మారి యుండెను. ఈ విధముగా సైనికులకు జీతము చెల్లించుటకు కూడ అసమర్థుడయ్యెను. ఈ సమయములో క్లైవు ఇంగ్లాడుకు తిరిగివెళ్లెను. ఆంగ్ల ఉద్యోగులు అధిక ధన లోభముతో మీర్జాఫర్‌ను సింహాసనము నుండి తొలగించి అతని అల్లుడుగారైన మీర్‌కాశీమ్ ను సింహాసనమునందు కూర్చోనబెట్టిరి.

**మీర్‌కాశీమ్**:- మీర్‌కాశీమ్ నవాబు అయిన తరువాత స్వతంమత్రముగా పరిపాలన చేయుటకు నిర్ణయించియుండెను. ఆంగ్లేయులకు దూరముగాయుండి పరిపాలన చేయుట కొరకు అతను తన రాజధానిని ముర్షిదాబాద్ నుండి ముంగ్గెర్కి మార్చియుండెను. పరిపాలనా రంగమునందు కొంతమంది ఉద్యోగులను తొలగించియుండెను. కేవలము భారతీయ వర్తకులు వాణిజ్యపు పన్నులను చెల్లించుచుండిరి. కాని కంపెనీ వర్తకులపై వాణిజ్యపు పన్ను లేకుండను. మీర్‌కాశీమ్ భారతీయ వర్తకులపై వాణిజ్యపు పన్నులను తొలగించియుండెను. దీని వలన ఆంగ్లేయ వ్యాపార లావాదేవీలయందు ఆటంకములు ఏర్పడియుండెను. అందువలన ఆంగ్లేయులు మీర్‌కాశీమ్ ను నవాబు పదవినుండి తొలగించుటకు అతనితో యుద్ధము చేసియుండిరి. మీర్‌కాశీమ్ ఓడిపోయి అయోధ్య నవాబుయొక్క ఆశ్రయమును పొంది యుండెను.

అయోధ్య నవాబుయైన సుజావుద్దౌలా మీర్‌కాశీమ్‌కు సహాయము చేయుటకు మాట యిచ్చియుండెను. మొగలు చక్రవర్తి షాఆలం కూడ మీర్‌కాశీమ్ నకు సహాయ పడుటకుముందుకు వచ్చియుండెను. అందువలన మొగలు చక్రవర్తి షాఆలం, అయోధ్య నవాబు సుజావుద్దౌలా మరియు మీర్‌కాశీమ్‌లు కలిసి ఆంగ్లేయులకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు తయారుయ్యిరి.

**బక్సార్ యుద్ధము** :- క్రీ.శ. 1774లో ఆంగ్లేయులకు వ్యతిరేకముగా బెంగాల్ నవాబు మీర్‌కాశీమ్, అయోధ్య యొక్క నవాబు సుజావుద్దౌలా మరియు మొగలు చక్రవర్తి షాఆలం లు కలసి బక్సార్ అను స్థలమువద్ద ఆంగ్లేయులకు వ్యతిరేకముగా యుద్ధమును చేసియుండిరి. దీనిని బక్సార్ యుద్ధము అని అందురు. ఈ యుద్ధము నందు ఆంగ్లేయులు గెలిచియుండిరి. సుజావుదలా ఆంగ్లేయులకు లొంగిపోయెను. ఆంగ్లేయులు అతనికి సగౌరముగా అయోధ్య యుక్క నవాబుగా చేసియుండిరి. భారతీయ పరిపాలకుల కలిసికట్టుగా ఏర్పడిన త్రిశక్తి ఈష్టిండియా కంపెనీ యుక్క సైనిక శక్తిచే ఓడిపోయినందు వలన భారత దేశమునందు కంపెనీ కరిపాలన బలపడియుమడెను.

ఈష్టిండియా కంపెనీయుక్క పరిపాలన యందు క్రమశిక్షణా రాహత్యము కనిపించి యుండెను. కంపెనీని క్రమశక్షణతో నిర్వహించుట కొరకు క్లైవ్‌ను మరల బెంగాల్ గవర్నరుగా నియమించిరి. క్రీ.శ.1776లో క్లైవ బెంగాల్ గవర్నరుగా భాధ్యతలను స్వీకరించెను. మొదట అతను బాహ్యామరియు అంతః సమస్యలను ఎదార్కొని యుండెను. క్లైవ మొదట కౌన్సిల్ సభ్యులయుక్క ఏజేన్సీ విధానమును రద్దు చేసెను. కౌన్సిల్ యొక్క సభ్యులు లేదా ఉద్యోగులు ఎటువంటి కానుకలు లేదా సదుపాయములను తీసుకోరాదని చట్టమును చేసెను. ఉద్యోగుల యొక్క అక్రమ వర్తక వ్యాపారములను నిలిపి వేసియుండెను. సైనికోద్యోగులు పొందుచున్న జీతభత్యాలలో మార్పులు చేసియుండెను.

బక్సార్ యుద్ధము తరువాత క్లైవ్ సుజావుద్దౌలాతో క్రీ.శ.1765లో ఒక ఒడంబడిక పై సంతకము చేసియుండెను. ఈ ఒడంబడిక ప్రకారము అయోధ్య నవాబు కోరా మరియు అహ్మదాబాద్ లకు ఈష్టిండియా కంపెనీకి యిచ్చివేసెను. యుద్ధము యొక్క నష్టపరిహారముగా నవాబు ఆంగ్లేయులకు ఏబది లక్షల రూపాయిలను యిచ్చుటకు ఒప్పుకొనెను. తనయొక్క రక్షణ కొరకు నవాబుకు తన ఖర్చుతో ఆంగ్ల సైన్యమును తన రాజ్యములో యుంచవలసి వచ్చెను దీనివలన అయోధ్యలో ఆంగ్లేయుల ప్రాధాన్యత స్థాపించ బడెను. క్లైవ ఒడంబడిక ప్రకారము మొగలు చక్రవర్తి షాఆలం నుండి బెంగాల్, బీహార్ మరియు ఒడిషా యొక్క దివానీ పొందియుండెను. దీనివలన ఈప్రాంతపు పన్నుల ఆదాయమును కంపెనీ తీసుకొని యుండెను. **ద్వంద్వ పరిపాలన** :- బక్సార్ యుద్ధము తరువాత ఆంగ్లేయులు బెంగాల్ యొక్క నిజామైన పరిపాలకు లయ్యిరి. బెంగాల్ పరిపాలనా విధానమును క్లైవ రెండు భాగములుగా విభాజించియుండెను. బెంగాల్ నవాబు యొక్క ఆధీనములో పరిపాలన మరియు న్యాయ విభాగము యుండెను. కంపెనీ ఆధీనములో సైనిక మరియు పన్నుల వసూలు బాధ్యతలు యుంచబడినవి. దీనిని ద్వంద్వ పరిపాలన విధానము అని అందురు. కాని ఈ విధానము వలన పరిపాలనా పరమైక అస్థిరత ఏర్పడియుండెను. ప్రజల యొక్క కష్టనష్టములు పెరిగియుండెను. దీనితోపాటు బెంగాల్‌నందు దుర్భిక్షము ఏర్పడియుండెను. దీనివలన అనేకమంది మరణించి యుండిరి. క్రీ.శ.1771 నందు ద్వంద్వ పరిపాలన విధానము రద్దు చేయబడినది.

ప్లాసి యుద్ధము మరియు బాక్సర్ యుద్ధము తరువాత భారతదేశమునందు ఆగ్లేయుల అధికారము పెరిగియుండెను. వారు భారతదేశము యొక్క యితర ప్రాంతములకు తమ అధికారాన్ని విస్తరింపజేయుటకు ప్రయత్నించి యుండిరి. దక్షిణాదియందు తమ యొక్క అధికారాన్ని విస్తరింపజేయుటకు ప్రయత్నించిరి.

**మొదటి మైసూరు యుద్ధము** :- దక్షిణదియందు మైసూరు ఒక స్వతంత్ర రాజ్యముగా యుండెను. క్రీ.శ. 1761నందు హైదర్ అలీ దీనియొక్క పరిపాలకునిగాయుండెను. అతను తన యిరుగుపొరుగు రాజ్యములను వశపరచుకోనుటకు ప్రయత్నించి యుండెను. దీని వలన మరాఠీ మరియు హైదరాబాదుల నిజాం, ఆగ్లేయులతో కలసి హైదర్ అలీకు వ్యతిరేకముగా క్రీ.శ.1761లో యుద్ధమును ప్రకటించి యుండెను ఈ యుద్ధమునందుహైదర్ అలీ ఆంగ్లేయుల సైన్యమును ఓడించియుండెను. దీనివలన క్రీ.శ.1769లో ఆంగ్లోయులు తపనిసరియై హైదర్ అలీతో సంధిని చేసుకొనిరి. ఈ సంధి యుక్క షరతుల ప్రకారము ఉభయులు ఉభయులకు యుద్ధసమయములో సహాయపడు విధానము యుండును.

**రెండవ మైసూరు యుద్ధము** :- సందియొక్క షరతుల ప్రకారము ఆంగ్లేయులు హైదర్ అలీకి సహాయపడలేదు కాని హైదర్



హైదర్ అలీ

అలి కర్ణాటకపై దండెత్తినపుడు ఇంగ్లోడుయొక్క కర్నల్ బేరింగ్ ఆంగ్ల సైన్యమును తీసుకొని వెళ్ళి హైదర్‌ను నిరోధించి యుండెను. హైదర్ యొక్క కుమారుడు టిప్పు సుల్తాను కర్నల్ బేరింగ్‌ను ఓడించి ఆర్కాట్‌ను ఓడించి ఆర్కాటేను వశపరచు కొనెను. ఆంగ్లేయులు హైదర్ అలీ రాజ్యము నందు గల మహే అను పేరుగల ఫ్రెంచి వర్తక కేంద్రమును వశపరచుకొన్నందు

వలన హైదర్ ఆలీ మరియు ఆంగ్లేయుల మధ్య యుద్ధము జరిగి యుండెను. యుద్ధము జరుగు చుండగా క్రీ.శ. 1781లో హైదర్ ఆలీ మరణించియుండెను. కాని అతని యోగ్యుడైన కుమారుడు టిప్పు సుల్తాను ఆంగ్లేయులకు వ్యతిరేకముగా యుద్ధమును కొనసాగించి యుండెను. టిప్పు సుల్తాను ఆంగ్ల సైన్యము యొక్క



టిప్పు సుల్తాను

బ్రిగేడియర్ అయిన మాథ్యూస్ మరియు అతని సైన్యమును బంధించెను. ఆంగ్లేయులు మరియు టిప్పు సుల్తానుల మధ్య ఒక శాంతి ఒప్పందము జరిగియుండెను. ఈ ఒప్పందము ప్రకారము ఉభయ పక్షములు యుద్ధసమయములో కోల్పోయిన రాజ్యమును తిరిగి పొందిగలిగిరి.

**మూడవ మైసురు యుద్ధము** :– టిప్పు సుల్తాను యొక్క శక్తి సామర్థ్యములను చూచి నిజాం మరియు మరాఠీలు భయపడి ఆంగ్లేయులలో చేతులు కలిపియుండిరి. క్రీ.శ. 1790లో టిప్పు సుల్తాను ఆగ్లేయుల మిత్రరాజ్యమైన త్రిబంగుడను వశపరచు కొన్నందువలన ఆంగ్లేయులు టిప్పునకు వ్యతిరేకముగా యుద్ధమును చేసియుండిరి కార్న్‌వాలీస్ ఒక సైన్యమును తీసుకొని వెళ్ళి టిప్పు సుల్తాను రాజధానియైన శ్రీరంగ పట్టణమును వశపరచుకొనెను. టిప్పు తప్పనిసరియై ఆంగ్లేయులతో సంధి చేసుకొనెను. ఈ సంధియొక్క షరతు ప్రకారము టిప్పుసుల్తాను తన రాజ్యములో అర్ధభాగము ఆంగ్లేయులు, మరాఠీలు మరియు నిజాం నకు విడిచిపెట్టెను.

**నాల్గవ మైసూరు యుద్ధము** :– టిప్పు తనయుక్క ఓటమిక్ ప్రతీకారము తీర్చుకొనుటకై తన సైన్యముకు ఫ్రెంచి వారి ద్వారా శిక్షణను యిప్పించిఅధిక శక్తివంతముగా చేసెను. క్రీ.శ.1799లో ఆంగ్ల గవర్నరువైన వెలెస్లీ మరాఠీలు మరియు నిజాం తో కలసి మరల ట్టిప్పు రాజ్యముపై దండెత్తెను. టిప్పు సాహసముతో పోరాడి యుండెను. క్రీ.శ.1799లో టిప్పు యుద్ధములో మరణించి యుండెను.

> **మీకు తెలుసా ?**
> టిప్పు సుల్తాను ఒక స్వతంత్రభావాలు గల వీరపురుషుడు, మంచి పరిపాలకుడు మరియు గొప్ప రాజనీతికోవిదుడు. అతని అసాధారాణమైన వీరత్వము మరియు సాహసము వలన అతను మైసూరు పులి గా పిలువబడియుండెను.

ఆ తరువాత మైసూరు రాజ్యము మూడు భాగములుగా విభజింపబడియుండెను. నైరుతి జిల్లాలు ఆంగ్లేయుల వశమయ్యెను. ఈశాన్యమునందలి కొన్ని జిల్లాలు నిజాంయొక్క రాజ్యములో కలిసి యుండెను. మరాఠీలు మైసూరు రాజ్యము యొక్క వాయువ్య భాగమునుండి కొంత పొందియుండెను. దీని తరువాత ఆంగ్లేయులు భారతదేశమునందలి యుతర ప్రాంతములను జయించి సామ్రాజ్యాభివృద్ధికి ప్రయత్నించియుండిరి.

ఆంగ్లేయులు మరాఠీల శక్తిని లక్ష్యముగా చేసుకొని మరాఠీల యొక్క అంతఃకలహాలను అవకాశముగా తీసుకొనిరి. మరాఠీలు గైక్వాడ్, భోంస్లే, సింధియా మరియు హోల్కార్ వంశములు వారిగాయుండి పరస్పరము కలహాలతో మునిగియుండిరి. అంగ్లేయులు ఈ అవకాశమును తీసుకొని మరాఠీలతో యుద్ధము చేసి మరాఠీ శక్తిని ధ్వంసము చేసియుండిరి.

> **మీకొరకు పని** :
> టిప్పు సుల్తాను యొక్క వీరత్వము మరియు సాహసములను గూర్చి అధికముగా పుస్తకములను చదివి వివరములను సేకరింపుము.

**సైనిక సహకార పద్ధతి** :– భారతీయ రాజ్యములపై ఆంగ్లేయులు ప్రభావము విస్తరింప జేయుట కొరకు వెలెస్లీ ఒక విధానాన్ని ప్రవేశ పెట్టెను. దానిని సైనిక సహకార పద్ధతి లేదా స్వాధీన పరమైన మిత్రత్వము అని అందురు. ఈసంధియొక్క షరతుల ప్రకారము ఈ పద్ధతిని అంగీకరించు దేశియ రాజ్యములకు చెందిన రాజులు

ఆంగ్లేయుల మిత్రులుగా యుండి వారి ఆధీనమును స్వీకరించ వలెను, వారు ఆంగ్లేయుల అనుమతి తీసుకోకుండా ఏదైన స్వదేశీ లేదా విదేశీ శక్తులతో సంబంధము పెట్టుకోరాదుసైనిక సహకార పద్ధతిని అంగీకరించిన రాజ్యములు తమ యొక్క ఖర్చులతో ఆంగ్లేయ సైన్యమును తమ రాజ్యములో యుంచవలెను,సైన్యమునకు ఖర్చు పెట్టుటకు శక్తిలేనియెడల, ఆ ఖర్చుల నిమిత్తము తమ రాజ్యములో ఒక భాగమును ఆంగ్లేయులకు యిచ్చివేయవలయును.

మొదట హైదరాబాద్ యొక్క నిజాం ఈ పద్ధనిని అంగీకరించెను. తరువాత అయోధ్య నవాబు ఈ పద్ధతిని అంగీకరించి తన రాజ్యములో ఒక భాగమును ఆంగ్లేయులకు యిచ్చియుండెను. అదేవిధముగా భోంస్లే మరియు సింధియా ఈ పద్ధతిని స్వీకరించి తమ రాజ్యముల నుండి కొంత భాగము ఆంగ్లేయులకు యిచ్చియుండిరి. తంజావూరు, సూరత్, రాజపుత ప్రాంతములైన జోధపూర్, జయపూర్, మరియు ఉదయపూర్ మొదలగు

రాజ్యముల పరిపాలకులు సైనిక సహకార పద్ధతిని స్వీకరించి యుండిరి. దీనివలన వారు తమయొక్క స్వాతంత్ర్యమును కోల్పోయియుండిరి.

**రాజ్యసంక్రమణ సిద్ధాంతము:-** భారతదేశము యొక్క గవర్నరు జనరల్ లార్డ్ డహౌసి ఒక సామ్రాజ్యవాద పరిపాలకుడు. భారత దేశమునందు ఆంగ్లేయుల సామ్రాజ్యమును విస్తరింపజేయుట కొరకు ఒక క్రొత్త విధానమును ప్రవేశపెట్టి యుండెను. అది రాజ్యసంక్రమణ సిద్ధాంతముగా పిలువబడెను. స్వదేశీ రాజ్యములయందు ఏదైనా రాజ్యములో రాజుకు పుత్రులు లేనియెడల దత్త పుత్రుని స్వీకరించుచుండిరి. రాజు మరణించిన తరువాత దత్తపుత్రుడు అతని వారసునిగా రాజుగా ప్రకటించు చుండిరి. కాని ఈ సిద్ధాంతము ప్రకారము పుత్రులు లేని రాజులు దత్త పుత్రుని స్వీకరించలేరు. అతని మరణము తరువాత అతని రాజ్యము ఆంగ్లేయ సామ్రాజ్య ములో విలీనమగు విధానము యుండెను. ఈ సిద్ధంతము ప్రకారము సతారా, ఝాన్సీ, నాగపూర్, సంబలపూర్, జైత్‌పూర్, మొదలగు స్వదేశీ రాజ్యములు ఆంగ్ల సామ్రాజ్యములో విలీనమై యుండెను.

**పరిపాలనా విధానము :**

**నియంత్రించు లేక రెగ్యులేటింగ్ చట్టము :-** (1773) ఆంగ్ల ఈస్టిండియా కంపెని వ్యాపారముచేయుటతో పాటు భారతదేశమునందు రాజ్యవిస్తరణ చేసియుండెను మరియు యిష్టానుసారముగా పరిపాలన సాగించి యుండెను. దీనిని బ్రిటీష్ పార్లమెంటు సహించలేక పోయెను. క్రీ.శ. 1773లో ఇంగ్లాండు ప్రధానమంత్రి లార్డు నర్తు భారతదేశమునందలి కంపెనీ పరిపాలనను నియంత్రించుట కొరకు ఒక చట్టము ను పార్లమెంటునందు ఆమోదింపజేసి యుండెను. దీనిని రెగ్యులేటింగ్ యాక్టు లేదా నియంత్రణ చట్టము అని అందురు. దీని ప్రకారము. బెంగాల్ యొక్క గవర్నరు ఆంగ్లేయుల పరిపాలించు అన్ని ప్రాంతములకు గవర్నరు జనరల్ అగును, బాంబే మరియు మద్రాసు గవర్నర్లు అతని ఆధీనములో యుండి పని చేయుదురు, గవర్నరు జనరల్ కు పరిపాలనా రంగములో సహాయము చేయుట కొరకు నలుగురు సభ్యులతో ఒక పరిపాలన పరిషత్ లేదా కౌన్సిల్ ఏర్పడును మరియు ప్రతీ సభ్యుడు ఐదు సంవత్సరముల కొరకు నియమించ బడును. ఈచట్టము ప్రకారము ఆంగ్లోద్యోగుల దోషములను విచారించుట కొరకు కలకత్త(కోల్‌కత్త) వద్ద ఒక సుప్రీంకోర్టు స్థాపించ బడెను. మరియు భారతదేశ పరిపాలనకు సంబంధించిన విషయములన్నింటిని ఇంగ్లాండు పార్లమెంటుకు తెలియజేయుట కొరకు కంపెనీకి అప్పజెప్పడమైనది.

**మీకు తెలుసా**

| ప్రాచీన పేరు | మార్చబడిన పేరు |
|---|---|
| పూనా | పూణె |
| త్రివేండ్రం | తిరువనంతపురము |
| కొచ్చిన్ | కొచ్చి |
| బంగలోర్ | బెంగులూరు |

**పిట్ యొక్క భారత పరిపాలన చట్టము(1784) –**

రెగ్యులేటింగ్ లేదా నియంత్రణ చట్టమునందు కొన్ని దోషములు యుండుటవలన దానిని అవకాశముగా తీసుకొని వారన్ హేస్టింగ్స్ భారతదేశమునందు యిష్టానుసారముగా పరిపాలన సాగించి యుండెను. అనేక అన్యాయము పనులను చేయించుచుండెను. ఆ తప్పులను సరిదిద్దుట కొరకు ఇంగ్లాండు పార్లమెంటు నందు ప్రధానమంత్రి విలియం పిట్ ఒక చట్టమును ప్రవేశపెట్టెను. అది పిట్ యొక్క భారత పరిపాలనా చట్టము లేదా పిట్స్ ఇండియా యాక్టు గా పిలువబడినది. ఈ చట్టము ప్రకారము ఇంగ్లాండునందు బోర్డ్ ఆఫ్ కంట్రోల్ లేదా నియంత్రణ పరిషత్ ఏర్పాటు చేయబడినది. ఇంగ్లాడు నందలి మంత్రి మండలి నుండి ఒకరిని దానికి అధ్యక్షునిగా నియమించబడి

యుండెను. భారతదేశము నకు చెందిన అత్యున్నత అధికారములు ఈ బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఆధీనములో యుండెను. గవర్నరు జనరల్ యొక్క అధికారములు పెంచబడినవి. పరిపాలన పనులయందు అతనికి సలహాలు యిచ్చుటకు ఒక సభ యుండెను. ఈ సభయందు ముగ్గురు సభ్యులు యుండిరి. బోంబాయి, మద్రాసు గవర్నరులపై గవర్నరు జనరల్ యొక్క పూర్తి నియంత్రణ యుండెను. సుప్రీంకోర్టు యొక్క అధికార పరిధి స్పష్టము చేయబడినది. ఈ చట్టము ద్వారా ఆంగ్ల ప్రభుత్వము ఈస్టిండియా కంపెనీని నియంత్రించ గలిగినది. ఈ విధమునగా ఒక శతాబ్ద కాలములో ఈస్టిండియా కంపెనీ వ్యాపార సంస్థనుండి భారతదేశ పరిపాలన చేయగలిగిన స్థితికి చేరుకున్నది.

**మీ కొరకు పని :-** ప్రస్తుత కాలమునాటి పశ్చిమబెంగల్, మహారాష్ట్ర మరియు మధ్యప్రదేశ్‌లను ఆంగ్ల పరిపాలనా కాలములో ఏ పేర్లు తో పిలిచెడి వారు దానిని సేకరించి వ్రాయుము.

**మనము ఏమి నేరంచుకున్నాము ?**

- మొగలు సామ్రాజ్యము పతనము వలన పాశ్చాత్య శక్తులు పైకి లేచుట.
- నాదర్షా భారతదేశ దండయాత్ర మరియు దోచుకోనుట.
- మూడవ పానిపట్టు యుద్ధమునందు మరాఠీలు పరాజయము మరియు సామ్రాజ్య స్థాపన యొక్క ఆశ క్షీణించుట.
- భారత దేశమునందు కంపెనీ పరిపాలన యొక్క పునాదుల స్థాపన.
- వాస్కోడాగామా నీటి మార్గము కనుగోనుట వలన నౌకావ్యాపారము సులభతరమగుట.
- క్రమముగా పోర్చుగీజు వారు, డచ్చి వారు, డెన్మార్క్ వారు, ఆంగ్లేయులు మరియు ఫ్రెంచి వారు భారత దేశములో వలస రాజ్యముల స్థాపన.
- ఫ్రెంచికి చెందిన ఫ్రాంకో ఎ మార్టిన్ మరియు డ్యూప్లే లు వరుస క్రమము గా పాండిచేరి మరియు చందన నగరమును వశపరచుకొనుట.
- సిరాజవుద్దౌలా యుక్క బుద్ధి ప్రయోగము మరియు చీకటి గది హత్య.
- సైన్యాధ్యక్షుడైన మీర్జాఫర్ మరియు రాయ దుర్లభులు సిరాజవు ద్దౌలా పట్ల విశ్వాసఘాతుకము.
- టిప్పు సుల్తాను యొక్క అసాధారణమైన వీరత్వము మరియు సాహసము.

## ప్రశ్నావళి

1. **ప్రతీ ప్రశ్నకు సుమారు 75 పదములలో జవబును వ్రాయుము.**

(క) నాదర్షా ఎప్పుడు మరియు ఏ పరిస్థితిలో భారత దేశముపై దండెత్తి యుండెను ? అతను భారత దేశముపై దండయాత్ర చేసి ఏ పరిస్థితులను సృష్టించెను ? అతను భారత దేశము నందు తన దేశమునకు ఏమి తీసుకొని వెళ్ళియుండెను ?

(ఖ) పోర్చుగీజు వారు భారత దేశానికి రాక మరియు వర్తక కేంద్రముల స్థాపన గూర్చి వ్రాయుము.

(గ) ఫ్రెంచి ఈష్టిండియా కంపెనీ భారత దేశములో ఏ విధముగా తమ పరిస్థితిన దృఢపరచుకోగలిగినది ?

(ఘ) రెండవ కర్ణాటక యుద్ధమును గూర్చి వ్రాయుము.

(ఙ) మీర్‌కాశీమ్ ఏ విధముగా బెంగాల్ నవాబు అయ్యెను మరియు ఏ కారణము వలన ఆగ్లేయులు అతనిని నవాబు పదవి నుండి తొలగించుటకు ప్రయత్నించియుండిరి ?

(చ) సైనిక సహకార పద్ధతి ఎవరు ఏఉద్దేశ్యముతో ప్రవేశపెట్టియుండిరి ? దీనియొక్క షరతులు ఏమిమరియు ఎవరు ఈ సిద్ధాంతమును స్వీకరించి యుండిరి ?

(ఛ) రాజ్య సంక్రమణ సిద్ధాంతమును ఎవరు ప్రవేశపెట్టియుండిరి ఈ సిద్ధాంతమునందు ఏ విధానము యుండెను మరియు ఏ రాజ్యములు దీనివలన నష్టపోయినవి ?

(జ) పిట్ యొక్క భారత పరిపాలనా చట్టము ను గూర్చి వ్రాయుము.

2. ప్రతీ ప్రశ్నకు సుమారు 20 పదములలో జావబునిమ్ము.

(క) అమీరులు ఏ ఏ వర్గములుగా విభజింపబడియుండిరి ? వారు ఏ లాభాన్ని పొందియుండిరి ?

(ఖ) జోధ్‌పూర్ యొక్క రాజైన అజిత్ సింగ్ ఏ ఏ రాజ్యములకు పరిపాలకుడిగా యుండెను ? అతను ఏప్రాంతము యొక్క పరిపాలనా బాధ్యతలను స్వీకరించి యుండెను ?

(గ) పోర్చుగీజు వారి యొక్క వర్తక కేంద్రములు ఏ ఏ చోట్ల యుండెను ? వాటిలో ఏవి క్రీ.శ.1961 వరకు వారి ఆధీనములో యుండెను ?

(ఘ) ఆంగ్లేయులు మరియు ఫ్రెంచి వారు ఏ ఏ చోట్ల వర్తక కేంద్రములను నిర్మించియుండిరి ?

(ఙ) ఆలివర్ధిఖాన్ ఎప్పుడు మరణించి యుండెను అతని తరువాత ఎవరు బెంగాల్ పరిపాలకుడయ్యెను ?

(చ) ప్లాసీ యుద్ధమునందు ఎవరు ఓడిపోయియుండిరి అతనిని ఎచ్చట బంధించియుండిరి ?

(ఛ) ఇంగ్లండు పార్లమెంటు ఏ చట్టము ద్వారా ఈష్టండియా కంపెనీ ని నియంత్రణ చేయగలిగెను ఇది ఏ చట్టమునందలి లోపాలను సరిదిద్దుటకు చేయబడినది ?

(జ) టిప్పు సుల్తాను ఏ యుద్ధములో మరణించి యుండెను అతని తరువాత మైసూరు రాజ్యము ఏ విధముగా మారియుండెను ?

3. ఖాళీలను పూరింపుము –

(క) నిజం ఉల్‌ముల్క్ ——— యొక్క గవర్నరుగా నియమించబడి యుండెను.

(ఖ) మయూర సింహాసనమును ——— నిర్మించియుండిరి.

(గ) శాహూజీని ——— బంధించి యుండెను.

(ఘ) క్రీ.శ.1615 లో ——— ఆంగ్ల రాయభారిగా భారతదేశమునకు వచ్చియుండెను.

(ఙ) పాండిచేరి నందు సైనిక శిబిరాన్ని ——— స్థాపించియుండిరి.

(చ) ఆంగ్ల సైన్యాధ్యక్షుడు ఫ్రెంచి వర్తక కేంద్రమైన చందన నగరమును వశపరచుకొని యుండెను.

(ఛ) 'చీకటి గది హత్య' ను ——— చేయించి యుండెను.

(జ) బక్సార్ యుద్ధము తరువాత సుజావుద్దౌలా ఈష్టిండియా కంపెనీని ——— మరియు ——— లకు అప్పగించియుండెను.

(ఝ) హైదర్ ఆలీ క్రీ.శ. ——— నందు మైసూర్ పరిపాలకుడయ్యెను.

(ఞ) వెలస్లీ ——— పద్ధతిని ప్రవేశ పెట్టి యుండెను.

4. గీతలున్న పదములను మార్చకుండా తప్పులున్న సరిదిద్దుము.

(క) టిప్పు సుల్తాను కర్నల్ బేరింగ్ ను ఓడించి శ్రీరంగపట్టణమును వశపరచుకొనెను.

(ఖ) నియంత్రణ చట్టము భారతదేశ పార్లమెంటు నందు ఆమోదించబడినది.

(గ) నాదిర్షా ను మొగలు సైన్యము లాహోరు వద్ద ఎదిరించియుండెను.

(ఘ) ఫోర్ట్ సెంట్ జార్జ్ కలకత్తానందు గలదు.

(ఙ) వజీర్ పదవి మొగలుల పరిపాలనా కాలములో పన్నులు వసూలు చేయు అధికారిని తెలియజేయును.

5. 'క' స్తంభమునందుగల పదములతో 'ఖ' స్తంభ మునందు గల పదములను జతపరచుము.

| 'క' స్తంభము | 'ఖ' స్తంభము |
|---|---|
| తారాబాయి | ఫ్రెంచి పరిపాలకుడు |
| ఎలిజబెత్ | సైన్యాధ్యక్షుడు |
| ద్యూప్లే | కొల్హాపూర్ పరిపాలకుడు |
| నాదిర్షా | ఇంగ్లాండు పరిపాలకుడు |

6. ప్రశ్న క్రిందగల జవాబులలో సరిషైన జవాబును ఎంచి వ్రాయుము.

(క) "కులి ఖాన్" బిరుదును ఎవరు పొందియుండిరి ?

(i) నాదీర్షా (ii) నిజాం - ఉల్ ముల్క్

(iii) సాదత్ ఖాన్ (iv) చెంగీజ్ ఖాన్

(ఖ) శిక్కులు ఎన్ని సంఘములుగా ఏర్పడియుండిరి ?

(i) 11 (ii) 12

(iii) 13 (iv) 14

(గ) మొదటి కర్ణాటక యుదంధము యొక్క కాలపరిమితి ఎంత ?

(i) 1740 - 1748 (ii) 1750 - 1754

(iii) 1758 - 1760 (iv) 1757 - 1760

7. బ్రాకెట్లనందలి సరిమైన పదము లేదా సంఖ్యను ఎంచి ఖాళీలకు పూరింపుము

(క) భారతదేశాన్ని ---- కనుగొని యుండెను.

(వాస్కోడగామా, ఆల్‌బుకార్క్, కొలంబస్, కేప్టెన్ కుక్)

(ఖ) ప్లాసీ యుద్ధమునందు ---- యొక్క విశ్వాసఘాతుకము వలన సిరాజువుద్దౌలా ఓడియుండెను.

(గ) టిప్పు సుల్తాను ---- సంవత్సరములో యుద్ధమున మరణించియుండెను.

(1790, 1761, 1799, 1800)

# రెండవ అధ్యాయము

## భారత దేశమునందు ఆంగ్ల పరిపాలనా ప్రభావము

క్రీ.శ. 1757 లో బెంగాల్ నవాబుయైన సిరాజవుద్దౌలా ప్లాసీ వద్ద ఆంగ్ల ఈష్టిండియా కంపెనీ చే యుద్ధములో ఓడిపోయి యుండెను. ఇది ప్లాసీ యుద్ధముగా పిలువబడినది. యుద్ధములో గెలిచిన తరువాత ఆంగ్లేయులు మొదట బెంగాల్ నందు పరిపాలన ప్రారంభించి యుండిరి, తరువాత మెల్లమెల్లగా దేశమంతటా విస్తరింపజేసియుండిరి. మొదట ఈష్టిండియా కంపెనీ వర్తక వ్యాపారము కొరకు భారత దేశమునకు వచ్చియుండెను. కాని దేశముయొక్క రాజకీయ బలహీనతలను అవకాశముగా తీసుకొని తరువాత పరిపాలన చేయసాగిరి. ప్లాసీ యుద్ధమునకు వంద సంవత్సరముల తరువాత అనగా క్రీ.శ. 1857 నందు ప్రారంభమైన విప్లవమునాటికి భారత దేశము అంత ఆంగ్లేయుల పరిపాలనా వశమయ్యెను.

ఆంగ్లేయులకు ముందు పరిపాలకులైన తురుష్కులు మరియు మొగలుల పరిపాలనకు ఆంగ్లేయుల పరిపాలన పూర్తి విరుద్ధముగా యుండెను. ఇంగ్లాండు కొరకు భారత దేశము నుండి అదిక ధనసంపదను తీసుకొనిపోవుట ఆంగ్ల పరిపాలకుల ముఖ్య ఉద్దేశ్యమై యుండెను. ఆ సమయములో ఇంగ్లాండునందు పారిశ్రామిక విప్లవము ప్రారంభమై యుండెను. క్రొత్త క్రొత్త కర్మాగారములు ఏర్పాటుచేయుటకు అవసరమైన ముడిసరుకు భారత దేశమునుండి సేకరించినది.

**మీకు తెలుసా ?**

పారిశ్రామిక రంగమునందు ఒక యుగాంతక సమూల మార్పును పారిశ్రామక విప్లవము అని అందురు. పద్దెనిమిదివ శతాబ్ధమునందు పారిశ్రామిక రంగములో కొన్ని కొత్త ఆవిష్కరణలు జరిగినందువలన మానవ జాతి యొక్క జీవన విధానమునందు సంపూర్ణమైన మార్పు జరిగియుండెను. పారిశ్రామిక విప్లవమునకు ముందు ప్రజలు తమయొక్క నిత్యము వినియోగించు వస్తువులను చేతి ద్వారా తయారుచేయు చుండిరి. 1764 లో జేమ్స్ హారగ్రీవ్స్ యొక్క స్పిన్నింగ్ జెని, 1779 లో సాముయల్ క్రంప్టన్ యొక్క స్పిన్నింగ్ మ్యూల్, 1785 లో ఎడ్మండ్ కార్ట్రైట్ యొక్క పవర్ లూమ్, 1785 లో న్యూకమెన్ యొక్క స్టీమ్ ఇంజను మరియు జేమ్స్వాట్ యొక్క ఆవిరిశక్తి మొదలగునవి ఒక క్రొత్త యంత్రయుగమును సృష్టించినవి.

కర్మాగారములయందు ఉత్పత్తియైన వస్తువులు విక్రయించుట కొరకు భారత దేశమునందు రంగము తయారు చేయబడినది. అవసరమైన ముడిసరకులు మరియు ఆహారపదార్థములు కూడ అధిక పరిమాణములో భారతదేశము నుండి ఎగుమతి చేయబడు చుండెను. ఆగ్లేయులు దేశమునందు పరిపాలనా ముసుగులో భారత దేశమునుండి ఈ విధముగా ధనసంపదను తీసుకొని పోవుట సులభమయ్యెను. తురుష్కులు మరియు మొగలులు భారత దేశమును తమయొక్క నివాస స్థలమని భావించి పరిపాలన చేయుచుండిరి. కాని ఆంగ్లేయుల పరిపాలనలో భారతదేశము ఒక వలస రాజ్యము అయ్యెను. ఇంగ్లాండు యొక్క స్వార్థము కొరకు భారత దేశము యొక్క విద్య, సంస్కృతి మరియు ఆర్థిక విధానమునందు మార్పులు చేయబడెను. సమాజములో అన్ని రంగములయందు ఒక సమూలమైన మార్పులు చేయనియెడల ఆంగ్లేయుల కొరకు భారతదేశ పరిపాలన లాభదాయకము కాదని ఆంగ్ల ప్రభుత్వము తెలుసుకొనియుండెను.

**విద్య :– ఆంగ్ల పరిపాలన కు ముందు భారతదేశములో వాడుకలో యున్న విద్య:**

మద్రాసా మరియు మకతబులు ముస్లిములు కొరకు మరియు వీధి బడులు, మఠములు మరియు టోల్ లు హిందువుల కొరకు ముఖ్యమైన సాంప్రదాయ విద్యా కేంద్రములుగా యుండెను.

**మీ కొరకు పని**

మీ ప్రాంతములో స్థాపించబడిన ఏదైనా ఒక పరిశ్రమ వలన చుట్టు ప్రక్కల యందు ఏ ఏ మార్పుల జరిగి యున్నవో దానినిగమనించుము.

మద్రాసా, మకతలయందు ముఖ్యముగా అరబ్బి పారశీక భాషలలో మరియు మఠములు, టోల్ ల యందు సంస్కృత విద్యాబోధనలు జరుగుచుండెను, వీధి బడులయందు ప్రాంతీయ భాషలో విద్యాబోధన జరుగుచుండెను.ధర్మ శాస్త్రములు మినహా గణితము మరియు తర్క శాస్త్రములు యిచ్చట ముఖ్య విషయ ములుగా యుండేవి.

**నూతన విద్యా విధనము :**

విద్యారంగములో ఆగ్ల పరిపాలనా ప్రభావము అధికముగా యుండెను. ఆ కాలములో దేశములో సాంప్రదాయక రీతిలో విద్యాబోధన జరుగుచుండేది. వీధి బడులు, మద్రసాలు, మకతబులు,

మఠములు మరియు టోల్ లు మొదలగునవి ఊరూరి స్థాపించబడి యుండెను. వాటియందు ముఖ్యముగా అక్షర విద్య, గణితము, భాష, వేదాంతము మొదలగువాటిని బోధించుచుండిరి. ఆంగ్ల పరిపాలన ప్రారంభమైన తరువాత సుమారు అర్ధశతాబ్దమువరకు ప్రభుత్వము సాంప్రదాయ విద్యకు బదులుగా ఆధునిక విద్యను నేర్పించుటకు ఎటువంటి ప్రయత్నములు చేయలేదు. ఈస్టిండియా కంపెనీ వంటి ఒక లాభదాయకమైన వ్యాపార సంస్థ చేతిలో ప్రభుత్వము నియత్రించబడి యుండెను. ఆధునిక విద్యయొక్క వ్యాప్తి వలన కంపెనీకు లాభము కలుగునని ప్రభుత్వము భావించలేకుండెను. లేనియెడల అవసరమైనచోట పరిపాలనను నిర్వహించుట కష్టమయ్యెను. ఈ కారణము వలన ప్రారంభమునందు విద్యా వ్యాప్తికొరకు దేశమునందలి సాంప్రదాయక స్వదేశీ విద్యకు కొంత సహకారము ఈయబడినది ఉదాహరణకు, గవర్నర్ జనరల్ వారెన్ హేష్టింగ్స్ క్రీ.శ. 1781 లో కలకత్తా నందు ఒక మద్రాసాను నెలకొల్పెను. దీనికి పది సంవత్సరముల తరువాత జడనాథన డంకాన్ బెనారస్ నందు హిందూ చట్టము మరియ వేదాంత విద్యకొరకు ఒక సంస్కృత కళాశాలను స్థాపించెను.

ఇంగ్లాండునందు ఆధునిక విద్యావ్యాప్తి గొప్పగా జరుగుచుండగా భారతదేశమునందు సాంప్రదాయ విద్యకు సహాయపడుచున్నందు వలన ప్రభుత్వానికి క్రిష్టియన్ మిషనరీలు ఘోరముగా వ్యతిరేకించియుండెను. దేశము నందు సంస్కృత కళాశాలలు మరియు మద్రాసా విద్య అమలుజరిగినయెడల భారత దేశ ప్రజలు పాశ్చాత్య సంస్కృతి పట్ల ఆకర్షితులు కాజాలరని క్రిష్టియన్ మిషనరీలు భావించియుండెను. ప్రభుత్వము ఆధునిక విద్యను వ్యాప్తి చేసినయెడల విద్యావంతులు పాశ్చాత్య మతము, సంస్కృతి మరియు ఆచారవ్యవహారముల పట్ల ఆకర్షితులగుదురని వారు ఒత్తిడి చేసియుండిరి.

కీ.శ. 1813 లో ఇంగ్లాండునందు 'చార్టర్ చట్టము' ప్రవేశ పెట్ట బడెను. పారిశ్రామిక విప్లవము యొక్క అవసరములను తీర్చుట కొరకు భారత దేశము వంటి ఒక విశాలమైన వలసరాజ్యమునందు విద్య, సంస్కృతి మొదలగువాటియందు మార్పు తెచ్చుట అవసరమయ్యెను. చార్టర్ చట్టము ప్రకారము మొదట కంపెనీ ప్రభుత్వము ఆధునిక విజ్ఞాన విద్య వ్యాప్తిచేయుట కొరకు ఒక లక్షరూపాయిలు ఖర్చు పెట్టుటకు నిర్ణయించెను. ఈ సొమ్ము భారతదేశము అంతటా ఆధునిక విద్యను వ్యాప్తి చేయుట సముద్రములో శంఖముగా యుండెను కాని పది సంవత్సరములలో ఈ తక్కువ సొమ్మును కూడ ఖర్చు చేయలేక పోయిరి.

**చార్టర్ చట్టము:**

ఈస్టిండియా కంపెనీని తన ఆధీనములో యుంచుట కొరకు బ్రిటీష్ పార్లమెంటు వేర్వేరు సమయములలో అమలుచేయబడిన చట్టములలో యిది చెప్పుకోదగినది. మొదట చార్టర్ చట్టము 1793 లో అమలుచేయబడి యుండెను. తరువాత ప్రతీ ఇరువది సంవత్సరముల వ్యవధిలో 1813, 1833 మరియు కంపెనీ అంతమయ్యే ముందు చివరిసారిగా 1853 లో ఈ చట్టము అమలు జరిగియుండెను. 1813 లో అమలైన చార్టర్ చట్టము ప్రకారము క్రిష్టియన్ మిషనరీలకు భారతదేశమునందు మతము మరియు సంస్కృతిని ప్రచారము చేయుట కొరకు కంపెనీకు అనుమతి ఈయవలసి వచ్చెను.

**పాశ్చాత్య విద్యయొక్క ప్రారంభము :**

పంతొమ్మిదివ శతాబ్దము యొక్క మూడవ మరియు నాల్గవ దశకమునాటికి భారతదేశమునందు ఎటువంటి విద్యా విధానము అమలు చేయబడునో దానిని గూర్చి ఇంగ్లాండునందు మేధావి వర్గములమధ్య చర్చలు ప్రారంభమై యుండెను. వాటిలో ఒక వర్గము యొక్క అభిప్రాయము ప్రకారము భారతదేశమునందు ఆధునిక పాశ్చాత్య విద్యను వ్యాప్తిచేయవలయును. దీని వలన ఆధునిక విజ్ఞానము మరియు సమాజ శాస్త్రములకు సంబంధించిన జ్ఞానమును పొందుట సులభమగును.ఈ విద్యకొరకు భారతీయులు ఆంగ్ల సంస్కృతి పట్ల సులభముగా ఆకర్షితులగుదురు. దీని వలన ఆధునిక మేదావి వర్గము యొక్క, సహాయముతో భారతదేశమునందు ఆంగ్ల సామ్రాజ్యము బలపడును. మరియొక ప్రక్క రెండవ మేదావి వర్గము భారతదేశమునందు సాంప్రదాయక స్వదేశీవిద్య అదేవిధముగా యుండవలయునని భావించి యుండిరి. భారతీయులు ఆధునిక విద్యను నేర్పినయెడల వారియందు స్వాతంత్ర్య మరియు ప్రజాస్వామ్య భావలు ఏర్పడి ఆంగ్ల ప్రభుత్వమునకు వ్యతిరేకముగా అడుగులు వేయుదురు. రెండవది ఆధునిక విద్య పేరుతో ప్రభుత్వము ప్రజలయొక్క సాంప్రదాయాల యందు తలదూర్చినచో ప్రజలు దానిని సహించరు. మొత్తముపైన మేదావి వర్గములు రెండునూ ఆంగ్లసామ్రాజ్యము యొక్క స్వార్థమును దృష్టిలో పెట్టుకొని వాదనలు చేసియుండిరి. మరల విద్యయందు మాతృభాష యుక్క గొప్పతనమును ఎవరు ప్రాధాన్యత ఈయలేదు ఆధునిక విద్య కొరకు ఇంగ్లీషుకు బదులుగా మాతృభాషను మాధ్యమముగా సులభముగా గ్రహించ బడదని ఏవరూ తెలుసుకోలేక పోయిరి.

**లార్డు మెకాలె యొక్కవిధానము :**

క్రీ.శ.1835 లో కంపెని కార్యవర్గ పరిషత్ నందు న్యాయ సభ్యుడైన లార్డు మెకాలె భారత దేశమునందు ఆంగ్లమాధ్యమములో ఆధునిక పాశ్చాత్య విద్య అమలు జరుగునని ప్రభుత్వముయొక్క నిర్ణయమును వినిపించిచు యుండెను. అతని వాదన ప్రకారము భారతదేశములో ప్రాచీన విద్య అధికముగా లేకుండెను. అదేవిధముగా దేశము నందు ప్రజలకు సామాహికముగా ఆధునిక విద్యను అందించుట కొరకు యింత మొత్తములో ధనమును ఖర్చు చేయుటకు ప్రభుత్వము సుముఖముగా లేకుండెను. అందువలన కొద్దిమందికి మాత్రమే ఆంగ్ల మాధ్యమములో ఆధునిక పాశ్యాత్య విద్యను నేర్పినయెడల వారు వారియొక్క మాధ్యమములో విద్య మరియు జ్ఞానకాంతిని యితరుల వద్దకు చేరవేయుదురు. ఇదియేగాక కొద్ది మంది విద్యవంతులైనయెడల గుమస్తా మరియు క్రింది తరగతి పనులు చేయుట కొరకు సులభముగా మనుష్యులు లభించెదరు. ఇంగ్లాండునుండి గుమస్తాలను తెప్పించి భారతదేశ పరిపాలనా నిర్వహించుట చాలా వ్యయముతో కూడుకున్నదను విషయము మెకాలె బాగా గ్రహించియుండెను. మాతృభాష మాధ్యమముగా ఆధునిక మరియు పాశ్చాత్య విద్యను అందించియెడల మరియు ఇంగ్లీషును రెండవ భాషగా అధ్యయనము చేసినయెడల భారతదేశములో వలసరాజ్య విధానమునకు భంగము కలుగునని ప్రభుత్వమునకు తెలిసి యుండెను. అందువలన మాతృభాష విద్యపట్ల అధిక శ్రద్ధను చూపలేదు.



(లార్డు మెకాలె)

మెకాలె చే ప్రవేశపెట్టబడిన విద్యా విధానమును ఆంగ్ల ప్రభుత్వము చివర వరకు అమలు జరిపియుండెను. దీనిని భారతదేశమునందలి ఆధునిక విద్యా మేధావులు వ్యతిరేకించి యుండిరి. అనేకమంది ఆంగ్ల మేధావులు కూడ ప్రభుత్వము యొక్క ఈ విధానమును సమర్ధించలేదు. భారతదేశములో ప్రజలందరిని విద్యావంతులు చేయుట కొరకు ప్రభుత్వము భాధ్యత తీసుకోవలయునని వారు అభిప్రాయ పడియుండిరి. వలసరాజ్యవాదమైన ఆంగ్ల ప్రభుత్వము కూడ తన విధానము సరియైనదని వాదించలేక పోయినది. అందువలన క్రీ.శ. 1854 లో ఉడ్స్ డెస్పాచ్ పేరుతో విద్యా సంబంధమైన ఒక ప్రకటన పత్రమును ప్రభుత్వము తయారుచేసెను. కంపెనీ నియంత్రణ బోర్డుయొక్కఅధ్యక్షుడైన చార్లెస్ ఉడ్ దీనియొక్క రూపకర్త. ఈ ప్రకటన పత్రము ప్రకారము ప్రభుత్వము ప్రజావిద్యకు ప్రాధాన్యతను యిచ్చునని చెప్పబడి యుండెను. కేవలము పై స్థాయినందలి కొద్ది మంది ప్రజలకు విద్యావంతులుగా చేసి వారు సామాజిక విద్యా భాధ్యతను తీసుకొనెదరని చెప్పి ప్రభుత్వము తన బాధ్యతల నుండి తప్పించుకోను.ప్రతీ ప్రదేశము (రాష్ట్రము) నందు స్వతంత్ర విద్యా విభాగములు ఏర్పడెను. మరియు క్రీ.శ. 1857 లో కలకత్తా, బోంబే మరియు మద్రాసులయందు మూడు విశ్వ విద్యాలయకులు స్థాపించబడినవి. బెంగాల్ లో వ్రాయబడిన ప్రసిద్ధమైన 'ఆనందమఠము' నవలా రచయిత బంకిం చంద్ర ఛటర్జీ క్రీ.శ. 1868 లో భారతదేశములో విశ్వవిద్యాలయము బిరుదుపోందిన మొదటి భారతీయుడు. దీని తరువాత దేశములో అనేక ప్రాథమిక పాఠశాలలు కూడ స్థాపించబడినవి. ఒడిషానందు క్రీ.శ. 1868 లో మొదటిసారిగా కటక్‌లో ఒక కళాశాల ప్రారంభమైనది. అచ్చట కళాశాల విద్యయొక్క మొదటి రెండు సంవత్సరములు మాత్రమే చదువుకోను విధానము యుండెను. అచ్చట ఉత్తీర్ణమైన విద్యార్థులు బి.ఎ. డిగ్రీని పోందుట కొరకు కలకత్తా ప్రెసిడెన్సీ కళాశాలనందు చేరవలసివచ్చుచుండెను. తరువాత కాలములో కటక్ నందు ఈ కళాశాలను పేరుపొందిన ఆంగ్ల పాలకుడైన టి.ఇ. రెవెన్షా పేరుతో యిది రెవెన్షా కళాశాలగా పిలువబడినది.

**ఉడ్స్ డెస్పాచ్ :-**

ఇది కంపెనీ నియంత్రణ బోర్డుయొక్క అధ్యక్షుడైన చార్లెస్ ఉడ్ యొక్క అధ్యక్షతన తయారు చేయబడిన విద్యకు సంబంధించిన ఒక రిపోర్టు. బ్రిటీష్ పార్లమెంటు ఆదేశానుసారము ఈ విచారణ క్రీ.శ.1853 లో ప్రారంబమైయుండెను మరియు క్రీ.శ.1845 లో రిపోర్టు అందుజేయ బడియుండెను. ముందునుండి ప్రైవేటు వ్యయముతో నడుపబడుచున్న విద్యావిధానమును ప్రభుత్వ నియంత్రణకు తెచ్చుట కొరకు ఈ రిపోర్టునందు తీర్మానించ బడియుండెను. ఉడ్స్ డెస్పాచ్ తరువాత భారతదేశములో అధిక విద్యాసంస్థలను ఏర్పాటుచేయుటకు ప్రభుత్వము అనుమతిని యిచ్చియుండెను. క్రీ.శ. 1857లో విశ్వవిద్యాలయము స్థాపించబడి యుండెను దీని తరువాతు ఉన్నత విద్యాలయము (High School) ల స్థాపన మరియు భారతీయ భాషల విద్యాకూడ కొద్దిగా ప్రోత్సహించబడినది.

**సాంప్రదాయ విద్యల అధోగత :-**

ఆధునిక పాశ్చాత్య విద్యా విధానము అమలైన తరువాత వీధిబడులు, మక్తబు, మద్రాసాలు, టోల్ మొదలగు సాంప్రదాయ దేశీయ విద్యాకేంద్రములుయెడల అశ్రద్ధచూపబడినది.

ఈ విద్యాసంస్థలకు రాజులు మరియు జమిందారులు సహాయపడుచుండిరి. కాని వీరి వలె ఆంగ్ల ప్రభుత్వము ఎటువంటి సహకారము చేయలేదు. ప్రభుత్వము వీటిని ఆధునిక విజ్ఞానము మరియు సాహిత్యము మొదలగు విద్యలకొరకు కూడ వినియోగించ లేదు. దీనికి తోడుగా ప్రభుత్వ ఉద్యోగము పొందుట కొరకు ఆంగ్లభాషా జ్ఞానము తప్పనిసరి అని క్రీ.శ. 1844 లో ఒక నియమము వెలువడినది. అనగా సాంప్రదాయ విద్యా సంస్థలలో ఉత్తీర్ణుడైన విద్యార్థి ప్రభుత్వ ఉద్యోగము కొరకు అనర్హుడని అర్థము. క్రమముగా ఈ విద్యాసంస్థలు కనుమరుగైనవి.

ఆధునిక విద్యావ్యాప్తి కొరకు క్రిష్టియన్ మిషనరీలు అనేక స్కూళ్ళు మరియు కాలేజీలను స్థాపించి యుండెను. ఆధునిక విద్యవ్యాప్తి వలన సమాజము నందలి కుసంస్కారములు తగ్గి దేశాభివృద్ధి జరుగునని దేశమునందలి విద్యావంతులైన మేదావి వర్గము కూడ భావించి యుండెను. మరియొక ప్రక్క అధిక సంఖ్యలో స్కూళ్ళు, కాలేజీలు పెంచుటకు ప్రభుత్వము యిష్టపడకుండెను. కేవలము గుమస్తా వర్గమును తయారుచేసి పరిపాలను సులభముగా నడిపించవలయునను లక్ష్యము మాత్రమే వారికియుండెను. పాశ్చాత్య విద్యను అభ్యసించి విద్యావంతులు విదేశీ సంస్కృతి మరియు విదేశీ వస్తువులను ఆదరించెదరు. అందువలన భారతదేశములో విదేశీ వస్తువులకు ఆదరణ పెరుగును. ఇదియేగాక ఇంగ్లీషును విద్యామాధ్యమముగా ప్రచారము కూడ సులభమగునని ప్రభుత్వము భావించియుండెను.

నూతన విద్యావిధానము అమలుజరిగిన తరువాత తక్కువ ఖర్చుతో నడపబడుచున్న సాంప్రదాయ దేశీయ విద్యాసంస్థలు కనుమరుగైనవి. అదేవిధముగా ప్రభుత్వ సహకారము లేనిదే అధిక ఖర్చుతో కూడుకున్న కొత్త స్కూళ్ళు, కాలేజీలు స్థాపించుట కష్టమయ్యెను. ప్రభుత్వము విద్యావ్యాప్తి కొరకు అవసరమైన ఖర్చు చేయుటకు సముఖముగా లేకుండెను. క్రీ. శ. 1886 లో ప్రభుత్వము మొత్తము 47కోట్లు రూపాయిల ఆదాయములో కేవలము ఒక కోటి రూపాయిలు మాత్రమే విద్యకొరకు ఖర్చు చేసియుండెను.

**స్త్రీ విద్యపట్ల అశ్రద్ధ :**

నూతన విద్యా విధానమునందు స్త్రీ విద్యపట్ల అధిక శ్రద్ధ చూపలేదు. స్త్రీ విద్యవంతురాలైననూ కూడ ఇంటికే పరిమితముగును మరియు ఆఫీసులో గుమస్తా ఉద్యోగము చేయలేదు అను భావముతో ప్రభుత్వము స్త్రీ విద్యపట్ల అశ్రద్ధ చూపియుండెను. దీని ఫలితముగా క్రీ.శ. 1921 నాటిక దేశములో కేవలము 22శాతము మంది స్త్రీలు మాత్రమే విద్యవంతులైయుండిరి. ఒడిషానందు మొదటిసారిగా క్రీ.శ. 1873 లో కటక్‌వద్ద రెవెన్షా హిందూ బాలికల విద్యాలయము ప్రారంభమై యుండెను.

**సాంకేతిక విద్య :**

ఆంగ్ల ప్రభుత్వము విజ్ఞానము మరియు సాంకేతిక విద్యపట్ల కూడ అధిక శ్రద్ధ చూపలేదు. క్రీ.శ.1890 లో మొదటిసారిగా బాంబే విశ్వవిద్యాలయ మునందు విజ్ఞానమునందు స్నాతకోత్తర (Post graduate) డిగ్రీ ప్రవేశపెట్టబడినది. ఆ కాలములో పాఠశాల వలె కాలేజీలయందు కూడ ఒక విజ్ఞాన అధ్యాపకుడు పదార్థ విజ్ఞానము, రసాయనిక విజ్ఞానము మరియు జీవశాస్త్రము మొదలగు వాటినన్నింటిని ఒక్కడే బోధించు చుండెను. క్రీ.శ. 1875 నాటికి దేశము మొత్తమునైన కేవలము బోంబే, మద్రాసు మరియు కలకత్తా యందు మాత్రమే వైద్య కళాశాలలు యుండెను. ఒడిషానందు మొదటిసారిగా క్రీ.శ.1876 నందు కటక్ లో ఒక వైద్య కళశాల ప్రారంభమయ్యెను.

ఆంగ్ల పరిపాలనలో సాంకేతిక విద్య అధికముగా అభివృద్ధి చెందలేదు. ప్రభుత్వము మొదటిసారిగా ఉత్తర ప్రదేశ్ నందలి రూర్కి వద్ద ఒక ఇంజనీరింద్ కళాశాలను స్థాపించియుండెను కాని దానియందు కేవలము ఐరోపా విద్యార్థులకు మాత్రమే ప్రవేశ అర్హత యుండెను. క్రీ.శ. 1930 నాటికి దేశము మొత్తము కేవలము 10 ఇంజనీరింగు కళాశాలలు మాత్రమేయుండెను. కాని రెండవ ప్రపంచయుద్ధ సమయములో ఇంజనీరింగ్ విద్య యొక్క అవసరమును గుర్తించిన ప్రభుత్వము అనేక ఇంజనీరింగు కాలేజీలను స్థాపించివలసిన అవసరము ఏర్పడినది. ఒడిషా నందు మొదటిసారిగా క్రీ.శ 1884 లో బాలేశ్వర్ దగ్గర ఒక పారిశ్రామిక శిక్షణా కేంద్రము మరియు కటక్ నందు ఒక సర్వేస్కూలు స్థాపించబడియుండెను. సర్వే స్కూలు తరువాత కాలములో ఇంజనీరింగు స్కూలుగా మారియుండెను ప్రస్తుతము యిది భువనానంద ఒడిషా స్కూల్ ఆఫ్ ఇంజనీరింగుగా మారియున్నది. దేశీయ విధానమునందు మార్పు మరియు జాతీయ విద్య యొక్క,

**అభివృద్ధి :**

మొత్తముమైన చూడగా దేశమునందు సామాజిక స్థాయిలో ఒక వలస రాజ్య మార్పు తెచ్చుటకు ప్రభుత్వము ఒక నూతన విద్యవిధానమును ప్రవేశపెట్టెను. ఆంగ్ల వలసరాజ్య విధానముయొక్క ప్రయోజనము లను కాపాడుట దీనియొక్క ముఖ్య ఉద్దేశ్యము. దీనికొరకు సాంప్రదాయక దేశీయ విద్య అంతముకాసాగెను. ప్రభుత్వము విద్యకొరకు అవసరమైన ఖర్చు చేయనందువలన నిరక్షరాస్యత కూడ పెరిగియుండెను. స్త్రీ విద్య మరియు సాంకేతిక విద్య మాతృభాషా మాధ్య మములో భోధించనందువలన

సహజముగా జ్ఞానాభివృద్ధి కలుగలేదు. ఈ పొరపాటులు యున్ననూ నూతన విద్యావిధానము వలన దేశములో చాలామంచి కూడ జరిగింది. విద్యావంతులలో అనేకమంది మేధావులు ఒక నిర్దిష్టమైన వర్గముగా ప్రజాచైతన్యమునకు ప్రాతినిధిత్వమును వహించియుండిరి. మరియు జాతీయోద్యమములకు నాయకత్వమును వహించియుండిరి. పాశ్చాత్య ఆధునిక విచక్షణ చేసి వారు దేశము యొక్క స్వాభిమానము కొరకు గొంతెత్తియుండిరి. ఆంగ్లేయుల పరిపాలనకు సరియైన పత్యామ్నాయముగా ఈ మేదావి వర్గము ప్రజాభిమానమును పొందియుండిరి. అందువలనఆంగ్ల పరిపాలన తరువాత దేశము పాతకాలపు సామంతవాద శక్తుల చేతికి వెళ్ళకుండ ఈ జాతీయతావాద మేదావి వర్గముయొక్క నాయకత్వమును పొందియుండెను. తరువాత కాలములో దేశాభివృద్ధి కొరకు ఈ క్రొత్త విద్యావిధానము పునాదిని గట్టిపరచినది. ఆంగ్ల ప్రభుత్వము వలస రాజ్యముల ప్రయోజనముల కొరకు విద్యా విధానమును ప్రారంభించి యుండెను. కాని దీని అనేక మంచి పరిణామములు కూడ భారతదేశములో కనిపించినవి. క్రొత్త స్కూళ్ళు, కాలేజీలు దేశమంత అభివృద్ధి చెందుట కొరకు తరువాత కాలములో మార్గము సుగమమైనది.

**స్త్రీ మరియు సంస్కరణలు:**

చాలా దినములనుండి భారతదేశము యొక్క సమాజ జీవితములో జాతి భేదములు, బాల్యవివాహాలం, సతీసహగమనము మరియు నరబలులు మొదలగు అనేక దురాచారములు వాడుకలో యుండెడివి. ఆంగ్లేయులు తమ దేశము నందు యిటువంటి ఆచారములు చూడలేదు. దేశము యొక్క అధోగతికి వారు వీటిని కారణములుగా చూపియుండిరి. కారణమేమనగా వీటి వెనుక ఎటువంటి శాస్త్రీయపరమైన కారణములు లేకుండెను. కాని పరిపాలన ప్రారంభ దశలోవిరోధమగుదురను భయముతో ప్రభుత్వము దీనియందు తలదూర్చలేదు. తరువాత కాలములో ఇంగ్లాండునందు పారిశ్రామిక విప్లవము వచ్చియుండెను. భారతదేశము వంటి ఒకవిశాలమైన వలసరాజ్యమునకు పాశ్చాత్య సంస్కృతి వైపు త్రిప్పుట కొరకు సామాజిక సాంప్రదాయ ములయందు తలదూర్చు అవసరము ఏర్పడినది. ఏ సామాజిక దురాచారములయందు జోక్యము చేషినయెడల ఆంంగ్లేయులకు ప్రయోజనము చేకూరునో కేవలము వాటియందు మాత్రమే జోక్యము చేసుకొనెను. జాతి భేదమువంటి దురాచారమునకు అధిక ప్రాధాన్యతను ఈయలేదు. కారణము ఏమనగా ప్రజల మధ్యభేద భావములను ఏర్పరచుటకు యిది సహాయపడియుండెను మరియు భేదభావము వలన ప్రజలు ఆంగ్లేయులకు వ్యతిరేకముగా ఏకము కాలేక పోయిరి. అనగా జాతి భేదములు యున్నయెడల వలస రాజ్యముయొక్క ప్రయోజనములను పొందవచ్చును.

> మీ కొరకు పని :
>
> సాంప్రదాయ విద్య స్థానములో పాశ్చాత్య విద్యయొక్క అమలుకు అనుకూలముగా మరియు వ్యతిరేకముగా ఒక చర్చా వేదికను ఏర్పాటు చేయుము.

ముఖ్యముగా ఉత్తర భారతదేశము మరియు బెంగాల్ రాష్ట్రములయందు అగ్రవర్ణములు మరియు ఉన్నత వర్గము కు చెందిన కుటుంబములలో సతీసహగమనము అను ఒక దురాచారము వాడుకలో యుండెడిది. ఈ ఆచారము ప్రకారము భర్త చనిపోయినయెడల భర్త చితిపై భార్యను కూడ పడవేసి దహనము చేసెడివారు. ఈ విధముగా దహనమైన స్త్రీ ని సతిగా పేరుపెట్టెడివారు. క్రీ.శ. 1815 నుండి 1818 వ సంవత్సరములమధ్యకేవలము బెంగాల్ నందు మాత్రమే 800మంది స్త్రీలు సతీసహగమనము దురాచారానికి బలైయుండిరి. సమాజములో రక్షణశీల వర్గమ దీనిని ఎంతగా సమర్థించిందంటే మొగలు చక్రవర్తులు అక్బర్, ఔరంగజేబు మరియు మరాఠీ పీష్వాలు, జైపూర్ రాజైన జయసింహుడు కూడ దీన్ని రూపుమాపుటకు ప్రయత్నించి విఫలమైయుండిరి.

పంతొమ్మిదివ శతాబ్దమునందు ఆంగ్లేయులు ఈ అమానుషమైన దురాచారాన్ని రూపుమాపుటకు కృతనిశ్చయులైరి.



(విలియం బెంటిక్)

క్రీ. శ.1829 లో గవర్నర్ జనరల్ విలియం బెంటిక్ సతీసహగమనమును చట్టపరముగా నేరమని ప్రకటించి యుండెను ప్రభుత్వము యొక్క ఆదేశమునకు వ్యతిరేకముగా ఎంతోమంది సతీసహగమనకు యొక్క సమర్థకులు దీనికి వ్యతిరేకించినా కుడ అతను తలవంచలేదు.

కన్యను హత్యచెయడము అనునది మరియొక్క అమానుషమైన దురాచారము. ముఖ్యముగా రాజపుత్ర వంశము మరియు మరికొన్ని జాతులు ఆడసంతానమును సులభముగా అంగీకరించకుండిరి. యుద్ధము నందు పురుషులు అధిక సంఖ్యలో మరణించుచున్నందు వలన కన్యలకు వివాహము చేయుట ఒక సమస్యగా భావించుచుండిరి. అదేవిధముగా వరకట్నము కూడ ఆడపిల్ల వివాహమునకు ఒక సమస్యగా యుండెను. వ్యవసాయమునకు అవసరమైన విధాముగా కష్టపడుటకు కూడ ఆడ సంతానము ఉపయోగపడరని కూడభావించుచుండిరి. ఈ కారణము వలన ఆడపిల్లను శిశువుగా

యున్నప్పుడే హత్య చేయుట ఒక ఆచారముగా మారి యుండెను. కన్నెపిల్లలను హత్య చేయుటకు వ్యతిరేకముగా మొదట క్రీ.శ.1814లో ప్రభుత్వము నిషేధించి ఆదేశములను కఠినముగా అమలుపరచబడి యుండెను. ఇవియేగాక కొన్ని ఆదివాసి ప్రాంతముల యందు యున్న నరబలి ఆచారమును కూడ ప్రభుత్వము ఆపివేసి యుండెను. క్రీ. శ. 1856 ఒక చట్టము ప్రవేశపెట్టి వితంతు వివాహము చట్టసమ్మతమని ప్రకటించియుండెను.

ఒక్క వివాహ దురాచారమును రూపుమాపు దిశగా సాగే చర్యలలో భాగముగా క్రీ.శ. 1872 లో దేశియ వివాహ చట్టము మరియు క్రీ.శ.1891లో "సమ్మతిని తెలియజేయు వయస్సు చట్టము" అమలు చేయలడియుడెను. తరువాత క్రీ.శ.1930 శారదా చట్టమునందు పురుషులకొరకు కనిష్ఠ వివాహ వయస్సు 21 మరియు స్త్రీలకొరకు 18 సంవత్సరములగా నిర్ధారించబడినది.

ఆంగ్లేయులు సామాజిక దురాచారములు రూపుమాపుట వెనుక తమయొక్క వలస రాజ్యము యొక్క ప్రయోజనములు కూడ కొంత భాగము గలదు. మొదటిది వీరు జాతిబేధములు వంటి దురాచారములపై దృష్టిపెట్టలేదు. కారణ మేమనగా వాటి వలన ప్రభుత్వమునకు ఎటువంటి ప్రయోజనము యుండదు. రెండవది సమాజ సంస్కరణలు వలన భారతదేశాన్ని పాశ్చాత్యదేశములుకు అనుకరించునదిగా చేయుట సులభముగును. మూడవది భారతదేశమునంలి విద్యావంతులైన మేధావులు మరియు క్రిష్టియన్ మతస్థులు కూడ ప్రభుత్వమునకు సమర్థించెదరు. రాజారామమోహన్ రాయే మరియు ఈశ్వర చంద్ర విద్యసాగర్ మొదలగు ఆలోచనా పరులు వ్యక్తిత్వము ఈ దురాచారములను నిర్మూలించుటకు సంఘ సంస్కరణోల్యమము ప్రారంభించి యుండిరి. ప్రభుత్వము తగు చర్యలు తీసుకొనుట వలన వీరు ప్రభుత్వమునకు ఎనలేని సహకారమును అందజేసి యుండిరి. వారి సహాయసహకారములు లేనిదే ప్రభుత్వము ఈసంస్కరణలను విజయవంతముగా చేయలేకుండెడిది. దీనిని నిస్సందేహముగా చెప్పవచ్చును. ముఖ్యముగా బాల్యవివాహములు వంటి సాంఘిక దురాచారములు నిర్మూలించుటకు ప్రభుత్వము చట్టములు అమలు చేసిననూ సాంఘిక సంస్కర్తల ఉద్యమము ఆ దిశగా అధిక కృషి చేసియుండెను.

**భారతీయ నవజాగరణ–సాంఘిక–మతసంస్కరణ ఉద్యమములు:**

క్రొత్త విద్యవిధానము అమలులోకి వచ్చిన తరువాత పంతొమ్మిదివ శతాబ్దమునందు దేశములో ఒక ఆధునిక విద్యావేత్తల మేధవి వర్గము అభ్యుదయము చెందియుండెను. ఈవర్గము వారి సంఖ్య అధికముగా లేకుండెను కాని పాశ్చాత్య మరియు ఆధునిక ఆలోచనా విధానముతో ఈ వర్గము దేశముయొక్క సామాజిక మరియు సామూహిక అభివృద్ధి విషయము అలోచించసాగెను. మరియు దేశము యొక్క అధోగతికి సాంఘిక దురాచారములు ముఖ్య కారణమని భావించియుండిరి. దేశమును ఒక ఆధునిక మరియు అభివృద్ధి గాంచిన దేశముగా తయారు చేయవలయున న్నయెడల విద్యయొక్క వ్యాప్తితోపాటు దురాచారములను నిర్మూలించుటకు ఈ మేధావులు సంస్కారవంతమైన పాత్రను పోషించి ప్రజలయందు చైతన్యమును కలిగించియుండిరి. మరియు దురాచారములను నిర్మూలించుటకు ఆంగ్ల ప్రభుత్వమునకు సహాయపడియుండిరి.

**రాజారామ మోహన్ రాయ్ మరియు బ్రహ్మసమాజము :**

పంతోద్మిదివ శతాబ్దమునందు ప్రారంభ మైన సంఘసంస్కరదో ద్యమమునకు రాజారామ మోహన్ రాయ్ ముఖ్యుడు. మతము నందు దురాచారముల ప్రవేశము భారతీయ సమాజము యొక్క దుర్గతికి కారణమని అతను తెలుసుకొని యుండెను. అందువలన సమాజమునందు సంస్కరణలు తెచ్చుట కొరకు అతను కలకత్తా (కోల్కత్తా) నందు క్రీ.శ. 1828 లో బ్రహ్మ సభను స్థాపించి యుండెను. ఇది క్రీ.శ. 1830 లో బహ్మ సమాజముగా పిలువబడెను. ఈ సమాజము విగ్రహారాధన, సతీసహగమనము, బహు వివాహ ఆచారము, జాతిభేదములు మరియు పరదా (ముసుగు) ఆచారములను వ్యతిరేకంచి యుండెను. స్త్రీ విద్య వ్యాప్తికొరకు మరియు సతీసహగమనము నిర్మూలించుటకు ప్రభుత్వమునకు సహాయపడుచుండెను. కేశవచంద్రసేన్ మరియు మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్ అను మరియిద్దరు బ్రహ్మసమాజములో ప్రసిద్ధిగాంచిన సంస్కర్తలు. సంస్కరణోద్యమమును వ్యాపింపజేయుట కొరకు మద్రసు (చెన్నై) మరియు బోంబే (ముంబాయి) ల యందు దీనియొక్క శాఖలు ఏర్పడియుండెను.



(రాజారామ మోహన రాయ్)

రాజారామమోహన రాయ్ సంస్కృతము, పార్సీ, అరబ్బీ, హిందీ, ఇంగ్లీషు, లాటిన్, పారశీకము మరియు బెంగాలీ భాషలయందు పాండిత్యము కలిగియుండెను. ప్రాచ్య మరియు పాశ్చాత్య వేదాంతములను సమన్వయముగా అధ్యయనము చేయకుండా సహజ జ్ఞానము లభించదని అతను చెప్పియుండెను.

**స్వామి వివేకానంద మరియు రామకృష్ణ మిషన్:**



(రామకృష్ణ పరమహంస

తన గురువైన రామకృష్ణ పరమహంస పేరుతో స్వామి వివేకానంద క్రీ.శ. 1897లో సమాజ సంస్కరణ కొరకు రామకృష్ణ మిషన్ ను స్థాపించి యుండెను. వివేకానందుడు ఒక మానవతావాది. మానవ సేవమే మాధవ సేవ అని అతను చెప్పియుండెను. సమాజములో సమానత్వము, వ్యక్తిగత స్వాతంత్ర్యము మరియు స్వేచ్ఛాపరమైన ఆలోచనలను గౌరవము ఈయవలయునన్న యెడల జాతి భేదములు, దురాచారములు మరియు మూఢ నమ్మకములను వ్యతిరేకించాలను అతను వాదించి యుండెను. మానవ సేవను మత సంస్కరణలయొక్క మూలాధారముగా చేయుట కొరకు రామకృష్ణ మిషను అనేక సంఖ్యలో పాఠశాలలు, ఆసుపత్రులు, గ్రంథాలయములు మరియు అనాథాశ్రమములును స్థాపించియుండెను.



(స్వామీ వివేకానంద)

**మహదేవ గోవింద రాణాడే మరియు ప్రార్థనా సమాజము:** మతము మరియు సమాజమును దురాచారముల నుండి విముక్తి చేయు ఆలోచనా విధానము బెంగాల్ నుండి ప్రారంభమై దేశము నందలి యితర ప్రాంతములకు వ్యాపించి యుండెను. మహదేవ గోవింద రాణాడే బోంబే వద్ద క్రీ.శ.1867లో ప్రార్థనా సమాజము స్థాపించియుండెను. రామకృష్ణ భండార్కర్ అతని యొక్క ముఖ్యమైన సహచరునిగా యుండెను. ప్రార్థనా సమజాము జాతి భేదములు మరియు అంటరానితనమను తీవ్రముగా వ్యతిరేకించి యుండెను. మరియు వితంతు వివాహములు, స్త్రీ విద్య మరియు హిందు – ముస్లిం ల ఐక్యతను గోప్పగా సమర్ధించి యుండెను. హిందు – ముస్లిం ల ఐక్యత లేకుండా భారత దేశమువంటి విశాలమైన దేశము యొక్క అభివృద్ధి అసంభవమని రాణాడే చెప్పియుండెను. ప్రజా. శ్రేయోభిలాషి జేయోతీరావ్ పూలె మరియు గోపాల హరి దేశముఖ్ అనువారు మహారాష్ట్రలో మరో యిద్దరు గొప్ప సంఘ సంస్కర్తలుగా యుండిరి.



(మహదేవ గోవింద రాణాడే)

> **మీకొరకు పని :**
> మీ స్థానిక ప్రాంతమునందు ఎటువంటి దురాచారములు గలవు వాటిని నిర్మూలించుటకు వార్తా పత్రికల ద్వారా ప్రజలకు చైతన్యపరచుడు.

**స్వామి దయానంద సరస్వతి (1824-1883) మరియు ఆర్య సమజాము:**



(స్వామీ దయానంద సరస్వతి)

పడమర మరియు ఉత్తర భారతదేశమునందు దయానంద సరస్వతి మతము మరియు సాంఘిక సంస్కరణోద్యమును వ్యాపింపజేసి యుండెను. దీని కొరకు అతను క్రీ.శ. 1875లో ఆర్యసమాజమును స్థాపించి యుండెను. దయానంద సరస్వతి యొక్క అభిప్రాయము ప్రకారము సమస్త జ్ఞనములకు మూల వనరులు వేదముసు. వాటియందు దురాచారములు మరియు మూఢ నమ్మకములకు చోటు లేదు వేదముల ప్రచారకునిగా అతను జాతి భేదములు, బాల్య వివాహములు మరియు సాంఘిక భేద భావములకు వ్యతిరేకించి యుండెను. మరియు వితంతు వివాహములను బలముగా సమర్ధించి యుండెను.

**ఒడిషనందు సంఘసంస్కరణోద్యమము :**

> **మీకు తెలుసా ?**
> ఈశ్వర చంద్ర విద్యాసాగర, కేరళకు చెందిన నారాయణ గురు మొదలగు అనేకమంది సంస్కర్తలు ఈ కాలములో సంఘ సంస్కరణోద్యమమును తీవ్రతరము చేసియుండిరి.



(ఫకీర్ మోహన్ సేనపతి)

ఒడిషానందు ఫకీరు మోహన సేనపతి, మధుసూదన రావు మరియు ప్యారీమోహన ఆచార్య మొదలగు వారు తమయొక్క రచనల ద్వారా బాల్య వివాహము ను తీవ్రముగా వ్యతిరేకించి యుండిరి. మరియు వితంతు వివాహము, స్త్రీవిద్య మరియు మాతృభాష మాధ్యముగా విద్యా వ్యాప్తి కొరకు వాదించి యుండిరి.

పంతొమ్మిదివ శతాబ్దము యొక్క రెండవ భాగమునందు హరిహర దాసశర్మ అను పేరుగల ఒక పండితుడు సంస్కృతముతో పాటుగా ఇంగ్లీషు, గ్రీకు మరియు లాటిన్ మొదలగు భాషలయందు విద్యాభ్యాసము కొరకు పూరీ వద్ద ఒక క్రొత్త విధానములో సంస్కృత పాఠశాలను స్థాపించియుండెను ఆ కాలములో రక్షణశీల హిందువులు కాగితము మరియు కలము సహాయము అధ్యయనము చేసినమొదల జాతి తప్పిన వారగుదురని చెప్పుడివారు. దీనికి వ్యతిరేకముగా హరిహరుడు ప్రజలకు కాగితము-కలము వినియోగించుటకు ప్రోత్సాహించుచుండెను.

సాంఘిక-మత సంస్కరణోములయందు ఒక బలహీనత యుండెను. ఈ ఉద్యమముల కేవలము సమాజమునందల మధ్యతరగతి మరియు ఉన్న వర్గములవారికి మాత్రమే పరిమితమయ్యెను. సమాజమునందు సాధారణ వర్గములో దీని ప్రభావము అధికముగా లేకుండెను. రెండవది, ఈ సాంఘిక ఉద్యమముల వెనుక యున్న సంస్కర్తల యొక్క ఉద్దేశ్యములు ఆంగ్లే ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యములకు పూర్తిగా భిన్నముగ యుండెను. కొన్ని నిర్దిష్టమైన దురాచారములు నిర్మూలించుట కొరకు చట్టములు అమలు చేయునప్పుడు వలన రాజ్యముల స్వార్థప్రయోజనములు సాధించుట ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యముగా యుండెను. కాని సంఘసంస్కర్తలు దేశ నిర్మాణము మరియు దేశాభివృద్ధిని గూర్చి ఆకాంక్షించు చుండిరి. ఈ కారణముల వలన వారికి ప్రభుత్వమునుండి అవసరమైన మేరకు సహకారము లభించకుండెను. ఉదాహరణకు, సంఘుసంస్కర్తలు మాతృభాష మాధ్యమముగా ఆధునిక విద్య మరియు స్త్రీ విద్య యొక్క వ్యాప్తిని గూర్చి కోరుకొనియుండరి. కాని దాని కొరకు ప్రభుత్వము యొక్క సహకారము లభించకుండెను. పంతోమ్మిదివ శతాబ్ధమునందలి ఈ సంస్కరణోద్యమములు తరువాత కాలములో ప్రజల మనస్సులో తమ సంస్కృతి మరియు సాంఘిక ఆచారములలో యున్న అగౌరవమును పారద్రోలుటకు మరియు స్వతంత్ర పోరాటము నకు బలము చేకూర్చుపకు సహాయపడి యుండెను.

**మనము ఏమి నేర్చుకున్నాము ?**

- సతీసహాగమనము అను దురాచారము నిర్మూలించుట
- బ్రహ్మ సమాజము, ప్రార్థనా సమజము మరియు ఆర్యసమజము యొక్క గొప్పతనము
- సాంఘిక సంస్కర ణోద్యమముల ప్రభావము
- చార్టర్ యొక్క చట్టము అమలుచేయుట
- భారత దేశమునందు క్రొత్త విద్య విధనము
- స్త్రీ విద్య యొక్క గొప్పతనము.

## ప్రశ్నావళి

1. **సుమారుగా 75 పదములలో జవాబునిమ్ము.**

(క). సాంఘిక సంస్కరణోద్యమములు ఎందుకు ప్రారంభమైయుండెను.

(ఖ). ఒజిషా నందు సాంఘిక సంస్కరణోద్యమముగూర్చి వ్రాయుము.

(గ). శస్త్ర మరియు సాంకేతిక విద్యపట్ల ఆంగ్లయుల మనోభావములు గూర్చి వ్రయుము.

(ఘ). ఆంగ్ల పరిపాలనా కాలములో విద్యను గూర్చి ఆంగ్లేయుల మధ్య జరిగిన చర్చలను గూర్చి వ్రయుము.

(ఙ). స్వామి వివేకానంద ఆలోచనా విధానమును గూర్చి వ్రయుము.

2. క్రిందనీయబడిన ప్రశ్నలకు సుమారు 20 పదములలో జవాబును వ్రాయుము.

(క). సతీసహగమనము అనగా నేమి ?

(ఖ). ఆడ శిశువు (కన్య)ల హత్యకు గల ముఖ్య కారణము వేమి ?

(గ). బ్రహ్మ సమాజము స్థాపించుటకు గల ముఖ్య ఉద్దేశ్యమేమి ?

(ఘ). ప్రార్థనా సమాజమును ఎవరు, ఎందుకు ప్రారంభించియుండిరి ?

(ఙ). రామకృష్ణమిషను యొక్క స్థాపకుడు ఎవరు ?

3. ఖాళీలను పూరింపుము.

(క) ఉడ్స్‌డెస్పాచ్ —— సంవత్సరములో ఆమోదించబడియుడెను.

(ఖ) క్రీ.శ.1868లో ఒడిషనందు —— వద్ద మొదటి కళాశాల స్థాపించబడియుండెను.

(గ) కతకత్తాలో —— సంవత్సరమునందు విశ్వవిద్యాలయము స్థాపించబడియుండెను.

(ఘ) ఒడిషానందు మొదటి మెడికల్ స్కూల్ —— సంవత్సరము స్థాపించబడినది.

(ఙ) ఆర్యసమాజము —— సంవస్తరమునందు స్థాపించబడియుండెను.

4. క స్తంభముతో ఖ స్తంభమును జతపరచుము.

| క స్తంభము | ఖ స్తంభము |
|---|---|
| వివేకానందుడు | అహమ్మదియా ఉద్యమము |
| మహదేవ గోవింద రాణాడే | ఆర్యసమాజము |
| రాజా రామమోహాన రాయ్ | రామకృష్ణ మిషను |
| దయానంద సరస్వతి | బ్రహ్మ సమాజము |
| మిర్జా గులామ అహమ్మద్ | ప్రార్థనా సమాజము |

5. భారతీయ నవజాగరణయందు మత మరియు సాంఘిక సంస్కరణోర్యమములలో ముఖ్య పాత్రలను పోషించిం వారి యొక్క ఫోటోలను సేకరించి ఒక ఆల్బమును తయారు చేయుము.

❑

# మూడవ అధ్యాయము

## ఆంగ్ల పరిపాలనకు వ్యతిరేక

**జయీరాజగురు :**

అంగ్లేయులు భారతదేశమునకు వ్యాపారము చేయుట కొరకు వచ్చి మెల్ల మెల్లగా రాజకీయ వ్యాపారములో ప్రవేశించి యుండిరి. వారు ఒకటి తరువాత ఒకటి చొప్పున్న రాజ్యములను వారి సామ్రాజ్యములో కలుపుకొనసాగిరి. క్రీ.శ. 1803లో వారు ఒడిషాను వశపరచుకొని యుండిరి. దీనికి వ్యతిరేకత ఏర్పడియుండెను. ఖుర్ధాలో క్రీ.శ.1804 లో తిరుగుబాటు జరిగియుండెను. ఈ తిరుగుబాటునకు జయీ రాజగురు నాయకత్వము వహించియుండెను.

**బాల్యము :**

షాహీద్ జయీ రాజగురు 1739వ సంవత్సరము అక్టోబరు 29వ తేదీన అనగా పవిత్రమైన కార్తీక మాసము శుక్లపక్ష నవమి తిథియందు పూరీకి దగ్గరగా గల వీర హరేకృష్ణపురము అను గ్రామమునందు జన్మించియుండెను. అతని యొక్క తండ్రిపేరు చంద రాజగురు మరియు తల్లిపేరు హరమణి. వారి పూర్వీకులు ఖుర్ధారాజులకు కుల గురువులు మరియు ఆధ్యాత్మిక గురువులుగా యుండిరి. అందువలన సాంప్రదాయ పారంపర్యముగా వారికి 'రాజగురు' అని పిలుచుచుండిరి.

బాల్యమునందు జయీ రాజగురు సంస్కృతమునందు అపారమైన పాండిత్యమును సంపాదించియుండెను. అతను వేదములు పురాణములు మరియు మత గ్రంథములు మొదలగువాటిని అధ్యయనము చేసి వేలకువేల శ్లోకములు రచించినందువలన పండితులమధ్య అతనికి 'విద్వాన్' అను బిరుదు ఈయబడి యుండెను.

**రాజాస్థానములో ఆవిర్భావము :**

జయీ రాజగురు మొదట రాజా దివ్యసింహదేవ యొక్క ఆస్థానములో ఒక పండితునిగా నియమింపబడి యుండెను. అతని తండ్రియైన చంద రాజగురు మరణించిన తరువాత అతను మంత్రి మరియు రాజగురువుగా నియమింపబడెను. అతని యొక్క అపారమైన పాండిత్యమునకు ముగ్ధుడై అలాగడ రాజైన ధనంజయ హరిచందన జయదేవ అతనిని తన ఆస్థానమునకు తీసుకొని పోవుటకు ప్రయత్నించి యుండెను. కాని అతను వెళ్ళలేదు. రాజు దివ్యసింహ దేవ యొక్క మరణము తరువాత అతని కుమారుడైన రెండవ ముకుంద దేవ చిన్న వయస్సులో రాజు అయ్యెను. జయీ రాజగురు అతని యొక్క సంరక్షకునిగా యుండెను. అతను క్రీ.శ.1798లో పరిపాలనా నియంత్రణ అధికారము అంతయుగా తన ఆధీనములోనికి తీసుకొనెను. రాజా దివ్య సిహుని మరణము



జయీ రాజగురు

తరువాత చిన్న చిన్న రాజ్యముల మధ్యంతఃర్యుద్ధములు జరిగి యుండెను. రాజ్యములో దుర్భిక్షము ఎర్పడెను. ఇటువంటి కష్టకాలము మరియు సమస్యల కాలములో జయీ రాజగురు యొక్క పాత్ర గొప్ప ప్రాధాన్యతను కలిగియుండెను.

> **మీ కొరకు పని :**
> జయీ రాజగురు వంటి ఒడిషానందలి యితర విప్లవకారుల జాబితాను తయారుచేయుము.

**పరిపాలన మరియు సైనిక నిర్వాహణ :**

ఈ సమయములో ఖుర్ధా నందు పైకాలు ఏకమయ్యిరి. జయీ రాజగురు పైకాలుకు యుద్ధ విద్యయందు సరియైన శిక్షణ యిచ్చుట కొరకు వివిధ చోట్ల అఖడా శాలలను స్థాపించెను. పైకాలు దేశప్రేమయందు నిమగ్నులై యుండిరి. అంగ్లేయులు ఖుర్ధాను వశపరచుకొనుటకు మార్గములను వెతుకసాగిరి ఆంగ్ల పరిపాలకుడైన కర్నల్ హర్‌కోర్ట్ ఖుర్ధారాజునను వశము చేసుకొనుటకు కుట్రను



పైకాల అఖండాశాల

> **మీకు తెలుసా ?**
> యుద్ధ విద్యాసాలను నేర్చుకొను చోటును అఖడాశాల అని అందురు. అఖడాశాల యందు పైకాలు యుద్ధ విద్యలను నేర్చుకొని యుండిరి.

పన్ని నానా విధములైన ప్రలోభములను చూపించెను. ఒక లక్ష రూపాయిలు బహుమతిగా యిచ్చుటతో పాటు అతను కొల్పోయియున్న మరాఠీల ఆధీనములో యున్న రాహంగ, సరాయి, చబిశకుద మరియు లెంబాయి అను నాలుగు పరగణాలను తిరిగి పొందగలవని అతనికి ప్రలోభమును చూపించియుండిరి. రాజా ముకుంద దేవ్ ఆశకు లోబడియుండెను. అతను ఆంగ్లేయులకు సహాయపడియుండెను. ఆంగ్లేయూను నమ్మవద్దని జయీ రాజగురు అతనికి సలహా యిచ్చియుండెను. కాని రాజు వినలేదు. ఆంగ్లేయులు నమ్మకద్రోహము చేసియుండిరి. ముకుంద దేవ్ ఎటువంటి పరగణాలను పొందలేదు.

**ప్రతిచర్య మరియు యుద్ధము :**

ఆంగ్లే యులకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు జయీ రాజగురు ముకుంద దేవునికి సలహా యిచ్చియుండెను. రాజా ముకుంద దేవ్ ఆగ్లేయుల ఎటువంటి ఆదేశాలనూ మన్నించలేదు. అతను మరాఠీలయొక్క సహాయమును తీసుకొని ఖుర్ధానుండి ఆంగ్లేయులను తరిమివేయవలయునని నిర్ణయించి యుండెను. క్రీ.శ.1804వ సంవత్సరము అక్టోబరు నెలలో పైకా సైన్యము యొక్క సహాయముతో పిపిలి వద్ద ఆంగ్లేయులపై దండెత్తి యుండెను. కర్నల్ హార్‌కోర్ట్ మేజర్ ఫ్లెచర్‌ను మద్రాసునుండి సైన్యమునకు నాయికత్వము వహించి రావలసినదిగా ఆదేశించియుండెను. మేజర్ ఫ్లెచర్ అధికసైన్యముతో వచ్చియుండెను. సుమారుగా 3 వారములపాటు ఘోర యుద్ధము జరిగి యుండెను. పైకాలు వీరత్వముతో పోరాడి యుండిరి. ఆగ్లేయుల అత్యాధునిక యుద్ధనైపుణ్యము మరియు ఆయుధముల ముందు పైకాలు ఓటమిని అంగీకరించి యుండిరి. 1804వ సంవత్సరము డిసెంబరు 4వ తేదీన ఖుర్ధా ఆంగ్లేయుల వశమైయుండెను. రాజా రెండవ ముకుంద దేవ్ మరియు జయీరాజగురు దుర్గమును విడిచి పారిపోయి యుండిరి. డిసెంబరు 5వ తేదీన రాజును తొలగించినట్లు ప్రకటించి యుండిరి. అతి కష్టముతో జయీరాజగురును పట్టుకొని యుండిరి. బారబటి దుర్గములో ముకుంద దేవ్‌ను బంధీగా యుంచియుండిరి. తరువాత అతనిని విడుదల చేసి జగన్నాథ మందిరము బాధ్యతలను అప్పగించి పూరీనందు యుంచిరి.

**జయీ రాజగురు షహీద్ అయ్యెను :**

ఆగ్లేయులు విచారణ జరిపి జయీ రాజగురును దోషిగా నిర్ణయించిరి. దానికి శిక్షగా మేదినీపూర్ వద్ద ఒక మర్రిచెట్టు యొక్క రెండు కొమ్మలను దగ్గరగా చేసి దానిని అతనికి కట్టి అతి క్రూరముగా ఉరితీసియుడిరి. షహీద్ విప్లవకారుడైన జయీ రాజగురు యొక్క దేశప్రేమ, దేశభక్తి మరియు త్యాగములు మరువలేనివి.

మీ కొరకు పని :

మీ తరగతి ఉపాధ్యాయుని సహాయముతో జయీ రాజగురు యొక్క నాటకమును తయారు చేయుము.

**ఒడిషానందు పైకాల తిరుగుబాటు–1817 మరియు బక్సీజగబంధు యొక్క పాత్ర :**

ఆంగ్లేయులు క్రీ.శ. 1803లో ఒడిషా తీరప్రాంతమును వశపరచుకొని పరిపాలన మరాఠీల చేతినుండి ఆంగ్లేయులు చేతికి వెళ్ళియుండెను. జయీరాజగురు ఆంగ్లేయులరు వ్యతిరేకించి అమరుడు (షహీద్) అయ్యెను. దీని తరువాత రాజకీయ సామాజిక మరియు ఆర్థిక రంగములయందు అసంతృప్తి పెరిగి యుండెను. దీని వలన ఖుర్ధా నందు పైకాల తిరుగుబాటు జరిగి యుండెను. ఒడిషాలో మొగలులు మరియు మరాఠీల పరిపాలనా కాలములో పదాతి (కాల్బలము) సైన్యము యుండెను. వారు సాధారణ సమయములో వ్యవసాయ పనులు చేయుచుండిరి. మరియు యుద్ధ సమయములో సైన్యముగా యుద్ధము చేయుచుండిరి అందువలన వారిని పైకా అని పిలుచు చుండిరి. క్రిందగల కారణములు వలన పైకాలు ఆంగ్లేయులకు వ్యతిరేకముగా తిరుగు బాటును చేసియుండిరి.



(పైకాల తిరుగుబాటు)

**రాజకీయ కారణములు :**

ఆంగ్ల ప్రభుత్వము ఖుర్ధా రాజు మరియు అతని ప్రధానమంత్రి మెన జయీరాజగురు ఉరిశిక్షను విధించి యుండిరి. దీని వలన ప్రజలు అసంతృప్తిని కలిగియుండిరి.

**సామాజిక మరియు ఆర్థిక కారణములు :**

ఆంగ్ల పరిపాలకులు ఒడిషా ప్రజల పట్ల అన్యాయము చేసియుండిరి. దీని వలన వారు అసంతృప్తికలియుండిరి. సాధారణ ప్రజలు ఆర్థిక యిబ్బందులకు గురియై యుండిరి. వ్యవసాయమును వృత్తిగా చేసుకొని పైకాలు జీవించు చుండిరి. కాని యద్ధసమయములో వారు యుద్ధములో పాల్గొనెడువారైని పన్నులు చెల్లించకుండా భూమిని అనుభవించుచుండిరి. ఆంగ్లయులు ఒడిషాను వశపరచున్నాతరువాత ఆ భూమి కొరకు పన్నులను చెల్లించవలసి వచ్చును. పన్నులను వసులు వసూలు చేయనపుడు

ప్రభుత్వోద్యోగులు పైకాల పట్ల అన్యాయము అత్యాచారములు చేసియుండిరి. పన్నుల పరిమాణమును పెంచి యుండిరి. పంటలు పోయినప్పుడు కూడ అధిక పన్ను వసూలుచేయుచుండిరి. సాధారణ ప్రజలపట్ల కూడ పరిపాలకులు దయచూపలేదు.రాజుల కాలములో సముద్రపు గవ్వలు ద్రవ్యవినియోగ మాధ్యమముగా వాడుకలో యుండెను. ఆంగ్లేయులు రూపాయిల రూపములో పన్ను చెల్లించుటకు నిర్బంధించియుండిరి. రూపాయిలు చెల్లించనియెడల వారిని భూముల నుండి తొలగించియుండిరి.

ప్రభుత్వ శాసనములు మరియు ఒడిషా భాషలో అనువాదము చేసిడివారు కాదు. ఇవి బెంగాలి మరియు పార్శీ భాషలలో అనువాదించుచుండిరి. దీని వలన ప్రజల ప్రభుత్వ విధివిధానాలను తెలుసుకోంక పోయేవారు. దీనిని అవకాశముగా తీసుకొని పాలనాధికారులు మరియు పోలీసు ఉద్యోగులు ఒడియావారి పట్ల అత్యాచారము చేయుచుండిరి.

**మి కొరకు పని :**
పైకాలు వినియోగించిన ఆయుధములు, దుస్తులు మరియు యుద్ధ నైపుర్యము గూర్చిన వివరములను సేకరించుము.

స్వల్పకాలపు పన్నును వసూలుచేయు విధానము అమలులోకి వచ్చియుండెను. ఒడియా జమీందారులు సరియైన సమయములో పన్నులను చెల్లించలేక జమీందారీని కోల్పోయి యుండిరి. బెంగాల్ నందలి ధనిక వర్గమువారరు ఈ జమీందారీలను కొనియుండిరి. మీరు సాధారణ ప్రజల వద్దనుండి అధిక పరిమాణములో పనులను వసూలు చేయుచుండిరి. దీని వలన ప్రజలు ఆర్థిక యిబ్బందులలో పడియుండిరి. ప్రభుత్వము లవణము (ఉప్పు) విధానములో నియంతృత్వ ధోరణిని కలిగియుండెను. అంతకు ముందు వారు స్వేచ్ఛగా ఉప్పును తయారుచేసి వినియోగించుచుండిరి. ఆంగ్లేయుల పరిపాలన కాలములో ప్రజలు ఉప్పును తయారుచేసి వినియోగించు విధానమప్పు కోల్పోయి యుండిరి. ఉప్పు ధర ముందు కంటె 6 రెట్లు అధికమయ్యెను. ఉప్పు వంటి నిత్యావసర వస్తువును ప్రజలు కొనలేకపోయిరి. ప్రభుత్వము యొక్క ఉప్పు మరియు యితర ఆర్థిక విధానములాపై సాధారణ ప్రజలయందు అసంతృప్తి పెరిగియుండెను.

**మీ కొరకు పని**
ఒక గ్రామ సభను ఏర్పాటి చేసి ఉప్పు సమన్యను గూర్చి చర్చించుము.

**ప్రత్యక్ష కారణములు :**
ఆంగ్ల ప్రభుత్వము యొక్క పక్షపాత ధోరణి, తిరస్కార భావన, అన్యాయము, అత్యాచారములు, అధికారము దుర్నీతి, బెంగాలీ ఆఫీసరులయొక్క ఒడియా వారి పట్ల ప్రవర్తించే తీరు మరియు మొత్తమమైన సర్వరాకారుల యొక్క కుట్ర ప్రయత్నములో ఖుర్దా రాజు యొక్క సైనాధ్యక్ష్యుడు జగబంధును అతని యొక్క జమీందారీనండి తొలగిలచినందు వలన ఖుర్దానందు పైకాల తిరుగుబాటు జరిగియుంచెను.

**మీకు తెలుసా ?**
పన్నులకు వసూలుచేసి జమీందారు లేక ప్రభుత్వమునకు చెల్లించు ఉద్యోగులను సర్వరాకారులని అందురు.

**బక్సీ జగబంధు యొక్క పాత్ర :**


(బక్సీ జగబంధు)

బక్సీ జగబంధు యొక్క పూర్తి పేరు బక్సీ జగబంధు విద్యాధర భ్రమరవర రాయ మహాపాత్ర. 'బక్సీ' అనగా సైన్యాధ్యక్ష్యుడు అని అర్థము. ఆంగ్లేయుల కుట్ర వలన అతను రాజుగారి వద్దనుండి పొందియున్న చోడంగ మండలము యొక్క జాగీరును కోల్పోయియుండెను. అందువలన అతను కోపముతో యుండెను. అంతకు ముందునుండే పైకాలు మరియు సాధారణ ప్రజలు అసంతృప్తిగా యుండిరి. దీనిని అవకాశముగా తీసుకొని బక్సీ జగబంధు అసంతృప్తి పైకాలకు నాయకత్వము వహించియుండెను. జగబంధు పట్ల అన్యాయము జరిగియున్నదని తిరుగుబాటు ప్రజలు భావించియుండిరి. బక్సీ యొక్క నాయకత్వములో పైకాలు ఏకమైయుండిరి.

**మీకు తెలుసా ?**
సైనిక లేదా ఏదైన యితర పనులు చేయుట కొరకు బహావతిగా యిచ్చు భూమిని జాగీరు అని అందురు.

తిరుగుబాటు పైకాలు బాణాపూర్ పోలీసు స్టేషన్ ను ముట్టడించి యుండిరి. అనేకమంది పైకాలు మరియు సాధారణ ప్రజలు తిరుగుబాటునందు పాల్గోనియుండిరి. తిరుగుబాటుదారులు ఖజానాను లూటీ చేసియుండిరి. ప్రభుత్వోద్యోగులు ఆ చోటును వీడబెపెట్టి పారిపోయిరి. ఆంగ్ల ఉద్యోగులను అడవులయందు దాగోనియుండి ముట్టడించి యుండిరి. తిరుగుబాటుదారులు పూరీకు చేరుకొని రాజా రెండవ ముకుంద

దేవునను ఖుర్ధా రాజుగా ప్రకటించియుండిరి. అతనిని ఖుర్ధా తీసుకోని వెళ్ళుటకు ప్రయత్నించినందు వలన ఆంగ్ల ప్రభూత్వము అతనిని బారబటి దుర్గమునందు బంధించి యుండిరి. ఈ తిరుగుబాటు పూరీ జిల్లా నందలి బాణపూర్ పిపిలి మరియు గోప ప్రాంతములకు వ్యపించియుడెను. కటక్ జిల్లానందలి షకడ మరియు కుజంగ వరకు వ్యాపించియుండెను. తిరుగుబాటును అణచి వేయుటకు ఆంగ్లేయులు అన్నివిధాల ప్రయత్నించియుండిరి. అనేక మంది తిరుగుబాటుదారులు లొంగిపోయి యుండిరి. బక్సీజగబందు లొంగిపోలేదు. క్రీ.శ.1823లో అతని సంపద జప్తుచేయ బడియుండెను. అతను లొంగిపోయినయెడల అతనికి సగౌరవముగా జీతభత్యాలను యిచ్చెదమని ఆంగ్ల ప్రభుత్వము ప్రకటించి యుండెను. అందువలన అతను అనేక దినములు రహస్యముగా యున్న తరువాత 1825వ సంవత్సరము మే నెల యందు కటక్ పట్టణములో ఆంగ్ల ప్రభుత్వము వద్ద లొంగిపోయి యుండెను. అతనికికటక్ పట్టణములో బంధించియుండిరి. 1829వ సంవత్సరము జనవరి 24వ తేదీన అతను మరణించియుంచెను.

**మీ కొరకు పని :**
బక్సీ జగబందు పేరుతో యున్న ఒడిషానందలి విద్యా సంస్థల పేర్లును వ్రాయుము. అవి ఎచ్చట గలవో వ్రాయుము

**ఒడిషానందు ఆదివాసీల తిరుగుబాటు :**

**ఘుమసరయందు కొందొ తిరుగుబాటు :**

క్రీ.శ.1835లో ఆంగ్ల ప్రభుత్వము దక్షిణ ఒడిషానందలి ఘుమసరను వశపరచుకొని కొందో జాతి వారిపై అధికారము విస్తరింపజేసియుండెను. కొందో జాతివారు ఆంగ్లేయులకు ఎదిరించియుండిరి. దీనిని 'ఘుమసర తిరుగుబాటు' అని అందురు. దొర బిసోయి మరియు చొకర బిసోయి ఈతిరుగుబాటునకు నాయకత్వము వహించియుండిరి.

ఘుమసర రాజైన ధనంజయ భంజ్ ఆంగ్ల ప్రభుత్వమునకు నిర్దిష్టమైన సమయములో నిర్ధారించబడిన పన్నును చెల్లించలేక పోయెను. అందువలన క్రీ.శ. 1835లోఆంగ్ల ప్రభుత్వము అతనిని పదవీచ్యుతునిగా చేసియుండెను. దొర బిసోయి కొండజాతివారికి నాయకునిగా యుండెను. అతను ధనంజయ రాజునకు ఒకానొక విశ్వాసపాత్రునిగా యుండెను. అతను కొందజాతివారిని ఒక్కటిగా చేసి తిరుగుబటును ప్రారంభించెను. కొండజాతివారు ఆంగ్లసైన్యముపై దండెత్తి వారికి అధిక నష్టము కలిగించి యుండిరి. కొండజాతి వారి తిరుగుబాటును అణచివేయుటకు మద్రాసునండి సైన్యము వచ్చియుండెను దొర బిసోయి యొక్క నాయకత్వములో కొండజాతి వారు ఆంగ్లసైన్యము పై దండెత్తి యుండిరి. 13మంది సైనికులు మరియు 2 మంది సైన్యాధ్యక్షులు మరణించియుండిరి. ఆంగ్లేయులు యుద్ధమును ఆపివేసియుండిరి. కొండజాతి వారు యికపై పన్నులను చెల్లించవలసిన అవసరము లేదని ప్రకటించియుండిరి. అయిననూ కొండజాతి వారు దానని మన్నించక తిరుగుబాటును కొనసాగించియుండిరి. ఆంగ్ల ప్రభూత్వము దొర బిసోయిని పట్టి యిచ్చినవారికి ఐదువేల రూపాయిలు బహుమతిని ప్రకటీంచియుండిరి. దొరబిసోయిని అనుగూల్ నందు పట్టుకొని మద్రాసుకు పంపించియుండిరి. అచ్చట అతను మరణిచియుండెను.

**మీ కొరకు పని :**
ఒడిషాలోనివసించు వివిధ తెగల ఆదివాసుల యొక్క వేషబాషణములు ఆచార వ్యవదరములు మొదలను విషయములు గూర్చి వివరములను సేకరింపుము.

చొకర బిసోయి దొర బిసోయి యొక్క సోదరుని కుమరుడు. ఆంగ్ల ప్రభుత్వము కొండజాతివారి ఆర్థిక పరిస్థితి పట్ల పట్టించుకొనెడె వారు కాదు. క్రీ.శ.1846లో కొందొజాతి వారు మరల తిరుగుభాటును చేసియుండిరి. అడవులలో రహస్యముగా యుండి చొకొర మరియు అతని అనుచరులు ఆంగ్ల సైన్యము పై దాడి చేసియుండిరి. ఆంగ్లసైన్యము వారి దాడిని ఎదుర్కొన లేక పోయిరి అప్పటి గవర్నరు జనరల్ డల్హౌసీ చొకొర బిసోయిని పట్టి యిచ్చిన వారిని మూడు వేలు రూపాయిలు బహుమతిని ప్రకటించి యుండెను. చొకొర బిసోయి సోన్పూర్ రాజు యొక్క ఆశ్రయము పొందినట్లుగా ఆంగ్లేయులు తెలుసుకొనియుండిరి. వారు చొకొర బిసోయిని లొంగిపోవుటకు ఆదేశించియుండిరి. బౌద్ రాజు చొకొర బిసోయికి సహాయ పడియుండెనని అనుమానించి అతని సంపదను జప్తును చేయుదమని హెచ్చరించి యుండిరి.

చొకొం బిసోయి యువకుడైన కొండ జాతి వారితో తిరుగుబాటును సాగించి యుండెను. ఆంగ్లేయులు తిరుగుబాటును అణచివేయుటకు ప్రత్యక్ష పరిపాలనను తమ చేతికి తెచ్చుకొనియుండిరి. చొకొర బిసోయి ఘుమసర వెళ్ళియుండెను. ఘుమసర రాజ కుటుంబము అతనిని ఆదరెంచలేదు.అందువలన అతను కలహాండి నందలి మదనపూర్ మరియు తరువాత బలంగీర్ నందలి పాట్నాకు వెళ్ళియుండెను అతనిని పట్టుకొనుటకు నలుదిశలా పర్వాణా పంపించియుండిరి. కాని విఫలమై యుండిరి అతను దొరకలేదు.

> **మీకు తెలుసా ?**
> ప్రభుత్వము యొక్క ఆదేశాలు మరియు ఆజ్ఞాపించు పత్రములను పర్వాణా అని అందురు.

క్రీ.శ. 1856 వరకు అతనిని గూర్చి ఏ వార్త లభించలేదు. అతను అజ్ఞాతములో యుండెను. అనేక ఆటంకాల మధ్య శక్తివంత మైన ఆంగ్లేయ ప్రభుత్వమునకు వ్యతిరేకముగా అతను మరణించినంత వరకు నిరంతరముగా తిరుగుబాటును సాగించియుండెను.

> **మీ కొరకు పని :**
> ఆంగ్లేయులకు వ్యతిరేకముగా జరిపిన తిరుగుబాటులో దొర బిసోయి మరియు చొకొరొబిసోయిల పాత్రలను గూర్చి మరిన్ని వివరములను సేకరించుటకు ప్రయత్నించుము.

**కేందుఘురనందు భుయ్యాల తిరుగుబాటు :**

ఒడిషానందు ఆంగ్ల ప్రభుత్వమునకు వ్యతిరేకముగా వివిధ చోట్ల ఆదీవాసీ తెగలు జరిపిన తిరుగుబాటులలో కెందుఘర నందు భుయ్యా తెగవారు జరిపిన తిరుగుబాటు చెప్పకోదగినది. క్రీ.శ. 1868లో ఈ తిరుగు బాటునకు రత్నా నాయిక్ నాయకత్వము వహించియుండెను. అందువలన ఈ తిరుగుబాటును 'రత్నమెలి' అని కూడ అందురు.

గధాధర భంజ్ కేందుఘుర రాజుగా యుండెను. అతని తరువాత అతని దత్త పుత్రుడైన బృందావన బంజ్‌కు రాజరికపు అవకాశము ఈయలేదు. అప్పుడు రెవెన్యూ కమీషనరుగా యుండెను. అతను బృందావన బంజుకు పరిపాలన గద్దెపై నుండి తొలిగించి ధనుర్జయ భంజకు సింహాసనము అధిష్టించుటకు సహాయపడియుండెను. గదాధర భంజ్ యొక్క భార్య విష్ణుప్రియ ధనుర్జయ భవజ్‌కు సమర్ధించలేదు. భుయ్యా తెగ ఆదివాసులు కూడ ధనుర్జయ భంజ్‌కు యిష్టపడలేదు. భుయ్యాలు కొష్ఠీ మరియు జుయాంగ్ మొదలగు ఆదీవాసీ తెగల సహాయ సమర్థనలతో ఆంగ్ల ప్రభుత్వము యొక్క యిటువంటి నియంతృత్వ పనులకు వ్యతిరేకించి యుండిరి. ఈ తిరుగుబాటునకు రత్నా నాయక్ నాయకత్వము వహించి యుండెను. రత్నా నాయక్ తోపాటునంద నాయర్, నంద ప్రధనా,బాబు నాయక్ మరియు పద్మ నాయక్ మొదలగు అనేక మంది నాయకులు పాల్గొనియుండిరి. వారు క్రీ.శ. 1868లో ధనుర్జయ రాజు నకు వ్యతిరేకముగా తిరుగు బాటును చేసియుండిరి. వారు తెంటలు, గొడ్డళ్ళు, ధనుర్బాణములను ధరించి కెందుఘుర్ కోటను ముట్టడించి యుండిరి.

దివాను మరియు పోలీసులను తరిమివేసి యుండిరి. ఆంగ్ల ప్రభుత్వము యిబ్బందులలో పడినట్టైనది. ఆంగ్లేయుల సైనిక శిబిరములను నాశనము చేసిరి. మరియొక ప్రక్క బొణాయి, పలలహడ ఢెంకానాల్ మరియు మయూరభంజ్ యొక్క రాజులు ఆంగ్లేయులకు సహాయపడి యుండిరి. తిరుగుబాటు అణచివేయబడినది. భుయ్యాలు లొంగిపోయి యుండిరి. రత్నా నాయక్ మరియు నంద నాయక్ లకు మరణశిక్ష విధించియుండిరి.

> **మీ కొరకు పని :**
> భుయ్యాలు జీవన విధానమును గూర్చి వివరములను సేకరింపుము.

క్రీ.శ. 1898లో భుయ్యా తెగకు చెందిన ధరణీధర భుయ్యా ఆంగ్లేయులను వ్యతిరేకముగా జరిగిన తిరుగుబాటుకు నాయకత్వము వహించి యుండెను. దీనికి 'ధరణీ తిరుగుబాటు' అని అందురు. ధునర్జయ భంజ్ రాజుయొక్క పరిపాలనలో ప్రజలు పీడింపబడి యుండిరి. ప్రజలపై వివిధ రకముల పన్నులను విధించి యుండెను. వెట్టి చాకిరి విధానము వాడుకలో యుండెను.

ప్రజల యొక్క ఆర్ధిక పరిస్థితి దుర్భరముగా యుండెను. క్రీ.శ. 1891లో వెట్టి చాకిరితో ఒక ఆనీకట్టను నిర్మించుటకు రాజు ఆజ్ఞాపించి యుండెను. ప్రజలందరూ ఏకమై దీనిని వ్యతిరేకించియుండిరి. ధరణీధర్ భుయ్యా దీనికి నాయకత్వమును వహించియుండెను. రాజు ధనాగారము మరియు కారాగారములను ముట్టడించియుండిరి. ధరణీధర్ భుయ్యకేందుఘర్ కోటను వశపరచుకోలేక పోయెను. చివరకు అతనుబంధించబడెను. ఈ విధముగా ధరణీధర్ తిరుగుబాటు నీరుగారి యుండెను. తిరుగుబాటును అణచివేయబడిననూ ఆంగ్ల ప్రభుత్వము కళ్ళు మూయలేదు.

> **మీకు తెలుసా ?**
> జీతము లేకుండ తప్పనిసరిగా కష్టపడి చేయు పనిని వెట్టి చాకిరి అని అందురు.

**కోష్ఠీ తిరుగుబాటు**

మయూరభంజ్ వాసులు ఆంగ్లేయులతో మంచి సంబంధములు కలిగియుండిరి. క్రీ. శ. 1810లో ఆంగ్ల పరిపాలకులు త్రివిక్రమ భంజ్ ను మయూరభంజ్ యొక్క రాజుగా అంగీకరించియుండిరి. అతను మరణించిన తరువాత అతని కుమారుడు జదునాథ్ భంజ్ రాజు అయ్యెను. మయూరభంజ్ నందలి ఆదివాసి తెగలలో కోష్ఠీ, సంతాల, మరియు భూమిజ మొదలగునవి ముఖ్యమైనవిగా యుండెను. సంఘటనల క్రమముగా

కోళ్ళీ తెగవారు ఆంగ్లేయులకు వ్యతిరేకముగా తిరుగుబాటును చేసియుండిరి.

కోళ్ళీల ఆధీనములో యున్న భూమిలను స్వాధీన పర చుకోనులుకు సింహభూమి రాజు ప్రయత్నించియుండెను. క్రీ.శ.1820లో కోళ్ళీలు సింహభూమి రాజైన ఘనశ్యామ సింహకు వ్యతిరేకముగా తిరుగుబాటును చేసియుండిరి. రాజు తిరుగుబాటును అణచివేయలేక ఆంగ్ల పరిపాలకుల సహాయమును కోరియుండెను. తిరుగుబాటు అణచివేయబడినది. వామనఘాటీ జమీందారు మయూరభంజ్ రాజు యొక్క నియంత్రణనుండి విముక్తి పొందుటకు కోరుకొనియుండెను. మరియొక ప్రక్క రాజు జమిందారీని అన్ని విధములైన అధికారముల నుండి తొలగించుటకు ప్రయత్నించియుండెను. ఈ వివాదమునందు కోళ్ళీలు జమిందారునకు సమర్థించి యుండిరి.

1831వ సంవత్సరము డిసెంబరు నెలలో ఆంగ్ల కమీషనర్ స్టాక్‌వెల్ రాజు మరియు వామనఘాటీ జమీందారుయొక్క వివాదమును పరిష్కరించుటకు వారిని బాలేశ్వర్ కు పిలిపించియుండెను. కాని వివాదము పరిష్కరించబడలేదు. కోళ్ళీలు మరల తిరుగుబాటు చేసియుండిరి. రాజుకు స్టాక్‌వెల్ బలమును ప్రయోగించి తిరుగుబాటును అణచివేయ వలయునని ఆదేశించియుండెను. బెంగాల్ ప్రభుత్వము థామస్ విల్‌కిన్సన్ ను తిరుగుబాటునుగురించి విచారణ చేయుమని ఆదేశించియుండెను. విల్‌కన్సన్ తిరుగుబాటు అణచివేయుటకు బెంగాల్ ప్రభుత్వమునకు సలహానిచ్చియుండెను. ప్రభుత్వము యొక్క జోక్యముతో మాధవ దాస్ మహాపాత్రొ వామనఘాటి యొక్క జమిందారు అయ్యెను. ప్రభుత్వముయొక్క ఈ విధానమును స్టాక్‌వెల్‌కు యిష్టపడలేదు. అందువలన అతను క్రీ.శ.1831లో తన పదవికి రాజీనామ చేసెను.

> **మీ కొరకు పని :**
> కోళ్ళీ జాతివారి సామజిక జీవనము గూర్చి తెలుసు కొనుటకు ప్రయత్నించుము

కోళ్ళీజాతి వారు మరల హత్యలు మరియు దోపిడేలు చేయసాగిరి. వారు మాటిమాటికి తిరుగుబాటు చేసి అధ్యిక కష్టములను అనుభవించిరి. అసంతృప్తులైన కోళ్ళీలుమాధవదాసు మహాపాత్రొను చంపుటకు పెచ్చరించి యుడిరి. మాధవదాసు నరసింహ కోటకు పారిపోయెను. ఈ అవకాశమును వినియోగించుకొని మయూరభంజ్ రాజు సైన్యము సహాయముతో కోళ్ళీలను వామనఘాటి నుండి తరిమివేసి దీనిని తన అధీనములోకి తెచ్చుకొనియుండెను. కాని కొళ్ళీలు వారి తిరుగుబాటును విరమించుకోలేదు. దీనియందు జోక్యము కలుగజేసు కోవలసినదిగా విల్‌కిన్సన్ బెంగాల్ ప్రభుత్వమునకు సలహా యిచ్చి యుండెను కటక్ కమీషనర్ హెనేరీ రికెట్ కూడసైనిక చర్యకొరకు బెంగల్ ప్రభుత్వమునకు సలహానిచ్చియుండెను. దీనివలన తిరుగుబాటును అణచివేయుటకు సైన్యము పంపించబడినది. తిరుగుబాటు దారులు లొంగిపోయియుండిరి. దీనివలన కోళ్ళీ తిరుగుబాటుఅంతమొంది యుండెను.

### సంతాలు ల తిరుగుబాటు

మయూరభంజ్ రాజైన శ్రీరామచంద్ర భంజదేవ 1912 సంవత్సరము ఫిబ్రవరి 22వ తేదిన మరణించయుండెను. అతని మరణము తరువాత ఆంగ్ల ప్రభుత్వము తరపున 3మంది పరిపాలనా కారులు మయూరభంజ్ యొక్క పరిపాలనా భాధ్యతలను స్వీకరించియుడిరి. వారు విదేశీయు లైనందు వలన పరిపానకు సరిగా నిర్వహించుటకొరకు ప్రాంతీయ సర్దారులు,ప్రధానులు మరియు అమలలు పై ఆధారపడి యుండిరి. పాలకులు మరియు పాలితల మధ్య ప్రత్యక్షమైన సంబంధము లేకుండెను. ప్రజలు కూడ తమ రాజ్యమునందు విదేశీ అధికారులను యిష్టపడలేదు. వారు తిరుగుబాటు చేయుటకొరకు అవకాశము గూర్చి ఎదురు చూచు చుండిరి. ఈ తిరుగుబాటు సంతాలు ల నాయకుడు కొంకా మఝి మరియు కళియా మహంతిల నాయకత్వములో జరిగినందువలన దీనిని 'సంతాల ల తిరుగుబాటు అని అందురు. సంతాలుల తిరుగుబాటు' క్రింది కారణముల వలన జరిగియుండెను.

**భూమిశిస్తు :**

భంజ్ పరిపాలనా కాలములో సర్దార్ లు, ప్రధానులు, ముఖియాలు మరియు ఛటియాల ద్వారా భూమిశిస్తు వసూలు చేయబడు చుండెను. వారు వసూలు చేసిన దానిలో కొంతభాగము తమ కొరకు యుంచి మిగిలిన భాగమును జమ చేయుచుండిరి. పంటలకు నష్టము వాటిల్లిన కూడ భూమిశిస్తును వసూలు చేసెడివారు.

> **మీ కొరకు పని :**
> సంతాలుల భాషను గూర్చి వివరములను సేకరింపుము.

భూమిశిస్తు చెల్లించనియెడల వారి యొక్క ఆవులు, గేదెలు మొదలగు పశువులను విక్రయించెడి వారు. వారి నివాసగృహము నకు తాళము వేసెడివారు.

**అమలా లయొక్క నిర్లక్ష్యము :**

రాజుల పరిపాలనా కాలములోఅమలా లు యితర ప్రాంత ప్రజలై యుండిరి. రాజు తరువాత ఆగ్లేయుల పరిపాలనా కాలములో వీరు తమ విధుల యందు నిర్లక్ష్యము చేసి యుండిరి.

వారు నిరుపేద ఆదివాసీలకు పీడించు చుండిరి. అందువలన సాధారణ ప్రజలు అసంతృప్తి చెందియుండిరి.

**సమాజమునందు తరగతి విభజన :**

క్రీ.శ. 1917నందు సంతాలు తిరుగుబాటుకు ముందు సమాజములో ముఖ్యముగా రెండు తరగతులకు చెందిన ప్రజలు యుండిరి. వారు 'పీడించే వారు', 'పీడింపబడే వారు' ఉన్నత తరగతికి చెందిన ధనికి వర్గము వారు 'పీడించే వారు' గా యుండే వారు. రైతులు, శిల్పులు మరియు నిరుపేద సంతాలు ఆదివాసులు 'పీడింపబడే వారు' గా యుండెడి వారు సమాజమునందు గల ఈ తారతమ్యము వారియందు అసంతృప్తిని కలిగించియుండెను.

**ప్రత్యక్ష కారణములు :**

మొదటి ప్రపంచ యుద్ధము సమయములో ఆంగ్ల ప్రభుత్వము ఆదివాసీలను ఫ్రాన్సునందు పని చేయుటకు పంపించుట కొరకు ప్రయత్నించి యుండెను. ఈ విధానమునకు మయూరభంజ్ యువరాజు పూర్ణచంద్ర భంజదేవ్ సమర్థించియుండెను. యువకులైన ఆదివాసీలకు ఎంపిక చేయుటకు సర్దారులకు ఆదేశించియుండెను. దీనికి ఆదివాసి యువకులు ఉద్రేకులై యుండిరి.

**తిరుగుబాటు కొరకు ఏర్పాట్లు :**

ఆదివాసీ తెగ ఆంగ్లేయులకు వ్యతిరేక తిరుగుబాటునకు సమాయత్తమై యుండిరి. సాంస్కృతిక కార్యక్రమములతో వారు ఏకమై యుండిరి. దీనికి గ్రామము సందలి ముఖ్యులు నాయకత్వము వహించి యుండిరి. యువకులు యింటింటికీ తిరిగి తిరుగుబాటుకుబీజము వేసియుండిరి.సాధారణ ప్రజలు ఆంగ్లేయులకు వ్యతిరేకముగా ఏకమై యుండిరి. రెణు గ్రామమునకు చెందిన కళియా మహంతి, బెతనటీకు చెందిన నయన సింగ్ మరియు భీమ మహంతి మొదలగువారు నాయకత్వము వహించయుండిరి.

**తిరుగుబాటు యొక్క పురోగతి :**

క్రీ.శ. 1917లో తిరుగుబాటు దారులు ఆంగ్లేయులకు వ్యతిరేకముగా తిరుగుబాటును ప్రారంభించి యుండిరి. మొదట బెతనటీ సంతలో ఆంగ్ల పరిపాలన మరియు జమీందారుల యొక్క పీడించుటకు వ్యతిరేకించి యుండిరి. దుకాణములు, బజారులు దోచుకొని యుండిరి. ఆంగ్ల కార్యాలయములు కాల్చివేయబడినవి. ఆంగ్ల ఆఫీసర్లు భయముతో పారిపోయి యుండిరి. తిరుగుబాటుదారు బెతనటిని వశపరచుకొనిరి. ఆంగ్ల ప్రభుత్వము భయపడియుండెను. తిరుగుబాటు దారులు రహదారి వంతెనలను కూల్చివేసిరి. రవాణా వ్యవస్థను భగ్నము చేసియుండిరి. తిరుగుబాటుదారులు కంకా మఝీకు రాజుగా, కళియా మహంతికి ప్రధాన మంత్రిగా మరియు నయన సింగ్‌ను సైన్యాధ్యక్షునిగా ఏకగ్రీవముగా ఎన్నుకొని యుండిరి. కంకా కళియా ప్రభుత్వము ఏర్పడియుండెను.

**తిరుగుబాటును అణచివేయుట :**

ఆంగ్ల ప్రభుత్వము తిరుగుబాటును అణచివేయుటకు మయూరభంజ్ యొక్క రాజకుటుంబమునకు శరణు వేడుకొనియుండిరి. రాజు మరియు ఆంగ్ల ప్రభుత్వము యొక్కఉమ్మడి సైన్యముపై తిరుగుబాటు దారులు బాణములను ప్రయోగించియుండిరి. తిరుగుబాటు దారులు ఆంగ్ల సైన్యము యొక్క దాటికి నిరోధించ లేకపోయిరి. సాధారణ ప్రజలతో సహానాయకులందరూ పట్టుబడియుండిరి. సుమారు ఐదువేలమంది తిరుగుబాటుదారులు బంధీలయ్యిరి. ఈ విధముగా తిరుగుబాటు పతనమయ్యెను.

**1857లో జరిగిన గొప్ప తిరుగుబాటు :**

ఆంగ్ల ఈస్టిండియా కంపెనీ మొదట రెండు విషయముల ను గూర్చి ప్రాధాన్యతను యిచ్చియుండెను. మొదటిది వర్తక రంగములో నియంతృత్వ వ్యవహారము చేయుట మరియు రెండవది భారతీయ వ్యాపారులు కంపెనీతో పోటీ పడకుండుట. ఆగ్లేయులు తమవస్తువులను అధిక ధరకు విక్రయించు చుండిరి. కంపెనీ కలకత్తా(కోల్‌కత్తా), బాంబే(ముంబై) మరియు మద్రాసు(చెన్నై)ల యందు వర్తక కేంద్రములను నిర్మించియుండెను. వర్తక కేంద్రములు మరియు దుర్గములును కాపాడుట కొరకు మరియు సామ్రాజ్య రక్షణ మరియు వ్యాపింపజేయుట కొరకు కంపెనీ ఒక సైన్యమును ఏర్పాటుచేసెను. ఈ సైన్యములో చేరు భారతీయులను 'సిపాయి' అని పిలిచెడివారు. క్రీ.శ.1857లో సిపాయిలు కంపెనీ పరిపాలనకు వ్యతిరేకముగా తిరుగుబాటును చేసియుండిరి. క్రింది కారణములు ఈ తిరుగుబాటునకు ముఖ్యమైనవి.

**రాజకీయ కారణములు :**

ఆంగ్లేయులు వర్తకము చేయుటకై వచ్చి పరిపాలన చేయనారంభించిరి. ఒకటి తరువాత ఒకటి చొప్పున్న దేశీయ పాలకులను జయించి సామ్రాజ్యమును విస్తరింపజేయసాగిరి. దీనితో పాటు వెల్లసీ యొక్క సైనిక సహకార పద్ధతి, డల్హౌసియొక్క రాజ్యసంక్రమణ సిద్ధాంతము ద్వారా అనేక దేశీయ రాజ్యములు ఆంగ్ల సామ్రాజ్యములో కలసియుండెను.

మొగలు చక్రవర్తి బహదూర్ షాను లాల్‌కిల్లా నుండి కుతబ్‌కు పంపించియుండిరి. అయోధ్యను ఆంగ్ల సామ్రాజ్యములో కలిపియుండిరి. పీష్వా రెండవ బాజీరావు మరణించిన తరువాత అతని దత్తత పుత్రుడైన నానాసాహెబుకు యిచ్చిన రాజభరణమును రద్దు చేసియుండెను

**సాంఘిక కారణములు :**

ఆంగ్ల పరిపాలనకు ముందు భారతీయ సమాజములో కొన్ని దురాచారములు యుండెను. ఆంగ్ల పరిపాలనా కాలములో సతీసహగమనమును నిర్మూలించబడియుండెను. వితంతు వివాహము అమలు జరిగెను. ఇతర మతమును స్వీకరించిన కూడ పితృసంపదలో హక్కులను కలిగియుందురని చట్టము చేయబడెను. రైలుబండ్లు రాకపోకలు మరియు తపాలా విధానము ప్రాచీన సంస్కృతి పట్ల జోక్యము చేసుటకో వడవేడవేసని భారతీయులు భావించి యుండిరి. దీని వలన భారతీయుల మధ్య ఆంగ్ల వ్యతిరేక భావలలు ఏర్పడియుండెను.

> **మీకు తెలుసా ?**
> భర్త యొక్క చితాగ్నిలో భార్యను పడవేసి తప్పనిసరిగా దహనము చేయు ఆచారమును సతీసహగమనము అని అందురు.

**మతపరమైన కారణములు :**

ఆంగ్ల పరిపాలనాకాలములో క్రైస్తవ షాదర్లు ప్రజలయందు క్రైస్తవ మతముపట్లు ఆకర్షితులను గావించియుండిరి. మతమార్పిడి వలనపితృ సంపద హక్కు కోల్పోరని చట్టమును తెచ్చియుండిరి. హిందువులు వారియొక్క మతముపట్ల యిటువంటి అనవసరమైన జోక్యమును సహించలేకపోయిరి.

**సైనిక కారణములు :**

ఆంగ్లేయులు పరిపాలనా కాలములో సిపాయిలను చిన్నచూపుతో చూసెడివారు. వారి పట్ల ఉత్తమ ప్రవర్తన చూపెడివారు కాదు. దూరప్రాంతములకు యుద్ధము చేయుటకు వెళ్ళునప్పుడు వారికి అధిక ఆర్థిక సదుపాయములను కలిగించెడివారు కాదు. వారు అతి తక్కువ జీతమును పొందెడివారు. భారతీయ సైనికులతో పోల్చినచో తెల్లజాతి సైనికులు అధిక సదుపాయములు పొందు చుండిరి. తమ వ్యక్తిగత మతనమ్మకము విషయముములో ప్రభుత్వము అనవసరముగా జోక్యము చేసుకొనుచున్నదని భారతీయ సిపాయిలు భావించియుండిరి. సిపాయిలకు నురుట బొట్టు పెట్టుకొనట నిషేధించియుండెరి. స్థానిక టోపీలు లేదా తలపాగ పై అంక్షలు విధించి సైనిక టోపీలు పెట్టుకొనుట తప్పనిసరి చేసి యుండిరి. సముద్రము దాటిన యెడల జాతితప్పిన వారగుదురని భారతీయుల భావించెడివారు. సముద్రములను దాటి దేశముబయిట యుద్ధము చేయుటకై వెళ్ళవలసినదిగాచట్టమును అమలుచేసి తప్పనిసరి చేసియుండిరి. ఈ విధానము సిపాయిలకు అసంతృప్తి కలిగించియుమడెను.

**ఆధిక కారణములు :**

లార్డ్ కారన్‌వాలీస్ శాశ్వత భుమి శిస్తు పద్ధతిని ప్రవేశపెట్టెను.దీని వలన రైతు వర్గము నిరుపేదలైయుండిరి. మరియు అసంతృప్తులైయుండిరి. దేశీయ పరిపాలకులు వారి రాజ్యములను కోల్పోవుట వలన వారి వద్ద పనిచేయు ఉద్యోగులు నిరుద్యోగులై యుండిరి. అనేక మంది జమిందారుల నుండి జమిదారులను తొలగించియుండిరి. డల్హౌసి కాలములో సుమారు అనేకమంది భూస్వాములు తమ భూమిని కోల్పోయి యుండిరి. శిస్తులను వసూలు చేయు ఉద్యోగులు రైతులను పీడించియుండిరి. భారతదేశము నుండి ఇంగ్లాండునకు ప్రత్తి పంపించ బడు చుండెను. అచ్చట కర్మాగారములలో వస్త్రములను తయారుచేసి భారతదేశములో అమ్ముచుండిరి. బ్రిటిష్ పారిశ్రామిక విధానము వలన కుటీర పరిశ్రమలు క్షీణించియుండెను. ప్రజలు నిరుద్యోగులై యుండిరి. వారి మనస్సులలో తిరుగుబాటు భావనలు ఏర్పడియుండెను.

> **మీ కొరకు పని :**
> అధిక కర్మాగారములు స్థాపించిన కుటీర పరిశ్రమలు పై ఎటువంటి ప్రభావము పడునో తరగతి గదిలో చర్చించుము.

**ప్రత్యక్ష కారణములు :**

క్రీ.శ. 1857లో సిపాయిలకు ఒక రకమైన తుపాకీలను వినియోగించుటకు యిచ్చియుండిరి. వీటిను ఎన్ ఫీల్డ్ తుపాకులని అందురు. వాటియందు వినియోగించు గుళ్ళు ఒకరకమైన సంచీలోయుండెడివి. అ సంచిపై ఆవు మరియు పంది కొవ్వు పూతయుండెడిదిని ప్రచారము జరిగియుండెను. తుపాకీని వినియోగించుటకు ముందు ఆ సంచీనిసిపాయిలు దంతములతో విప్పవలసి యుండెడి. హిందూ మరియు ముస్లిం ఉభయ మత సాంప్రదాయము

కలిగిన సిపాయిలు వారియొక్క మతముపట్ల అంగ్లేయులు జోక్యము కలుగజేసుకొను. చున్నారని భావించియుండిరి. అందువలన వారు ఎన్‌ఫీల్డ్ తుపాకీలను వాడుటకు వ్యతిరేకిండియుండిరి.

1857వ సంవత్సరము మార్చినెల 29వ తేదీన సిపాయి మంగళ పాండే బెంగాల్ నందలి బారక్ పూర్ వద్ద ఎన్‌ఫీల్డ్ తుపాకీని వినియోగించుటకు స్పష్టముగా నిరాకరించియుండెను. అంగ్ల అధికారి


(మంగళ పాండే)

అతనిని తప్పనిసరి చేయగా అతను కోపగించు కొని ఆ తుపాకీలో అంగ్ల అధికారిని హత్యచేసియుండెను. మంగళ పాండేను హత్యా నేరముతో మరణశిక్ష విధించియుండిరి.

అదే సంవత్సరము మే నెల 10వ తేదీన మీరట్ నందుగల సిపాయిలు కూడ ఆ తుపాకీని వినియోగించుటకు నిరాకరించియుండిరి. ఇది 1857లో ఆంగ్లేయులకు వ్యతిరేకముగా జరిగిన తిరుగుబాటునకు నాందిగా పనిచేసినది. మరియు అతి వేగముగా తిరుగుబాటు దావాగ్ని దేశమునందలి వివిధ ప్రాంతములకు వ్యాపించియుండెను.

**తిరుగుబాటు యొక్క పురోగతి :**

తిరుగుబాటు దారులు ఆంగ్ల ఉద్యోగులను హత్యచేసి యుండిరి. వారియుక్క ఇండ్లను కాల్చివేసియుండిరి. వృద్ధ మొగలు చక్రవర్తి యైన రెండవ బహదూర్ షా జాఫర్‌ను భారత దేశపు చక్రవర్తిగా తిరుగుబాటుదారులు ప్రకటించియుండిరి. ఈ తిరుగుబాటు మహారాష్ట్ర, మధ్య భారతదేశము, రాజపూట్ మరియు బీహారకు వ్యాపించియుండెను, డిల్లీ, లక్నో, కాన్పూరు, బరేలి మరియు ఝాన్సీలయందు ఈ తిరుగుబాటు మరింతగా వ్యాప్తిచెందియుండెను. కాన్పురుయందు నానా సాహెబ్ మరియు అతని మంత్రియైన తాంతియా తోపె యుద్ధమునకు నాయకత్వమును వహించి


(నానా సాహెబ్)

యుండెను. ఝాన్సీ రాణి లక్ష్మిబాయి కూడ తిరుగుబాటునకు నాయకత్వమును వహించి యుండెను. ఒడిషానందు సంబల్‌పూర్ కు చెందిన వీర సురేంద్ర సాయ్ ఈ తిరుగుబాటు నందు పాల్గొని యుండెను.


(ఝాన్సీరాణి ల క్ష్మిబాయి)

మీ కొరకు పని :
(క) తిరుగుబాటు దారులు మొగలు చక్రవర్తియైన బహదూర్ షాహ ను భారతదేశ చక్రవర్తిగా ఎందుకు ప్రకటించి యుండిరో యితరులతో చర్చించుము.
(ఖ) ఝాన్సీ యొక్క రాణి లక్ష్మిబాయిని గూర్చి అధికముగా తెలుసుకొనుటకు ప్రయత్నించుము.
(గ) స్వాతంత్య్ర పోరాటములో పాల్గొన్న ఒడిషా కు చెందిన స్త్రీల యొక్క ఒక జాబితాను తయారు చేయుము.

క్రీ.శ.1875లో జరిగిన సిపాయీల తిరుగుబాటు నాటిక లార్డ్ కానింగ్ భారత దేశ గవర్నరు జనరల్‌గా యుండెను. తిరుగుబాటును అణచివేయుటకు అతను అన్ని విధములా ప్రయత్నించి యుండెను. దీనికొరకు పంజాబు, నేపాలు, హైదరాబాదు మొదలగు వాటియొక్క పరిపాలకులు లార్డు కానింగ్ కు సహాయపడుటకు సైన్యమును పంపించియిుండిరి. ఢిల్లీనందు తిరుగుబాటును అణచివేసి మొగలు చక్రవర్తి రెండవ బహదూర్ షా జాఫర్ ను బంధించియుంచిరి. అతనిని మియన్మార్ లో రంగూన్ నందు గల మాండలె జైలునందు బంధించి యుంచిరి.


(తాంతియా తోపి)

అతను భారతదేశపు చివరి చక్రవర్తి. కాన్పూరు వద్ద నానా సాహిబు ఓడిపోయి నేపాల్ నందలి అరణ్య ప్రాంతమునెకు పారిపోయెను.

యుద్ధరంగములో రాణీ లక్ష్మిబాయి ప్రాణములను కోల్పోయి యుండెను. తాంతియా తోప ఓడిపోయి బంధించబడి యుండెను. జగదీశ పూర్‌నందు కన్వర్ సింగ్ మరణించి యుండెను. ఈ విధముగా తిరుగుబాటు విఫలమై యుండెను. ఈ

(యుద్ధములో కన్వర్ సింగ్)



గొప్ప తిరుగుబాటును భారతదేశముయొక్క మొదటి స్వాతంత్య్ర పోరాటముని పేర్కొనబడినది.

**ఫలితములు :**

భారతీయులు తిరుగుబాటుకు సుముఖులని ఇంగ్లాండునందు ఆంగ్ల ప్రభుత్వము తెలుసుకొని యుండెను. ఈష్టిండియా ప్రభుత్వములో కొన్ని లోపములు, బలహీనతలు గలవని వారు భావించియుండిరి. అందువలన క్రీ.శ.1858లో పరిపాలనా అధికారమును కంపెనీ చేతినుండిఇంగ్లాండు ప్రభుత్వము చేతికి తెచ్చుట కొరకు చట్టము చేయబడినది. దీనివలన భారతదేశ పరిపాలన ఈష్టండియాకంపెనీ చేతినుండి ఇంగ్లాడు ప్రభుత్వము చేతిని వెళ్ళియుండెను. ఇంగ్లాడు ప్రభుత్వమునందలి ఒక మంత్రి భారతదేశ పరిపాలనా బాధ్యతలను నిర్వహించుచుండెను. భారతదేశములో నియమించబడిన గవర్నరు జనరల్ ఇంగ్లాండు రాణి యొక్క ప్రతినిధిగా వైస్రాయిగా పిలువబడి యుండెను. భారతదేశము బ్రిటీష్ ప్రభుత్వము యొక్క ప్రత్యక్ష పరిపాలనకు వచ్చి యుండెను.

ఇంగ్లాండు యొక్క రాణి విక్టోరియా భారతదేశ పరిపాలనాధికారములను తన ఆధీనములోకి తీసుకొంటినని అలహాబాద్ నందు 1858 సంవత్సరము నవంబరు 1వ తేదీన ఒక ప్రకటన పత్రమును విడుదల చేసియుండిరి. ఈ ప్రకటన పత్రమునందుకొన్ని విధానములు వివరించబడి యుండెను.

(క) కంపెనీ పరిపాలనా కాలములో దేశియ రాజులతో ఏర్పరచుకున్న ఒప్పందములలో మార్పులు యుండవు.

(ఖ) దేశీయ రాజుల యొక్కఅధికారము, పదవీ మర్యాదలు మరియు గౌరవములు అదే విధముగా యుండును.

(గ) భారతీయుల మౌళిక మత నమ్మకములపై జోక్యమును కలుగజేసుకోవడము యుండదు.

(ఘ) భారతీయుల మౌళిక సంప్రదాయములు, సామాజిక కట్టుబాట్లు పై జోక్యమును కలుగజేసుకోవడము యుండదు.

(ఙ) జాతి, మత, వర్ణబేధములు లేకుండా భారతీయులకు అర్హతనుబట్టి నియామకములు ఈయబడును.సైన్యము కొరకు క్రొత్త రెజిమెంట్‌ను ఏర్పాటు చేయడమైనది. విదేశీ పరిపాలన నుండి స్వాతంత్ర్యము పొందుటకొరకు తిరుగుబాటు యొక్క అవసరము గలదని భారతీయులు భావించియుండిరి.

**1857 తిరుగుబాటులో ఒడిషా యొక్క పాత్ర :**

క్రీ.శ. 1857లో జాతీయ తిరుగుబాటు కాలములో భారతదేశము నందలి యితర ప్రాంతముల వలె ఒడిషానందు కూడ చెప్పుకోదగిన చారిత్రాత్మక సంఘటనలు జరిగియుండెను. ఈ కాలములో వీర సురేంద్రసాయ్ యొక్క పాత్ర చాలా ప్రాధాన్యత కలిగియుండెను.



వీర సురేంద్రసాయ్

**వీర సురేంద్రసాయ్ :**

వీర సురేంద్రసాయ్ సంబల్‌పూర్ నందలి ఖండ గ్రామములో క్రీ.శ.1809లో చౌహాన్ రాజపుత్ర కుటుంబమునందు జన్మించియుండెను. అతని తండ్రి పేరు ధర్మసింహుడు. అతను చౌహాన్ రాజవంశమునకు చెందిన బలియార్‌సింహుని వారసుడు. క్రీ.శ.1827లో రాజా మహారాజు సాయ్ యొక్క మరణము తరువాత అతని వితంతు భార్య అయిన రాణీ మోహాన కుమారికు ఆంగ్లప్రభుత్వము యొక్క పరిపాలనాధికారి అధికారములను సమర్పించియుండెను. దీని వలన సురేంద్రుయ్‌కు తనకు స్వాయముగా రావలసిన అధికారము నుండి తప్పించడమైనది. దీని వలన సురేంద్రసాయ్ క్రోధితుడై యుండెను. గొండ మరియు బంఝుల జాతి అధివాసులు సురేంద్రసాయె వాదనను సమర్ధించి యుండిరి. తిరుగుబాటు జరిగియుండెను. తిరుగుబాటును రాణి అణచవేయలేక పోయినది. ఆంగ్ల ప్రభుత్వము క్రీ.శ.1837లో రాణియొక్క స్థానములో నారాయణ సింహుని అధికారము అప్పజేప్పియుండిరి. దీనివలన సురేంద్రసాయ్ యింకను కోపోద్రిక్తుడయ్యెను. సాధారణ ప్రజలు సురేంద్రుయ్‌కు అనుకూలముగా సమర్థించియుండిరి. ఆంగ్ల ప్రభుత్వము తిరుగుబాటును అణచివేసి యుండెను. అతనిని క్రీ.శ.1840లో బంధీగా చేసి హాజరీబాగ్ జైలుకు పంపించియుండిరి. వీర సురేంద్రసాయ్ క్రీ.శ. 1857 లో సంబల్‌పూర్ నందు తిరుగుబాటునకు నాయకత్వము వహించి యుండెను. అతను తాంతియా తోపె, రాణి లక్ష్మీ బాయ్ మరియు నానా సాహెబ్‌ల సమాన స్థాయికి చెందినవాడు.

**మీ కొరకు పని :**
వీర సురేంద్రసాయె యొక్క జీవిత చరిత్రను ఒక నాటికముగా తయారు చేయుము.

1857వ సవత్సరము జూలై నెల 31వ తేదిన తిరుగుబాటు దార్లు హజరీబాగ్ జైలును ముట్టడించి బంధీలను విడిపించియుండిరి. విడుదలైన బంధీలలో సురేద్రసాయ్ మరియు అతని చిన్న తమ్ముడు ఉదంత సాయ్‌లు యుండిరి. వారు సంబల్‌పూర్ వచ్చి ఆంగ్లేయులకు

వ్యతిరేకముగా అధివాసీలను ఏకము చేసియుండిరి జమీందారులు.

గౌంతియాలు మరియు గౌరవనీయుమైన వ్యక్తులు అతనికి స్వాగతము పలికియుండిరి. సురేంద్రసాయ్ యొక్క ధనుర్విద్యా ప్రావీణ్యతకు ఆంగ్ల సైన్యాధ్యక్షుడు లీ భయభ్రాంతుడై యుండెను. అతనియొక్క వినతి పత్రమును ఉన్నతాధికారుల విచారణ కొరకు పంపించెదనిని అతను మాట యిచ్చి యుండెను. అతని సలహామేరకు అతను కొన్ని దినములు సంబల్‌పూర్ నందు వేచి యుండెను. కొని దినములు వేచియున్న తరువాత ఎటువంటి ఫలితము దొరకనందున అతను తనకుతాను గా గృహ నిర్బంధములో యున్నట్లు

> **మీకు తెలుసా ?**
> గ్రామ ముఖ్యునిగా జమీందారి తరపున పన్నులను వసూలు చేయు మరియు న్యాయ విచారణ చేయు వ్యక్తిని గౌంతియాలు అని అందురు.

భావించెను. కాలయాపన చేయకుండా పోలీసు కాపలాదారులను కనుగప్పి అతని జన్మభుమి యైన ఖండాకు తిరిగి వెళిపోయెను. అతని పిలుపునందు కొని సంబల్‌పూర్ నందలి జమీందారులు గౌంతియాలు, ఆదివాసీలు మరియు సాధారణ ప్రజలు తిరుగుబాటునందు పాల్గొనియుండిరి.

వీర సురేంద్రసాయ్ తనను సమర్థించిన తిరుగుబాటుదారులను 4 భాగాలుగా విభజించియుండెను. వాటిలో ఒక భాగము(దళము) తన తమ్ముడైన ఉదంతసాయ్ నాయకత్వములో యుండెను. అతని దళము ఝార్సుగూడ ఘుటీవద్ద యుంచబడెను. వీరు హజరీబాగ్ మరియు రాంచీలతో సంబల్‌పూర్‌నకు సమాచార సంబంధములను త్రెంచివేసిరి. మూడవ దళము లోయిసింహ జమీందారు యొక్క నాయకత్వములో కటక్-సంబల్‌పూర్ రాజమార్గముపై యున్న బటఘూటీ వద్ద యుంచబడెను. నాల్గవ దళము ఖెంసాజమీందారు మాధో సింహ ని నాయకత్వములో సంబల్‌పూర్-నాగపూర్ రాజమార్గము నద్దగల సింగోడా ఘాటీవద్ద యుంచబడి ఈ మార్గమును నిర్బంధించియుండిరి. మాధో సింహుడు యుద్ధము చేసి బంధీ అయ్యెను. అతను మరణ శిక్షను పొందియుండెను.

సురేంద్రసాయ్ అధికమంది పైకాలను కూడబెట్టియుండెను. తిరుగుబాటు దారులకు యుద్ధము చేయుటకు నాగపూర్ నుండి కెప్టెన్ ఇ.జి. ఉడ్ కొంత అశ్వదళమును సంబల్‌పూర్ వద్దకు పంపించెను మరియు కుడోపల్లి వద్ద తిరుగబాటుదారులను ఎదుర్కొనియుండెను. కొతమంది తిరుగుబాటుదారులతో సహా సురేంద్రసాయ్ తమ్ముడు ఛబిల సాయ్ మరణించియుండెను. తిరుగుబాటుదారులు కెప్టెన్ ఉడ్‌ను హాత్య చెసియుండిరి.

కర్నల్ ఫోరెష్టర్ 1858వ సవంత్సరము మార్చినెల 29వ తేదీన ఒక విశాల సైన్యముతో సంబల్‌పూర్ చేరియుండెను. అతను చాలా అత్యాచారము చేసియుండెను. తిరుగుబాటుదారులైన జమీందారులను అతను బంధించి వారిని ఉరిశిక్ష విధించియుండెను. అతి క్రూరాముగా తిరుగుబాటును అణచివేయుటకు ప్రయత్నించియుండెను. 1861వ సంవత్సరము సెప్టెంబరు 24వ తేదీన కమీషనర్ మేజర్ ఇంఫో సురేంద్రసాయ్, అతని తమ్ముడు ఉదంతసాయ్ మరియు కుమారుడు మిత్రభాను మినహా మిగిలిన తిరుగుబాటుదారులందరిని క్షమించెదనని ఒక ప్రకటన చేసియుండెను. దీనివలన అనేకమంది తిరుగుబాటుదారులు అరణ్యములనుండడి వచ్చి ప్రభుత్వము ఎదుట లొంగిపోయి యుండిరి. సురేంద్రసాయ్ యొక్క రాజత్వము ప్రశ్నకు నిరాకరణ లభించి యుండెను.

1863 వ సంవత్సరములో సంబల్‌పూర్ డెప్యూటీ కమీషనర్ క్యాంబర్ లెజ్ సురేంద్రసాయ్ మరియు ఇతని సహచరులను బంధించుటకు ఆదేశించియుండెను. 1864 వ సంవత్సరము జనవరి నెల 23 వ తేదీన సురేంద్రసాయ్ బంధీ అయ్యెను. అతనిని అసిరిగడ దుర్గమునందు జీవిత కాల బంధీగా యుంచబడెను. వీర సురేంద్రసాయ్ 1884 వ సంవత్సరము ఫిబ్రవరి నెల 28 వ తేదీన ప్రాణత్యాగము చేసియుండెను.

---

**మనము ఏమి నేర్చుకున్నము ?**

- జయీ రాజగురు మరియు బక్సీ జగబంధు వంటి గొప్ప యుద్ధవీరుల కర్మనిష్ఠ, త్యాగము మరియు దేశప్రేమ గూర్చిన జ్ఞనము
- స్వాతంత్ర్యపోరాటములో ఖుర్ధానందు పైకాల తిరుగుబాటు, ఘుమసరనందు కొందొల తిరుగుబాటు, కేందుఘర్ నందు భుయ్యాల తిరుగుబాటు, మయూరభంజ్ నందు కోల్హీలు మరియు సంతాలు ల తిరుగుబాటుల యొక్క ప్రభావము
- 1857 సిపాయి తిరుగుబాటు యొక్క వివిధ కారణములు మరియు ఫలితములు
- మంగళపాండె, నానా సాహెబ్, తాంతియా టోపె, ఝాన్సిరాణి లక్ష్మీబాయి, వీర సురేంద్రసాయ్ వంటి పోరాట వీరులు వీరత్వము

## ప్రశ్నావళి

1. ప్రతీ ప్రశ్నకు సుమరు 75 పదములలో జవాబును వ్రాయుము.

(క) రెండవ ముకుంద దేవ్ర రాజు యొక్క పరిపాలనా కాలము యొక్క ప్రారంభ దశలో ఏ ఏ సమస్యలు కనిపించియుండెను ?

(ఖ) ఆంగ్లేయులకు ఖుర్ధా రాజుతో ఎందుకు యుద్ధము జరిగియుండెను ?

(గ) విప్లవకారుడు జయీ రాజగురును ఎందుకు ఉరి తీసియుండిరి ?

(ఘ) పైకాల తిరుగుబాటు యొక్క ముఖ్య కారణములేవి ?

(ఙ) కొంధొల తిరుగుబాటునందు దొరా మరియు చొకొర బిసోయి ల యొక్క పాత్రను గూర్చి వ్రాయుము.

(చ) భుయ్యాలు ఆంగ్లేయులకు వ్యతిరేకముగా ఎందుకు తిరుగుబాటును చేసియుండిరి ?

(ఛ) ధరణీ తిరుగుబాటు(మెలి) అనగా నేమి ? అది ఎందుకు జరిగియుండెను ?

(జ) కొల్హోలు ఎందుకు తిరుగుబాటు చేసియుండిరి ?

(ఝ) సంతాలుల విప్లవము ఏ విధముగా పురోగతి చెందియుండెను ?

(ఞ) సిపాయిల తిరుగుబాటునకు ముఖ్య కారణములేవి ?

(ట) సిపాయి తిరుగుబాటు యొక్క ఫలితము లేవి ?

(ఠ) సురేంద్రసాయ్ ఎందుకు తిరుగుబాటు చేసియుండెను ?

2. ప్రతీ ప్రశ్నకు సుమరు 20పదములలో జవాబును వ్రాయుము.

(క) షహీద్ రాజగురు ఎప్పుడు మరియు ఎచ్చట జన్మించియుండిరి ?

(ఖ) రాజా ముకుందదేవ్ను ఎచ్చట బంధీచేయబడియుండెను మరియు విడుదల చేసిన తరువాత ఎచ్చట యుంచబడెను ?

(గ) జగబంధు యొక్క పూర్తి పేరేమి అతను ఎవరై యుండెను ?

(ఘ) పైకాల తిరుగుబాటు ఏ ఏ ప్రాంతములకు వ్యాపించియుండెను ?

(ఞ) కొందాల తిరుగుబాటునకు ఎవరెవరు నాయకత్వము వహించియుండిరి

(చ) భుయ్యల తిరుగుబాటు ఎప్పుడు జరిగియుండెను మరియు దీనికి ఎవరు నాయకత్వము వహించియుండిరి ?

(ఛ) సంతలు ల తిరుగుబాటునకు ఎవరెవరు నాయకత్వమును వహించియుండిరి ?

(జ) రాజ్య సంక్రమణ సిద్ధాంతమును ఎవరు ప్రవేశపెట్టియుండిరి ?

(ఝ) ఎన్ఫిల్డ్ తుపాకీ యొక్క వినియోగమును ఉభయ హిందూ మరియు ముస్లిములు ఎందుకు వ్యతిరేకించి యుండిరి ?

(ఞ) మంగళ పాండేకు ఎందుకు మరణదండన విధించియుండిరి ?

(ట) విక్టోరియా రాణి ఎచ్చట ప్రకటన పత్రమును వినిపించియుండెను ?

(ఠ) సురేంద్రసాయ్ లీ ను ఎప్పుడు చూచియుండెను ?

3. బ్రాకెట్ల నందలి పదములలోసరియైన జవాబునెంచి ఖాళీలను పూరింపుము.

(క) జయీ రాజగురు __________ లో పరిపాలనా నియంత్రణాధికారమును తన చేతికి తీసుకొని యుండెను.
(1857,1804,1798,1803)

(ఖ) తిరుగుబాటుదారులు హజరీబాగ్ జైలును ముట్టడించి__________ ను విముక్తి చేసి యుండిరి.
(చాకొర బిసోయి, బక్సీ జగబంధు, జయీ రాజగురు, సురేంద్రసాయ్)

(గ) 1817లో __________ తిరుగుబాటు జరిగియుండెను.
(పైకాల, సంతాలు, సిపాయి, కోళ్లు)

(ఘ) చాకొర బిసోయిని పట్టియిచ్చినవారికి మూడు వేల రూపాయిల బహుమతిని __________ ప్రకటించియుండెను.
(క్యానింగ్, డహౌసీ, వెల్సిల్, కార్న్‌వాలీస్)

4. గీత గీయబడిన భాగమును మార్చకుండా తప్పులున్న సరిదిద్దుము.

(క) రాజా రెండవ ముకుంద దేవను పూరీ రాజుగా ప్రకటించి యుండిరి.

(ఖ) 1898లో భుయ్యా తెగకు చెందిన రతన ఒక తిరుగుబాటుకు నాయకత్వమును వహించియుండెను.

(గ) సంతాలు తిరుగుబాటు 1817లో జరిగియుడెను.

(ఘ) కన్వార్ సింగ్ నానా సాహెబ్ యొక్క మంత్రిగా యుండెను.

5. క్రిందనీయబడిన 'క' స్తంభముతో 'ఖ' స్తంభమును జతపరచుము.

| 'క' | 'ఖ' |
| --- | --- |
| 1804 | వ్యవసాయము మరియు యుద్ధము |
| పైకాలు | ఎన్‌ఫీల్డ్ తుపాకీలు |
| ఘుమసర | ఖుర్దాను వశపరచుకొనుట |
| కొంకామఠీు | ధనంజయ భంజ్ |
| మంగళ పాండే | కళియా మహంతి |

●

---

మీ కొరకు పని :

ఉపాధ్యాయుల సహాయముతో పంతొమ్మిదివ శతాబ్దములో ఒడిషాలో వివిధ తిరుగుబాటులో క్రిందనీయబడిన తిరుగుబాటుదారులు జీవితములో వారు చేసిన పనులను గూర్చి క్లుప్తముగా వ్రాయుము.

జయా రాజగురు, బక్సీ జగబంధు, దొర బిసోయి, చాక్రి బిసోయి, సురేంద్రసాయ్, రత్న నాయకొ

# నాల్గవ అధ్యాయము

## బ్రిటీష్ ఆర్థిక విధానము మరియు భారతదేశములో దీని ప్రభావము

**వ్యవసాయము మరియు పరిశ్రమలపై ప్రభావము :**

భారతదేశము యొక్క రాజకీయ మరియు సామాజిక జీవితముతో పాటు ఆర్థిక స్థితి కూడ ఆంగ్లేయుల పరిపాలనచే అధికముగా ప్రభావితమై యుండెను. సాంప్రదాయక ఆర్థిక విధానమునందు గ్రామములు సుమారుగా స్వయంపోషకములై యుండెను. తమ అవసరములకు తగినట్లుగా ప్రజలు ఆహారము మరియు యితర వస్తువులను ఉత్పత్తి చేయుచుండిరి. వారు అధికముగా బజారుపై ఆధారపడెడి వారు కాదు. గ్రామ ప్రజలయొక్క ఈ ఆర్థిక స్వయంపోషకత వలన దేశానికి కూడ ఒక రకమైన ఆర్థిక స్వతంత్ర లభించియుండెను. ఈస్టిండియా కంపెనీవంటి ఒక వర్తక సంస్థద్వారా నిర్వహించబడిన ఆంగ్ల ప్రభుత్వము భారత దేశము యొక్క స్వశక్తి పై ఆధారపడు విధానమును నాశనము చేసియుండెను. దీనివలన భారతదేశము సామ్రాజ్యవాదము మరియు వలసరాజ్య ఆర్థిక విధానముచే కబలించబడియుండెను మరియు దీని వలన ప్రజలయొక్క ప్రయోజనములు బలైయుండెను.

భారత దెశమునందు ముందునుండి పరిపాలన చేసియున్న తురష్కులు మరియు మొగలులకు ఆంగ్లేయులు పూర్తిగా భిన్నముగా యుండిరి. వారు భారతదేశాన్ని ఎప్పుడూ తమ చిరకాల నివాసస్థలముగా భావించలేదు. భారత దేశము నుండి ఎల్లప్పుడూ ధనమును దోచుకొని వారు తమ దేశమైన ఇంగ్లాండు యొక్క వలసరాజ్య ఆర్థిక విధానము అభివృద్ధి విషయమును గూర్చి ఆలోచించు చుండిరి. వారికి లభించు అధిక వేతనములు విదేశమునకు పోవుచుండెను. పన్నుల రూపెములో కూడధనము భారతదేశమునుండి పోవుచుండెను. సామ్రాజ్య విస్తరణ మరియు రక్షణ కొరకు భారత దేశమునందు వారికి ఒక విశాల సైన్యము యుంచవలసి వచ్చెను. దీనియొక్క వ్యయభారము భారతదేశముపై యుండెను. ఇదియేగాక పారిశ్రామిక విప్లవము ప్రారంభమైన తరువాత భారత్ దేశమునుండె ముడి పదార్థములు మరియుఆహారపంటలు తక్కువ ధరకుదిగుమతి చేసుకొనెడివారు మరియు అధిక లాభములతో విదేశీ వస్తువులను అమ్ముచుండిరి. ఈఅవసరములన్ని తీర్చుటకొరకు భారత దేశముయొక్క సాంప్రదాయ ఆర్థిక విధానము సమర్థత లేకుండెను దీని వలన ఆర్థిక విధానమునందు సమూలముగా మార్పులు అవసరమయ్యెను.

**వ్యవసాయ విధానములో మార్పులు :**

ఆంగ్ల పరిపాలనలో ప్రభుత్వము యొక్క ఖర్చు పెరిగియుండెను. దానిని భరించుటకై భూములనుండి ఖజానా కు ఆదాయము అతిపెద్ద మొత్తములో పెంచవలసిన అవసరము ఏర్పడినది. రెండవది ఖజానాలో అనుకున్న విధముగా నిర్దిష్టమైన సమయములో ఆదాయము చేయుట తప్పనిసరి యైనది. మరియొక విధముగా ప్రణాళికల ప్రకారము ముందుగా వ్యయము అంచనా వేయుట అసంభవమయ్యెను. ఈ వలసరాజ్య అవసరము లను దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వము క్రొత్త భూమి శిస్తు విధానమును ప్రారంభించియుండెను. దీని వలన రైతులు మరియు రైతు భూముల మధ్య సంబంధము మారియుండెను.

**శాశ్వత భూమిశిస్తు నిర్ణయ పద్ధతి లేదా జమీందారీ విధానము:**

క్రీ.శ.1793లో భారతదేశ గవర్నర్ జనరల్ లార్డ్ కార్న్‌వలీస్ బెంగాల్ నందు శాశ్వత భూవి శిస్తు నిర్ణయ పద్ధతిని ప్రవేశ పెట్టియుండెను. దీని ప్రకారము భూములపై పన్నులను శాశ్వతముగా నిర్ణయించడమైనది మరియు దానిని ప్రభుత్వము తరపున జమిందారు వసూలు చేయునని నిర్ణయించడమైనది. నిర్ణయించబడిన ప్రాకరము ఒక నిర్దిష్టమైన తిథినాడు లేదా అంతకు ముందు జమీందారీ శిస్తులను ప్రభుత్వమునకుజమ చేయనియెడల, సూర్యాస్తమయ చట్టము ప్రకారము అతనిని జమీందారీ నుండి తొలగించబడునని ఒక నియమము యుండెను.

నియమము కఠినముగా అమలు చేయడమువలన అనేక జమీందారులు తొలగించబడియుండిరి మరియు వారి స్థానములో కొత్తజమీందారులను నియమించియుండిరి. అందువలన అనేక ముంది జమీందారులు తొలగించెదరను భయముతో గడువుకు ముందే ప్రజల వద్దనుండి శిస్తును వసులు చేయచుండిరి. శిస్తులను చెల్లించుటకు ప్రజలు అధిక వడ్డీలకు గ్రామ వడ్డీవ్యాపారుల వద్ద అప్పుతీసుకొని యుండిరి. లేదా శిస్తును చెల్లించలేక భూమిలను కోల్పోవుచుండిరి. అదేవిధముగా అనేక సార్లు అసలు మరియు వడ్డీల పరిమాణము అత్యధికమగుట వలన వారి భూములు వేలాము చేయబడుచుండెను. అనగా ఇకపై భూములు క్రయవిక్రయ మగును మరియు ప్రజల భూమిహీను లగుచుండిరి.

**రైత్వారీ విధానము లేదా తాత్కాలిక భూమి శిస్తు విధానము:**

ప్రభుత్వము మద్రాసు మరియు బొంబేల నందు సర్‌థామస్ మునో ద్వారా తయారుచేయబడిన రైత్వారీ భూమిశిస్తు విధానమును ప్రారంభించి యుండెను. దీనియందు రైతులు లేదా ప్రజలు ప్రత్యక్షముగా ప్రభుత్వ కార్యాలయములో శిస్తులను చెల్లించెదరు. ఈ విధానము ప్రకారము ప్రతీ20 లేదా 30 సంవత్సరములకు శిస్తులు నిర్ణయించబడునని ఒక నియమము యుండెను. జమీందారు లేకున్ననుకూడ ప్రభుత్వము స్వయముగా జమీందారు వలె నిర్ధిష్ట దినమునకు ముందుగానే శిస్తులను వసూలుచేయు చుండెను. అందువలన బెంగాల్ వలె ఇచ్చట కూడ ప్రజలు అధిక వడ్డీలుమ అప్పుచేసి శిస్తులను తప్పనిసరిగా చెల్లించు చుండిరి మరియు దీని వలన వడ్డీ వ్యాపారుల వలలో చిక్కుకొనురి. ఈవిధముగా వారి భూములను కోల్పోవలసి వచ్చుచుండెను.

**మీకు తెలుసా ?**
సర్ థామస్ మున్రో రైత్వారీ భూమిశిస్తువిధానమును ప్రవేశపెట్టి యుండెను. క్రీ.శ. 1820లో అతను మద్రాసు ప్రెసిడెన్సీ యొక్క గవర్నరు గా యుండెను. ప్రభుత్వము ప్రజలతో భూమిశిస్తును కట్టించుకొని యెడల ప్రభుత్వము అధిక శిస్తును వసూలు చేయగలదని అతను అభిప్రాయపడి యుండెను.

**మహల్వారీలేదా గ్రామస్థాయి భూమి శిస్తు విధానము :**

పంజాబు మరియు పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌నందలి కొన్ని ప్రాంతముల యందు ప్రజలు తమ తమ మహల్ లేదా గ్రామముల ద్వారా శిస్తును జమ చేయవలసి వచ్చుచుండెను. మహల్ (గ్రామము)లతో ప్రభుత్వమునకు భూముల శిసత్తులను జమచేయు ఒప్పందము జరిగియున్నందున దీనిని మహల్వారీ భూమి శిస్తు విధానము అని అందురు. ఇది ఒక తాత్కాలిక భూమిశిస్తు విధానము. శిస్తునువసూలు చేయుటకు ప్రజలపై గ్రమ సంఘుము అధిక వత్తిడి చేయుచండెను. దీనివలన శిస్తును చెల్లించుట కొరకు ప్రజలను అప్పు చేయవలసి వచ్చుచుండెను.

మొత్తముపైన ఈ క్రొత్త భూమి శిస్తు విధానము వలన భూమి ఒక అమ్మకము వస్తువుగా మారియుండెను. శిస్తుతులను చెల్లించలేక లేదా శిస్తులను చెల్లించుట కొరకు చేసిన అప్పులను అసలు మరియు వడ్డీలతో తీర్చలేక ప్రజలు భూములకు కోల్పోవు చుండిరి. మరియొక ప్రక్క షాహుకార్లు మరియు వడ్డీ వ్యాపారులు భూములయొక హక్కుదారులగుచుండిరి. ఈ క్రొత్త భూస్వాములు స్వయముగా వ్యవసాయము చేయకుండిరి. మరియొక ప్రక్క కౌలుకు వ్యవసాయము చేయుచున్న భూమి లేని రైతులు పేదరికము వలన వ్యవసాయమును అభివృద్ధి చేయలేక పోయిరి. ఈ విధముగా వ్యవసాయము మరియు రైతుల ఆర్థిక పరిస్థితి దిన దినమునకు దయనీయముగా మారియుండెను.

పద్దెనిమిదివ శతాబ్దము వరకు హస్తశిల్ప కళ మరియు కుటీర పరిశ్రమల కొరకు భారతదేశము ప్రపంచ ప్రసిద్ధిగాంచియండెను. హస్తశిల్ప ద్వారా తయారైన ఆభరణములు, పట్టు బట్టలు, ఉన్ని వస్త్రములు మొదలగు సౌఖ్యము మరియు విలాసవంతమైన వస్తువులను విదేశములకు కూడ ఎగుమతి అగుచుండెను. లక్షలమంది చేతిపనివారు దీనిలో పని చేయుచుండిరి. ఈ చేతిపనివారు సన్నకారు రైతులుగా కూడ యుండిరి. వ్యవసాయము మరియు చేతివృత్తిపై ఆధారపడి వీరు తమ ఆత్మగౌరవమును కాపాడుకొనుచుండిరి. గోవా, సూరత్, ఢాకా, వారణాసి, చిత్తాగంజ్ మరియు లాహోరు మొదలగు పట్టణములు హస్తశిల్పకళకు ముఖ్య కేంద్రములుగా యుండెను.

పంతొమ్మిదివ శతాబ్దమునందు ఇంగ్లాండులో పారిశ్రామిక విప్లవము ప్రారంభమైన తరువాత భారతదేశమునకు మిల్లులో తయరైన వస్త్రములు మరియు మిల్లుతో తయారైన విదేశీ వస్తువులు చౌకగాకొనుటకు దొరుకుచుండెను. తమ పరిశ్రమల అభివృద్ధి కొరకు అంగ్ల ప్రభుత్వము కూడ విదేశీ వస్తువుల దిగుమతిపై వర్తకపు పన్ను విడిచిపెట్టి యుండిరి. మరల పాశ్చాత్య సంస్కృతియొక్క ప్రభావముతో ప్రజలుకుటీర పరిశ్రమల అధోగతి వలన వీటిపై ఆధారపడువారు వ్యవసాయముపై ఆధారపడి యుండిరి. వ్యవసాయము కూడ అభివృద్ధి చెందని స్థితిలో యుండెను. అనేక మంది పనివారు మరల దినసరి కూలీలుగా గడుపుచుండిరి. దీనివలన దేశములో పేదరికము పెరిగిపోయెను మరియు ఆర్థిక పరిస్థితి దయనీయముగా మారెను. దుర్భిక్షము వలన లక్షలాది ప్రజలు చీములు వలె ఆకలితో మరణించి యుండిరి.



(నవాంక దుర్భిక్షము)

దీనంతటికీ గల ముఖ్యకారణము పేదరికము. క్రీ. శ.1866లో నవాంక దుర్భిక్షము వలన ఒడిషాలో పదిలక్షలు కంటె అధిక జనభా మరణించియుండిరని భావించు చున్నారు.

**ఇరువదివ శతాబ్ధములో ఆధునిక పరిశ్రమల అభివృద్ధి :**

పంతొమ్మిదివ శతాబ్ధము యొక్క ప్రారంభమునందు ఇంగ్లాండులో పారిశ్రామిక విప్లవము ఆరంభమై నప్పటికి భారతదేశాన్ని కేవలము ఒక ముడిసరకుల వనరుగా మరియు పరిశ్రమలలో ఉత్పత్తియైన వస్తువుల బజారుగా మాత్రమే ఆంగ్లేయులు చూచు చుండిరి. కాని క్రీ.శ.1850 తరువాత భారతదేశములో కూడ ప్రత్తి జనపనార మరియు బొగ్గు మొదలగు రంగలలో ఆధునిక కర్మాగారములు ప్రారంభమైయుండెను.

> **మీకు తెలుసా ?**
> పూరీ రాజైన దివ్యసింహ దేవ పరిపాలన యొక్క నవమాంకము (తొమ్మిదివ ఆంకము)లో ఏర్పడీనందు వలన 1966వ సం. ఒడిషా దుర్భిక్షమును నవాంక దుర్భిక్షము అని పిలిచి యుండిరి

ఈకర్మాగారముల యందు వేలాదిశ్రామికులు నియమించ బడియుండిరి. పేదరికమును అనుభవించుచున్న నిరోద్యోగుల సంఖ్య కూడ అధికముగానే యుండెను.

భారతదేశమునందు మొదటి బట్టలు మిల్లు క్రీ.శ.1853లో బొంబే వద్ద స్థాపించబడినది. రెండు సంవత్సరముల తరువాత క్రీ.శ.1855లో బెంగాల్ నందలి రిశ్రా వద్ద మొదటి సారి మిల్లు స్థాపించబడి యుండెను. బట్టలు మరియు నారమిల్లుల సంఖ్య దినదినమునకు పెరుగుచుండెను. ముఖ్యముగా నార మిల్లులు బెంగాల్ నందు మరియు బట్టలు మిల్లులు మహారాష్ట్ర మరియు గుజరాతులయందు యుండెను. క్రీ.శ.1915 నాటిక దేశములో మొత్తము 206 బట్టలు మిల్లులు స్థాపించబడియుండెను. వాటియందు పనిచేయుచున్న శ్రామికుల సంఖ్య సుమారుగా రెండులక్షలు యుండెను. అదేవిధముగా క్రీ.శ. 1901నాటిక మొత్తము 36నార మిల్లులునందు ఒక లక్షకంటె అధిక శ్రామికులు నియమించబడియుండిరి.

ఈ సమయములో బొగ్గు గనులయందు కూడ సుమరుగా లక్షమంది కార్మికులు పనిచేయుచుండిరి. ఇవి యొగాక పంచదార, చర్మము, ఇనుము, ఉప్పు మరియు సిమ్మెంటు ఉత్పత్తి చేయుట కొరకు అనేక క్రొత్త కర్మాగారములు స్థాపించబడియుండెను.

భారీ యంత్రముల ఆధారముగా నడుచు కర్మాగారములను వినహాయించినయెడదల ఈ సమయములో



(అస్సాం తేయాకు తోటలు)

తేయాకు కాఫీ, నీలగిరితోటల పంకొరకు ఉద్యన పరిశ్రమ కూడ ప్రారంభమయ్యెను. ముఖ్యముగా అస్సాం మరియు బెంగల్న్నందలి దార్జిలింగ్ ప్రాంతములో నుండెను. కాఫి తోటలు దక్షిణ భారత దేశమునందు మరియు నీలగిరి వ్యవసాయము బీహారు మరియు బెంగాల్ నందు ప్రారంభమై యుండెను. తేయాకు, కాఫీ మరియు నీలగిరి కి ఐరోపా బజారునందు అధిక గిరాకీ యుండెను. ఈ తోటల యజమానులు ఐరోపా వారి చేతిలో యుండిరి. నీలగిరి వ్యవసాయుము పై అధిక మోసములు జరుగు చుండెడివి. తేయాకు మరియు కాఫీ తోటలో పనిచేయు వారి పొందెడి కూలీ చాలా తక్కువగా యుండ యుండేను. తప్పనిసరియై పనినిచేయుటకు వారిపై శారీరక దండన కూడ జరుగుచుండేది. ఆంగ్లేయుల ప్రభుత్వము యుండుట వలన యజమానులు లేక సాహెబుల పై ఎటువంటి చర్యలు యుండెడివికావు. రెండవ ప్రపంచ యుద్ధము (1939-1945) కాలములో ఇంగ్లాండునందు ఉత్పత్తియైన వస్తువులు చాలనందున భారత దేశమునందు అనేక క్రొత్త కర్మాగారములు స్థాపించ బడినవి. అయిననూ దేశమునందు అవసరమైనంతగ పారిశ్రామిక అభివృద్ధి జరిగియుండలేదు.

> **మీ కొరకు పని :**
> మీ గ్రామణ ప్రాంతములయందు యున్న పేద ప్రజల యొక్క ఆర్థిక ప్రగతి కొరకు ఒక కార్యక్రమును నిర్వహించుము.

సాంప్రదాయక కుటీర పరిశ్రమలు అధోగతి చెందిన తరువాత వృత్తి కోల్పోయిన పనివారితో సరిపోల్చిన నియామకము దేయాబడిన కార్మికుల సంఖ్య చాలా తక్కువగా యుండెను అదేవిధముగా అధికభాగము కర్మాగారముల ఐరోపీయుల యజమానత్వములో యుండెను. శ్రామికులకు తక్కువ కూలీ లభించు చుండెను. మరియు అధిక పని చేయ వలసి వచ్చుచుండెను. అందువలన శ్రామికుల మధ్య ఐక్యత ఏర్పడియుండెను. అది జాతీయోద్యమమునకు సహాయపడియుండెను.భారత దేశమునకు చెందిన అతి తక్కువ పారిశ్రామిక వేత్తలకు కూడ ఆంగ్ల పారిశ్రామిక వేత్తలు అవమానలగా చూసెడివారు. అందువలన జాతీయోద్యమమునకు వారు సహాయపడి యుండిరి.

మొత్తముపైన ఆంగ్లేయుల పరిపాలనలో భారత దేశముయొక్క ఆర్థిక విధానమునందు గొప్ప మార్పు సంభవించియుడెను. సాంప్రదాయక ఆర్థిక నిధానమునకు బదులుగా క్రొత్త ఆర్థిక విధనము ప్రారంభమయ్యెను. సాంప్రదాయక పరిశ్రమలు మరియు కుటీర పరిశ్రమలు అధోగతి చెందియుండెను మరియు క్రొత్త పారిశ్రామిక విధానము ప్రారంభమయ్యెను. కాని అధిక సంఖ్యలో నిరుద్యోగులైన పనివారితో సరిపోల్చిన అతితక్కువ మందికి క్రొత్త పరిశ్రమలలో శ్రామికులుగా నియామకము జరిగియుండెను. వ్యవసాయ రంగములో క్రొత్త భూమిశిస్తు విధానము వలన అనేకమంది భూములను కోల్పోయియుండిరి మరియు క్రొత్త భూస్వాములు వ్యవసాయము యొక్క అభివృద్ధి కొరకు అవసరమైన చర్యలు తీసుకోలేకుండిరి. ఈ దృష్టితో చూసినచో ఆంగ్లేయుల పరిపాలనా కాలములో భారతదేశము యొక్క ఆర్థిక విధానము వలసరాజ్య విధానముగా యుండెను. ఇది విశేషముగా ఆధునికమై ఉన్నతి చెందలేకపోయినది.

**మనము ఏమి నేర్చుకున్నాము ?**

- వివిధ రకముల భూమిశిస్తు విధానము అమలుచేయుట
- 1866 నవాంక దుర్భిక్షము యొక్క భయము
- భారతదేశమునందు ఆధునిక పరిశ్రమలయొక్క ప్రారంభము
- కుటీర పరిశ్రమలు మరియు చేతి పనుల అధోగతికి గల కారణము.

## ప్రశ్నావళి

1. ప్రతి ప్రశ్నకు సుమారు 75పదములతో జవాబునువ్రాయుము.

   (క) క్రొత్త కర్మాగారముల స్థాపించిన తరువాత కూడ భారతదేశములో నిరుద్యోగము ఎందుకు పెరిగియుండెను ?

   (ఖ) బెంగాల్ నందు అధికముగా నారమిల్లులు స్థాపించుటకు గల కారణములేవి ?

   (గ) పంతొమ్మిదివ శతాబ్దమునందు భారతదేశములో సాంప్రదాయక కుటీర పరిశ్రమలు పతనమగుటకు గల కారణములేవి ?

   (ఘ) ఆంగ్లేయులు భారతదేశమునుండి ఏ ఏ ఉపాయముల ద్వారా ధనమును దోచుకొని పోవుచుండిరి ?

   (ఙ) ఏ ఆర్థిక కారణముల వలన భారతదేశమునందు జాతీయోద్యమము ప్రారంభమైయుండునని మీరు భావించుచున్నారు ?

   (చ) ఆంగ్లేయుల పరిపాలనలో ప్రారంభమైన క్రొత్త ఆర్థక విధానములు ఏవి ?

(ఛ) ఉద్యాన పరిశ్రమలు భారతదేశమునందు ఏవిధముగా స్థాపించబడినవో దానిని గూర్చి వ్రయుము.

(జ) ఆంగ్లేయుల పరిపాలనా కాలములో చేతిపనిని గూర్చి వ్రాయుము.

2. ప్రతీ ప్రశ్నకు సుమరు 20పదములో జవాబును వ్రాయుము.

(క) బెంగాల్ నందు అధిక సంఖ్యలో నార పరిశ్రమలు స్థాపించుటకు కారణము ఏమై యుండును ?

(ఖ) అస్సాం తేయాకు తోటలయందు కూలీల దురవస్థలకు మూల కారణమువేవి ?

(గ) భారతదేశము యొక్క ఏ ప్రాంతమునందు నీలగిరి వ్యవసాయము ప్రారంభమై యుండెను ?

(ఘ) శ్రామికుల మనసులలో జాతీయభావాలు ఏర్పడుటకు గల కారణములు ఏమై యుండవచ్చును ?

3. ఖాళీలను పూరింపుము.

(క) అధిక పరిమాణములో__________ ఇంగ్లాండునుండి భారతదేశమునకు దిగుమతి అగుచుండెను.

(ఖ) ఒడిషానందు __________సంవత్సరములో నవాంక దుర్భిక్షము ఏర్పడియుండెను.

(గ) భారతదేశములో మొదట __________సంవత్సరములో బట్టల మిల్లు స్థాపించబడి యుండెను.

(ఘ) __________ వద్ద భారతదేశములో మొదట నార పరిశ్రమ స్థాపించబడియుండెను.

4. (క) స్తంభము (ఖ) స్తంభమును జతపరచుము.

| (క) స్తంభముతో | (ఖ) స్తంభము |
|---|---|
| 1793 | ఇంగ్లాండునందు పారిశ్రామిక విప్లవము |
| 1855 | శాశ్వత భూమిశిస్తు విధానము అమలు |
| 1939 | నవాంక దుర్భిక్షము |
| 1866 | రెండవ ప్రపంచయుద్ధము ప్రారంభము. |

●

# ఐదవ అధ్యాయము

## భారత దేశములో జాతీయోద్యమములు

**భారతదేశమునందు జాతీయతావాదము అభివృద్ధికి గల కారణము:**

పంతొమ్మిదివ శతాబ్దము ప్రారంభమునండి వివిధ సమయములో ఆంగ్ల పరిపాలనకు వ్యతిరేకముగా అనేక సంఘటనలు జరిగియుండెను. జాతీయ తిరుగుబాటు వరకు అనేక తిరుగుబాటులు వీరిద్వారా జరిగియుండెను. ప్రజలు వేర్వేరు సమయములలో ప్రాంతీయ తిరుగుబాటుదారులుగా వేర్వేరు చోట్ల తిరుగుబాటులను చేయుచుండిరి. వాటిలో ఒడిషానందు పైకాల తిరుగుబాటు, సంతాలు తిరుగుబాటు మరియు కొళ్లీల తిరుగుబాటు మొదలగునవి చెప్పుకొదగినవి. 1857లో జరిగిన తిరుగుబాటు ఒక జాతీయ తిరుగుబాటునకు ఉదాహారణ. భారతీయ ప్రజలు విదేశీ పరిపాలనను ఎప్పుడూ స్వాగతించలేదు. అన్నివేళలా వారు జాతీయ చైతన్యమును కలిగియుండిరి. మంచిదైన లేదా చెడుదైనా ఇది నా దేశము అను భావనతో దేశప్రేమతో ప్రజలు తమ దేశభక్తిని చాటియుండిరి. భారతదేశమునందు జాతీయతావాదము అభివృద్ధికి క్రిందనీయబడిన కారణములు ముఖ్యమైనవి.

> మీకు తెలుసా ?
>
> ఐక్యతాభావమను మహా మంత్రముతో తమ దేశము మరియు మాతృభూమి యొక్క మేలుకోరు భావమును జాతీయతా వాదము అని అందురు.

**సామాజిక మరియు సాంస్కృతిక ఐక్యత :**

ప్రాచీన యుగములో మునులు మరియు ఋషులు హిమాలయముల నుండి కన్యాకుమారి వరకు గల భూభాగమును భారతదేశము అని పేరు పెట్టియుండిరి. దీనియందు నివసించు ప్రజలంతా భారతీయ సంతానముగా పరిగణించబడి యుండిరి. భారతదేశములో హిమాలయ పర్వతము మరియు గంగ, యమునల వంటి నదులన్నింటిని పవిత్రమైనవిగా భావించెదరు. భారతదేశమునందు వివిధచోట్ల అన్ని మతముల యొక్క తీర్థస్థానములు గలవు. జాతి, మతము, వర్ణ భేదము లేకుండా భారతీయలందరూ జరుపుకొనే ఉత్సవములు, ఆచార వ్యవహారములు మరియు సామాజిక కట్టుబాటులు మరియు నడవడికల యందు పోలికలు గలవు. ఆహారపానీయములు మరియు వస్త్రధారణయందు ప్రాంతీయ భేదములు యున్నపటికీ దేశమునందలి అన్నిచోట్ల వాటికి ఆదరణ గలదు. ఈసామాజిక మరియు సాంస్కృతిక ఐక్యతా భావన భారతీయుల హృదయాలలో జాతీయ చైతన్యమునకు సహాయపడియున్నది.

**రాజకీయ ఐక్యత :**

చారిత్రక యుగములో వివిధ పర్యాయములు ఒక పరిపాలనలో యుండి భారతీయుల మధ్య ఒక ఐక్యభావన ఏర్పడియుండెను. ఆంగ్లేయుల పరిపాలనా కాలములో భారతదేశములోని అన్ని ప్రాంతముల మధ్య రాజకీయ ఐక్యత శక్తివంతమైనది. దేశమంతయూ ఆంగ్లేయుల సామ్రాజ్యముగా గుర్తించబడుట మరియు భారతదేశమునందలి స్వదేశీరాజ్యములన్నియు బ్రిటీషు పాలనాధికారములో యుండుట వలన భారతీయుల హృదయాలలో జాతీయతావాదము పెరుగుటకు పరోక్షముగా సహాయపడియుండెను. భారతీయులలో ఏర్పడుచున్న రాజకీయ ఐక్యత ఏదో ఒకనాడు భారతీయులయందు జాతీయతాభావము ఏర్పరచునని ఆంగ్లేయులు భావించకుండిరి.

**ఆంగ్ల భాషయొక్క వాడుక :**

ప్రాంతీయత భేదములో భారతదేశము నందు అనేక భాషల ప్రజలు నివసించుచున్నరు. బ్రిటీష్ పరిపాలనా కాలములో విలియమ్ బెంటిక్ భారతదేశమునందు ఆంగ్లభాష మరియు విద్యను వాడుకలోకి తెచ్చియుండెను. ఇంగ్లీషు భాష వాడుక వలన భారతదేశము నందు ఇంగ్లీషు విద్యను నేర్చుకునే వ్యక్తుల మధ్య పరస్పరము ఆ భాషయొక్క భావమును వినిమయము చేయుటకు సమర్థులైరి ఇది భారతీయుల మధ్య ఐక్య భావము ఏర్పరచుటకు సహాయపడియుండెను. దీనివలన జాతీయతా వాదము వికాశము చెందియుండెను. ఆంగ్ల భాషను

నేర్చుకొని ఆంగ్లభాషా మేధావులు సాంప్రదాయ అమెరికాయొక్క స్వాతంత్ర్య పోరాటము, రష్యా విప్లవము, ఫ్రెంచి విప్లవము, ఇంగ్లాండు నందు గౌరవనీయమైన విప్లవము, ఇటలి ఏకత్రీకరణ మరియు జర్మనీ ఏకత్రీకరణ మొదలగు తిరుగుబాటులను సంబంధించిన జ్ఞానమును పొందగలిగిరి. రూసో, వాల్టేయర్ మరియు మాంటి స్క్యూ మొదలగు విదేశీ వేదాంతుల యొక్క జాతీయతావాదము గూర్చి తెలుసుకోగలిగిరి. భారతీయులుపాశ్చాత్య ప్రజాస్వామ్యము, స్వాతంత్ర్యము, సాహిత్యము, రాజకీయము మరియు చరిత్రకు సంబంధించిన విషయములు తెలుసుకొను అవకాశమును పొందయుండిరి. వారు భారత దేశములో వీటన్నింటినీ ప్రయోగించుటకు భావించియుండిరి. మరియు విదేశీయుల పరిపాలన నుండి విముక్తినిపొంది స్వతంత్రులగుటకు కృషిచేసియుండిరి.

> **మీ కొరకు పని :**
> భారతదేశమునందు అంగ్ల విద్యాభోధనకు అనుకూలముగా మరియు ప్రతికూలముగా ఒక చర్చా వేదికను ఏర్పాటుచేయుము.

**నవజాగరణ :**

భారతదేశములో బుద్ధిపరమైన మరియు అధ్యాత్మికరమైన చైతన్యమును సృష్టించుటకు రాజా రామమోహన రాయ్, దయానంద సరస్వతి, రామకృష్ణ పరమహంస, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, స్వామి వివేకానంద వంటి సంఘసంస్కర్తలు ముఖ్య పాత్రను వహించియుండిరి. వారు సమాజములో వాడుకలో యుండె దురాచారములకు వ్యతిరేకముగా భాధితులకు సేవకు సంబంధించి పాశ్చాత్య ఆలోచనా విధానమునకు అనుకూలముగా మరియు వేదముల గొప్పదనము గూర్చి ప్రజలకు అవగాహన చేసియుండిరి.

**బ్రిటీష్ పరిపాలన యిచ్చినది :**

బెంటిక్ చే కొన్ని సామాజిక దురాచారములు నిర్మూలించబడి యుండెను మరియు ఆంగ్ల భాషయొక్క వాడకు భారతీయుల మధ్య జాతీయతా భావము ఏర్పడుటకు సహాయపడి యుండెను. భారతదేశములో బ్రిటీష్ పరిపాలన యొక్క వాడుక కూడ భారతీయుల మధ్య జాతీయతా వాదము వ్యాపింపజేసి యుండెను. గవర్నరు జనరల్ లార్డ్ డల్హౌసీ చే భారతదేశమునందు రైలు ప్రయాణము మరియు తపాలా విధానము వాడుకలోకి వచ్చియుంచెను. ఇది దేశములో నాయకత్వము వహించు వ్యక్తులమధ్య సమాచారమును అందించుకొనుటకు సహాయపడి యుండెను. దీనివలన భారతీయులందరూ ఐక్యత అను త్రాడుచే బంధించబడిరి. లార్డు రిప్పన్ చే అమలు చేయబడిన స్వయం పరిపాలనా విధానము భారతీయుల మధ్య రాజకీయ చైతన్యము కలిగించియుండెను.

> **మీ కొరకు పని :**
> 1. భారతదేశములో అంగ్లేయుల పరిపాలన వరమా ? లేదా శాపమా ? దీనిని గూర్చి ఒక చర్చా వేదికను ఏర్పాటుచేయుము.
> 2. సర్వభారతీయ పాలనా సేవ (IAS) నందు చేరుటకు మీరు ఏమిచేయాలో యితరులను అడిగి తెలుసుకొని వ్రాయుము.

**బ్రిటీష్ వారి యొక్క దోషభూయిష్టమైన పరిపాలనా విధానము:**

అంగ్లేయుల పరిపాలనా కాలములో భారతీయులకు పరిపాలనా రంగములో పాల్గొనుటకు ఎటువంటి అవకాశము ఇవ్వలేదు. భారతదేశమునందు అంగ్ల పరిపాలనా ముఖ్యుడు గవర్నర్ జనరల్ బ్రిటీష్ పార్లమెంటుచే ఆమోదించబడిన చట్టముల ప్రకారము పరిపాలన చేయుచుండెను. గవర్నర్ జనరల్ అతనియొక్క కార్యనిర్వాహణ పరిషత్ మరియు శాసన పరిషత్ ద్వారా పరిపాలనా వ్యవస్థ నిర్వహించు చుండెను. ఈ పరిషత్‌లో అధిక భాగము సభ్యులుగా అంగ్లేయులు యుండిరి. దీని వలన భారతీయులు అసంతృప్తులై యుండిరి.

బ్రిటీష్ వారి పాలనలో భారతీయులు అణచివేతకు మరియు పీడించుటకు గురిఅగుచుండిరి. ఉన్నత విద్యావంతులైన భారతీయులకు 'పరిపాలన సేవ పరీక్షలో పాల్గొనుట కొరకు అధిక ధనము ఖర్చు చేయవలసి వచ్చుచుండెను. కారణమేమనగా ఆ పరీక్ష భారతదేశములోకాకుండా లండన్‌లో నిర్వహించుబడు చుండెను. అందువలన పేదవారైన మేధావి భారతీయలు ఈ అవకాశమను కోలోవుచుండిరి. ఈ అన్యాయాలన్నింటికి అరికట్టుట కొరకు భారతీయులు ఏకమై యుండిరి. మరియు జాతీయతావాద చైతన్యము వారిలో ఏర్పరిచియుండెను. బ్రిటీష్ పరిపాలనా పద్ధతి అన్ని తరగతి ప్రజల ప్రయోజనములకు వ్యతిరేకముగా యుండెను.

**బ్రిటీష్ వారి యొక్క ఆర్థిక పీడన :**

బ్రిటీష్ వారి పరిపాలనా కాలములో వారియొక్క పీడించు ఆర్థిక విధానము ప్రజా ప్రయోజనములకు వ్యతిరేకముగా యుండెను. పన్నులు, భూమి శిస్తు మరియు వర్తక రూపములో భారతదేశము నుండి అధిక ధనము లండన్‌కు పోవుచుండెను. భారతదేశములో పండించు ప్రత్తిని ఇంగ్లాండు తీసుకొనిపోయి అచ్చట మిల్లులలో బట్టలు తయారగుచుండెను. మరల అవి తెచ్చి భారతదేశములో అమ్మబడుచుండెను. దీని వలన భారతీయ పరిశ్రమలు నష్టపోయియుండెను. బ్రిటీష్ ప్రభుత్వము యొక్క ఆర్థిక విధానము మరియు పారిశ్రామిక విధానముల వలన భారతదేశము యొక్క కుటీర పరిశ్రమలు అధోగతి చెందియుండెను. భూమి శిస్తు చట్టము రైతుల ప్రయోజనములకు వ్యతిరేకమయ్యెను. దీని వలన నిరుపేద రైతులు అసంతృప్తి చెందియుండిరి. దీనికి వ్యతిరేకముగా భారతీయులు సంఘీభావముగాఒక్కటై యుండిరి.

**వర్ణవైషమ్య విధానము :**

ఆంగ్లేయులు తమను తెల్లజాతి వారనియు మరియు భారతీయులను నల్లజాతి వారనియు భావించుచుండిరి. ఇటువంటి భేదభావమును సృష్టించి వారు భారతీయులను హీనముగా చూచుచుండిరి వారు ప్రత్యేకమైన రైలు బోగీలు, హోటళ్ళు, ఆసుపత్రులు మరియు క్లబ్‌లు మొదలగు వాటిని వినియోగించు చుండిరి. ఉన్నత విద్యావంతులైన భారతీయులు కూడ ఆంగ్లేయుల కొరకు యున్న రైలు బోగీలు మొదలగు వాటిని వినియోగించ లేకుండిరి. భారతీయ న్యాయమూర్తులకు ఆంగ్లేయ దోషులను విచారణ చేయు అధికారము లేకుండెను. విద్యావంతులైన భారతీయులు అర్హత కలిగియున్ననూ ఉన్నత పదవులను పొందలేకుండిరి.

> **మీకు తెలుసా ?**
> తెలుపు-నలుపు అను వర్ణ భేద భావమును వర్ణ వైషమ్యము అని అందురు ఈ భావముతో యున్న తెల్లజాతి వారైన ఆంగ్లేయులు నల్లజాతి వ్యక్తులను హీనముగా చూసెడివారు.

పైన పేర్కొనబడిన కారణముల వలన భారతీయులు ఆంగ్ల ప్రభుత్వముపై అసంతృప్తిని వ్యక్తము చేసియుండిరి. మరియు వారి హృదయాలలో స్వదేశము పట్ల ప్రేమభావము ఏర్పడి యుండెను. వారు జాతీయతా వాదము ను నింపుకున్నవారై ఆంగ్లేయులకు వ్యతిరేక ఉద్యమములలో పాల్గొనియుండిరి. ఈ జాతీయతా వాదము యొక్క వికాసము స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణ కలిగించి యుండెను.

**సాహిత్యము మరియు వార్తాపత్రికల పాత్ర :**

జాతీయ చైతన్యాన్ని కలిగించుటయందు వార్తా పత్రికల పాత్ర చాలా ప్రాధాన్యత కలిగియున్నది ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ మరియు ప్రాంతీయ భాషలలో వెలువడు అనేక వార్తా పత్రికలయందు భారతీయ నాయకుల యొక్క జాతీయతా భావమును కలిగి అభిప్రాయములు ఆంగ్ల పరిపాలనపై విమర్శలు మరియు ఆంగ్లేయుల అరాచకత్వానికి సంబధించిన వ్రాతలు వెలువడుచుండెడివి. కొన్ని ముఖ్యమైన వార్తా పత్రికలలో మరాఠా, కేసరి, ది ఇండియన్ మిర్రర్, సంబాద కౌముదీ, మిరిట్ ఉలే అఖబార, అమృతబజార్ పత్రిక, ది హిందూ పత్రికలు ముఖ్యముగా భారతీయ ప్రజాభిప్రాయములను ప్రభావితము చేసియుండెను.

> **మీకు తెలుసా ?**
> జాతీయ గీతమైన వందే మాతరం బంకించంద్ర చటర్జీ చే రచింపబడిన ఆనందమఠం అను నవలలో వ్రాయబడినది ఈ గీతము స్వదేశీ తిరుగుబాటు కాలములో ప్రజలలో ఉత్సాహము మరియు ఉల్లాసాన్ని రేకెత్తించి యుండెను.

అనేకమంది భారతీయ రచయితలు సాహిత్యము ద్వారా కూడ జాతీయ చైతన్యమును రేకెత్తించి యుండిరి. వారిలో బంకించంద్ర చటర్జీ, దీనబంధు మిత్ర, రవీంద్రనాథ్ ఠాగూర్, లక్ష్మీనాథ బెజ్బరువా, సుబ్రమణ్యం భారతీ, భారతేందు హరిశ్చంద్ర మరియు అల్తాఫ్ హుసేన్ అగ్రగణ్యులు.

**ప్రాచీన భారతదేశ గౌరవాన్ని పునరుద్ధరించుట:**

సర్ విలియం జోన్స్, ప్రొఫెసర్ మాక్స్‌ముల్లర్, మెనియర్ విలియమ్స్, రాజేంద్రలాల్ మిత్ర, రామకృష్ణ గోపాల్ భండార్కర్ మరియు హరప్రసాద శాస్త్రి మొదలగు మహానుభావులు భారతదేశ చరిత్ర యొక్క పరిశోధనలు మరియు వ్రాతల ద్వరా భారతదేశ ప్రాచీన గౌరవాన్ని పునః ప్రతిష్ఠ చేసియుండిరి. వేదములు మరియు ఉపనిషత్తుల గొప్పతనమును తెలియజేసి యుండిరి.ఇది భారతీయులలో జాతీయతా భావము ప్రేరేపించియుండెను.

**భారత జాతీయ కాంగ్రెస్:**

జాతీయతా వాదుల యొక్క గొప్ప ఆలోచనా విధానము వలన ప్రేరేపితులై భారతీయ రాజకీయ ఆకాశములో కొందరు మహానుభావుల అవిర్భావము జరిగియుండెను. వారియొక్క జాతీయ



(అలాన్ అర్టోవియన్ హ్యూమ్)

స్థాయి మేధావుల సమావేశమును 'జాతీయ కాంగ్రెస్' అని పిలిచియుండిరి ఆంగ్ల పరిపాలకులు మన జాతి ప్రయోజనములకు వ్యతిరేకము య్యైననూ అప్పుడప్పుడు వారిలో కొందరు ఉదార స్వభావము గలవారు మన భారతీయ ఉద్యమానికి సమర్థిస్తూ సహాయమును చేయుచుండె డి వారు. వారిలో అలాన్ అర్టోవియన్ హ్యూమ్ చెప్పుకోదగిన వాడు. అతను ఒక పదవీ విరమణ చేసియున్న ఆంగ్ల పాలనాధికారి అతను భారతీయుల యొక్క ఉద్యమ సమావేశానికి సరైన మార్గమును చూపియుండెను.

**భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావము**

క్రీ.శ. 1885లో అలాన్ ఆక్టోవియన్ హ్యూమ్ సిమ్లా వద్ద గవర్నర్ జనరల్ డఫ్రిన్ ను కలసియుండెను. భారతీయుల కొరకు ఒక సంస్థ అవసరము యున్నదని అతను డఫ్రిన్ కు తెలియజేసి యుండెను. హ్యూమ్ యొక్క సలహా ప్రకారము ఈ సంస్థ ప్రభుత్వానికి దేశ ప్రజలయొక్క అవసరములు కష్టనష్టాలు తెలియ జేయునని సూచించి యుండెను. ఈ సంస్థ భారతీయులయందు తిరుగుబాటు ఆలోచనా ధారణిని మళ్ళింపజేయుట హ్యూమ్ యొక్క ముఖ్యమైన ఉద్దేశ్యమై యుండెను. ఆంగ్ల ప్రభుత్వ కార్యకలాపములకు విమర్శించి వారి తప్పొప్పులను తెలియజేసి వారికి హెచ్చరింపజేయు నటువంటి ఒక ప్రతిపక్షము భారతదేశమునందు లేదు అని గవర్నర్ జనరల్ డఫ్రిన్ కూడ భావించియుండెను. అతను ఈ విషయమునందు సంతోషించి ఒక 'జాతీయ కాంగ్రెస్' ను స్థాపించమని హ్యూమ్ ను ప్రోత్సహించియుండెను. ఈ విధముగా భారత జాతీయ కాంగ్రెస్ యొక్క ఆవిర్భావము జరిగియుండెను. అలాన్ ఆక్టోవియన్ హ్యూమ్ భారత జాతీయ కాగ్రెస్ యొక్క స్థాపకుడు.

> మీ కొరకు పని :
>
> భారతీయ జాతీయ కాంగ్రెస్ వలె భారతదేశమున యున్న యితర సంస్థలను గూర్చి వివరములను సేకరింపుము.

**మొదటి సమావేశము :**

భారత జాతీయ కాంగ్రెస్ యొక్క మొదటి సమవేశము 1885 వ సంవత్సరము డిసెంబరు28 మరియు 29 వ తేదిలలో బాంబే (ప్రస్తుత ముంబాయి) నందు గల గోకుల్ దాస్ తేజ్‌పాల్ సంస్కృత కాలేజీనందు జరిగి యుండెను. కలకత్తా (ప్రస్తుత కోల్‌కత్త) కు చెందిన ప్రముఖ న్యాయవాది ఉమేశ్‌చంద్ర బెనార్జీ దీనికి అధ్యక్షత వహించి యుండెను. ఈ సమావేశములో దేశము నందలి వివిధ ప్రాంతములకు చెందిన 72 మంది ప్రతినిధులు పాల్గొనియుండిరి.

**జాతీయ కాంగ్రెస్ యొక్క ముఖ్య లక్ష్యము :**

ఆంగ్ల ప్రభుత్వము వద్ద భారతీయుల తరపున ప్రజల యొక్క కష్ట నష్టములు మరియు వారి అవసరాలను సమస్యలను పరిష్కరించుట కొరకు ప్రయత్నించుట భారత జాతీయ కాంగ్రెస్ యొక్క ముఖ్య లక్ష్యమైయుండెను. ఆందోళనలు మరియు తిరుగుబాటులు కాంగ్రెస్ యొక్క మౌళిక అభిప్రాయములుగ లేకుండెను. ప్రభుత్వానికి వ్యతిరేకించ కుండా పూర్తి సహకారములను అందజేస్తు సరియైన విధముగా తమ సమస్యలను పరిష్కరించుకొనుట కాంగ్రెస్ యొక్క ఉద్దేశ్యమై యుండెను. **కాంగ్రెస్ యొక్క పనులు :**

జాతీయ కాంగ్రెస్ యొక్క నాయకులు దేశములో వివిధ చోట్ల ప్రతీ సంవత్సరము కాంగ్రెస్ యొక్క సమావేశములను జరుపు చుండిరి. ఆ సమావేశమునందు తీసుకోబడిన నిర్ణయములను ప్రభుత్వమునకు తెలియజేయు చుండిరి. ప్రభుత్వానికి దేశమునందలి సమస్యలను తెలియజేయుటతో పాటు ఇంగ్లాడునందు భారతదేశమునకు అనుకూలముగా ప్రజాభిప్రాయమును సేకరించుటకు ప్రయత్నించి యుండిరి. ఇదియేగాక ఉదారవాదులైన ఆంగ్ల నాయకులను కలసి భారతదేశాని కి న్యాయము చేకూర్చమని తెనియజేసియుండిరి.

**మిత వాదులు :**

ప్రాథమికముగా క్రీ.శ.1885 నుండి 1905 వరకు కాంగ్రెస్ యొక్క ప్రతిపాదనలు అతి సాధారణముగా మరియు సులభస్వభావము గా యుండెను. ప్రభుత్వము వద్ద వినయముతో అభ్యర్థించి తమ ప్రతిపాదనలలు పరిష్కరించుకొను చుండిరి. అందువలన యిటువంటి వ్యక్తులను మితవాదులని పిలిచెడివారు. సురేంద్రనాథ్ బెనార్జీ, గోపాల కృష్ణ గోకలే మరియు మహదేవ గోవింద రణడే మొలగు వారుమితవాదులకు నాయకత్వము వహించు చుండిరి.

నాయకత్వమును వహించిన వ్యక్తులు క్రిందనీయబడిన ప్రతిపాదనలను ప్రభుత్వము వద్ద యుంచి యుండిరి.

1. ప్రాదేశిక మరియు కేంద్రీయ చట్ట సభలలో భారతీయుల తరపున ప్రాతినిధిత్వము చేయు విధానము.
2. భారతీయ పాలనా సంబధిత పరీక్షలు ఇంగ్లాండునకు బదులుగా భారతదేశములో నిర్వహించు విధానము.
3. భారతీయ పాలనా సంబధిత పరీక్షల కొరకు భారతీయ విద్యార్థుల వయో పరిమితిని పెంచుట.
4. యుద్ధ ఖర్చులను తగ్గించుట, విద్య, వ్యవసాయము మరియు ప్రరిశ్రమల అధిక అభివృద్ధి పట్ల దృష్టి పెట్టుట.
5. ఆయుధ చట్టములలో సంస్కరణలు తెచ్చుట జాతీయ కాంగ్రెసుయొక్క ఎజెండా.

**కాలక్రమము గా విద్యావంతులు మరియు మధ్య తరగతికి చెందిన:** అనేకమంది కాంగ్రెస్ లో కలిసియుండిరి. మేధావులలో న్యాయవాదులు, డాక్టర్లు, రచయితలు మరియు పాత్రికేయులు దీనియందు కలసియుండిరి. అదేవిధముగా ప్రభుత్వోద్యోగులు కూడ ముఖ్య పాత్రను పోషించియుండిరి. వారు ప్రభుత్వమునకు వ్యతిరేకముగా తిరుగుబాటును చేయుటకు యిష్టపడకుండిరి. ప్రాథమిక దశలో జాతీయ కాంగ్రెస్ యొక్క మితవాదులు భారతదేశము యొక్క అభివృధి ఆంగ్లేయుల వలన మాత్రమే సంభవమగునని భావించియుండిరి.

**అతివాదులు :**

క్రీ.శ. 1906లో స్వాతంత్ర్య పోరాటము యొక్క మరియుక దశలో జాతీయ కాంగ్రెసు యొక్క మరియొక పోరాట వర్గము యొక్క ఆవిర్భావము జరిగియుండెను. వారు మితవాదుల యొక్క విన్నపములు, ప్రార్థనలు మరియు బుజ్జగింపుల పద్ధతికి తీవ్రముగా విమర్శించి యుంండిరి. స్వాతంత్ర్యము భారతీయుల యొక్క న్యాయపరమైన హక్కు అనివారు వాదించియుండిరి. దీనిని ఏ విధముగ్నానైన సాధించు కొనుట అవసరము. దీనికొరకు ఎవరినీ ప్రాదేయ పడవలసిన అవసరము లేదు. వీరు అతివాదులు అని పిలువబడిరి. ఈ అతివాదులలో మహారాష్ట్రకు చెందిన లోకమాన్య బాల గంగాధర తిలక్, పంజాబుకు చెందిన లాలా లజపతి రాయ్ పశ్చిమ బెంగాల్ కు చెందిన బిపిన్ చంద్ర పాల్ మరియు అరవింద ఘోష్‌లు ముఖ్యులు. వారు ప్రజలలో దేశభక్తి భావమును రేకత్తించి యుండిరి. లాలా లజపత రాయ్, బాల గంగాధర తిలక్ మరియు బిపిన్ చంద్ర పాల్ లాల్ - బాల్ - పాల్ గా పిలువబడి యుండిరి బంకిమ్ చాంద్ర ఛటర్జీ వందే మాతరం అనుకవితను వ్రాసి భారతీయుయందు దేశభక్తిని నింపి యుండెను. బాల గంగాధర


(లాలా లాజపత రాయ్)


(బాల గంగాధర తిలక్)


(బిపిన్ చాంద్ర పాల్)

తిలక్ స్వరాజ్యము నాజన్మ హక్కు అని చెప్పియుండెను. జాతీయ కాంగ్రెసుయొక్క పారంభకాల.

> మీ కొరకు పని :
>
> మితవాదులు తమ కొరకలను సాధించు కొనుట కొరకు ఏ పద్ధతులను అవలంబించి యుండిరి మీరు భావించు చున్నారు వ్రాయుము.

**యితరసమావేశములు :**

జాతీయ కాంగ్రెస్ యొక్క రెండవ సమావేశము కలకత్తా మహా నగరమునందు 1886 వ సంవత్సరము డిసెంబరు 28 వ తేదీన జరిగియుండెను. ఈ సమావేశమునకు 436 మంది ప్రతినిధిలు హాజరైయుండిరి. ఈ సభకు దాదాభాయి నౌరోజీ అధ్యక్షతము వహించియుండెను.

1887 వ సంవత్సరము డిసెంబరు.నెలయందు జాతీయ కాంగ్రెసు యొక్క మూడవ సమావేశము మద్రాసు (చేన్నై) నందు జరిగియుండెను. ఈ సమావేశమునకు 607 మంది ప్రతినిధులు పాల్గొనియుండిరి. బదరుద్దీన్ త్యాబ్జీ ఈ సమావేయశమునకు అధ్యక్షత వహించియుండెను.

కాంగ్రెస్ యొక్క నాల్గవ సమావేశము 1888 వ సంవత్సరము డిసెంబరు నెలలో అలహాబాద్ నందు జరిగియుండెను. జార్జయుల్ యొక్క అధ్యక్షతలో ఈ సమవేశము జరిగియుండెను. ఈ సమవేశమునకు 1428 మంది ప్రతినిధులు పాల్గోని యుండిరి.

1889వ సంవత్సరము డిసెంబరు నేలలో 1889 మంది ప్రతినిధులతో క్రాంగెస్ యొక్క ఐదవ సమావేశములు బాంబే వద్ద జరిగియుండెను. ఈ సమావేశానికి విలియం వియతర్ కర్న్ అధ్యక్షత వహించియుండెను.

కాంగ్రెస్ యొక్క ఆరవ సమావేశము కోల్‌కత్తానందు క్రీ.శ. 1890లో జరిగియుండెను. ఈ సమావేశమునకు ఫిరోజ్ షా మెహతా అధ్యక్షత వహించి యుండెను.

812 మంది ప్రతినిధులతో క్రీ.శ. 1891లో కాంగ్రెస్ యొక్క 7వ సమావేశము నాగపూర్ వద్ద ఆనందాచార్యులు యొక్క అధ్యక్షతన జరిగియుండెను. ఈ విధముగా భారత జాతీయ కాంగ్రెస్ వివిధ సమావేశములు వివిధ చోట్ల జరిగియుండెను.

**బెంగాల్ విభజన :**

లార్డ్ నాథానియల్ కర్జన్ క్రీ.శ. 1899లో భారతీదేశము యొక్క గవర్నరు జనరల్‌గా వచ్చియుండెను.అతను జాతీయ కాంగ్రెస్‌కు గొప్ప వ్యతిరేకగా యుండెను. దీనిని పూర్తిగా అంతం చేయవలయునని అతను భావించియుండెను.

బెంగాల్, బీహారు మరియు ఒడిషాతో కలసి బెంగాల్ రాజ్యము విశాలముగా యుండెను. ఇంత పెద్ద రాష్ట్రము యొక్క పరిపాలనా యిబ్బందులను గమనించి అతను దానిని విభజించవలయునని భావించియుండెను. బెంగాల్ యొక్క తూర్పు భాగమును అస్సాములో కలిపివేసెను. దీని యొక్క రాజధాని డాకా వద్ద యుండెను. బెంగాల్ యొక్క పడమర భాగము బీహారు మరియు ఒడిషాలతో పశ్చిమ బెంగాల్ ఏర్పడెను, కలకత్తా లేదా ఆధునిక కోల్‌కతా దీని యొక్క రాజధాని అయ్యెను. దీని వలన బంగ్లా భాష ప్రజలు రెండు భాగములుగా విభజింపబడిరి. సాధారణ ప్రజలు కోపోద్రిక్తులైరి. జాతీయ కాంగ్రెస్ దీనిని వ్యతిరేకించి యుండెను. వ్యతిరేకతను పట్టించుకోకుండా ఆంగ్ల ప్రభుత్వము 1905 అక్టోబరు 16వ తేదీన బెంగాల్ విభజన ను ప్రకటించి యుండెను. బెంగాల్ నందు తలెత్తుచున్న తీవ్ర జాతీయతా వాదమును అణచివేయుట మరియు భారతీయులలో సాంప్రదాయక విద్వేషములను సృష్టించుట బెంగాల్ విభజనయొక్క ముఖ్యఉద్దేశ్యమై యుండెను.

**స్వదేశీ ఉద్యమము :**

లార్డ్ కర్జన్ బెంగాల్ విభజన ప్రకటించి యుండెను. ప్రజలు దీనిని స్వీకరించలేదు. విద్రోహము ప్రజ్వలింప సాగినది. దేశమంతట తిరుగుబాటు జరిగియుండెను. ఉదారవాదులు మరియు మిత వాదులు తిరుగుబాటునకు అంగీరించి యుండిరి. అతివాదులు న్యాయపరముగా అధికారమును పోందుటకు దృఢముగా వాదించియుండిరి. దీని వలన క్రీ.శ.1905లోస్వదేశీ ఉద్యమము ప్రారంభమై యుండెను.

అంతకు ముందు అమెరికా, ఐర్లాండు మరియు చైనా ప్రజలు ఈ విధానమును అవలంబించి యుండిరి. భారతీయ పారిశ్రామికా భివృద్ధికై 'స్వదేశీ ఉద్యమము' ఒక గొప్ప ప్రాధాన్యతగల ఆర్థిక పరమైన చర్యగా యుండెను.

ఉద్యమము యొక్క లక్ష్యములు :

1. విదేశీ మరియు ఇంగ్లాండు వస్తువులను బహిష్కరించుట
2. తమ దేశము అనగా భారతదేశములో ఉత్పత్తి యైన వస్తువులను ఆదరించుట మరియు వినియోగించుట
3. స్వదేశీము పట్ల ప్రేమను రేకత్తించుట మరియు వ్యాపింపజేయుట.

**ఉద్యమము యొక్క ప్రగతి :**

స్వదేశీ ఉద్యమమునందు భారతీయులు స్వరాజ్య మంత్రాన్ని అభిమంచి యుండిరి. వారియందు నూతనోత్సాహము ఉల్లాసము మరియు ప్రేరణ రేకెత్తియుండెను. నలుదిశలయందు సభలు, సమావేశములు మరియు ఊరేగింపులు జరిపియుండిరి ఆంగ్ల ప్రభుత్వమునకు వ్యతిరేకముగా నినాదములు చేసియుండిరి. ఇంగ్లాండు వస్త్రములకు నిప్పు పెట్టియుండిరి. ఉద్యమము దూరప్రాంతముల వరకు ప్రసరించియుండెను. 1905వ సంవత్సరము ఆగష్టు 7వ తేదీన కలకత్తా టౌన్‌హాల్‌లో ఒక సభ జరిగియుండెను.

> **మీ కొరకు పని :**
> స్వదేశీ ఉద్యమము కాలములో మనదేశములో ఉత్పత్తియైన వస్తువుల ఒక జాబితాను తయారు చేయుము.

దీనియందు విదేశీ వస్తువులను బహిష్కరించుటకు ఒక జాతీయ విధానము స్వీకరించ యుండిరి. అనేకమంది విద్యార్థులు ఉత్సాహముతో ఈ ఉద్యమములో పాల్గొని యుండిరి. వారిలో అనేకులు విదేశీ ఉప్పు మరియు పంచదారను కొని వాటిని నష్టపరచియుండిరి.

ఉద్యమముయొక్క ఫలితములు. ఈ ఉద్యమమునకు ఫలితముగా ఆంగ్ల ప్రభుత్వము భారతీయలను సంతృప్తి పరచుటకు రాజకీయ అధికారములు యిచ్చుట కొరకు ఆలోచించియుండిరి. ఈ ఉద్యమము భారతీయలలో ఆత్మాభిమానము ఆత్మవిశ్వాస్యము మరియు ఆత్మసహాయతా భావము సృష్టించబచి యుండెను.

మనము ఏమి నేర్చుకున్నాము ?

- భారతీయ జాతీయతావాద వికాశమునకు గల కారణముల గూర్చి
- బ్రిటీష్ వారి యొక్క దోషపూరితమైన పరిపాలనా పద్ధతి.
- జాతీయ కాంగ్రేస్ యొక్క ఆవిర్భవము, పనులు మరియు లక్ష్యములు.
- స్వదేశీ ఉద్యమము మరియు దాని ప్రభావము.

## ప్రశ్నావళి

1. **క్రిందనీయబడిన ప్రశ్నలకు సుమారు 75 పదములో జవాబునిమ్ము.**

   (క) భారతదేశములో జాతీయతావాద వికాసము కొరకు సామాజిక, సాంస్కృతిక మరియు రాజకీయ ఐక్య భావములు ఏవిధముగా కారకములయ్యెను ?

   (ఖ) భారతదేశమునందు జాతీయతావాద ఉద్యమము కొరకు ఆంగ్ల భాష మరియు ఆంగ్ల పరిపాలన ఏ విధముగా సహాయపడియుండెను ?

   (గ) ఆంగ్లేయుల యొక్క అణచివేయు పరిపాలనా పద్ధతి గూర్చి వివరింపుము.

   (ఘ) భారతదేశములో జాతీయ కాంగ్రెస్ ఏ విధముగా ఆవిర్భవించి యుండెను మరియు వికాసము చెంది యుండెను ?

   (ఙ) జాతీయ కాంగ్రెస్ యొక్క మితవాదులు ఏ ఏ ప్రతిపాదనలు చేసియుండిరి ?

   (చ) బెంగాల్ ఏ విధముగా విభజింపబడియుండెను.

   ఛ) స్వదేశీ ఉద్యమము అనగా నేమి ? దీని యొక్క లక్ష్యములు మరియు పురోగతి గూర్చి వివరింపుము.

2. **క్రిందనీయబడిన ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులను వ్రాయుము.**

   (క) లాల్ - బాల్ - పాల్ అని ఎవరిని అందురు ?

   (ఖ) ఏ విదేశీ రచయితల ద్వారా భారతీయ జాతీయవాద ఉద్యమము ప్రభావితమై యుండెను ?

   (గ) జాతీయ కాంగ్రెస్ యొక్క మొదటి అధ్యక్షుడు ఎవరు ?

   (ఘ) జాతీయ కాంగ్రెస్ యొక్క మొదటి సమావేశము ఎప్పుడు మరియు ఎచ్చట జరిగియుండెను ?

   (ఙ) గవర్నరు జనరల్ ఏ పరిషత్తు ద్వారా పరిపాలనను నిర్వహించుచుండిరి ?

3. **బ్రాకెట్లనందలి సరియైన పదమునెంచి ఖాళీలను పూరింపుము.**

   (క) భారతదేశమునందు ఒక జాతీయ సంస్థ యొక్క అవసరము యున్నదని ఆలాన్ ఆక్టావియన్ హ్యూమ్________ నకు తెలియాజేసి యుండెను.

   (డఫ్‌రిన్), అనీబీసెంట్, క్యానింగ్, విలియం బెంటిక్)

(ఖ) క్రింది వానిలో __________ డల్హౌసీ కాలములో ప్రారంభమై యుండెను.

(సిపాయిల తిరుగుబాటు, జాతీయ కాంగ్రెస్, రైలు ప్రయాణము, ఆంగ్ల విద్య)

(గ) లార్డ్ కర్జన్ __________ సంవత్సరములో భారతదేశానికి గవర్నర్ జనరల్‌గా వచ్చియుండెను.

(1905, 1914, 1885, 1899)

(ఘ) గోపాలహరి దేశ్‌ముఖ్ __________నకు అధిక ప్రాధాన్యత యిచ్చియుండెను.

(జాతీయ కాంగ్రెస్, స్వదేశీ వస్తువుల అవసరము, దేశాభిమానము, స్వాతంత్ర్య పోరాటము)

4. **గీతయున్న భాగమును** మార్చకుండా తప్పులను సరిదిద్దుము.

(క) క్యానింగ్ కాలములో భారతదేశములో ఆంగ్ల భాష మరియు విద్య అమలుచేయబడి యుండెను.

(ఖ) ఆంగ్ల పరిపాలనా కాలములో భారతీయ సివిల్ సర్వీస్ పరీక్ష భారతదేశములో నిర్వహించబడు చుండెను.

(గ) భారత జాతీయ కాంగ్రెస్ 1857లో స్థాపించబడి యుండెను.

(ఘ) స్వదేశీ ఉద్యమము 1942లో ప్రారంభమై యుండెను.

5. 'క' స్తంభము 'ఖ' స్తంభము జతపరచుము.

| 'క' స్తంభము | 'ఖ' స్తంభము |
|---|---|
| స్వరాజ్యము నా జన్మ హక్కు | రైలు ప్రయాణము |
| లార్డ్ డల్హౌసీ | 1905 |
| జాతీయ కాంగ్రెస్ యొక్క రెండవ సమావేశము | 1899 బాల గంగాధర తిలక్ |

●

# ఆరవ అధ్యాయము

## అమెరికా మరియు ఐరోపా యందు జాతీయోద్యమములు మరియు విప్లవములు

**అమెరికా స్వాతంత్ర్య పోరాటము:**

కొలంబస్ అమెరికాను కనుగొన్న తరువాత ఐరోపా దేశీయులు ఆ క్రొత్త భూభాగమునందు వసతిని స్థాపించుటకు ప్రయత్నించి యుండిరి. క్రీ. శ. 1620లో ఇంగ్లాండు రాజైన మొదటి జేమ్స్ ప్రొటెస్టాంట్ మతవాదులను ఉపేక్షించి యుండెను. దీనిక వ్యతిరేకిస్తూ ఒక ప్రొటెస్టంట్ మతవాద వర్గము 'మెఫ్లావార్' అను పేరుగల ఒక నౌకలో వచ్చి అమెరికా నందలి మసాచుసెట్స్ వద్ద దిగి నివాసా లను ఏర్పరచుకున్నారు. వారిని 'పిల్గ్రిమ్‌ఫాదర్' అని అందురు.

> **మీ కొరకు పని :**
> కొలంబస్ అమెరికా ఖండమును కనుగోనుటకు గల కారణములను తెలుసుకొనుటకు ప్రయత్నించు.

అమెరికా యొుక్క సారవంతమైన మట్టి, అధిక పరిమాణములో ఖనిజ పదార్థములు మరియు పొడి శీతోష్ణస్థితి వారిని ప్రలోభపరచియుండెను. అచ్చట మేలు రకమైన పొగాకు, నార ను పండించి వారు తమయుక్క అర్థిక స్థితితో ఉన్నతి సాధించియుండిరి. తరువాత అధిక సంఖ్యలో ఆంగ్లేయులు అమెరికాను చేరుకొని ప్రత్తి పట్టు, పంచదార, నార మరియు పొగాకు మొదలగు లాభదాయకమైన వ్యవసాయమును చేసి యుండిరి. కాలక్రమముగా ఆంగ్లేయులు అమెరికానందు స్థిరనివాసమును ఏర్పరచుకొని యుండిరి. ఆంగ్లేయులు ఉత్తరమెరికా నందలి అట్లాంటిక్ మహాసముద్రము తీరమునందు పదమూడు వలస రాజ్యములను స్థాపించి యుండిరి. ఈ వలస రాజ్యములయందు ఐరోపాకు చెందిన యితర దేశ ప్రజలు నివసించుచున్ననూ ఆంగ్లేయుల సంఖ్య అధికముగా యుండెను. వారు వలస రాజ్యములపై తమ అధికారములను విస్తరింపజేసి యుండిరి. ఇంగ్లాండు ప్రభుత్వము యొుక్క అనుమతిని తీసుకొని ఆంగ్లేయులు అచ్చట వసతులను ఏర్పరచుకొని యుండిరి. ఇంగ్లాండును 'మాతృదేశము' గాను మరియు వలస రాజ్యములను ఆమె యొుక్క కుమార్తెలు గాను వారు భావించు చుండిరి. వలస రాజ్యములను ఇంగ్లాండు పార్లమెంటు యొుక్క చట్టముల ప్రకారము నిర్వహించుచుండిరి. ఈ వలస రాజ్యముల యొుక్క సార్వభౌమ పరిపాలకులుగా ఇంగ్లాండు యుండెను.

ఇంగ్లాండు మరియు అమెరికాల మధ్య అట్లాంటిక్ మహాసముద్రము యుండుట వలన రెండు దేశములమధ్య రవాణా మరియు సమాచార సంబంధములు కష్టముగా యుండెను. అందువలన అంగ్ల ప్రభుత్వము వలస రాజ్యముల సమస్యలను తెలుసుకోలేక పోవుచుండెను. కాని తమయుక్క అధిక ప్రయోజనముల కొరకు వలస రాజ్యములను వినియోగించుకొను చుండెను. వారు వలస రాజ్యముల ప్రయోజనములో గూర్చి పట్టించుకొనెడి వారుకాదు. దీని వలన వలస రాజ్య ప్రజల మనసులలో తిరుగుబాటు భావములు ఏర్పడియుండెను. అయినప్పటికి వారు ఇంగ్లాండు ప్రభుత్వమును మన్నించియుండెరి. క్రందనీయబడిన కొన్ని కారణముల వలన అమెరికాయొక్క స్వాతంత్ర్యపోరాటము ప్రారంభమై యుండెను.

**వలస రాజ్యముల యందు లోపములతో కూడిన పరిపాలన పద్ధతి:**

అమెరీకా వలస రాజ్యముల యందు అంగ్లేయులచే అమలుజరుగుచున్న పరిపాలనా పద్ధతిలో అనేకలోపములు ఎండెను. ప్రతీ వలస రాజ్యమునందు ఒక్కొక్క పరిపాలకుడు లేదా గవర్నరు ఎండెను. ఇది ఒక ప్రతినిధితో కూడికొనియున్న పరిపాలనా తంస్థ ద్వారా పరిపాలింపబడుచుండెను. ఇంగ్లాండు రాజు యొుక్క ప్రతినిధిగా గవర్నరు యండెడి వారు. అతని వేతనము (జీతము) వలస రాజ్యముల ధనాగారమునండి యివ్వబడుచుండెను. దీనినివలసరాజ్యముల ప్రతినిధుల సభ అమోదించుచుండెను. ప్రతినిధి సభ యొుక్క సభ్యులు వలస రాజ్యముల ప్రజలచే ఎన్నుకోబడుచుండిరి. ఈ ప్రతినిధుల సభ పన్నులను వసూలుచేయుట, చట్టములను తయారుచేయుట మరియు అనేక భాద్యతలను కలిగియున్నప్పటికీ దీనిక స్వతంత్ర్యము తేకుండెను. స్వతంత్రము గా ఏదైనా చట్టమును తయరుచేసి అమలు పరచు అధికారము తేకుండెను. వలస రాజ్యముల గవర్నరు ఇంగ్లాడుయొక్క ప్రయోజనములను దృష్టిలో పెట్టుకొని వలస రాజ్యములను ఉనీక్షంచుచుండెను. అందువలన గవర్నరు మరియు ప్రతినిధుల సంస్థ మధ్య భేదాభిప్రయములు ఏర్పడి వివాదములు ఏర్పడుచుండెను. ఆందువనల వలస రాజ్యముల ప్రజలు ఇంగ్లాడునకు వ్యతిరేకముగా పోరాటము చేయాలని భావించియుండిరి.

**నియంతృత్వ వ్యాపార విధానము :**

బిటీష్ పార్లమెంటుచే వలసరాజ్యముల కొరకు ప్రవేశపెట్టబడిన వ్యాపార విధానము స్వాతంత్ర్య పోరాటము యొక్క ఒక ముఖ్యమైన కారణము. ఈ విధానము ప్రకారము ఇంగ్లాండు నందు ఉత్పత్తికాని వస్తువులను అమెరికా నుండి ఇంగ్లాండునకు తీసుకొని వెళ్ళబడును. ఇంగ్లాండుకు చెందిన నౌకలు మినహా యితర దేశమునకు చెందిన లాకలయందు వస్తువులను తీసుకొని వెళ్ళుట, తెచ్చుట చేయరాదు. వలస రాజ్యమునందలి ప్రజలు పొగాకు, ప్రత్తి, పంచదార మొదలగు పదార్థములను ఇంగ్లాండు మినహా యితర దేశములకు ఎగుమతి చేయరాదు మరియు ఇంగ్లాండు నందలి ఇనుము మరియు వస్త్రముల పరిశ్రమలు మినహా యితర దేశముల పరిశ్రమలను వలస రాజ్యముల యందు స్థాపించకూడదు. వలస రాజ్యముల ఆర్థిక అభివృద్ధి పట్ల దృష్టిపెట్టక తమయొక్క స్వలాభము పెరుగుట కొరకు చట్టములను ప్రవేశపెట్టి యుండిరి. అందువలన వలస రాజ్యములయందు ఆర్థిక విధానము బలహీనపడి యుండెను.

**స్టాంపు చట్టము అమలు :**

అమెరికా వలన రాజ్యములను ఫ్రాన్సుయొక్క కబంధహస్తములనుండి కాపాడుట కొరకు ఇంగ్లాండు మరియు ఫ్రాన్స్‌ల మధ్య ఏడు సంవత్సరములపాటు యుద్ధము జరిగి యుండెను. ఈ యుద్ధమునకు ఖర్చుఅయిన ధనము యొక్క కొంతభాగము భరించుట కొరకు బ్రిటీష్ పార్లమెంటునందు క్రీ.శ.1765లో స్టాంపు చట్టము అమలుచేయబడియుండెను. ఈ చట్టము ప్రకారము వలస రాజ్యముయొక్క ప్రజలు భూములు అమ్ముట,కొనుట లావాదేవీలలో, దస్తావేజులు మరియు దానపత్రములు యిచ్చి పుచ్చుకొనునప్పుడు నిర్ధారాచబడిన విలువ గల స్టాంపును అతికించుట తప్పనిసరి చేసియుండిరి. ఆ స్టాంపుకు సంబంధించిన సొమ్ము ఇంగ్లాండు ప్రభుత్వము పొందును. బ్రిటీష్ పార్లమెంటునందు ఈ చట్టము ప్రవేశ పెట్టినపుడు వలసరాజ్యముల సభ్యులు ఎవరూ లేనందున వలసరాజ్య ప్రజలు ఈ చట్టమును వ్యతిరేకించి యుండిరి. ప్రతినిధులు లేకుండాపన్నులను నిర్ణయించుట అన్యాయమని వారు వాదించియుండిరి. ఈ చట్టము వ్యతిరేకిస్తూ పోరాటము ప్రారంభమైయుండెను.

**పన్నులను నిర్ణయించుట :**

ఇంగ్లాండు మంత్రిమండలినందు స్టాంపు చట్టమునకు బదులుగా వివిధ వస్తువులపై పన్నులను వేయుటకు నిర్ణయించబడియుండెను. దీని ప్రకారము గాజు, కాగితము, రంగులు మరియు టీ మొదలగు అవసరమైన వస్తువులపై దిగుమతి పన్ను విధించడమైనది. దీని వలన వలసరాజ్యములో మరల అసంతృప్తి కలిగియుండెను. అందువలన ఆంగ్ల ప్రభుత్వము యితర వస్తువులన్నింటిపై నుండీ పన్నును తొలగించెను. కాని టీ పై పన్నును తొలగించలేదు. దీనికనుణముగా వలసరాజ్య ప్రజలు టీ ని విసర్జించియుండిరి.

**బోస్టన్ డీ సంఘర్షణ :**

తేయాకుపై నుండి పన్నును తొలగించనందు వలస క్రీ.శ.1773లో ఇంగ్లాడు నుండి వచ్చుచున్న ఒక తేయాకు తెచ్చిడి నౌక మసాసు సెట్స్ నందలి బోస్టన్ ఓడరేవు నకు చేరుకొన్నప్పుడు ఉద్యమకారులు ఎర్రభారతీయులుగా మారువేషములు వేసుకొని ఓడలోనికి ప్రవేశించియుండిరి. వారు వేల కొలది తేయాకు పెట్టెలను సముద్రములోనికి విసిరివేసి యుండిరి. ఈ సంఘటనను అమెరాకా వారు "బోస్టన్ టీ సంఘర్షణ" పేరుతో వర్ణించియుండిరి. ఈ సంఘటనకు ప్రతీకారముగా ఇంగ్లాండు



(బోస్టన్ టీ పార్టీ)

ప్రధానమంత్రి లార్డ్ నార్త్ చట్టమును ప్రవేశపెట్టి బోస్టన్ ఓడరేవును మూసివేయించెను. సాధారణ సభలపై నిషేధాజ్ఞలను జారీచేసి యుండెను.

**తిరుగుబాటు ప్రారంభము :**

కీ.శ.1774లో మసాచుసెట్స్ యొక్క నాయకత్వములో 13 వలస రాజ్యములలో జార్జియా మినహా మిగిలిన వలసరాజ్యముల ప్రతినిధులు ఫిలడేల్ఫియా అనుచోట సమావేశమై యుండిరి. ఆ సమావేశమునందు థామస్ జెఫర్సన్, బెంజమిన్ ఫ్రాంక్లిన్ మరియు జార్జి వాషింగ్టన్ మొదలగువారు ముఖ్య పాతను వహించియుండిరి. అప్పుడు వారు వలస రాజ్యముల అధికారము పేరుతో ఒక ప్రకటనా పత్రమును తయారు చేసి యుండిరి. 1776వ సవత్సరము జూలై 4వ తేదీన ఫిలడేల్ఫియా వద్ద మరియొక సమవేశమునందు పదమూడు వలసరాజ్యముల యొక్క

ప్రతినిధులు కలసికట్టుగా వారి యొక్క వలసరాజ్యములను "స్వేచ్ఛ మరియు స్వతంత్ర్యము" గా ప్రకటించియుండిరి. ఈ సంఘటన "స్వాతంత్ర్యము యొక్క ప్రకటన" గా పిలువ బడినది. ఇది అమెరికా సంయుక్త రాష్ట్రములను జన్మనిచ్చినది. వారు థామస్ జెఫర్సన్ చే తయారుచేయబడిన స్వాతంత్ర్య ప్రకటనా పై సంతకములను చేసియుండిరి. "మానుష్యులందరగా స్వతంత్రముగా సుఖజీవనమును సాగించుట వారియొక్క జన్మహక్కు. ఈ హక్కును ఏ కారణముచే కూడ లేదను అధికారము ఎవరికీ లేదు" అనునది ఈ ప్రకటనా పత్రము యొక్క మూలమంత్రము. పాలించబడెడి వారియొక్క ఆమోదముతో మాత్రమే పాలకులకు అధికారము లభించును మరియు నియంతృత్వమునకు వ్యతిరేకము గా తిరుగుబాటు చేయుట ప్రతియొక్కరి హక్కు అని ఈ ప్రకటనా పత్ర మునందు వర్ణించ బడియున్నది. అచ్చట నుండి ఇంగ్లాండునకు వ్యతిరేకముగా యుద్ధమును ప్రకటించియుండిరి. అప్పటికి ఇంగ్లాండు యొక్క రాజుగా మూడవ జార్జ్ యుండెను. అతనియొక్క ఆదేశానుసారము ఇంగ్లండు యొక్క నౌకా బలమును అమెరికాకు పంపించి యుండెను. లార్డ్ కార్న్‌వాలీస్ మరియు హార్గోమెన్ అనువారు దీనికి నాయకత్వమును వహించి యుండిరి. వలస రాజ్యములకు సైన్యాధ్యక్షునిగా జార్జ్ వాషింగ్టన్ యుండెను. క్రీ.శ. 1777లో ఇంగ్లాండు సైన్యాధ్యక్షుడు బర్గోయెన్ అమెరికా వాసుల చేతిలో ఓడియుండెను. చివరకు క్రీ.శ.1781లో ఆంగ్ల సైన్యాధ్యక్షుడు సార్డ్ కార్న్‌వాలీస్ వర్జినియానందలి యార్క్ పట్టణము వద్ద ఓడిపోయి అమెరికావాసులు ఎదుట లొంగిపోయెను. క్రీ.శ.1780లో ప్యారీస్ వద్ద ఒక శాంతి ఒప్పందము జరిగియుండెను. ఇంగ్లాండు 13 అమెరికా వలస రాజ్యముల స్వాతంత్ర్యమును అంగీకరించియుండెను.


(జార్జ్ వాషింగ్టన్)

**మీకు తెలుసా ?**

1776వ సంవత్సరము జూలై 4వ తేదీన అమెరికా వలన రాజ్యములు స్వాతంత్ర్యమును ప్రకటించుకొన్నందు వలన ప్రతీ సంవత్సరము ఈదినమును అమెరికా ప్రజలు తమ దేశముయొక్క స్వాతంత్ర్య దినముగా జరుపుకొనుచుందురు.

థామస్ జాషర్సన్ యొక్క స్వాతంత్ర్య ప్రకటనా పత్రము ఆధునిక ప్రజాస్వామ్యము అభివృద్ధి చెందుటకు ఒక మైలు రాయిగా పరిగణించ బడుచున్నది.

**స్వాతంత్ర్య పోరాటము యొక్క ఫలితములు :**

స్వాతంత్ర్యమును పొందిన తరువాత పదమూడు వలస రాజ్యముల ప్రతినిధులు ఫిలడెల్ఫియా వద్ద ఒక సమావేశమును జరిపి అమెరికా సంయుక్త రాష్ట్రమును ఏర్పాటు చేసియుండిరి. ఆధునిక ప్రపంచములో యిది మొట్ట మొదటి ప్రజాస్వామ్య దేశముగా గుర్తించబడినది. దీనిని ఒక లిఖిత రాజ్యాంగము తయరు చేయబడినది. ఇది ప్రజాస్వామ్య రూపురేఖలను కలిగియుండెను. జార్జ్ వాషింగ్టన్ అమెరికా సంయుక్త రాష్ట్రముల మొదటి రాష్ట్రపతిగా ఎన్నుకో బడియుండెను. ప్రతీ పౌరుడు స్వేచ్ఛ మరియు న్యాయమును పొందు హక్కును రాజ్యాంగము నందు పొందుపరచబడి యుండెను. ఈ స్వాతంత్ర్య పోరాటము వలస రాజ్యవాదము లోపించుటకు సహాయపడియుండెను. మరియు యితర దేశముల స్వాతంత్ర్యమునకు ప్రోత్సహించి యుంచెను. ఇది ఫ్రెంచివారి యొక్క నియంతృత్వ పరిపాలనకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేయుటకు ప్రేరణ కలిగించి యుండెను.

**మీ కొరకు పని :**

ఒక శక్తివంతమైన ఇంగ్లాండు సైన్యము అమెరికా స్వాతంత్ర్య పోరాటములో ఓడిపోవుటకు గల కారణములను పరిశీలించుము.

**ఫ్రెంచి విప్లవము (1798) :**

క్రీ.శ.1798లో ఫ్రెంచి యొక్క రాజకీయ రంగములో ఒక యుగాంతమైన సంఘటన జరిగియుండెను.ఆ సంఘటన ప్రపంచ ప్రజలను ఆశ్చర్య పరచియుండెను. ఫ్రెంచి ప్రజలు నియంతృత్వ రాజరికపు పరిపాలనకు వ్యతిరేకముగా ప్రత్యక్ష చర్యను తీసుకొని ఫ్రెంచి చరిత్రను మార్చియుండిరి, సుదీర్ఘకాలమునాటి అసంతృప్తి సమాప్తి కలిగియుండెను. ఇది ముఖ్యముగా క్రిందనీయబడిన కారణముల వలస జరిగియుండెను.

**నియంతృత్వ రాజరికపు పరిపాలన :**

పదిహేడవ శతాబ్దము నుండి పద్దెనిమిదివ శతాబ్దము యొక్క చివరి దశకము వరకు ఫ్రెంచి నందు బోర్బో వంశపు రాజులు పరిపాలించు చుండిరి. వారు నియంతృత్వదోరణి కలిగి యుండిరి. క్రీ.శ.1643 నుండి క్రీ.శ. 1715 వరకు బోర్బో

వంశానికి చెందిన పద్నాల్గవ లూయి రాజుగా యుండెను. అతను "నే నే దేశము" అని చెప్పుచుండెను. దేశమునందు చట్టములు వంటివి లేకుండెను. అతను విలాసవంతమైన జీవితమును గడుపుచుండెను. అతని తరువాత పదిహేనవ లూయి కూడ భోగవిలాసములతో మునిగి రాజ్య పరిపాలన పట్ల దృష్టి పెట్టకుండెను. అధిక వ్యయముతో కూడుకున్న యుద్ధములను చేసి ఫ్రెంచి యొక్క ఆర్థిక దుస్థితికి కారణమయ్యెను. అతని తరువాత పదహారవ లూయి అధిక వ్యసనపరుడై రాజ్యపరిపాలన పట్ల శ్రద్ధ చూపకుండెను. రాజు మరియు అతని రాణియైన మేరీ యాంటోనెట్ భోగ విలాసాలలో మునుగు చుండిరి. రాజభవనములో యున్న ఉద్యోగులు భూమి శిస్తు యొక్క ఆదాయములో తో మ్మిది భాగములు ఖర్చు పెట్టు చుండిరి. ప్రజల కొరకు ఎటువంటి అభివృద్ధి పనులను చేయకుండిరి.

**మీకు తెలుసా ?**
ఫ్రెంచి రాజైన పద్నాల్గవ లూయి తనకు నియంత పరిపాలకునిగా ప్రకటించుకొని నా మాటే శాసనము. నాకు భగవతునికి ఎటువంటి భేదము లేదు. అందువలన నేనే ప్రభువును మరియు ప్రజలంతా నా సేవకుట అని చెప్పియుండెను.


(పదహారవ లాయి)

**సాంఘిక విభజన :**

ఫ్రెంచినందు సామాజిక తరగతులు ప్రత్యేక, పదవులు మరియు ధనముపై ఆధారపడి ఏర్పడియుండెను. సమాజము రెండు తరగతులుగా విభజింప బడియుండెను. ఒకటివది సదుపాయ అవకాశములను అనుభవించు ఉన్నత తరగతి మరియు రెండవది ఆదరణ లేక పీడింపబడి అణగద్రొక్క బడిన క్రింది తరగతి. మత ప్రచారకులు మరియు రాజవంశమునకు చెందిన ప్రజలు సుఖాలను అనుభవించు తరగతికి చెందియుండిరి. వీరి సంఖ్య మొత్తము జనాభాలో 5 శాతము యుండిరి. వీరు భూ సంపదలకు యజమానులుగా యుండిరి. అర్హత లేకున్ననూ వీరు ఉన్నత ప్రభుత్వ పదవులయందు నియమించబడు చుండిరి. మతప్రచారకులు సాధారణ ప్రజలకు పీడించి మత పన్నులను వసూలుచేసి దానిని తమ భోగ విలాసముల కొరకు ఖర్చుచేయు చుండిరి. సుఖ సదుపాయములకు దూరముగా యున్న తరగతియందు రైతులు, కార్మికులు మరియు సాధారణ పౌరులు క్రింది తరగతికి చెందిన వారై యుండిరి. వీరియందు అధికభాగము కౌలు రైతులుగా మరియు కూలీలుగా యుండిరి. వారు సామంతుల భూములలో కూలీ లేకుండా పనిచేయుచుండిరి. సాధారణ రైతులు పండిచే పంటలో నాలుగు భాగములలో మూడు భాగములు పన్ను రూపములో యిచ్చుచుండిరి. అడవినుండి వంటచెరకును సేకరించుట లేదా బీడు భూములయందు పశువులను మేపుకొనుటకు కూడ వీరికి అధికారము లేకుండెను.

సమాజమునందు న్యాయవాదులు, డాక్టర్లు, రచయితలు, ఉపాధ్యాయులు, వ్యాపారులు మరియు పారిశ్రామికవేత్తలు కూడ సుఖములు లేని తరగతియందు యుండిరి. అన్ని విధములైన అర్హతలు యున్నప్పటికి వారు ప్రభుత్వ ఉద్యోగమును పొందకుండిరి. వ్యాపారులు మరియు పారిశ్రామికవేత్తలు వ్యాపారము చేయుటకు మరియు పరిశ్రమలను స్థాపించుట కొరకు అనుమతులను పొందకుండిరి. దీనికొరకు వారు పోరాటము చేయవలసి వచ్చెను.

**ఆర్థిక వైషమ్యములు :**

పాలకుల యొక్క విలాసవంతమైన జీవితమునకు తోడుగా ఫ్రెంచి మరియు ఇంగ్లాండు మధ్య జరిగిన ఏడు సంవత్సరముల యుద్ధము యొక్క ఖర్చు వలన ఫ్రెంచి ధనాగారము ఖాళీ అయ్యెను. బోర్బో పరిపాలకులు కూడ యితర దేశముల నుండి అప్పులను తెచ్చి యుండిరి. ఈ లోటును పూడ్చుట కొరకు రైతుల నుండి పన్నులను వసూలు చేయుచుండిరి. ఉప్పు పన్ను, రహదారి పన్ను మరియు నీటి పన్నును తప్పని సరిగా చెల్లించవలసి వచ్చుచుండెను. అందు వలన రైతులు, కార్మికులు మరియు యితర అణగద్రొక్కబడిన ప్రజల మధ్య అసంతృప్తి పెరిగియుండెను.

**మీకు తెలుసా ?**
అమెరికా వలన రాజ్యములు ఫ్రెంచి యొక్క కబంద హస్తాలనుండి విముక్తి పొందుట కొరకు ఇంగ్లాండు మరియు ఫ్రెంచి మధ్య క్రీ.శ. 1756 నుండి క్రీ.శ. 1763 వరకు సుదీర్ఘ ఏడు సంవత్సరముల పాటు యుద్ధము జరిగి యుండెను. దీని సప్తవర్షయుద్ధము అని అందురు.

**వేదాంతుల యొక్క పాత్ర :**

అదే సమయములో ప్రసిద్ధిచెందిన వేదాంతులైన వాల్టేయర్, మాంటెస్క్యూ, మరియు రూసో లు సమాజము నందు వాడుకలోయున్న సామాజిక విధానమునందలి లోపాలకు వ్యతిరేకముగా ప్రజల మనస్సులలో తిరుగుబాటు భావములను కలిగించియుండిరి ఫ్రెంచి నందలి నియంతృత్వ రాజరిక పరిపాలన మరియు సామాజిక వైషమ్యములను విమర్శిస్తూ స్పిరిట్ ఆఫ్ ది లా" లేదా "చట్టము యొక్క తాత్పర్యము" అను పేరుగల పుస్తకమును రచించియుండెను.


(వాల్టేయర్)

వాల్టేయర్ ఫ్రెంచి యొక్క మత ప్రచారకులచే చర్చిల యందు జరుగు చున్న అవినీతి మరియు అనైతిక కార్య కాలాపముల పట్ల ప్రజల దృష్టిని ఆకర్షింపజేసి యుండెను. అతను అనేక ప్రచార పత్రముల ద్వారా ప్రభుత్వము మరియు సుఖాలను అనుభవించే తరగతి ప్రజలను విమర్శలు చేయుచుండె. రూషో క్రీ.శ. 1761లో



(మాంటెస్కో)

'సోసియల్ కంట్రాక్టు' అను పేరుగల పుస్తకము ద్వారా తిరుగుబాటుదారులకు యింధనము సమకూర్చి యుండెను. అతను 'మనుష్యుడు స్వేచ్ఛగా జన్మించి యున్నాడు కాని అతను అన్ని రంగములలో బంధీగా యున్నాడు' అని చెప్పి యుండెను. రూషో తన వ్రాతల ద్వారా స్వేచ్ఛ, సమానత్వము, భ్రాతృత్వము మరియు సార్వభౌమత్వము అను వాటిక అధిక ప్రాధాన్యతను యిచ్చి తిరుగుబాటు కొరకు యింధనమును సమకూర్చి యుండెను. ఈ వేదాంతులతో పాటు ఫ్రెంచినందలి ప్రభావంతులైన ఆలోచనాపరులు వారియొక్క వ్రాతల ద్వారా తిరుగుబాటు భావాలను కలిగించియుండిరి.



(రూషో)

**తిరుగుబాటు సంఘటనలు :**

ఫ్రెంచి యొక్క సామాజిక మరియు ఆర్థిక పరిస్థితుల యందు స్థిరత్వము లేనందువలన పదహారవ లూయి 1789వ సంవత్సరము మే నెల 5వ తేదీన ఫ్రెంచి ప్రతినిధుల సభయొక్క ఒక సమావేశమును ఆహ్వానించియుండెను. సామంతులు, పురోహితులు మరియు సామాన్య ప్రజలను ఒకేచోట కూర్చొనబెటక వారికి వేర్వేరు చోట్ల కూర్చొన బెట్టినందు వలన సామాన్య ప్రజలు అవమానముగా భావించి దగ్గరలో గల టెన్నీస్ మైదానములో సమావేశమై ఫ్రెంచి దేశము కొరకు రాజ్యాంగము అమలు జరుపు వరకు వారు ఏకమై యుండుటకు ప్రతిజ్ఞ చేసియుండిరి. దీనిని 'టెన్నీస్ మైదాన ప్రతిజ్ఞ' అని అందురు. తిరుగుబాటు కొరకు ఆహ్వానించి అత్యాచారమునకు గుర్తుగా యున్న బాస్టిక్ దుర్గముపై దృష్టిపెట్టి యుండిరి. 1789వ సంవత్సరము జూలై 14వ తేదీన తిరుగుబాటుదారులు బాస్టిల్ దుర్గమును ముట్టడించి కారాగారాన్ని పగులగొటి బంధీలను విముక్తి చేసియుండిరి. బాస్టల్ దుర్గము యొక్క గవర్నరు మరియు కాపలాదారులను హత్యచేసి యుండిరి. బాస్టిల్ యొక్క పతనము తరువాత పదహారవ లూయి నామమాత్రపు పరిపాలకునిగా యుండెను. తిరుగుబాటు దారులు ప్రతినిధులసభకు



(బాస్టల్ దుర్గము)

బదులుగా జాతీయ సభ అను పేరుగల ఒక పరిషత్తును ఏర్పాటు చేసిరి. ఈ సభకు మరల జాతీయ రాజ్యాంగ సభ అను పేరుపెట్టి దేశము యొక్క ఒక రాజ్యాంగమును తయారుచేసియుండిరి. క్రొత్త రాజ్యాంగము నందు అందరికీ సమాన హక్కులు మరియు స్వేచ్ఛ ఈ యబడినది అర్హత ప్రకారము ప్రభుత్వ పదవులు లభించు విధానము చేయబడినది. అన్ని తరగముల ప్రజలపై పన్నులు సమానముగా విధించడమైనది. విచారణ లేకుండా పౌరులను బంధీలుగా చేయుట చట్ట వ్యతిరేకమని ప్రకటించియుండిరి.

ఈ సంఘటన తరువాత ఫ్రెంచినందలి అనేకమంది సామంతులు మరియు మత ప్రచారకులు దేశమును విడిచిపెట్టి యితర దేశములను పోయి ఆ దేశములలో ప్రభుత్వానికి ఫ్రెంచి విప్లవమునకు వ్యతిరేకముగా చెప్పియుండిరి. ఇంగ్లాండు ఆస్ట్రియా మరియు ప్రుష్యా మొదలగు దేశములు బోర్బో పరిపాలకులకు సమర్థించియుండెను. మరియొక ప్రక్క ఫ్రెంచి ప్రజలు తిరుగుబాటును వ్యతిరేకించు వ్యక్తులను హత్యచేయించి యుండిరి. మరియు వ్యతిరేకించిన దేశములతో యుద్ధమును చేసియుండెను. నెపోలియన్ బొనాపార్టే అను పేరుగల ఒక సైన్యాధ్యక్షుడు ఫ్రెంచి సైన్యమునకు నాయకత్వమును వహించి వివిధ యుద్ధభూములయందు శత్రువులను ఓడించియుండెను. 1792వ సవత్సరము డిసెంబరు 20 వ తేదీన శత్రు సైన్యములు ఓడిపోయిన తరువాత తిరుగుబాటు దారులు ఒక జాతీయ కన్వెన్షన్ ను ఆహ్వానించియుండిరి. ఈ కన్వెన్షన్ దినమునుండి రాజరికము అంతమొంది ఫ్రెంచి ఒక ప్రజాస్వామ్య దేశముగా మారినదని ప్రకటించియుండిరి.

మరియు ప్రాచీన రాజ్యాంగమునకు బదులుగా ప్రజాస్వామ్య ఆధారముగా క్రొత్త రాజ్యాంగము తయారు చేయబడియుండెను. ఫ్రెంచి యొక్క రాజు మరియు రాణి తిరుగుబాటుదారులకు భయపడి అర్ధ రాత్రి సమయములో మారువేషములతో పారిపోవుచున్నప్పుడు తిరుగుబాటుదారులకు చిక్కియుండిరి. తిరుగుబాటుదారులు క్రీ.శ.1793లో 'గిలోటిన్' అను పేరుగల యంత్రసహాయముతో రాజైన పదహారవ లూయి మరియు రాణి యొక్క తలలను నరికి యుండిరి.


(గిలోటిన్ యంత్రము)

**ఫ్రెంచి విప్లవము యొక్క ప్రభావము :**

ఫ్రెంచి విప్లవము ప్రంచము అంతటినీ ప్రభావితము చేసియుండెను. ఇది రాజరికపు పరిపాలనను అంతమొందించి ప్రజాస్వామ్య పరిపాలనకు స్థాపించియుండెను. ఇది సామంతవాద విధానమును అంతమొందించి యుండుటకు సహాయపడి యుండెను. చర్చిల యొక్క ఆధీనములో యున్న సంపదను వశపరచుకొని మధ్య తరగతి మరియు రైతులకు పంచిపెట్టబడెను. మతపరమైన స్వేచ్ఛ ఈయబడియుండెను. ఆధునిక యుగములో ప్రజా ఉద్యమ సాంప్రదాయము ఏర్పడియుండెను. ఇది నియంతృత్వ రాజరిక పరిపాలనకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేయుటకు ప్రేరణ కలిగించి యుండెను.

## జర్మనీ ఏకీకరణ

పదిహేడవ శతాబ్దము యొక్క చివరి భాగమునందు జర్మనీలో క్రైస్తవ మతము యొక్క విబేధముల వలన అంతఃర్యుద్ధము ప్రారంభమై యుండెను. దీనివలన జర్మనీ దేశము కొన్ని చిన్న చిన్న రాజ్యములుగా మారియుండెను. నెపోలియన్ ఈ రాజ్యములను వశపరచుకొని 'రాయిన్ రాజ్యవర్గము' ను ఏర్పాటు చేసియుండెను. ఈ రాయిన్ రాజ్యవర్గము తరువాత కాలమునందు జర్మనీ ఏకీకరణ కొరకు సహాయపడియుండెను. నెపోలియన్ పతనము తరువాత ఆస్ట్రియా లో వియన్నా కాంగ్రెస్ కు చెందిన ముఖ్యుడైన మెటర్నిక్ జర్మనీ ప్రజలయొక్క జాతీయవాదాన్ని నాశనము చేసి జర్మనీ యింతకుముందు వలె విభజించియుండెను. జర్మనీ దేశ నిర్మాణము కొరకు ప్రష్య మరియు ఆస్ట్రియా మధ్య పోటీ ప్రారంభమై యుండెను. ప్రష్యా ప్రజలు జర్మనీ జాతివారు మరియు సమానమైన భాషను కలిగియుండిరి. ఆస్ట్రియానందు వేర్వేరు భాషల ప్రజలు నివసించుచున్ననూ కూడ యిది ఒక శక్తివంతమైన సామ్రాజ్యము అగుట వలన జర్మనీ పై అధికా రమును చెలాయించు చుండెను.

క్రీ.శ.1861లో ప్రష్యా రాజైన మొదటి విలియమ్ సింహాసనమును అధిష్ఠించి యుండెను. అతను సాహసవంతుడు మరియు వాస్తవవాది యైన పరిపాలకుడు. ఎవరిని ఏ పదవిలో యుంచి పనిసాధించవచ్చునో దానిని నిర్ణయించులో అతను సిద్ధహస్తుడు. అతను ప్రష్యాను శక్తివంతము చేయుట కొరకు సైనిక విధానమును మార్చివేసి కొన్ని సంస్కరణలు తెచ్చుట కొరకు ప్రయత్నించియుండెను. అతని యొక్క ఈ విధానమును ప్రష్యాయొక్క ప్రతినిధుల సభ లేదా 'డయెట్' వ్యతిరేకించినందు వలన రాజ్యాంగ సంక్షోభము ఏర్పడియుండెను. ఇటువంటి సంకట పరిస్థితులలో ప్రష్యా రాజైన మొదటి విలియమ్ ఒక చతురుడైన రాజకీయ నైపుణ్యము కలిగినటువంటి ఆటోవిన్ బిస్మార్క్ అను పేరుగల వ్యక్తిని తన ప్రధాన మంత్రిగా నియమించి యుండెను.


(మొదటి విలియమ్)

ప్రష్యా నాయకత్వములో జర్మనీ దేశ ఏర్పాటు ప్రయత్నములకు ఆస్ట్రియా వ్యతిరేకించునని బిస్మార్క్ తెలుసుకొని యుంచెను. అదేవిధముగా ఫ్రాన్సు మరియు డెన్మార్క్ కూడ జర్మనీ ఏకీకరణకు వ్యతిరేకించెను. అందువలన యుద్ధము మినహా జర్మనీ ఏకీకరణ సాధ్యము కాదు. ఈ పరిస్థితుల యందు స్మార్క్ మొదటి విలియమ్ యొక్క సైనిక సంస్కరణలను దృడముగా సమర్థించియుండెను. సమస్యల యొక్క పరిష్కారము కేవలము ఉపన్యాసములు లేదా ప్రతిపాదనల వలన సాధించలేమని అతను అభిప్రాయపడియుండెను. అందువలన ప్రష్యాకు ఒక శక్తివంతమైన సైన్యము అవసరమయ్యెను.


(ఆటోవిన్ బిస్మార్క్)

ప్రష్యానందు సైనిక శిక్షణతో పాటు సైన్యములో కనీసము మూడు సంవత్సరములు పని చేయుట తప్పనిసరి అయ్యెను. బిస్మార్క్ సైనిక శిక్షణతో ఒక శక్తివంతమైన సైన్యమును ఏర్పాటు చేసెను.

**మీ కొరకు పని :**
మన దేశమునందు సైన్యములో ప్రవేశించుటకు కావలసిన అర్హతలను గూర్చి తెలుసుకొనుము.

డెన్మార్క్ పరిపాలనా ఆధీనములోగల స్లెజ్‌విగ్ మరియు హోల్‌స్టిన్ అను పేరుగల రెండు ప్రాంతములయందు జర్మనీ ప్రజలు నివసించుచుండిరి. ఈ రెండు ప్రాంతములను పొందుట కొరకు బిస్మార్క్ ఆస్ట్రియా యొక్క సహాయము కోరియుండెను. ఆస్ట్రియా మరియు ప్రష్యా యొక్క ఉమ్మడి సైన్యము క్రీ. శ. 1864లో డెన్మార్క్ ముట్టడించి యుండెను. డెన్మార్క్ ఓడిపోయి నందున ప్రష్యా ఆధికారములోకి స్లెజ్‌విగ్ మరియు ఆస్ట్రియా అధికారములోకి హోల్‌స్టిన్ పోయియుండెను. ప్రష్యాతో ఒక ప్రాంతము కలిసినందువలన ప్రష్యా ఆధీనములో జర్మనీ ఏకీకరణ జరుగగలదని ఆశలు కలిగియుండెను. దీని తరువాత బిస్మార్క్ ఆస్ట్రియాను వశపరచుకో వలయునను లక్ష్యముతో ఐరోపా దేశములతో మంచి సంబంధములు పెంచుకొని యుండెను వెరోపానందలి అనేక దేశములు ప్రష్యాకు సహాయపడగలమని మాటయిచ్చి యుండెను. బిస్మార్క్ యొక్క ప్రయత్నము వలన రష్యా మరియు ఫ్రాన్సు దేశములు యుద్ధ సమయములో తటస్థముగా యుండుటకు అంగీకరించి యుండెను. 1866వ సంవత్సరము జూన్ నెలలో ఆస్ట్రియాకు వ్యతిరేకముగా ప్రష్యా యుద్ధమును ప్రకటించియుండెను. ప్రష్యా యొక్క శక్తివంతమైన సైన్యమునకు ఆస్ట్రియా నిరోధించలేక పోయెను. జర్మనీ రాజ్యములు ఒకదాని తరువాత ఒకటి చొప్పున్న ప్రష్యాకు వశమైయుండెను. 1866 వ సంవత్సరము జూలై నెలలో సడోనా యుద్ధములో ఆస్ట్రియా ఓడిపోయి యుండెను. ప్రష్యా సైన్యము ఆస్ట్రియా రాజధాని వియన్నా వరకు చొచ్చుకొని పోయి యుండెను.

**మీ కొరకు పని :**
ఐరోపా పటమును చూచి జర్మనీకు తాకియున్న యితర దేశముల పేర్లను వ్రాయుము.

ఆస్ట్రియా తరువాత బిస్మార్క్ ఫ్రాన్స్‌తో యుద్ధము చేయవలెనని భావించి యుండెను. జర్మని పాంతములైన అలెసస్ మరియు లోరెన్ ఫ్రాన్స్ యొక్క ఆధీనములో యుండెను. నెపోలియన్ బొనాపార్టె ఆక్రమించుకొన్న ప్పటినుండి ఫ్రాన్స్‌తో జర్మనీ యొక్క సంబంధములు చెడిపోయి యుండెను. ఫ్రాన్సు దేశములో ప్రష్యాకు వ్యతిరేకముగా ప్రతీకారము తీసుకోవాలని ప్రజాభిప్రాయము వెలువడి యుండెను. 1870వ సంవత్సరము జూలై 15వ తేదీన ఫ్రాన్సు చక్రవర్తి యైన మూడవ నెపోలియన్ ప్రష్యాకు వ్యతిరేకముగా యుద్ధమును ప్రకటించియుండెను. ఫ్రాన్సు ముట్టడించుటకు ముందుగానే ప్రష్యా తన శాక్తవంతమైన విశాలమైన సైన్యముచే ఫ్రాన్సును ముట్టడించి యుండెను. 1870వ సంవత్సరమునందు ఫ్రాన్సు సైన్యమును ప్రష్యా యొక్క సైన్యము సెడాన్ అనుచోట ఎదుర్కొని యుండెను. దీనిని సెడాన్ యుద్ధమని అందురు. ఈ యుద్ధమునందు ఫ్రాన్సు ఓడిపోయి యుండెను. ప్రష్యా యొక్క సైన్యము ఫ్రాన్సు రాజధాని ప్యారీస్ ను వశపరచుకొని యుండెను. ఫ్రాన్సు మరియు ప్రష్య మధ్య ఒక సంధి జరిగియుండెను. దీని యొక్క షరతుల ప్రకారము ఫ్రాన్సు ఆధీనమునందు గల అలెసెస్ మరియు లోరెన్ ప్రాంతములు ప్రష్యాకు ఈయబడినవి. ఈ విధముగా ప్రష్యాయొక్క నాయకత్వములో బిస్మార్ జర్మనీ రాజ్యములను ఏకీకరణ చేయుటయందు సఫలీకృతుడయ్యెను. జర్మనీ ఏకీకరణ తరువాత బిస్మార్క్ జర్మనీ సామ్రాజ్యము యొక్క ఛాన్సెలర్ అయ్యెను. బెర్లిన్ దీని యొక్క రాజధాని అయ్యెను.

**ఇటలీ ఏకీకరణ**

ఐరోపా ఖండములో దక్షిణ భాగము నందు గల ఇటలీ ఒక ఉపద్వీపము. దీనికి ఉత్తరమున అల్ప్స్ పర్వత వరసలు గలవు. పద్దెనిమిదవ శతాబ్దము చివరినాటికి ఇటలీ దానియొక్క రాజకీయ ఐక్యతను కోల్పోయి చిన్న చిన్న రాజ్యములుగా విభజింప బడియుండెను. ఈరాజ్యములు ఎల్లప్పుడూ తమలో తాము యుద్ధములో మునిగియుండెను. ఆస్ట్రియా మరియు స్పెయిన్ లు ఇటలీ పై వారియొక్క ప్రాధాన్యమును విస్తరింపజేసియుండెను. ఒకసారి నెపోలియన్ బొనాపార్ట్ ఇటలీ మొత్తమును వశపరచుకొని ఆస్ట్రియా మరియు స్పెయిన్ ప్రాధాన్యతనుండి విముక్తి కలిగియుండెను. అతను ఇటలీ కు ఫ్రాన్సు యొక్క పరిపాలనా ఆధీనము చేసి శక్తవంతమైన పరిపాలనను అందించుటతోపాటు ఇటలీ యొక్క జాతీయ ఐక్యతను నెలకొల్పియుండెను. నెపోలియన్ బొనాపార్ట్ పతనము తరువాత వియన్నా కాంగ్రెస్ ద్వారా ఇటలీ ముందువలె విభజంపబడెను. ఆస్ట్రియా యొక్క ఆధీనములో ఉత్తర ఇటలీకు చెందిన లోంబార్డ్, వెనిసియా మరియు కేంద్ర ఇటలీకు చెందిన టాస్కిని, పార్మా, మడెమా రాజ్యములు యుండెను. దక్షణ ఇటలీ

యొక్క మధ్యభాగమందు గల రోమ్ మరియు దాని సమీప ప్రాంతములు పోప్ యొక్క పరిపాలనాధికారములో యుండెను. కేవలము ఫిడమెంటట్సార్డినియా మాత్రమే ఇటలీ రాజవంశము యొక్క ఆధీనములో యుండెను. ఈ రాజవంశమునకు చెందిన రాజు మొదటి విక్టర్ ఇమానుయల్ ఇటలీ యొక్క పరిపాలకునిగా యుండెను.

ఇటలీ యొక్క ఏకీకరణమునకు పోపు కోరుకొనుట లేదు అదేవిధముగా ఆస్ట్రియా కూడ ఇటలీ ప్రజల మధ్య ఐక్యత మరియు జాతీయతా భావముగా కలిగించుటయుందు ఆటంకములను ఏర్పరచు చుండిరి. ఈ సమయములో ఇటలీకి చెందిన కొంతమంది ఉదారవాద రచయతలు తమ యొక్క రచనలు ద్వారా ఇటలీ ప్రజలయొక్క మనస్సులలో స్వేచ్ఛ మరియు ఐక్యతా భావములను కలిగించియుండిరి. ఇటలీనందు ఐక్యత మరియు జాతీయతా భావము కలుగుటకొరకు "కార్బొనారీ" అను ఒక విప్లవ సంస్థ ఏర్పడి యుండెను. వీరు ఇటలీ యొక్క ఏకీకరణ కొరకు తిరుగుబాటును చేసియుండిరి. ఇటలీ ప్రజల మనసులలో దేశాభిమానమును రేకెత్తించియుండిరి. కాని ఆస్ట్రియా ఈ తిరుగుబాటును అణచి వేసియుండెను. క్రీ.శ.1830లో పార్మా మరియు మడేనా మొదలగు కేంద్ర ఇటలీ రాజ్యముల యందు తిరుగుబాటు ప్రారంభమయ్యెను.

ఆస్ట్రియా యొక్క అధికారాన్ని అంతమొందించి మరియు ఇటలీ భాష రాజ్యములను ఐక్యత చేసి ఒక కేంద్రీయ పరిపాలనను స్థాపించుట కొరకు ఇటలీ జాతీయతావాద దేశాభిమానుల నాయకత్వములో ఉద్యమము ప్రారంభమై యుండెను. ఇటలీ ఏకీకరణ స్వప్నమును సాకారము చెయుట


(జోసెఫ్ మజ్జినీ)

కొరకుముగ్గురు దేశాభిమానముగల నాయకులు ముందుకు వచ్చియుండిరి. వారు మజ్జినీ, కావూర్ మరియు గారిబాలడి అనువారు. జోసెఫ్ మజ్జినీ ఇటలీ నందలి జెనోవా వద్ద క్రీ.శ. 1805లో జన్మించి యుండెను. మొదట అతను కార్బొనారీ సంస్థనందు చేరియుండెను. కాని దీనియొక్క హింసాత్మక కార్యకలాపాలపై అసంతృప్తుడై అతను ఒక స్వతంత్ర సంస్థను స్థాపించెను.

**మీకు తెలుసా ?**
కార్బొనారీ సంస్థకు చెందిన సభ్యులు బొగ్గును మండించి దాని చుట్టూ కూర్చొని చర్చలు జరిపి వివిధ చర్యలను చేపట్టెడివారు. వారి యొక్క గుర్తు మండుచున్న బొగ్గు.

క్రీ.శ. 1831లో 'తరుణ ఇటలీ' అను ఒక సంస్థను స్థాపించి దాని ద్వారా ఇటలీ యువకుల మనస్సులలో స్వేచ్ఛ మరియు ఐక్య భావములను కలిగించియుండెను. ఈ తరుణ ఇటలీ పతాకముపై "ఐక్యత మరియు స్వేచ్ఛ" అని వ్రాయబడియుండెను. ఈ యువకులచే ప్రజా విప్లవము చేయించి ఐక్యతను స్థాపించుట అతని లక్ష్యముగా యుండెను. మజ్జినీ యొక్క నాయకత్వములో విప్లవకారులు రోమునందు పోపు పరిపపాలనను అంతముందించి అచ్చట ప్రజాస్వామ్యమును స్థాపించియుండిరి. అతనియొక్క తరుణ ఇటలీ సంస్థ సిసిలి వద్ద తిరుగుబాటును చేసియుండెను కాని ఆ తిరుగుబాటును అణచివేసి యుండిరి. మజ్జినీ యొక్క ఈ జాతీయతావాద కార్యక్రమముల వలన అతనిని ఇటలీ నుండి బహిష్కరించి యుండిరి. ఇటలీ ఏకోకరణ సాధించునప్పటికీ అతను ఇటలీ ప్రజల మనస్సులలో ఐక్యతా భావాలను కలిగించగలిగి యుండెను.

జాతీయతా వాద ఉద్యమముల వలన ప్రభావితమై ఐరోపానందు ప్రజా విప్లవములు జరిగియుండెను. వీటియొక్క ప్రభావము ఇటలీపై పడియుండెను. ఇటలీ నందలి అనేక రాజ్యములలో తిరుగుబాటు కనిపించి యుండెను. సర్డినియా యొక్క రాజైన చార్లెస్ అల్బర్ట్ ఆస్ట్రియాకు వ్యతిరేకముగా అనేకసార్లు యుద్ధము చేసి ఓడిపోయినందు వలన సింహాసనమును కోల్పోయి యుండెను అతని కుమరుడు రెండవ విక్టర్ ఇమానూల్ సర్డినియాకు రాజయ్యెను. అతిగొప్ప రాజనీతి కొవిదుడైన కౌంటు కావూర్ ను అతను తనయొక్క ప్రధాన మంత్రిగా నియమించియుండెను. ప్రధాన మంత్రియైన కావూర్ ఒక గొప్ప దేశభక్తుడు, ఉదార స్వభావముగల నాయకుడు మరియు పరిపాలనా సామర్థ్యము గలవాడు. ఒక శక్తివంతమైన విదేశ రాజ్యము యొక్క సహాయము లేనిదే ఇటలీ ఏకీకరణ సాధ్యము కాదని అతను భావించియుండెను.


(काउंट कावूर)

పిడమెంట్ సర్డినియా నాయకత్వములో యిది సాధ్యమగునని అతను భావించి యుండెను. ఇంతలో క్రీ.శ.1854లో రష్యాకు వ్యతిరేకముగా ఫ్రాన్స్ యుద్ధమును ప్రకటించియుండెను. దీనిని క్రిమియా యుద్ధమని అందురు. ఈ యుద్ధమునందు పిడమెంట్ సర్డినియా ఫ్రాన్స్ మరియు ఇంగ్లాండునకు సహాయపడియుండెను. క్రిమియా యుద్ధమునందు ఫ్రాన్స్ మరియు ఇంగ్లాండు విజయమును పొందియుండెను. క్రిమియా యుద్ధముతరువాత ప్యారీస్ వద్ద ఒక శాంతి ఒప్పందము జరిగియుండెను. ఈ ఒప్పందము నందు కావూర్ పాల్గొని ఐరోపా నంతటినీ ఇటలీ ఏకీకరణము గూర్చి తెలియజేసియుండెను. ఆస్ట్రియాకు వ్యతిరేముగా తన అభిప్రాయమును తెలియజేసి అతను ఐరోపా దేశముల అంగీకారమును పొందియుండెను. క్రిమియా యుద్ధమునందు సర్డినియా ఫ్రాన్సుకు సహాయపడినందు వలన ఇటలీ ఏకీకరణ విషయములో సర్డినియాకు సహాయము చేయుటకు ఫ్రాన్సు ముందుకు వచ్చియుండెను. 1859వ సంవత్సరములొ ఆస్ట్రియా మరల పిడ్మెంట్ సర్డినియాకు వ్యతిరేకముగా యుద్ధమును ప్రకటించి యుండెను. ఈ యుద్ధమునందు ఫ్రాన్స్ యొక్క సహాయముతో ఫిడేమెంట్-సర్డినియ, ఆస్ట్రియా సైన్యమును ఘోరముగా ఓడించియుండను. లోంబార్డ్, ఫార్మా, మడెనా, టుస్కానీ మరియు కేంద్ర ఇటలీ నందలి రాజ్యములను సర్డినియా ఒకటి తరువాత మరియొకటి ష్పున్న వశపరచుకొని తన రాజ్యములో కలుపుకొని యుండెను.


(గారిబాల్డి)

దక్షిణ ఇటలీ నందలి నెప్లస్ మరియు సిసిలీనందు ఇటలి ఏకీకరణ మరియు స్వేచ్ఛకొరకు జనజాగృతి మరియు తిరుగుబాటులు కనిపించి యుండెను. గొప్ప పోరాట-యోధుడైన గారిబాల్డి దీనికి నాయకత్వము వహించియుండెను. మజ్జినీ శిష్యుడైన గారిబాల్డి 'ఎర్ర చొక్కాసైన్యము' పేరుతోస్వేచ్ఛా దళమును తయరు చేసి సిసిలీని ముట్టడించి యుండెను. ఒక వేయిమంది ఎర్రచొక్కా సైన్యముతో గాలిబాల్డి సిసిలీను వశపరచుకొనెను. తరువాత నెప్లస్ చేరుకొనెను. ఈ సైన్యము ముట్టడికి నేప్లస్ రాజు రాజ్యమును విడిచిపెట్టి పారిపోయెను. సునాయాసముగా నెప్లస్ రాజ్యము గారిబాల్డి వశమయ్యెను. సిసిలీ మరియు నెప్లస్ లను వశపరచుకొన్న తరువాత గారిభాల్డి రోమ్‌ను ముట్టడించుటకు ప్రణాళికను తయారుచేయు సమయములో అతను విక్టర్ ఇమానుయల్‌ను కలసుకొని యుండెను. గారిబాల్డి గొప్పత్యాగము మరియు దేశభక్తి కి గుర్తుగా సిసిలి మరియు నెప్లస్ లయొక్క పరిపాలనా భాధ్యతలను విక్టర్ ఇమానియల్‌కు సమర్పించియుండెను. అతను ఉన్నతమైన పదవి మరియు బహుమతు లను తిరస్కరించి తన గ్రామమునకు తిరిగి వెళ్ళి యుండెను. అందువలన ఇటలీ చరిత్రలో గారిబాల్డికు 'త్యాగ పుత్రుడు' అని బిరుదు ఈయబడియున్నది.

మీకు తెలుసా ?

గారిబాల్డి రెండవ విక్టర్ ఇమానుయల్ ను కలసుకొని 'నేను ఇటలీ యొక్క ఒక యోగ్యుడైన రాజునకు అభివాదములను తెలియ జేయుచున్నాను' అనిచెప్పియుండెను. దీని తరువాత గారిబడ్డి సిసిలీ మరియు నెప్లస్ యొక్క పరిపాలనా భాధ్యతలను సమర్పించి కేవలము ఒక పంట విత్తనముల సంచితో తన వ్యవసాయ క్షేత్రమైన కాప్రెరా ద్వీపమునకు తిరిగి వెళ్ళియుండెను.

క్రీ.శ. 1866లో జరిగియున్న ఆస్ట్రియా మరియు ప్రసియా యుద్ధములో విక్టర్ ఇమానియల్ ప్రష్యాకు సమర్ధించియుండెను. ఈ యుద్ధము సెడ్వా అనుచోట జరిగి యుండెను. ఈ యుద్ధమునందు ఆస్ట్రియా ఓడిపోయి యుండెను. మరియు ఒక ఒడంబడిక జరిగియుండెను. ఈ ఒడంబడిక ప్రకారము ఆస్ట్రియా ఇటలీకు వెనిసియాను యిచ్చి యుండెను. క్రీ.శ.1790లో మరియొకసారి ఆస్ట్రియా మరియు ప్రష్యాల మధ్య యుద్ధము జరిగియుండెను. ఈ యుద్ధమునందు ఇమానుయల్ తటస్థముగా యుండెదనని ప్రష్యాకు మాటయిచ్చి యుండెను. యుద్ధము నందు ఫ్రాన్సు ఓడిపోయియుండెను రోము నందు గల ఫ్రెంచి సైనికులను అచ్చటనుండి తొలగించుటకు ఫ్రాన్సుకు తప్పనిసరి చేసి యుండెను. ఈ అవకాశమును వినియోగించుకొని విక్టర్ ఇమానుయల్ రోమ్‌ను వశపరచుకొనెను. రోము ఇటలీకి రాజధాని అయ్యెను. ఈ విధముగా ఇటలీ ఏకీకరణ ఉద్యమము సఫలీకృతమె యుండెను.

మీ కొరకు పని :

ఐరోపా యొక్క పటమును చూచి ఇటలీ చుట్టు యున్న వాటిని గూర్చి వ్రాయుము.

**మనము ఏమి నేర్చుకున్నాము ?**

- అమెరికా స్వాతంత్ర్య పోరాటము మరియు దాని ప్రభావము.
- ఫ్రెంచి విప్లవము మరియు దాని ఫలితములు.
- ఇటలీ మరియు జర్మనీ ల ఏకీకరణ.
- రూషో, వాల్ టైర్, మాంటెస్కో మొదలగు వేదాంతవేత్తల ఆదర్శవంతమైన ఆలోచనా విధానములు.

## ప్రశ్నావళి

1. **ప్రతీ ప్రశ్నకు సుమారు 75 పదములలో జవాబును వ్రాయుము.**

   (క) అమెరికా వలన రాజ్యముల పరిపాలనా విధానము ఏవిధముగా యుండెను ?

   (ఖ) స్టాంపు చట్టము అనగా నేమి ? ఈ చట్టమును వలస రాజ్యప్రజలు వ్యతిరేకించి నందు వలన దీనికి ప్రత్యమ్నాయముగా ఏమి జరిగియుండెను ?

   (గ) ఫ్రెంచి నందలి సాంఘికి విభజన గూర్చి వ్రాయుము.

   (ఘ) ఫ్రెంచి విప్లవము ఏ విధముగా ప్రపంచమంతటినీ ప్రభావితము చేసియుండెను ?

   (ఞ) జర్మనీ ఏకీకరణ యందు బిస్మార్క్ యొక్క పాత్రను గూర్చి వ్రాయుము.

   (చ) ఇటలీ ఏకీకరణ కొరకు కౌంట్ కావూర్ యొక్క ప్రయత్నములను వర్ణించుము.

   (ఛ) గారిబాల్డీను ఇటలీ యొక్క త్యాగపుత్రుడని ఎందుకు అందురు ?

   (ఞ) మజ్జినీ ఎవరు ? అతను ఇటలీ ఏకీకరణకు ఏవిధముగా ప్రయత్నించి యుండెను ?

2. **ప్రతీ ప్రశ్నకు సుమారు 20 పదములలో జవాబును వ్రాయుము.**

   (క) ఇంగ్లండు యొక్క పిల్గ్రిమ్ ఫాదర్స్‌లు అమెరికా పట్ల ఆకర్షితులగుటకు కారణమేమి ?

   (ఖ) బ్రిటీష్ పార్లమెంట ఏ ఉద్దేశ్యముతో స్టాంపు చట్టమును ప్రవేశపెట్టి యుండెను ?

   (గ) ఫ్రెంచి సమాజమునందు ఎవరు సదుపాయములకు దూరముగా యున్న తరగతిగా చెప్పబడియుండెను ? వారు ఏ ఏ సదుపాయములకు దూరముగా యుండిరి ?

   (ఘ) స్పిరిట్ ఆఫ్ ది లా పుస్తకమును ఎవరు రచించియుండిరి ఈ పుస్తకమునందుదేనిని గూర్చి వ్రాయబడియున్నది ?

   (ఞ) ఫ్రెంచి విప్లవకారులు బాస్టిల్ దుర్గమునుఎప్పుడు ముట్టడించియుండిరి ?

   (చ) ప్రుష్యా రాజైన మొదటి విలియమ్ యొక్క ఏ చర్యను ప్రతినిధుల సభ వ్యతిరేకంచి యుండెను ? దీని వలన ఏ పరిస్థితి ఏర్పడియుండెను ?

(ఛ) బిస్మార్క్ ఏవిధముగా శ్లెజ్‌విగ్ మరియు హో లష్టన్ లను వశపరచుకొనెను ?

(జ) ఎప్పుడు మరియు ఎవరితో "తరుణ ఇటలీ" దళము ఏర్పడియుండెను ?

(ఝ) చార్లస్ అల్బర్ట్ ఏ రాజ్యమునకు పరిపాలకునిగా యుండెను ? ఏ సంఘటన వలన అతను సింహాసనమును విడిచిపెట్టి యుండెను ?

(ఞ) "ఎరుపు చొక్కా సైన్యము" ను ఎవరు ఏర్పాటు చేసియుండిరి ? ఈ సైన్యము ఏ ప్రాంతమును వశపరచుకొని యుండెను ?

3. బ్రాకెట్లనందలి సరియైన పదములనెంచి ఖాళీలను పూరింపుము.

(క) క్రీ.శ.1620లో ఇంగ్లాండు రాజుగా __________ యుండెను.

(మొదటి ఎలిజబెత్, మొదటి జేమ్స్, విక్టోరియా, విలియమ్)

(ఖ) అమెరికా వలస రాజ్యములలో ఆంగ్లేయులు __________పై దిగుమతి పన్నును విధించి యుండిరి.

(పత్తి, పొగాకు, తేయాకు, రంగులు)

(గ) "నే నే దేశాన్ని" దీనిని __________ చెప్పియుండెను.

(పదమూడవ లూయి, పద్నాల్గవ లూయి, పదిహేనవ లూయి, పదహారవ లూయి)

(ఘ) సోసియల్ కంట్రాక్ట్ పుస్తకమును __________ రచించియుండెను.

(మాంటెస్కో, వాల్టేయర్, నెపోలియన్, రూషో)

(ఞ) మొదటి విలియమ్ __________ యొక్క రాజుగా యుండెను.

(ఆస్ట్రియా, ప్రష్యా, సర్డినా, హోలెష్టన్)

(చ) వాటర్ లూ యుద్ధములో __________ ఓడి యుండెను.

నెపోలియన్, లార్డ కార్న్ వాలీస్, మూడవ జేమ్స్, పదహారవ లూయి)

(ఛ) క్రిమియా యుద్ధము __________ నందు జరిగియుండెనుయ.

(1851, 1854, 1859, 1823)

(జ) "తరుణ ఇటలీ" సంస్థను __________ ఏర్పాటు చేసి యుండెను.

(మజ్జినీ, కావూర్, గారిబాల్డి,ఇమానుయల్)

4. గీత గీసిన పదములను మార్చకుండా తప్పులను సరిదిద్దుము.

(క) స్టాంపు చట్టము అమెరికా పార్లమెంటు నందు ప్రవేశపెట్టబడి యుండెను.

(ఖ) 1865 సం ॥ లో సడెవా యుద్ధము ప్రష్యా మరియు ఆస్ట్రియాల మధ్య జరిగి యుండెను.

(గ) 'కార్బొనారీ' అను సంస్థ ఇటలీ ని విచ్ఛిన్నము చేసియుండెను.

(ఘ) రెండవ విక్టర్ ఇమానులుయల్ యొక్క ప్రధానమంత్రిగా మజ్జినీ యుండెను.

(ఞ) 1861 వ సంవత్సరము ప్రష్యా యొక్క రాజుగా బిస్మార్ సింహాసనము అధిష్ఠించి యుండెను.

5. 'క' స్తంభమునందలి పదములతో 'ఖ' స్తంభము నందలి సరియైన పదములతో జతపరచుము.

| 'క' | 'ఖ' |
|---|---|
| పొగాకు | మధ్యవర్తుల క్రయ విక్రయము |
| స్టాంపు చట్టము | నియంతృత్వ రాజరికపు పరిపాలో మరియు సామాజిక వైషమ్యముతో వ్యతిరేకము |
| ఉన్నత తరగతి ప్రజలు | ఫ్రాన్స్ యొక్క పరాజయము |
| స్పిరిట్ ఆఫ్ ది లాస్ | అమెరికా నందలి సారవంతమైన మట్టి |
| సెడాన్ యుద్ధము | మతప్రచారకులు మరియు సామంతులు |

•

# రాజకీయ శాస్త్రము



మన భారత దేశము
రాష్ట్రములు మరియు కేంద్రపాలిత ప్రాంతములు
N
ताजिकिस्तान
अफगानिस्तान
जम्मू और कश्मीर
श्रीनगर
जम्मू
हिमाचल प्रदेश
शिमला
चंडीगढ़
पंजाब
पाकिस्तान
चीन (तिब्बत)
देहरादून
उत्तराखण्ड
हरियाणा
दिल्ली
नई दिल्ली
नेपाल
सिक्किम
गंगटोक
भूटान
अरुणाचल प्रदेश
इटानगर
उत्तर प्रदेश
लखनऊ
जयपुर
राजस्थान
असम
दिसपुर
नागालैंड
कोहिमा
बिहार
पटना
मेघालय
शिलांग
इम्फाल
मणिपुर
बांग्लादेश
अगरतला
त्रिपुरा
आइजोल
मिजोरम
झारखंड
रांची
पश्चिम बंगाल
कोलकाता
गाँधीनगर
गुजरात
भोपाल
मध्य प्रदेश
म्यांमार
छत्तीसगढ़
रायपुर
ओडिशा
भुवनेश्वर
दमन
दमन और दीव
सिलवासा
दादरा और नागर हवेली
मुम्बई
महाराष्ट्र
बंगाल की खाड़ी
तेलंगाना
हैदराबाद
अमरावती
अरब सागर
पणजी
गोवा
आंध्र प्रदेश
कर्नाटक
बेंगलुरु
चेन्नई
पुदुच्चेरी
पुदुच्चेरी
पोर्ट ब्लेयर
लक्षद्वीप (भारत)
कवरत्ती
तमिलनाडु
केरल
अंडमान और निकोबार द्वीपसमूह (भारत)
संकेत
अंतर्राष्ट्रीय सीमा
राज्य सीमा
देश की राजधानी
राज्य की राजधानी
तिरुवनंतपुरम
श्री लंका
हिन्द महासागर
Map not to Scale
Copyright © 2018 www.mapsofindia.com

# మొదటి ఆధ్యాయము

## కేంద్ర ప్రభుత్వము

## కేంద్ర కార్యనిర్వాహక వ్యవస్థ

భారత దేశము ఒక సమాఖ్య రాష్ట్రము, కాని రాజ్యాంగమునందు భారతదేశము ఒక 'రాష్ట్రముల సమ్మేళనము' (Union of States) గా వర్ణించబడియున్నది. ఇచ్చట ద్వంద్వ పరిపాలనా విధానము అమలులో యున్నది. భారత దేశము నందు 29 రాష్ట్రములు మరియు ఏడు కేంద్ర పాలిత ప్రాంతములు గలవు. వీటియందు ఉభయ కేంద్రము మరియు రాష్ట్ర స్థాయిలలో ఒక్కొక్క ప్రభుత్వము చొప్పున్న గలవు. ప్రతీ ప్రభుత్వము నందు మూడేసి చొప్పున్న భాగములు గలవు. అవి : కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ మరియు న్యాయ వ్యవస్థ. కేంద్ర స్థాయిలో కార్య నిర్వాహక వ్యవస్థ భారతదేశ రాష్ట్రపతి , ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి మరియు మంత్రి మండలితో ఏర్పడియున్నది. రాష్ట్రపతి కేంద్ర స్థాయి కార్యనిర్వాహక వ్యవస్థనందు నామమాత్రపు ముఖ్యుడు. అతను దేశమంతటియొక్క ఐక్యత కు గుర్తుగా యుండును.

> **మీకు తెలుసా ?**
> భారతీయ సమాఖ్య విధానమునందు తెలంగాణ 29వ రాష్ట్రము.

**రాష్ట్రపతి** : రాష్ట్రపతి పరోక్షముగా ఎన్నుకోబడిన దేశము యొక్క అత్యున్నత రాజ్యాంగ పరమైన దేశాధిపతి మరియు గౌరవనీయమైన మొదటి పౌరుడు అతను ఢిల్లీనందు గల రాష్ట్రపతి భవనములో నివాసము యుండును.


(రాష్ట్రపతి భవనము)

> **మీకు తెలుసా:**
> భారతీయ సమాఖ్య విధానమునందు తెలంగాణా29వ రాష్ట్రము.

రాజ్యాంగము ప్రకారము కేంద్ర ప్రభుత్వము యొక్క కార్యనిర్వాహక అధికారమంతయూ రాష్ట్రపతి చేతియందు యుండును. కాని రాష్ట్రపతి స్వతంత్రముగా ఏ అధికారమునూ వినియోగించుకోలేడు. ప్రధానమంత్రి మరియు మంత్రిమండలి సలహా ప్రకారము అతను పనులన్నియు నిర్వహించుచుండును. రాష్ట్రపతి 'నామమాత్రపు కార్యనిర్వాహకుడు' మరియు ప్రధానమంత్రి, మంత్రి మండలి లేదా మంత్రి పరిషత్ 'వాస్తవ కార్య నిర్వనిర్వహాకులు'.

**రాష్ట్రపతి ఎన్నిక :**

భారత దేశము యొక్క రాష్ట్రకతి ప్రజలచే పరోక్షముగా ఎన్నుకోబడును. పార్లమెంటు యొక్క ఉభయ సభలు, ఢిల్లీ మరియు పాండిచ్చేరిలతో సహాఅన్ని రాష్ట్రముల విధానసభల కు ఎన్నుకోబడిన సభ్యులతో ఏర్పడు 'ఎన్నిక మండలి' రాష్ట్రపతిని ఎన్నుకొనును. ప్రాతినిధ్య నిష్పత్తి మరియు రహస్య ఓటింగు విధానము' ద్వారా రాష్ట్రపతి ఎన్నుకోబడును. రాష్ట్రపతి ఎన్నికలయందు విజయము పొందుట కొరకు అభ్యర్థి నిర్దిష్టమైన సంఖ్యగల ఓట్లు (కోటా) లేదా ఎన్నికలయందు లభించిన మొత్తము చెల్లిన ఓట్లు (Valid vote) లో కనీసము 50 శాతము కంటె ఒకటి అధికముగా (50%+1) సమర్థించి యుండుటు అవసరము.

ప్రతి ఐదు సంవత్సరములకు ఒకసారి లేదా అవసరమైనప్పుడు ఐదు సంవత్సరములు పూర్తికాక ముందుకూడ రాష్ట్రపతి ఎన్నిక జరుగు చుండును.

**రాష్ట్రపతి పదవి కొరకు ఎన్నిక కు అభ్యర్థికి గల అర్హతలు :**

1. అతను భారతీయ పౌరుడై యుండవలయును.
2. అతనికి కనీసము 35సంవత్సరముల వయస్సు కలిగియుండయును.
3. అతను లోకసభ సభ్యునిగా ఎన్నుకోబడిన అర్హతలను కలిగియుండవలయును.
4. అతను కేంద్ర లేదా రాష్ట్రప్రభుత్వ ఆధీనమునందుగల సంస్థలలో లాభదాయకమైన పదవిలో యుండరాదు.

**రాష్ట్రపతి యొక్క పదవీ కాలము :**

రాష్ట్రపతి యొక్కపదవీ కాలము ఐదు సంవత్సరములు. ఒక రాష్ట్రపతి కోరుకున్నయెడల ఆపదవికొరకు మరల ఎన్నికలలో పోటీ చేయవచ్చును. కాని మన మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మినహా యిప్పటివరకు ఏ యితర రాష్ట్రపతి మరల ఎన్నకోబడలేదు. రాష్ట్రపతికోరుకున్న యెడల ఐదు సంవత్సరము గడువుకాలము పూర్తికాక ముందు అతను ఉపరాష్ట్రపతికి తన యొక్క రాజీనామా పత్రమును సమర్పించి పదవినుండి తొలగి పోవచ్చును.

రాష్ట్రపతి యొక్క గడువు కాలము పూర్తికాక మునుపు ఇతను రాజీనామా చేసి పదవినుండి తొలగి పోయినయెడల లేదా అతను మరణించిన యెడల లేదా అతను 'అభిశంసన' ద్వారా పదవినుండి తొలగించబడిన రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడును. మరియు ఉపరాష్ట్రపతి అత్యధితముగా 6 నెలల కొరకు తాత్కాలిక రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలను నిర్వహించ వచ్చును మరియు ఈ 6 నెలల కాలములో క్రొత్త రాష్ట్రపతి ఎన్నిక జరుగును. ఈ కాలములో అతను (ఉపరాష్ట్రపతి) రాష్ట్రపతి పదవి యొక్క జీయభత్యములు మరియు అన్ని సదుపాయ సౌకర్యములను అనుభవించును.

**రాష్ట్రపతిని పదవినుండి తొలగించుట లేదా అభిశంసన :**

రాష్ట్రపతి కేవలము రాజ్యాంగమునకు వ్యతిరేకించెనను అభియోగముతో అభిశంసన ద్వారా మాత్రమే పదవినుండి తొలగించవచ్చును. దీనికి మినహా మరియే యితర కారణములచేత పదవినుండి తొలగించలేరు. 'అభిశంసన' అనునది ఒక సభ మొత్తము సభ్యులో 1/4 వ వంతు సంభ్యులు 14 దినముల ముందు లిఖిత పూర్వక నోటీసును యిచ్చి ఆ సభనందుఅభిశంసన తీర్మానము చేయుదురు. తరువాత తీర్మానము ఆ సభలో మొత్తము సభ్యలలో కనీసము 1/3 వంతు సభ్యులచే ఆమోదించబడిన తరువాత ఇది మరియెక సభకు అభియోగము దర్యాప్తు (investigation) నకు పంపించబడును. ఆ సభ అభిశంసన తీర్మానమపై దర్యాప్తు చేయునప్పడు రాష్ట్రపతి కోరుకున్నయెడల స్వయముగా లేదా తన ప్రతినిధులు అచట యుండి తన వాదనను వినిపించ వచ్చును. దర్యాప్తు తరువాత ఈ సభ మొత్తము సభ్యులలో కనీసము 2/3 వంతు సభ్యులు అభిశంసన తీర్మానమును ఆమోదించినట్లైన ఆ దినము నుండి రాష్ట్రపతి పదవిని కోల్పోవును. ఇప్పటి వరకు భారతదేశమునందు ఏ రాష్ట్రపతికి వ్యతిరేకముగా కూడ అభిశంసన తీర్మానము ప్రవేశ పెట్టలేదు.

**రాష్ట్రపతి యొక్క ప్రమాణ స్వీకారము :**

ఎన్నికైన రాష్ట్రపతి రాజ్యాంగ విధానము ప్రకారము రాజ్యాంగాన్ని గౌరవించి నడుచుకుంటూ మరియు రాజ్యాంగాన్ని కాపాడుట కొరకు భగవంతుని పేరు మీదలేదా దృఢ సంకల్పముతో భారతదేశ ముఖ్య న్యాయాధికారి యొక్క సమక్షములో ప్రమాణ స్వీకారము చేసి తనయొక్క క్రొత్త బాధ్యతలను స్వీకరించును.

**రాష్ట్రపతి యొక్క అధికారములు :**

మన రాజ్యాంగము కేంద్ర ప్రభుత్వము యొక్క కార్యనిర్వాహక అధికారములన్నింటిని రాష్ట్రపతి చేతిలో యుంచియున్నది. రాష్ట్రపతి కేంద్రము యొక్క 'కార్యనిర్వాహక' వ్యవస్థ నందు ముఖ్యుడు. కాని వాస్తవముగా అతను పరిపాలనా ముఖ్యుడు కాదు. అతను కేవలము రాజ్యాంగ పరమైన దేశ ముఖ్యుడు.

రాష్ట్రపతి తనయొక్క అధికారమునంతటినీ కేవలము ప్రధానమంత్రి మరియు మంత్రిమండలి సలహా ప్రకారము నిర్వహించుచుండును. రాష్ట్రపతికి గవర్నరు వలే స్వేచ్ఛాధికారములు లేవు.

రాష్ట్రపతి యొక్క కార్యనిర్వాహక అధికారములు కేవలము నియమనిర్ధారణ మరియు శాసన వ్యవస్థ ద్వారా చట్టమును అమలు చేయుట వరకు మాత్రమే పరిమితము కాదు. ఇది అతి విశాలమైనది. శాసన వ్యవస్థ మరియు న్యాయవ్యవస్థ వద్ద యుంచబడిన అధికారములు మినహా మిగిలిన అన్ని పరిపాలనాధి కారములు రాష్ట్రపతి యొక్క కార్యనిర్వాహక వ్యవస్థ అధికార ములయందు అంతర్భాగమై యున్నవి.

రాజ్యాంగము పరముగా రాష్ట్రపతికి ఈయబడిన అధికారములు క్రిందనీయబడిన విధముగా తరగతి విభజన చేయబడియున్నవి.

1. **పరిపాలనాధికారములు** : భారతదేశ రాష్ట్రపతి కేంద్ర కార్యనిర్వాహక వ్యవస్థ యొక్క వాస్తవమైన ముఖ్యుడు కానందు వలన అతను ప్రత్యక్షముగా ఎటువంటి పరిపాలన అధికారములను ప్రయోగించలేడు. మంత్రులు వివిధ పరిపాలన విభాగముల యొక్క ముఖ్యులుగా బాధ్యతలను వహించుచుందురు. మరియు పరిపాలన పనులను పర్యవేక్షించుచుందురు. కాని కేంద్ర ప్రభుత్వము యొక్క

పరిపాలన పనులన్నియు రాష్ట్రపతి పేరు మీదుగనే జరుగు చుండను. కేంద్ర ప్రభుత్వము యొక్క పరిపాలనా అధికారులు రాష్ట్రపతి ఆధీనమునందుగల పదాధికారులుగా పనిచేయుచుందురు.

దేశము యొక్క అనేక పదవుల అధికారులు మరియు రాజ్యాంగ పరమైన పదాధికారుల యొక్క నియామకము మరియు తొలగించుట రాష్ట్రపతి యొక్క పరిపాలన అధికారములో అంతర్భాగము. రాష్ట్రపతి దిగువ నీయబడిన రాజ్యాంగపరమైన పదాధికారులను నియమించును. వారు : 1. ప్రధానమంత్రి, 2. మంత్రిమండలి యొక్క యితర సభ్యులు, 3. అటార్నీ జనరల్, 4. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా, 5. అత్యుత్తమ న్యాయలయము యొక్క ముఖ్య న్యాయాధికారి మరియు యితర న్యాయాధికారులు, 6. రాష్ట్ర ఉన్నత న్యాయాలయము యొక్క ముఖ్య న్యాయాధికారి మరియు యితర న్యాయాధికారులు, 7. గవర్నర్లు, 8. కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ యొక్క అధ్యక్షుడు మరియు యితర సభ్యులు 9. ఆర్థిక సంఘము అధ్యక్షుడు మరియు సభ్యులు, 10. ఎన్నికల సంఘము అధికారి మరియు యితర అధికార ద్వయము, 11. ప్రభుత్వ భాషా (Official Language) సంఘము యొక్క అధ్యక్షులు మరియు యితర సభ్యులు, 12. షెడ్యూల్ జాతులు, తెగలు, వెనుకబడిన తరగతులు మరియు అల్ప సంఖ్యాక వర్గ సంస్థల అధ్యక్షులు మరియు సభ్యులు. ఈ నియామకములలో కొన్నింటి విషయములో రాష్ట్రపతి కేంద్రమంత్రిమండలితో పాటు యితరుల సలహాలను కూడ తీసుకొనును. ఉదా: అత్యున్నత న్యాయాలయము యొక్క న్యాయాధికారుల యొక్క నియామకములు చేసినపుడు రాష్ట్రపతి ఆ న్యాయాలయము యొక్క ముఖ్య న్యాయాధికారి మరియు యితర న్యాయాధికారుల సలహాలను తీసుకొందురు.

**ప్రధానమంత్రి మరియు మంత్రిమండలి నందలి యితర మంత్రుల నియామకము :**

ప్రధాన మంత్రి యొక్క నియామక విషయములో రాష్ట్రపతి అవసరమైన చోట ప్రాధాన్యత గల బాధ్యత ను నిర్వహించును. ఎన్నికల తరువాత లోకసభనందు మెజారిటి పొందిన రాజకీయ పార్టీ లేదా కొన్ని పార్టీలు కలసి కూటమిగా ఏర్పడి మెజారటీ సభ్యులను కలిగియున్న యెడల, రాష్ట్రపతి ఆ రాజకీయ పార్టీ లేదా ఆ కూటమి యొక్క నాయకుని ప్రధానమంత్రిగా నియమించును. కాని హంగ్ పార్లమెంట్ అనగా ఏఒక్క రాజకీయ పార్టీకి తగినంత మెజారిటి రానియెడల, అప్పుడు కొన్ని రాజకీయ పార్టీలు కలసి ప్రభుత్వము ఏర్పాటు చేయుటకు ప్రయత్నములు చేయుదురు మరియు వేర్వేరు వ్యక్తులు తమకు తగినంత బలము సభలో యున్నదని రాష్ట్రపతిని తెలియ జేయుదురు. ఇటువంటి ఒక కానిపరిస్థితిలో రాష్ట్రపతి ప్రధానమంత్రి ఎంపిక విషయములో నిర్ణయాత్మకమైన పాత్ర వహించును. ఈ పరిస్థితులలో రాష్ట్రపతి తన యొక్క బుద్ధి, వివేకము, నిష్పక్షపాతము మరియు రాజకీయ నైపుణ్యము, కుశలత మరియు దూరదృష్టిని ప్రయోగించి ఒక దృఢమైన మరియు స్థిరమైన ప్రభుత్వమును ఏర్పాటుచేయగల సమర్ధుడైన వ్యక్తిని ప్రధానమంత్రిగా నియమించి నిర్ధారిచబడిన కాలపరిమితిలో లోకసభనందు తన ప్రభుత్వము తరపున మెజారిటీని నిరూపించుకొనుటకు ఆదేశించును. వాస్తవముగా లోకసభ యొక్క నిబంధనలు ప్రకారము మంత్రిమండలి పరిపాలనా బాధ్యత వహించును. ప్రధానమంత్రి నియామకము తరువాత అతని సలహానుసరించి రాష్ట్రపతి మంత్రిమండలి యొక్క యితర మంత్రులను నియంమించును మరియు అందరిచే పదవీ ప్రమాణస్వీకరణ చేయించును. పార్లమెంటునందు ప్రధానమంత్రి మెజరిటీని కోల్పోయిన యెడల అతను తప్పనిసరిగా రాజీనామా చేయవలయును. ప్రధాన మంత్రి స్వయముగా రాజీనామాను చేయనియెడల రాష్ట్రపతి అతనిని పదవినుండి తొలగించును.

రాజ్యాంగ పద్ధతి ప్రకారము రాష్ట్రపతి దిగువనియబడిన పదాదికారులను తొలగించవచ్చును. వారు (క) అటార్నీ జనరల్, (ఖ) గవర్నర్లు (గ) కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ అధ్యక్షుడు మరియు యితర సభ్యులు, (ఘ) అత్యున్నత న్యాయాలయ మరియు రాష్ట్ర ఉన్నతి న్యాయాలయముల ముఖ్య న్యాయాధికారి మరియు యితర న్యాయాధికారులు, (ఙ) ప్రధానమంత్రి సలహా ప్రకారము కేంద్ర మంత్రి మండలి నందలి మంత్రులు.

2. **సైనికాధికారములు** : మన రాజ్యాంగము ప్రకారము రాష్ట్రపతి దేశ సైన్యముయొక్క సర్వసేనాధ్యక్షుడు. అతను జల, స్థల,మరియు వాయు సేనల ముఖ్య సైన్యాధ్యక్షులను నియమించును. అతను పేరుమీదుగా యుద్ధములను ప్రకటించుట మరియు శాంతి ఒడంబడికలు జరుగుచుండును. కాని రాష్ట్రపతి యొక్క ఈ అధికారములన్నియు పార్లమెంటు చట్టము ద్వారా నియంత్రించబడుచుండును.

**3. విదేశీ అధికారములు :**

రాష్ట్రపతి యొక్క విదేశీ అధికారములు దేశము యొక్క విదేశీవ్యవహారములతో సంబంధించి యుండును. విదేశములయందు మన దేశము మరియు మన పౌరుల యొక్క ప్రయోజనములు కాపాడుట కొరకు వివిధ విదేశీ ప్రతినిధులు అనగా రాయబారులు మరియు హైకమీషనర్లను అతను వివిధ దేశములో నియమించు చుండును. ఇతర దేశముల యొక్క ప్రతినిధులు కూడ మొదట రాష్ట్రపతిని కలసుకొని వారియొక్క గుర్తింపు పత్రమును అందజేయుదురు.

రాష్ట్రపతి అనేక సమయములో విదేశ పర్యటనలు చేసి దేశముతో మంచి విదేశీ సంబంధములను స్థాపించేయును మరియు విదేశీ సంబంధములను కాపాడు కొనుటకు భారతదేశము యొక్క విధివిధాన ములను అతను సూచించును.

**శాసన వ్యవస్థ అధికారములు :**

రాష్ట్రపతి కేంద్ర పార్లమెంటు యొక్కఒక విడిదీయలేని అంగము వంటివాడు. రాష్ట్రపతి, రాజ్యసభ మరియు లోకసభతో కలసి కేంద్ర పార్లమెంటు ఏర్పడియున్నది. రాష్ట్రపతి పార్లమెంటు యొక్క ఉభయ సభలకు సమావేశమునకు ఆహ్వానించును. మరియు ఉభయ సభల సమావేశములను మరియొక సమావేశము ఆహ్వానించునంత వరకు సమవేశ ముగింపు (Prorogve) గా సభలను యుంచును. అతను ప్రధానమంత్రి యొక్క సలహా ప్రకారము లోక్‌సభను రద్దు చేయవచ్చును. ఏదైన సాధారణ బిల్లు విషయమై ఉభయ సభలలో అభిప్రాయ బేధములు ఏర్పడిన యెడల రాష్ట్రపతి పార్లమెంటు యొక్క ఉమ్మడి సమావేశమును ఏర్పాటుచేసి పరిష్కరించును. ప్రతీ సాధారణ ఎన్నికల తరువాతమరియు ప్రతీ సంవత్సరము యొక్క ప్రారంభమునందు జరుగు మొదటి సమావేశమునందు పార్లమెంటు యొక్క ఉభయ సభలనుద్దేశించి ప్రసంగము చేయును మరియు పార్లమెంటు సమావేశపరచుటకు గల కారణమును తెలియజేయును. రాష్ట్రపతి తనయొక్క ఈ ప్రసంగము నందు ప్రభుత్వము యొక్క వివిధ విధానములు మరియు రాబోవుదినములలో ప్రభుత్వము యొక్క విశేషమైన కార్యక్రమములను గూర్చి వివరించును. వీటితో పాటుగా రాష్ట్రపతి పార్లమెంటు యొక్క ఉభయ సభలకు జాతీయ, రాజ్యాంగపరమైన లేదా ప్రజా ప్రయోజనములలో కూడుకోని యున్న ప్రాధాన్యత గల విషయముగూర్చి ఒక సందేశాన్ని (Message) అందజేయును.

> **మీ కొరకు పని :**
> రాష్ట్రపతి యొక్క ప్రసంగమును దూరదర్శని యందు చూచి లేదా వార్తా పత్రికనందు చదివి దాని సారాంశమును వ్రాసి యుంచుము.

రాష్ట్రపతి యొక్క 'సమ్మతి' లేనిదే ఏదైనా బిల్లు ఒక పరిపూర్ణమైన చట్టము (Act) గా మారదు. పార్లమెంటునందలి ఉభయ సభలయందు .యధావిధిగా ఆమోదించబడిన తరువాత ఒక బిల్లు రాష్ట్రపతి యొక్క 'సమ్మతి' (assent) కొరకు పంపించబడును. అప్పుడు రాష్ట్రపతి క్రిందనీయబడిన ప్రత్యమ్నాయములలో ఏదైన ఒక దానిని అవలంబించును.

1. అతను బిల్లుకు 'సమ్మతి' తెలయజేయును. అతని 'సమ్మతి' దొరికన తరువాత బిల్లు ఒక 'పరిపూర్ణ చట్టము' (Act) గా మారును.
2. ఆర్థిక సంబంధించిన 'ఆర్థిక బిల్లు' మినహా యితర సాధరణ బిల్లుల విషయములో అతను సదరు బిల్లును (తన యొక్క సందేశముతో) పార్లమేంటు యొక్క ఉభయ సభలకు మరల చర్చించుట కొరకు పంపించును.
3. ఈ పరిస్థితినందు బిల్లు పార్లమేంటు ఉభయ సభలయందు ఏదైన దిద్దుబాటుతో లేదా దిద్దుబాటు లేకుండా మరల ఆమోదించబడి రాష్ట్రపతి యొక్క సమ్మతి కొరకు అతనివద్దకు పంపించియెడల అతను దానికి తప్పనిసరిగా సమ్మతి తెలియ జేయవలయును.

ఏదైన ఆర్థిక బిల్లుకు రాష్ట్రపతి మరల చర్చించుట కొరకు పంపించలేదు కారణమేమనగా ఆర్థిక బిల్లు లోకసభనందు ప్రవేశపెట్టుటకు ముందు రాష్ట్రపతియొక్క ముందు అనుమతి కొరకు పంపించియుండును. అందువలన రాష్ట్రపతి ఆర్థిక బిల్లు కు తప్పనిసరిగా సమ్మతిని తెలియజేయవలయును. అదేవిధముగా కొన్నిరకముల బిల్లులు, ఉదా ఏదైన క్రొత్త రాష్ట్రము ఏర్పాటు చేయుట లేదా రాష్ట్రము యొక్క సరిహద్దుల మార్పు, ఏదైన రాష్ట్రము యొక్క పేరును మార్చుట లేదా మౌళిక హక్కుల సంబంధింత బిల్లు పార్లమెంటునందు ప్రవేశపెట్టుటకు

ముందు రాష్ట్రపతి యొక్క అనుమతి అవసరమగును. రాజ్యాంగ సవరణకు సంబంధించిన బిల్లుకు రాష్ట్రపతి తప్పనిసరిగా సమ్మతి ని తెలియజేయ వలయును.

పార్లమెంటు సమావేశములు లేని సమయములో ఏదైన అత్యవసర పరిస్థితిని ఏదుర్కొనుట కొరకు వెంటనే చట్టమును ప్రవేశపెట్టుబడిన యెడల మంత్రిమండలి యొక్క సలహానను సరించి రాష్ట్రపతి నిర్ణయము ను జారీ చేయును. ఇది ఒక తాత్కాలిక చట్టము. దీనిని అత్యవరస చట్టము లేద కార్యనిర్వాహక చట్టము అని అందురు. కాని పార్లమెంటు తరువాత సమావేశనందు సమావేశమైన 6వారములలో నిర్ణయుము (ఆర్డినెన్సు) పార్లమెంటునందు ఆమోదింపబడనియెడల ఈ నిర్ణయము (ఆర్డినెన్సు) స్వతహాగా రద్దు అగును. 6 వారములు పూర్తిగాక మునుపు రాష్ట్రపతి కొరుకున్న యెడల ఆర్డినెన్సును ఉపసంహరించ వచ్చును లేదా మరల జారీ చేయవచ్చను. అరు నెలలలో ఆర్డినెన్ పార్లమెంటుయొక్క ఆమోదమును పోందిన యెడల ఇది ఒక శాశ్వత చట్టముగా మారును.

కేంద్ర పార్లమెంటు యొక్క నిర్మాణమునందు రాష్ట్రపతి ఒక నిర్ణయాత్మకమైన పాత్రను పోషించుచుండును. లోకసభనందు ఆంగ్లో- భారతీయ ( Anglo - Indian) తెగకు తగిన ప్రాతినిధ్యము లేదని అతను భావించినయెడల అతను ఆ తెగకు చెందిన ఇద్దరు వ్యక్తులను లోకసభకు సభ్యులుగా నియమించి వచ్చును. అదేవిధముగా కళలు, విజ్ఞానము, సాహిత్యము మరియు సమాజ సేవ మొదలను రంగములలో ప్రావీణ్యత గలిగిన 12 మంది వ్యక్తులను రాష్ట్రపతి రాజ్యసభకు కూడ నియమించవచ్చును.

రాష్ట్రపతి యొక్క కార్యనిర్వాహక అధికారములు రాష్ట్ర విధాన మండలి చే ఆమోదించబడిన బిల్లులకు కూడ వర్తించును. గవర్నరు రాష్ట్ర విధానమండలిచే ఆమోదించబడిన కొన్ని బిల్లులను రాష్ట్రపతి ఆమోదము కొరకు నిలిపియుంచబడును.

5. ఆర్థిక సంబంధిత అధికారములు: రాజ్యాంగ వ్యవస్థ ప్రకారము ప్రతీ ఆర్థిక సంవత్సరము యొక్కప్రారంభము నందు రాష్ట్రపతి కేంద్ర ఆర్థికమంత్రి ద్వారా దేశము యొక్క వార్షిక 'ఆదాయ వ్యయముల అంచన లేదా 'బడ్జెట్' ను పార్లమెంటునందు ప్రవేశపెట్టును. ఏదైన ఆర్థిక బిల్లు ముందుగా రాష్ట్రపతి యొక్క ఆదేశము లేకుండా లోకసభలో ప్రవేశ పెట్టలేరు. రాష్ట్రపతి భారతదేశము యొక్క కంప్ట్రోలర్ మరియు అడిటర్ జనరల్ ( Comptroller and Auditor General) యొక్క రిపోర్టును పార్లమెంటు నందు ప్రవేశపెట్టును. అతను 'ఆర్థిక కమిషన్' ను నియమించును మరియు దీనియొక్క రిపోర్టును పార్లమెంటు నందు ప్రవేశపెట్టించును. వీటితోపాటు దేశము యొక్క ఆర్థిక సంక్షోభమునందు రాష్ట్రపతి ఆర్థిక అత్యవసర పరిస్థతి (Finannal Emergency) ని ప్రకటించును.

6. **న్యాయాధికారములు** : రాష్ట్రపతి న్యాయానిక మరియు దయకు ఆధారము. మరణశిక్షను పోందియున్న ముద్దాయికి అతను క్షమాభిక్ష పెట్టవచ్చును. ఇదియేగాక యితర నేరస్తులను శిక్షల పరిమాణమును రాష్ట్రపతి తగ్గించవచ్చును లేదా నిలిపివేయ వచ్చును. అవసరమైన చోట ప్రజా ప్రయోజనములతో కూడుకున్న ప్రాధాన్యతగల చట్టపరమైన ప్రశ్నలు మరియు రాజ్యాంగపరమైన విషయములనందు రాష్ట్రపతి సర్వోన్నత న్యాయాలయము యొక్క సలహా ను కోరవచ్చును. కాని సర్వోన్నత న్యాయలయ యొక్క సలహాను స్వీకరించుట అనునది రాష్ట్రపతికి తప్పనిసరి కాదు. రాష్ట్రపతి అత్యున్నత న్యాయాలయము (Supreme Cort) మరియు ఉన్నత న్యాయాలయము (High Cort) ల ముఖ్య న్యాయాధికారులలో పాటు యితర న్యాయాధికారులను నియమించును. అతను ఉన్నత న్యాయాలయముల న్యాయాధికారులను బదిలీకి కూడ ఆదేశంచు చుండును. పార్లమెంటు యొక్కఆమోదము తరువాత అత్యున్నత న్యాయాలయము మరియు రాష్ట్రముల ఉన్నత న్యాయాలయముల న్యాయాధి కారులను రాష్ట్రపతి ఆదేశము వేరకు పదవినులడి తొలగించవచ్చును.

7. యితర అధికారములు: కేంద్ర కార్యనిర్వాహక వ్యవస్థ యొక్క ముఖ్యునిగా రాష్ట్రపతికి వివిధ రకముల అధికారములు ఈయబడియున్నవి. వీటిని ఒక విధమైన 'మిగిలిన అధికారములు (Residuarn Powers) అనుటలో అతిశయోంక్త లేదు.

(క) కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యుల సంఖ్యనునిర్ధారించుట, గవర్నరు యొక్క పనులు, అత్యున్నత న్యాయాలయము యొక్క ఆదేశములను అమలు చేయుపద్ధతి, షెడ్యూల్డ్ జాతులు మరియుతెగల నిర్ధారించు పద్ధతి మొదలగు వివిధ

విషయములలో రాష్ట్రపతి అవసరమైన విధానమును నిర్ధారించును.

(ఖ) రాష్ట్రపతి ఆర్థిక సలఘము ప్రభుత్వ భాషా సంఘము, షెడ్యూల్ ప్రాంత అభివృద్ధిని పరిశీలించుటకు కొరకు నియమించు సలఘము అంతరాష్ట్ర పరిషత్ మొదలగునవి ఏర్పాటు చేయును.

(గ) కేంద్ర పాలిత ప్రాంతముల కొరకు రాష్ట్రపతికి కొన్ని ప్రత్యేక అధికారములు మరియు బాధ్యతలు గలవు.

(ఘ) షెడ్యూల్ జాతి మరియు తెగలు మరియు షెడ్యూల్ ప్రాంతములయొక్క అన్నివిధములైన అభివృద్ధిని సాధించుట కొరకు రాష్ట్రపతి వివిధ బాధ్యతలను నిర్వహించుచుండును.

(ఙ) దేశము యొక్క ముఖ్యవ్యక్తిగా రాష్ట్రపతి ప్రతీ సంవత్సరము జనవరి నెల 26వ తేదీన గణతంత్ర దినము సందర్భముగా ఢిల్లీ వద్ద జాతీయ పతాకమును ఎగురవేసి సైనిక వందనమును స్వీకరించును.

8. **అత్యవసర కాల అధికారములు** : పైన చెప్పబడిన అధికారములతో పాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనుట కొరకు రాష్ట్రపతికి రాజ్యాంగము ద్వారా ప్రత్యేకముగా మూడు అధికారములు ఈయబడియున్నవి. మన రాజ్యాం గములో మూడు రకములైన అత్యవసర పరిస్థితులు పేర్కొనబడిన్నవి అవి :-

(క) **జాతీయ అత్యవసర పరిస్థితి** : భారతదేశము అంతటా లేదా దీనియొక్క ఏదైన ప్రాంతములో అంతః కలహములు, బాహ్య శత్రువుల ఆక్రమణ లేదా దేశమునందు సాయుధ తిరుగుబాటుదారులు వలన ఆపద ఏర్పడినపుడు లేదా ఆపద కలుగునని భావించిన యెడల రాష్ట్రపతి దేశమంతటా లేదా దేశములో కొన్ని ప్రాంతముల యందు జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించ వచ్చును. కేంద్ర మంత్రిమండలి యొక్క లిఖిత సిఫారసు మేరకు కేవలము రాష్ట్రపతి రాజ్యాంగము నందలి 352వ అధికరణము ప్రకారము జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించ వచ్చును. ఈ ప్రకటన వెలువడిన 1నెల లోపున పార్లమెంటునందు ఆమోదము పొందుట అవసరము. పార్లమెంటు నందలి ఉభయ సభలచే కనీసము 2/3 వ వంతుల మెజారిటీ ఓట్ల సమర్థనతోఒకసారి అమోదించబడిన యెడల, జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటన 6 నెలల వరకు అమలులో యుండును. ఈ విధముగా 6 నెలలకు ఒకసారి చొప్పున్న అమోదమును పొందుచున్నయెడల జాతీయ అత్యవసర పరిస్థితి ఎంతకాలమైన అమములో యుండడవచ్చును.

అత్యవస పరిస్థితి యొక్క ప్రభావము సాధారణముగా రెండురంగములలో విశేషముగా చూపును.

1. జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించిన యెడల భారత దేశములో వాడుకలోయున్న సమాఖ్య విధానము అంతమగును. కేంద్ర ప్రభుత్వము యొక్క అధికారములు అంతటా వ్యాపించును అవి :-

(క) రాష్ట్ర జాబితానందు గల వాటి విషయములో రాష్ట్రపతి కొరకు పార్లమెంటు చట్టములను తయారుచేయును.

(ఖ) రాష్ట్రపతి రాష్ట్ర ప్రభుత్వములను వాటియొక్క పాలనాధికారములను వినియోగించుట యందు అవసరమైన ఆదేశములు యిచ్చుచుండును.

(గ) రాష్ట్రపతి కేంద్రము మరియు రాష్ట్రముల మధ్య ఆర్థిక సంబంధములనందు మార్పులు చేయవచ్చును.

2. జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించిన వెంటనే రాజ్యాంగము నందలి 19 వ అధికరణయందు పౌరులకు ఈయబడిన 'స్వేచ్ఛాధికారము' మెల్లమెల్లగా తొలగించబడును. వీటితోపాటు రాష్ట్రపతి ఒక ప్రత్యేక ప్రకటన ద్వారా రాజ్యాంగము నందలి 32 వ అధికరణమునందు చెప్ప బడిన 'రాజ్యాంగ పరిరక్షణ హక్కు' లేదా మౌళిక అధికారములను కాపాడుకొను హక్కును రద్దు చేయవచ్చును. దీని వలన పౌరుల యొక్క మౌళిక హక్కుల సంరక్షణకై న్యాయాలయములను ఆశ్రయించులేము.

(ఖ) ఏదైనా రాష్ట్రములో రాజ్యాంగపరమైన పరిపాలనా విధానము విఫలమైన యెడల లేదా చలనములేని స్థితిలోయున్న యెడల అత్యవసర పరిస్థితి (రాష్ట్రపతి పాలన విధానము)း

మన రాజ్యాంగము కేంద్రము మరియు రాష్ట్రముల యందు పార్లమెంటరీ పరిపాలన విధానమును స్థాపించి యున్నది. ఏదైన సమయములో రాష్ట్ర గవర్నరు యొక్కరిపోర్టు లేదా ఏదైన యితర మార్గములద్వారా వినిన తరువాత రాష్ట్రము యొక్క పాలనా విధనము రాజ్యాగము ననుసరించి నిర్వహించబడుట లేదని మరియు రాజ్యాంగపరమైన పరిపాలనా పద్ధతి లేదని రాష్ట్రపతి భావించిన

యెడల రాష్ట్రపతి రాజ్యాంగమునందలి 356 వ అధికరణము ప్రకారము ఆ రాష్ట్రమునందు అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చును. ఈ విధమైన అత్యవసర పరిస్థితిని 'రాష్ట్ర అత్యవసర పరిస్థితి' (State Emergevcy) లేదా రాష్ట్రపతి పాలన (President's Rule) అని కూడ అందురు ఏ రాష్ట్రమునందు యిటువంటి అత్యవసర పరిస్థితిని ప్రకటించియుందురో, ఆ రాష్ట్రము యొక్క పరిపాలనా విధానము కేంద్రప్రభుత్వము ద్వారా నిర్వహించబడును. దీని వలన

1. ఆ రాష్ట్రము యొక్క విధాన సభను రద్దు చెయవచ్చును లేదా చలనము లేని స్థితిలో యుంచవచ్చును. పార్లమెంటు ఆ రాష్ట్రము కొరకు చట్టములను తయారు చేయును. ఆ రాష్ట్ర బడ్జెట్ కూడ పార్లమెంటు ఆమోదించును.
2. రాష్ట్ర మంత్రిమండలి రద్దు అగును. రాష్ట్రము యొక్క కార్యనిర్వాహకఅధికారములు రాష్ట్రపతి తీసుకొనును. గవర్నరు రాష్ట్రపతి యొక్క ప్రతినిధిగా రాష్ట్రము యొక్క కార్యనిర్వహక వ్యవస్థయొక్క ముఖ్యునిగా పనిచేయును. అవసరమైనచోట కేంద్ర ప్రభుత్వము గవర్నరుకు పాలనావసరమైన సహాయాన్ని అందజేయుటకు 'సలహామండలి' ని నియమించును.

ఈ విధమైన అత్యవసర పరిస్థితిని ప్రకటించిన తరువాత 2నెలలలోపున పార్లమెంటునందలి ఉభయసభలలో ఆమోదము పొందుట అవసరము. ఒకసారి ఆమోదము పొందినయెడల అది 6 నెలల వరకు అమలులో యుండును. మరియు ఈ విధముగాపార్లమెంటునందు మరల ఆమోదముపొందుతూ అత్యధికముగా 3 సంవత్సరముల వరకు ఈ అత్యవసర పరిస్థితిని అమలులో యుంచవచ్చును. రాష్ట్రపతి ఈ అధికారమును జాగ్రత్తగా అత్యవసరమైన చోట మాత్రమే ప్రయోగించ వచ్చును. ఒకవేళ ఈ ప్రకటనను న్యాయాలయము తిరస్కరించినయెడల మునుపటి పరిపాలనా పరిస్థితి తిరిగి అదేవిధముగా పనిచేయవచ్చును.

**(గ) ఆర్థిక అత్యవసర పరిస్థితి**: భారత దేశము యొక్క ఆర్థిక పరిస్థితి నందు అస్థిరత్వము ఏర్పడిన లేదా ఆర్థిక పరిస్థితిలో సంక్షోభము ఏర్పడినట్లు రాష్ట్రపతి భావించినయెడల, అతను రాజ్యాంగము నందలి 360 అధికరణము ప్రకారము ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చును. ఈ కాలములో-

1. కేంద్ర ప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వములకు వివిధ ఆర్థిక క్రమశిక్షణలు పాటించుట కొరకు ఆదేశములు యిచ్చుచుండును.
2. రాష్ట్ర ప్రభుత్వముల ఆధీనములో పనిచేయు ఉద్యోగస్థుల జీతములను తగ్గించుట కొరకు రాష్ట్రపతి ఆదేశములను యివ్వవచ్చును.
3. రాష్ట్ర ప్రభుత్వము యొక్క లావ దేవీలన్నియు రాష్ట్రపతి యొక్క ఆమోదము ప్రకారము జరుగును.
4. అత్యుయున్నత న్యాయాలయము మరియు ఉన్నత న్యాయాలయముల యొక్క న్యాయాధికారులతో సహా కేంద్ర ప్రభుత్వము యొక్క ఉద్యోగుల అందరి యొక్క జీతమును తగ్గించుట కొరకు రాష్ట్రపతి అదేశములను ఈయవచ్చును.

ఆర్థిక అత్యవసర పరిస్థితి ప్రకటించిన 2 నెలల లోపన అది పార్లమెంటుచే ఆమోదము పొందుట అవసరము. ఇప్పటివరకు

> మీ కొరకు పని :
> రాజ్యాంగము ఆమలు జరిగిన నాటినుండి నేటి వరకు రాష్ట్రపతి భాధ్యతలను స్వీకరించిన వ్యక్తుల పేర్లు జాబితాను తయరు చేయుము.

మనదేశములో ఈ రకమైన అత్యవసర పరిస్థితి ప్రకటించలేదు.

**రాష్ట్రపతి యొక్క పాత్ర మరియు పదవీ గౌరవము :**

మన దేశమునందు పార్లమెంటరీ పరిపాలనా విధానము అమలులో గలదు. మన ప్రధానమంత్రి మరియు మంత్రి మండలి వాస్తవమైన కార్యనిర్వాహకులు మరియు రాష్ట్రపతి కేవలము నామమాత్రపు కార్యనిర్వాకుడు మరియు రాజ్యాంగపరమైన పరిపాలనా ముఖ్యుడు. రాజ్యాంగము అతనిపై కేంద్ర ప్రభుత్వము యొక్క కార్యనిర్వాహక అధికారములన్నియు నిజానికి యిచ్చియున్నప్పటికీ ప్రధానమంత్రి మరియు మంత్రిమండలి సలహా లేదే రాష్ట్రపతి ఎటువంటి అధికారములను వినియోగించుకోలేడు. అతను ప్రజలచేపరోక్షముగా ఎన్నుకోబడును. మరియు అతను పనిచేయు కాలము కూడ నిర్దిష్టమైనది. అతను కేవలము అభిశంసన ద్వారా మాత్రమే పదవినుండి తొలగించబడును. కాని మన రాజ్యాంగము ఉనికి కంటె జవాబుదారితనమునకు అధిక ప్రాధాన్యము యిచ్చియున్నది. అందువలన పార్లమెంటు ద్వారా ప్రజల వద్ద ప్రతీ రంగములో

జవాబుదారీగా యున్న ప్రధానమంత్రితో పాటు కేంద్ర మంత్రి మండలి రాష్ట్రపతి కంటె అధిక ప్రభావము కలిగి అధిక అధికారాన్ని కలిగియున్నారు. మరియొక ప్రక్క భారదేశ రాష్ట్రపతి ఇంగ్లాండు రాణివలె కేవలము అలంకారముతో కూడుకున్న దేశముఖ్యుడు కాడు. మన దేశమునందు అనేక పార్టీల విధానము వాడుకలో యున్నందున అనేక సమయములలో 'హంగ్ పార్లమెంటు' మరియు 'కూటమి మంత్రి మండలి' విధానము కనిపించుచుండును. ఇటువంటి అసహజ పరిస్థితులయందు రాష్ట్రపతికి గొప్ప ప్రాధాన్యత గల బాధ్యతను చూపవలయును. సహజ పరిస్థితులయందు రాష్ట్రపతి ప్రధానమంత్రి మరియు మంత్రి మండలి యొక్క' స్నేహితుడు, ప్రోత్సాహకుడు మరియు సలహాదారు గా పని చేయవలయును. అతను దేశముయొక్క ఐక్యత మరియు సమగ్రతనకు ప్రతీక.అతను భారతదేశము యొక్కవిధానము మరియు ఆదర్శములకు వార్తావాహకుడు. దేశము యొక్క భద్రత, పాలనా స్థిరత్వము, స్వచ్ఛత మరియు రాజ్యంగ రక్షణ మొదలగు గొప్ప భాధ్యతలు రాష్ట్రపతిపై గలవు. అతను పరోక్షముగా దేశప్రజలకు జవాబుదారీ. దీనియందు అభిప్రాయ భేదములు లేవు.

**ఉపరాష్ట్రపతి :**

మన రాజ్యాంగముచే ఉపరాష్ట్రపతిపదవి ఏర్పడి, అంగీకరించబడియున్నది.

**అర్హతలు :**

ఉపరాష్ట్రపతి పదవి కొరకు అభ్యర్థిక క్రిందనీయబడిన అర్హతలు అవసరము.

1. అతను భారతీయ పౌరుడుగా యుండవలయును.
2. అతను అతి తక్కువగా 35 సంవత్సరముల వయస్సు కలిగియుండవలయును.
3. రాజ్యసభ సభ్యుడు అగుటకు గల అర్హతన్నియు కలిగియుండవలయును.
4. అతను కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వము యొక్క ఆధీనమునందలి లాభదాయకమైన పదవిని కలిగియుండరాదు.
5. అతను పార్లమెంటు లేదా రాష్ట్ర విధాన సభ సభ్యునిగా యుండరాదు. యున్నయెడల ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకరణ చేయుటకు మునుపు ఆ పదవికి రాజీనామా చేయవలయును.

**ఎన్నిక :**

ఉపరాష్ట్రపతి పార్లమెంటునందలి ఉభయసభల సభ్యులలో ఏర్పడు ఎన్నికల మండలిచే నిష్పత్తిచేయబడిన ప్రతినిధి విధానము మరియు ప్రత్యేకముగా అప్పగించు రహస్య ఓటింగు విధానముచే ఎన్నుకొబడును.

**పదవీకాలము :**

ఉపరాష్ట్రపతి 5 సంవత్సరముల కొరకు ఎన్నుకోబడును. గడువు ముగియక ముందు అతను రాజీనామ చేయువచ్చును లేదా అతనిని పదవినుండి తొలగింపవచ్చును.రాజ్యసభనందు మెజీరిటీ సభ్యులు ఉపరాష్ట్రపతిని తొలగించుటకొరకు తీర్మానము చేసినయెడల మరియు ఆ తీర్మానము లోకసభ ఆమోదమును పొందినయెడల ఉపరాష్ట్రపతిని పదవి నుండి తొలగింపవచ్చును.

**చేయు పనులు :**

ఉపరాష్ట్రపతి ఒక రాజ్యాంగపరమైన పదాధికారి కాని రాజ్యాంగము అతనికి ఎటువంటి ప్రాధాన్యత కలిగిన అధికారములు లేదా భాద్యతలను అప్పగించలేదు. అతను కేవలము రెండు రాజ్యాంగపరమైన కర్తవ్యములు చేయును. 1. రాష్ట్రపతి మరణించిన, పదవికి రాజీనామా చేసిన లేదా ఏదైన యితర కారణములు అనగా ఎన్నిక సక్రమముగా లేనియెడల, అతని పదవి ఖాళీ ఏర్పడనచో ఉపరాష్ట్రపతి అత్యధికముగా 6 నెలల వరకు లేదా ఆ సమయములో క్రొత్త రాష్ట్రపతి ఎన్నికైనంత వరకు తాత్కాలిక రాష్ట్రపతిగా పని చేయును. ఆ సమయములో రాష్ట్రపతి పదవికి లభించు అన్ని రకములైన సదుపాయములు అతనికి లభించును.

మరల రాష్ట్రపతి అనారోగ్యమునకు గురియై నయెడల లేదా యితర కారణముల వలన అతని యొక్క పనిని చేయుటకు అసమర్థుడైన యెడల ఉపరాష్ట్రపతి ఆ సమయములో రాష్ట్రపతి యొక్క భాద్యతలను నిర్వహించును.

2. ఉపరాష్ట్రపతి సాధారణముగా తనయొక్క పదాధికారముచే రాజ్యసభ యొక్క అధ్యక్షునిగా పని చేయును. లోకసభయొక్క స్పీకర్ వలె అతను రాజ్యసభ యొక్క సమావేశములను నిర్వహించును.

రాష్ట్రపతి వలె ఉపరాష్ట్రపతి కొన్ని అలంకరారపరమైన పనులను నిర్వహించుచుండును. అతను విదేశీ పర్యటన చేయునపుడు ప్రభుత్వము యొక్క విధానములు మరియు ఆదర్శములను ప్రవేశపెట్టును. అనేక సమయములలో వివిధ సామాజిక మరియు సాంస్కృతిక ఉత్సవములయందు అతను ముఖ్య అతిథిగా పాల్గొనుచుండును.

> మీ కొసము పని :
> ఇప్పటి వరకు ఉపరాష్ట్రపతులుగా బాధ్యతలను వహించిన వ్యక్తుల పేర్లను జాబితాగా వ్రాయుము.

కేంద్ర మంత్రి పరిషత్తు ( Union Council of Ministers)

మన దేశమునందు "పార్లమెంటరీ ప్రభుత్వము" లేదా మంత్రివర్గ ప్రభుత్వము ( Cabinet Government ) వాడుకలో యున్నది. కేంద్ర ప్రభుత్వము యొక్క కార్యనిర్వాహక అధికారములన్నియు రాజ్యాంగముచే రాష్ట్రపతి వద్ద యున్నను వాస్తవమునకు మంత్రి మండలి లేదా మంత్రి పరిషత్తు ( Council of Ministers) ఈ అధికారములు అన్నియూ ప్రయోగించుచుండును. రాజ్యాంగము నందలి 74(I) అధికరణమునందు రాష్ట్రపతి యొక్క కార్యనిర్వాహణకు సహాయపడుటకు మరియు అతనికి సలహాలు యిచ్చుట కొరకు ప్రధానమంత్రి యొక్క అధ్యక్షతన ఒక మంత్రి పరిషత్తు యండునని వర్ణించియున్నది.

**మంత్రి పరిషత్తు నిర్మాణము :**

కేంద్ర మంత్రిపరిషత్తు యొక్క ముఖ్యునిగా ప్రధానమంత్రి యుండును. ప్రతీ సాధారణ ఎన్నికల తరువాత లోకసభ నందు మెజారిటీ సభ్యులు గెలుపొందిన ఒకే రాజకీయ పార్టీ లేదా ఒకటికంటె అధిక పార్టీలు కలసి ఏర్పడిన కూటమి యొక్క నాయకుని రాష్ట్రపతి ప్రధానమంత్రిగా నియమించును. ప్రధానమంత్రి యొక్క సలహానుసరించి రాష్ట్రపతి యితర మంత్రులను నియమించును. మంత్రిపరిషత్ నందలి సభ్యులు పార్లమెంటునందలి ఏ సభనుండి యైననూ యుండవచ్చును. ఒకవేళ ఏదైన వ్యక్తి పార్లమెంటు సభ్యునిగా యుండక మంత్రిగా నియమించినయెడల అతను 6 నెలల లోపున పార్లమెంటు యొక్క ఏదైన సభనందలి సభ్యునిగా ఎన్నిక కావలసియుండును. లేనియెడల అతను మంత్రిపదవిని కోల్పోవును. ప్రధానమంత్రి మంత్రుల యొక్క శాఖలను పంపకము మరియు అవసరమైన యెడల శాఖల మార్పులు చేర్పులు కూడ చేయుచుండును. మంత్రుల సంఖ్య మరియు మంత్రి పరిషత్తు ఆకారము మరియు స్వరూపములను ప్రధానమంత్రి నిర్ణయించును. ఇప్పటి విధానము ననుసరించి కేంద్ర మంత్రి పరిషత్తు యొక్క సభ్యుల సంఖ్య లోకసభనందలి సభ్యుల సంఖ్యలో 15 శాతమునకు మించి యుండకూడదు. మంత్రి పరిషత్ ఏర్పాటు సమయములో ప్రధానమంత్రి దేశమునందలి వివిధ రాష్ట్రములు షెడ్యూలు జాతి, తెగలు మరియు మహిళలకు సరియైన ప్రాతినిధ్యము యుండునట్లు చేయును. అదేవిధముగా కూటమి మంత్రి మండలి ఏర్పాటునందు భాగస్వామి పార్టీల సభ్యుల సంఖ్య మరియు మంత్రి పదవుల యందు ప్రాధాన్యత మరియు ముందునాటి అనుభవమును దృష్టిలో పెట్టుకొని తీసుకొనును.

> మీ కొరకు పని :
> కేంద్ర మంత్రి పరిషత్ నందలి మంత్రుల పేర్లుతో జాబితాను తయరుచేయుము మరియు మంత్రుల యొక్క శాఖలను వ్రాయుము.

**మంత్రి పరిషత్ యొక్క తరగతి విభజన :**

సాధారణ మంత్రి పరిషత్ నందు నాలుగు రకముల మంత్రులుయుందురు. వారు :

(క) కేబినెట్ హోదా మంత్రులు, (ఖ) రాష్ట్ర మంత్రులు (స్వతంత్ర భాధ్యత), (గ) రాష్ట్ర మంత్రులు, (ఘ) ఉపమంత్రులు.

కేబినెట్ మంత్రుల హోదానందు సాధారణముగా వయస్సులో పెద్దవారు, అనుభవము మరియు పరిపాలన, రాజకీయ నైపుణ్యము గలవ్యక్తులను ప్రాధాన్యత గల శాఖల బాధ్యతలను యిచ్చుచుందురు. వారితో కేబినెట్ (Cabinet) ఏర్పడును. వివిధ ప్రాధాన్యత గల ప్రభుత్వ పనులు నిర్వహణ కొరకుఅధిక సమయము ఈ కేబినెట్ సమావేశమునందు నిర్ణయములన్నియు తీసుకోబడును. కేబినెట్ సమావేశమునందు కేవలము కేబినెట్ హోదాగల మంత్రులు పాల్గొనెదరు. మరియు స్వతంత్రముగా పనిచేయుచున్న రాష్ట్రమంత్రులు స్వతంత్రముగా ఆహ్వానించబడి పాల్గొనెదరు.

రాష్ట్రమంత్రులు రెండు తరగతులుగా యుందురు. కొందరు రాష్ట్ర మంత్రులు స్వతంత్రముగా ఒకటి లేదా ఒకటి కంటె అధికమైన శాఖల బాధ్యతలను కలిగియుందురు మరికొందరు రాష్ట్ర మంత్రులు ప్రాధాన్యతగల శాఖలయందు కేబినెట్ హోదాగల మంత్రులకు సహాయపడుచుందురు.

ఉపమంత్రులు కేబినెట్ హోదాగల మంత్రులు మరియు రాష్ట్ర మంత్రులను సహాయము చేయుటకు నియమించుబడుచుందురు. ఈమూడు తరగతుల మంత్రులతో పాటు పార్లమెంటరీ కార్యదర్శులు కూడ అవసరమైనచోట నియమించబడుదురు. ఈ పార్లమెంటరీ కార్యదర్శులు ప్రధాన మంత్రిచే నియమించబడుదురు. మంత్రి పరిషత్ యొక్క పదవీ కాలము మరియు జవాబుదారీ తనము

మన రాజ్యాంగము ప్రకారము కేంద్ర మంత్రి పరిషత్ పార్లమెంటు నందలి దిగువ సభ లేదా లోకసభ వద్ద వ్యక్తిగతముగా మరియు సామూహికముగా జవాబుదారీగా యుండును.

'సామూహిక జవాబు దారీతనము' అనగా ఏదైన మంత్రి యొక్క దోషము లేదా పొరపాటు కొరకు మంత్రి పరిషత్తు అంతయూ జవాబుదారీ గా యుండును. అందువలన మంత్రిపరిషత్ యొక్క ఉనికి ఎల్లప్పుడూ సమగ్రముగా మరియు సామూహికముగా యుండును. మంత్రి పరిషత్ నందలి మంత్రు లందరూ ఏకాభిప్రాయము తో పని చేయుదురు. మంత్రి పరిషత్ నందలి మంత్రి వారు తీసుకున్న నిర్ణయములో ఏకీభవించనియెడల ఆ మంత్రి తన పదవికి రాజీనామా చేయవచ్చును.

లోకసభనందు మెజారిటీ సభ్యుల మద్దత్తు యున్నంతవరకు మంత్రి పరిషత్తు అధికారములో యుండును.

లోకసభ 'అవిశ్వాస తీర్మానము' ను ఆమోదించన మంత్రి మండలి రద్దుఅగును.

పార్లమెంటున కు సామూహికముగా జవాబుదారీ అగుటతోపాటు మంత్రిపరిషత్ నందలి సభ్యులు వ్యక్తిగతముగా కూడజవాబుదారీ అగుదురు. రాజ్యాంగ విధానము వనుసరించి రాష్ట్రపతి యొక్క సంతోషము పై (During the plealure of the President) మంత్రులు తమ తమ పదవులలో కొనసాగుచుందురు కాని ఏదైనా సమయములో ప్రధానమంత్రి యొక్క సలహాననుసరించి రాష్ట్రపతి ఏదైనా మంత్రిని తన పదవినుండి తొలగించవచ్చును.

**మంత్రి పరిషత్ యొక్క పనులు :**

మంత్రి పరిషత్ చేయు ముఖ్యమైన పనులు క్రిందనీ యబడియున్నవి.

1. **విధానములు నిర్ణయించుట** : మంత్రి మండలి దేశము యొక్క పరిపాలన మరియు విదేశీ వ్యవహారములకు సంబంధించిన వివిధ విధానములను నిరణయించును.

2. **నిర్ధారించబడిన విధానమును ప్రయోగించుట** : మంత్రిమండలి కేవలము విధివిధానాలను నిర్ణయించడమే కాదు, ఈ విధానాలు సరియైన విధముగా సరియైన కాలములో అమలు జరిగే విషయము గూర్చి కూడ నిర్ణయములు తీసుకొనును.

3. **చట్టములు ప్రవేశపెట్టుట** : చట్టములను ప్రవేశపెట్టుట పార్లమెంటు యొక్క పని అయినప్పటికీ వివిధ చట్టముల యొక్కరూపురేఖలు మరియు విషయాన్ని నిర్ధారించుట మొదలగునవి ముఖ్యముగా మంత్రి మండలి నిర్ణయించును.

4. **ఆర్థిక పరమైన పనులు** : దేశమునందలి ఆదాయవ్యయముల వివిధ మార్గములను నిర్ధారించుట మరియు బడ్జెట్ (ఆదాయవ్యయముల చిట్టా)ను తయారు చేయుట మొదలగను పనులు మంత్రి మండలిచే ఆమోదించబడును.

5. **రాష్ట్రపతికి సలహాలను యిచ్చుట** : దేశ పరిపాలన మరియు రాష్ట్రపతి యొక్క పనులు చేయుట యందు అతనికి సముచిత సలహాలను యిచ్చుట మంత్రి పరిషత్ యొక్క ముఖ్యమైన పని.

6. **అంతర్విభాగములయందు సమన్వయము** : ప్రభుత్వము యొక్క వివిధ శాఖల మధ్య సమన్వయమును స్థాపించుట మరియు సామాహికముగా ప్రభుత్వము యొక్క వివిధ ప్రణాళికలు మరియు కార్యక్రమములు విజయవంతముగా అమలు చేయుట మంత్రి మండలి యొక్క ముఖ్యమైన కర్తవ్యము.

**మంత్రి పరిషత్ యొక్క పాత్ర :**

పార్లమెంటరీ ప్రభుత్వమునందు మంత్రి పరిషత్ యొక్క పాత్ర చాలా ప్రాధాన్యతను కలిగియుండును. కాని మారుచున్న పరిస్థితులలో కాలక్రమముగా పార్లమెటు మరియు మంత్రి పరిషత్ యొక్క అధికారములు మరియు పదవీ గౌరవములు తగ్గుచ్చునవి.

మరియొక ప్రక్క కూటమి ప్రభుత్వము నందలి భాగస్వామ్య రాజకీయ పార్టీలు పరస్పరము వ్యతిరేక కార్యకలాపముల వలన మంత్రి పరిషత్ ఒక దృఢమైన మరియు సమన్వయమైన జట్టు గా పనిచేయులేక పోవుచున్నది. అందువలన కూటమి ప్రభుత్వము స్థిరముగా యుండుటలేదు.

**ప్రధానమంత్రి :**

పార్లమెంటరీ ప్రభుత్వమునందు ప్రధానమంత్రి యొక్క పాత్ర అత్యంత ప్రాధాన్యత కలిగియున్నది. కేంద్ర మంత్రి పరిషత్ యొక్క అధ్యక్షునిగా ప్రధానమంత్రి వాస్తవముగా కేంద్ర కార్యనిర్వాహక వ్యవస్థ యొక్క ముఖ్యుడు. రాజ్యాంగము ప్రకారము కేంద్రము యొక్క కార్యనిర్వాహక అధికారములు అన్నియు రాష్ట్రపతి వద్ద యున్ననూ వాస్తవముగా ప్రధానమంత్రి యొక్క సలహాలేకుండా రాష్ట్రపతి ఏ ఒక్క అధికారాన్ని వినియోగించలేడు. అందు వలన మన దేశము యొక్క రాజకీయ మరియు పరిపాలనా విధానమునందు ప్రధానమంత్రి అందరికంటె అధిక అధికారములు కలిగియుండును.

**చేయు పనులు :**

భారతీయ రాజ్యాంగపరమైనపరిపాలనా పరమైన మరియు రాజకీయ పరమైన విధానమునందు ప్రధానమంత్రి అనేక విధములైన పాత్రలను పోషించవలనె వచ్చుచున్నది.

1. **ధానమంత్రి కేంద్ర మంత్రిమండలి యొక్క ముఖ్యుడు** : ప్రతీ సాధారణ ఎన్నికల తరువాత లోకసభనందు మెజారిటీ సభ్యులు గల పార్టీ లేదా మెజారిటీ సభ్యులుగల కూటమి యొక్క నాయకుని రాష్ట్రపతి ప్రధానమంత్రిగా ప్రభుత్వము ఏర్పాటు చేయుటుకు ఆహ్వానించును. దీని తరువాత ప్రధానమంత్రి యొక్క సలహాతో

యితర మంత్రులు రాష్ట్రపతిచే నియమింపబడుదురు. మంత్రి మండలి యొక్క పోర్టుఫోలియోను ప్రధానమంత్రి నిర్ణయించును మరియు వారి యొక్క శాఖలను విభజించును. అతను మంత్రిమండలి యొక్క సమావేశములను ఆహ్వానించును. సమావేశములయొక్క కాలపట్టికను నిర్ణయించును. మరియు సమావేశమునకు అధ్యక్షతను వహించును. అతను మంత్రుల మధ్య సమన్వయమును కాపాడును. వారి మధ్య సామూహిక బాధ్యతలను గుర్తుచేయుచుండును. ప్రతీ మంత్రి ప్రధాన మంత్రియొక్క నాయకత్వమును మన్నించవలయును. లేనియెడల మంత్రిపరిషత్ నుండి తొలగిపోవుట మినహా మరియే యితర గత్యంతరము లేదు. అతను మంత్రిపరిషత్ యొక్క సృష్టి, స్థితి మరియు లయములకు కేంద్ర బింధువు అతను కోరుకున్న యెడల ఏదైనా మంత్రియొక్క శాఖను మార్చవచ్చును లేదా మంత్రిని తొలగించివచ్చును. అతను మరణించిన లేదా పదవికి రాజీనామా చేసిన కేంద్ర మంత్రిమండలి రద్దుగును. లోకసభనందు అవిశ్వాస తీర్మానము ఆమోదము పొందినయెడల ప్రధానమంత్రి మరియు అతని మంత్రి పరిషత్తు పదవులను కోల్పోవును.

2. **రాష్ట్రపతి మరియు మంత్రిమండలి మధ్య ప్రధానమంత్రి సమన్వయకర్త** : ప్రధానమంత్రి రాష్ట్రపతి యొక్క ముఖ్య సలహాదారుడు.అతను రాష్ట్రపతికి మంత్రిమండలి యొక్క నిర్ణయములన్నింటిని తెలియ జేయును. రాష్ట్రపతిచే ప్రేరేపించబడిన సందేశమును అతను మంత్రిమండలి సమావేశమునందు చర్చకు పెట్టును. ప్రధానమంత్రి రాష్ట్రపతికి పార్లమెంటు, దేశపరిపాలన మరియు విదేశీ వ్యవహారములు సంబంధించిన విషయములను విశేషముగా తెలియజేయుచుండును. విదేశీ పర్యటనకు వెళ్ళి తిరిగివచ్చిన తరువాత ప్రధానమంత్రి రాష్ట్రపతికి మర్యాదపూర్వకముగా కలుసుకొని సవివరముగా చర్చించును.

3. **మంత్రిమండలి మరియు పార్లమెంటు మధ్య ప్రధానమంత్రి సమన్వయకర్త** : ప్రధానమంత్రి పార్లమెంటు మరియు మంత్రిమండలి మధ్య సమన్వయకర్తగా యుండును. పార్లమెంటునందు ప్రవేశపెట్టబడు వివిధ బిల్లులను గూర్చి అతను మంత్రిమండల సమావేశము నందు చర్చించును మరియు పార్లమెంటునందు సభ్యులయొక్క ప్రశ్నలకు జవాబునిచ్చును. మంత్రిమండలిచే ఆమోదించబడిన ప్రభుత్వము యొక్క విధానములు పార్లమెంటునందు ప్రధానమంత్రిచే తెలియజేయు బడును. మంత్రిమండలి యొక్క సమవేశమునకు ప్రధానమంత్రి అధ్యక్షత వహించును

4. **ప్రధానమంత్రి దేశము యొక్క నాయకుడు** : ప్రధానమంత్రి పార్లమెంటునందు నాయకుడు మరియు దేశమంతటి యొక్క నాయకుడు. అతను భారత దేశము యొక్క అంతర్గత పరిపాలనతో పాటు అంతర్జాతీయ సంబధములను గూర్చి వివిధ అంశముల నిర్ణయములను తీసుకొనును మరియు ఆ నిర్ణయములను పార్లమెంటునందు ఆమోదింపజేయును. ప్రధానమంత్రి విదేశీ పర్యటనలను చేస్తు అంతర్జాతీయ రంగములో భారతదేశము యొక్క విదేశీ విధానములను వివిధ దేశములకు వివరించును.

5. **ప్రధానమంత్రి పార్టీ యొక్క నాయకుడు** : ప్రధానమంత్రి అధికార పార్టీ యొక్క అత్యున్నత నాయకుడు. అందు వలన అతను అధికార పార్టీ యొక్క సిద్ధాంతములు మరియు కార్యక్రమములు నిర్ణయించుటయందు ప్రాధాన్యత గలిగిన పాత్రను పోషించుచుండును. కూటమి ప్రభుత్వమునందు కూడ ప్రధానమంత్రి కూటమి పార్టీకి నాయకత్వము వహించును.

6. **ప్రధానమంత్రి దేశ ప్రజల యొక్క నాయకుడు** : ప్రధానమంత్రి తన దేశము యొక్క ప్రజానాయకుడు భారత దేశమునందలి ప్రతీ పౌరుడు ప్రధానమంత్రి నుండి బలమైన నాయకత్వము, పరిపాలనా సామర్థ్యము, కర్తవ్యనిష్ఠ మరియు దేశము యొక్క సర్వతోముఖాభివృద్ధి కొరకు దృఢమైన సంకల్పమును కోరుకొందురు.

7. **ప్రధానమంత్రి యొక్క బహుముఖ పాత్రలు** : ప్రధానమంత్రి తన యొక్క పదవీ గౌరవము వలన ప్రణాళిక సంఘము యొక్క అధ్యక్షునిగా పనిచేయును. దీనితోపాటు అతను అనేక సంస్థలు, కమిటీలు, సంఘములు మరియు విశ్వవిద్యాలయములతో సంబంధములు కలిగియుండును. స్వాతంత్ర్య దినోత్సవము నాడు ప్రధానమంత్రి ఎర్రకోటపై జాతీయ పతాకమును ఎగురవేసి దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగము చేయును.

**ప్రధానమంత్రి యొక్క పాత్ర** :

రాజ్యాంగమునందలి 78వ అధికరణమునందు ప్రధానమంత్రి యొక్క ముఖ్యమైన పనులను గూర్చి సూచించబడియున్నది. ప్రధానమంత్రి ప్రభుత్వ పరిపాలన యొక్క ముఖ్యుడు. అతనియొక్క అధికారములు చాలా అధికము. అతను మంత్రి మండలి యొక్క ఆయువుపట్టు మరియు దేశ పరిపాలన యొక్క మార్గదర్శి అతను దేశము యొక్క 'విధివిధాన నిర్ధారకుడు' అంతర్జాతీయ రంగములో దేశము యొక్క మార్గదర్శి.

ప్రధానమంత్రి యొక్క వ్యక్తిత్వము, విచక్షణ రాజకీయ పరిపక్వత మరియు ముఖ్యముగా పార్టీ సమర్ధన అతనియొక్క నాయకత్వమునుకు విజాయవంతము చేయుచున్నవి.

దేశము యొక్క రాజకీయ పరిసరములు, రాజ్యాంగ పదవీ గౌరవము , రాజకీయ సమీకరణలు, రాష్ట్రపతితో ప్రధానమంత్రికి గల మంచి సంబంధములు మరియు భావ ప్రకటన మొదలగునవి ప్రధానమంత్రి యొక్క పదవికి మరింత బలాన్ని చేకూర్చును. కూటమి ప్రభుత్వము యొక్క సఫలీకృతమునందు ప్రధానమంత్రి యొక్క బలమైన నాయకత్వము కూడ ప్రశంసించదగినది. అంతర్జాతీయ స్థాయిలో మన ప్రధానమంత్రి భారతదేశానికి నాయకత్వము వహించును.

**కేంద్ర శాసన వ్యవస్థ :**

కేంద్ర శాసన వ్యవస్థను 'పార్లమెంటు' అని అందురు.రాష్ట్రపతి, లోకసభ మరియు రాజ్యసభలతో పార్లమెంటు ఏర్పడియున్నది. ఈ రెండు సభలు గల పార్లమెంటునందు దిగువ సభను 'లోకసభ' అనియు మరియు ఎగువ సభను 'రాజ్యసభ' అని అందురు. లోకసభ అనునది ప్రజల యొక్క సభ. ఇది సాధారణ ప్రజలుచే ప్రత్యక్షముగా ఎన్నుకోబడిన ప్రతినిధులతో ఏర్పడును. రాజ్యసభ సమాఖ్య విధానముపై ఆధారపడియుండును. రాజ్యసభ రాష్ట్రములకు ప్రాతినిధ్యము వహించును. ఇది రాష్ట్రముల యొక్క విధాన మండలికు ఎన్నుకోబడిన సభ్యులచే ఎన్నుకొబడిన ప్రతినిధులచే ఏర్పడును. లోకసభ మరియు రాజ్యసభల యొక్క నిర్మాణము మరియు చేయు పనులు క్రింద చర్చించబడియున్నవి.

**లోకసభ :**

**నిర్మాణము :**

లోకసభ దేశమునందులి పౌరులుచే ఓటుహక్కు కలిగియున్న సార్వత్రిక ఓటింగు విధానము చే ప్రత్యక్షముగా ఎన్నకోబడిన ప్రతినిధులచే ఏర్పడును. మంత్రిమండలి తనయొక్క పనులన్నింటికొరకు లోకసభకు జవాబుదారిగా యుండును. విధానమునందు సాధారణ ప్రజలయొక్క సార్వ భౌమాధికారమునకు గుర్తు. రాజ్యాంగ విధానము ప్రకారము లోకసభ యొక్క మొత్తము సభ్యులసంఖ్య అత్యధికముగా 552 యుండవచ్చును. వీరియందు 530 మంది వివిధ రాష్ట్రమునుండి మరియు అత్యధికముగా 20 మంతి కేంద్రపాలిత ప్రాంతములనుండి ఎన్నకోబడుదురు మరియు ఇద్దరు ఆంగ్లో-ఇండియాన్ సభ్యులను రాష్ట్రపతి నియమించును. ప్రస్తుతము లోకసభయొక్కసభ్యులు సంఖ్య 545, వారిలో 530 మంది రాష్ట్రముల నుండి , 13 మంది కేంద్రపాలిత ప్రాంతములనుండి ఓటుహక్కును కలిగియున్న పౌరులుచే ఓటింగు విధానముద్వారా



(భారతదేశము యొక్క పార్లమెంటు భవనము)

ఎన్నుకోబడుచున్నారు. మరియు ఇరువురు ఆంగ్లో-ఇండియన్లను రాష్ట్రపతి ఎంపిక చేయును. లోకసభ సాధారణ ప్రజలకు ప్రాతినిధ్యమును వహించినందువలన ప్రతీ రాష్ట్రమును మరియు కేంద్రపాలిత ప్రాంతముయొక్క జనాభా నిష్పతి ప్రకారము సభ్యుల సంఖ్యను నిర్ణయించెదరు. ఒడిషానందు లోకసభకు 21 మంది సభ్యులు గలరు. షెడ్యూల్ జాతి మరియు తెగలు కొరకు లోకసభనందు స్థానములు కేటాయించబడియున్నవి

**అర్హతలు :**

లోకసభ యొక్క సభ్యుడు అగుటకు ఒక అభ్యర్థికిక్రిందనీయబడిన అర్హతలు కలిగియుండుట అవసరము.

1. అతను భారతీయ పౌరుడై యుండవలయును.
2. అతనియొక్క వయస్సు కనీసము 25 సంవత్సరములు యుండవలయును.
3. అతను ఒక మానసిక రోగిగా యుండరాదు.
4. అతను కేంద్రము లేదా రాష్ట్రముల ఆధీనమునందుగల ఏదైనా లాభదాయక పదవులయందు యుండరాదు.
5. పార్లమెంటుచే అమలు చేయబడు చట్టముచే నిర్దేశించబడిన యితర అర్హతలను కలిగియుండవలయును.

భారతదేశమునందు 18 సంవత్సరములకు అధిక వయస్సు కలిగియున్న పౌరులు ఎన్నికలలో ఓటుహక్కును వినియోగించుకొని లోకసభ సభ్యులను ఎన్నుకొందురు.

**కాలపరిమితి :**

లోకసభయొక్క కాలపరిమితి 5సవంత్సరములు. 5 సంవత్సరముల కాలపరిమితి పూర్తిఅయిన తరువాత లోకసభను

అధికారికముగా రద్దుచేయుదురు. కాని ప్రధానమంత్రి యొక్క సలహా ప్రకారము రాష్ట్రపతి లోకసభను 5 సంవత్సరముల కాలపరిమితి పూర్తిగాక ముందుగానే రద్దు చేయవచ్చును. జాతీయ అత్యవసర పరిస్థితినందు చట్టమును అమలుజరిపి లోకసభ తనయొక్క కాలపరిమతిని ఒకేసారి అత్యధికముగా1 సంవత్సరము వరకు పొడిగించి వచ్చును. కాని, అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన యెడల ఎత్తివేసిన నాటినుండి సభయొక్క పొడగించిన కాలపరిమితి ఆరు నెలలుకంటె అధికము కారాదు. లోకసభ యొక్క మెదటి సమావేశము నాటినుండి ఈ 5 సంవత్సరముల కాలపరితిని లెక్కరిచెదరు.

**లోకసభ యొక్క సమావేశములు :**

రాష్ట్రపతి లోకసభయొక్క సమావేశములను ఆహ్వానించును. దీనికి ఒక నిర్దిష్టము కాని సమయము వరకు ప్రోరోగ్ యుంచవచ్చును మరియు రద్దు కూడ చేయవచ్చును. లోకసభ యొక్క ఒక సమావేశము యొక్క చివరి దినము మరియు తరువాత సమావేశము యొక్క మొదటి దినము మధ్య 6 నెలలు కంటె అధిక వ్యవధి యుండకూడదు. రాష్ట్రపతి ఈ విధముగా లోకసభయొక్క సమావేశములు ఆహ్వానించుట అనునది రాష్ట్రపతి యొక్క రాజ్యాంగ పరమైన కర్తవ్యము. లోకసభ యొక్క సమావేశములు కనీసము సంవత్సరమునకు రెండుసార్లు జరుగును. సాధారణముగా ప్రతీసంవత్సరము లోకసభ 3సమావేశములను జరుపుచుండును. అవి : బడ్జెట్ సమావేశములు, వర్షాకాల సమావేశములు, మరియు శీతాకాల సమావేశములు.

**కోరమ్ :**

సభా కార్యక్రమములు ప్రారంభించుట కొరకు తప్పనిసరిగా అవసరమగు కనీస సభ్యుల సంఖ్యను 'కోరమ్' అని అందురు. లోకసభనందు 'కోరమ్' సంఖ్య సభనందలి మెత్తము సభ్యులలో1/10వ వంతు అనగా 55 మంది 'కోరమ్' లేనిచో సభయొక్క పనులు ఆగిపోవును. ఒక సభ్యుడు సభయొక్క అనుమతి లేకుండా సభా సమావేశములకు 60 దినముల వరకు వరుసగా హాజరు కానియెగల అతను సభ్యత్వమును కోల్పోవును.

**జీతభత్యములు :**

లోకసభ సభ్యులు నిర్ధారించబడిన నెల జీతముతో పాటు యితర భత్యమలను కూడ పొందుదురు.

**స్పీకర్ :**

స్పీకరు లోకసభయొక్క అధ్యక్షుడు. లోకసభయొక్క మొదటి సమావేశమునందు లోకసభయొక్క సభ్యులు తమలో ఒకరిని స్పీకర్ గా ఎన్నుకొందురు. సాధారణముగా స్పీకర్ అధికార పార్టీకి చెందిన సభ్యుడు అయియుండును. కాని స్పీకర్‌గా ఎన్నకోబడిన తరువాత అతను పార్టీకి దూరముగా యుండి నిష్పక్షపాతముగా యుండవలయును.

స్పీకర్ సభ యొక్క అధ్యక్షునిగా లోకసభ సమావేశములను నిర్వహించును. అతను సభనందు శాంతిభద్రతలను కాపాడును. అతనుసభయొక్క నీతినియమాలను తెలియజేయును. సభ్యుల యొక్క హక్కుల మరియు సదుపాయము లను అతను కాపాడును. క్రమశక్షణారాహిత్యము కొరకు అతను సభ్యులను సభనుండి బహిష్కరించును. ఒక బిల్లు, అది ఆర్థిక సంబంధించిన బిల్లు అయినదీ కానిదీ స్పీకర్ నిర్ణయించును. సాధారణముగా స్పీకర్ ఏదైనా బిల్లుకు అనుకూలముగా లేదా వ్యతిరేకముగా ఓటు వేయలేడు. కాని ఒక బిల్లునకు అనుకూలముగా మరియు వ్యతిరేకముగా సమాన సంఖ్యలో ఓట్లు లభించిన యెడల, స్పీకర్ తనయొక్క నిర్ణాయక ఓట్లు (Casting vote)ను వేసి బిల్లు యొక్క భాగ్యమును నిర్ణయించును. సభా కార్యక్రమములకు అంతరాయములు కలుగుచున్న యెడల అతను సభా కార్యక్రమములను వాయిదా వేయుచుండును.

లోకసభ సభ్యులచే ఒకరు డెప్యూటీ స్పీకర్ గా కూడ ఎన్నుకోబడును. స్పీకరు లేనియెడల అతను సభా కార్య క్రమములను నిర్వహించును. సాంప్రదాయము ప్రకారము ఒక ప్రతిపక్ష పార్టీ సభ్యుడు డెప్యూటీ స్పీకరుగా ఎన్నుకోబడు చుండును.

**రాజ్యసభ మరియు దీనియొక్క నిర్మాణము :**

పార్లమెంటునందలి ఎగువ సభ లేదా రెండవ సభను రాజ్యసభ అని అందురు. ఇది రాష్ట్రములకు ప్రాతినిధ్యము వహించును. కాని ఈ సభనందుఅన్ని రాష్ట్రములకు సమాన సంఖ్యలో ప్రతినిధులు లేరు. లోకసభ వలె రాజ్యసభనందు కూడ వివిధ రాష్ట్రముల యొక్క జనభా నిష్పత్తి ప్రకారము ప్రాతినిధ్య విధానము గలదు. మన ఒడిషా నండి రాజ్యసభకు 10 మంది సభ్యులు గలరు. రాజ్యసభ నందు అత్యధికముగా సభ్యుల సంఖ్య 250 వీరిలో అత్యధికముగా 238 మంది వివిధ రాష్ట్రములు మరియు కేంద్రపాలిత ప్రాంతములనుండి పరోక్షముగా ఎన్నుకోబడుదురు మరియు కళలు, శాస్త్రము, సాహిత్యము, సమాజ సేవలో నిష్ణాతులైన 12 మందిని రాష్ట్రపతి సభ్యులుగా ఎంపిక చేయును.

(ప్రస్తుతము రాజ్యసభనందలి మొత్తము సభ్యుల సంఖ్య 245).

రాజ్యసభ యొక్క సభ్యులు ప్రతీ రాష్ట్రము యొక్క విధాన సభకు ఎన్నికకాబడిన ప్రతినిధులచే సమాన నిష్పతి గల ప్రతినిధులుచే మరియు హస్తాంతర ఓటింగు విధానము చే ఎన్నుకోబడదురు.

**అర్హతలు :**

రాజ్యసభ సభ్యుడగుటకొరకు ఒక వ్యక్తి క్రిందనీయబడిన అర్హతలను కలిగి యుండవలయును.

1. అతను భారతీయ పౌరుడై యుండవలయును.
2. అతను కనీసము 30 సంవత్సరముల వయస్సు కలిగి యుండవలంయును.
3. అతను కేంద్రము లేదా రాష్ట్రప్రభుత్వము అధీనమునందుగల లాభదాయకమైన పదవియందు యుండరాదు.
4. అతను రోగిష్టిగా గాని లేదా మానసిక రోగిగా గాని యుండరాదు.
5. పార్లమెంటుచే చట్టము ద్వారా నిర్ధారించబడిన యితర అర్హతలను అతను కలిగియుండవలయును.

**కాలపరిమితి :**

రాజ్యసభ ఒక శాశ్వత సభ.ఇది రద్దు చేయబడదు. కాని రాజ్యసభ సభ్యులు 6 సంవత్సరముల కొరకు ఎన్నుకోబడుదురు లేదా ఎంపిక చేయబడుదురు. రాజ్యసభనందలి 1/3 వ వంతు సభ్యులు ప్రతీ రెండు సంవత్సరముల కు పదవీ విరమణ చేయుచుందురు. అందు వలన ప్రతీ 2 సంవత్సరములకు ఒకసారి రాజ్యసభ కొరకు ఎన్నిక జరిపి 1/3 వ వంతు సభ్యులు పదవులను భర్తీచేయుచుందురు.

రాజ్యసభ మరియు లోకసభ సమావేశములను రాష్ట్రపతి ఆహ్వానించుచుందును. ఉభయ సభల సమావేశములను ఒకేసారి లేదా వేర్వేరు సమయములలో ఆహ్వానించుచుందురు. అవసరమైనచో ఉభయ సభల ఉమ్మడి సమావేశములను ఆహ్వానించుచుండును.

**అధ్యక్షుడు :**

భారతదేశము యొక్క ఉపరాష్ట్రపతి తన పదవీ అధికార బలముతో రాజ్యసభయొక్క అధ్యక్ష పదవిని అలంకరించును. అతను లోకసభయొక్క స్పీకర్ వలె రాజ్యసభనందు శాంతి భద్రతలను కాపాడుటతో పాటు సభాకార్యక్రమములను నిర్వహించును. అతను సభయొక్క నీతి నియమాలను పాటించినట్లు చేయును. సభ్యుల యొక్క హక్కులు మరియు సదుపాయములను కాపాడును. లోకసభ యొక్క స్పీకర్ వలె అతను వివిధ పనులను కూడ నిర్వహించును లోకసభనందు డెప్యుటీ స్పీకరు వలె రాజ్యసభనందు ఒక ఎన్నుకోబడిన ఉపాధ్యక్షుడు యుండును. అతను రాజ్యసభ సభ్యులచే ఎన్నుకోబడును. అధ్యక్షుడు లేని సమయములో ఉపాధ్యక్షుడు సభా కార్యక్రమములను నిర్వహించును.

**పార్లమెంటు యొక్క అధికారములు మరియు పనులు :**

1. **చట్టములను చేయు అధికారములు :**

రాజ్యాలో విధానమునుసరించి కేంద్ర జాబితా మరియు ఉమ్మడి జాబితానందు గల విషయములన్నింటికీ పార్లమెంటు చట్టములను తయారుచేయును. వీటితోపాటు ఏదైనా రాష్ట్రములో రాష్ట్రపతి పాలన విధించిన యెడల ఆ రాష్ట్రము కొరకు అవసరమైన చట్టములను కూడ పార్లమెంటు తయారు చేయును. సాధారణ బిల్లు మరియు ఆర్థిక బిల్లులు పార్లమెంటు నందలి ఉభయ సభలలో నిర్దిష్టమైన పద్ధతిలో ఆమోదించబడి రాష్ట్రపతి యొక్క 'సమ్మతి' ని పొంది తరువాత చట్టముగా మారును. సాధారణ బిల్లుల విషయములో పార్లమెంటు యొక్క ఉభయ సభల అధికారము సమానముగా యుండును. కేవలము ఆర్థిక బిల్లు విషయములో లోకసభ యొక్క అధికారములు రాజ్యసభకంటె అధికముగా యుండును. సాధరణ బిల్లుల విషయములో పార్లమెంటు యొక్క ఉభయ సభల మధ్య అభిప్రాయ భేదములు ఏర్పడిన యెడల రాష్ట్రపతి ఉభయ సభల ఉమ్మడి సమావేశమును ఏర్పాటుచేసి ఆ సమస్యను పరిష్కరించును. ఉమ్మడి సమావేశములకు స్పీకరు అధ్యక్షత వహించును. రాష్ట్రపతిచే జారీచేయబడిన ఆర్డినన్స్‌లు మరియు అత్యవసర పరిస్థితియొక్క ప్రకటనలు కూడ పార్లమెంటునందు ఆమోదింపబడవలయును.

2. **కార్య నిర్వాహక వ్యవస్థను నియంత్రించు అధికారములు:**

మన పార్లమెంటరీ పరిపాలనా విధానమునందు కేంద్రమంత్రి పరిషత్ లోకసభ వద్ద ఎల్లప్పుడూ సామూహికముగా జవాబుదారిగా యుండును. ప్రభుత్వము యొక్క వివిధ కార్య కలాపములు మరియు విధానములు గూర్చి పార్లమెంటు నందు చర్చింపబడును. మరియు సభ్యులు ప్రశ్నోత్తర కార్యక్రమమునందు మంత్రులకు వివిధ ప్రశ్నలు అడిగి సమాధానమును పొందుచుందురు. మంత్రులు ప్రశ్నలన్నింటికి తప్పనిసరిగా సమాధానము ఈయవలయును. వీటితో పాటు వాయిద తీర్మానములు, నోటిసులు మరియు బడ్జెట్ చర్చలు ద్వారా సభ్యులు మంత్రిపరిషత్పై నియంత్రణ కలిగి యుందురు. లోకసభనందు ప్రతిపక్ష పార్టీ సభ్యులు మంత్రిమండలికి వ్యతిరేకముగా అవిశ్వాస తీర్మానము ను ప్రవేశపెట్టవచ్చును. ఈ అవిశ్వాస తీర్మానము

మెజారిటీ సభ్యుల సమర్థనతో ఆమోదముపొందిన మంత్రి పరిషత్ తప్పనిసరిగా రాజీనామా చేయువలయును.

> మీకు తెలుసా
> రాజ్యసభనందు అవిశ్వాస తీర్మానము ప్రవేశపెట్టబడదు.

3. **ఆర్థిక నియంత్రణాధికారములు :**

పార్లమెంటు యొక్క ఆమోదము లేనిదేప్రభుత్వము ఒక పైసా కూడ ఖర్చుచేయలేదు. మరియు పన్నులను వసూలు చేయలేదు. అందువలన మంత్రిమండలి వార్షిక బడ్జెట్ మరియు అదనపు బాడ్జెట్లద్వారా వివిధ కార్యక్రమముల ప్రణాళికలయందు ధనమును వ్యయము చేయుట కొరకు పార్లమెంటు యొక్క ఆమోదమును పొందవలసి యుండును. ఈ కాలములో ప్రతిపక్ష సభ్యులు మూడు రకమువైన 'కోత తీర్మానములు'(Cut-Motion)ప్రవేశపెట్టి మంత్రిమండలిని నియంత్రించెదరు. పార్లమెంటు నందు బడ్జెట్ ఆమోదము పొందనియెడల మంత్రిమండలి రద్దు అగును. అదేవిధముగా 'కోత తీర్మానము' పార్లమెంటునందు ఆమోదము పొందినయెడల మంత్రిమండల రాజీనామా చేయును.

4. **ఎన్నికలకు సంబంధించిన అధికారములు :**

రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతి ఎన్నికలయందు పార్లమెంటు ఉభయ సభలకు ఎన్నుకొబడిన సభ్యులు పాల్గొనెదరు. లోకసభ యొక్క సభ్యులు స్పీకర్ మరియు డెప్యూటీ స్పీకరును ఎన్నుకొందురు. అదేవిధముగా రాజ్యసభ సభ్యులు రాజ్యసభ యొక్క ఉపాధ్యక్షుని ఎన్నుకొందురు.

5. **న్యాయ సంబంధమైన అధికారములు :**

పార్లమెంటునందలి ఉభయ సభలు యందుగల సభ్యులు రాజ్యాంగ ఉల్లంఘన కొరకు లేదా రాజ్యాంగ వ్యతిరేక కార్య కలాపముల కొరకు రాష్ట్రపతిని 'అభిశంసన' తీర్మానము ద్వారా పదవినుండి తొలగించవచ్చును. ఉపరాష్ట్రపతిని పదవినుండి తొలగించుట కొరకు రాజ్యసభనందు తీర్మానము ప్రవేశపెట్టి ఆమోదము పొందిన తరువాత లోకసభ ద్వారా ఆమోదము పొందవలయును. వీటితోపాటు అత్యున్నత న్యాయాలయము మరియు ఉన్నత న్యాయాలయము యొక్క న్యాయాధికారులకు వ్యతిరేముగా పార్లమెంటునందబహిష్కరణ తీర్మానము ఆమోదము పొందిన తరువాత రాష్ట్రపతి వారిని నుండి తొలగించును.

6. **రాజ్యాంగ సవరణ అధికారములు :**

మన రాజ్యంగము యొక్క 368 ఆధికరణము ప్రకారము రాజ్యాంగము యొక్క సవరణ విధానము పార్లమెంటు చేయగలదు. దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంటు యొక్క ఏ సభనందు అయిననూ ప్రవేశపెట్ట వచ్చును. రాజ్యాంగ సవరణకు సంభంధించిన బిల్లులు అవసరమైన మంది సభ్యుల సవర్థనతో పార్లమెంటు యొక్క ఉభయ సభలలో వేర్వేరుగా ఆమోదము పొందిన తరువాత రాష్ట్రపతిచే ఆమోదింపబడి అమలు జరుగును.

7. **ఇతర అధికారములు :**

పార్లమెంటునందు జాతీయ మరియు అంతర్జాతీయ సమస్యలపై కూలంకుషముగా చర్చలు జరుగుచుండును. ఈ చర్చలు మంత్రి మండలిని చైతన్యపరచుటతో పాటు ప్రజాభిప్రాయమును ప్రతిబిం బించును సాధారణ ఆదాయవ్యయముల కమీటీ (Accounts Committee) అంచనా కమిటీ (Estimetes Committee) మరియు CAG యొక్క రిపోర్టుపై కూలంకంషముగా చర్చలు జరిగి పార్లమెంటు సభ్యులు ప్రభుత్వము యొక్క వివిధ శాఖలయొక్క దోషములను ఎత్తిచూపెదరు మరియు వాటి యొక్క సరిదిద్దు మార్గములు ప్రభుత్వము నిర్ణయించును. **పార్లమెంటునందు చట్టములను తయారుచేయి పద్ధతి :**

పార్లమెంటునందు ప్రవేశపెట్టబడిన తీర్మానమునుబిల్లు అని అందురు. బిల్లులు సాధారణముగా రెండు రకములు. అవి

(క) సాధారణబిల్లులు (Non-Money Bill)

(ఖ) ఆర్థిక బిల్లులు (Money Bill)

**సాధారణ బిల్లు :**

సాధారణ బిల్లులను ఏ సభనందైనను ప్రవేశ పెట్టవచ్చును. ప్రతీ బిల్లును సభనందు ప్రవేశపెట్టిన తరువాత మూడు పఠనములు ( Three Readings) ద్వారా ఆమోదించబడును మొదటి పఠనమునందు కేవలము బిల్లు యొక్క ఉద్దేశ్యము మరియు శీర్షికను (Title) పఠించెదరు. రెండవ పఠనమునందు బిల్లుపై సభనందు కూలంకుషముగా చర్చ జరుగును. అవసరమైనచో బిల్లునకు ఎంపిక కమిటీ ( Select Committee ) కు పంపించబడును లేదా ప్రజాభిప్రాయమును సేకరించుట కొరకు ప్రజల వద్దకు పంపించబడును. మూడవ పఠనము నందు బిల్లుపై అభిప్రాయము తెలియజేయుటలేదా ఓటింగు జరుపబడును. మెజారిటీ సభ్యుల ఆమోదముతో బిల్లును తరువాత మరియొక్క సభకు పంపించెదరు. ఆ సభనందు కూడ బిల్లు మూడు పఠనములతో ముందుకు పోవును. ఉభయ సభలయందు బిల్లు ఆమోదింపబడిన తరువాత రాష్ట్రపతి వద్దకు అతని యొక్క 'సమ్మతి' కొరకు పంపించబడును. రాష్ట్రపతి యొక్క సమ్మతి పొందిన తరువాత బిల్లు పరిపూర్ణమైన చట్టము (Act) గా మారును. సాధారణ బిల్లు ఆమోదము పొందునపుడు పార్లమెంటు యొక్కఉభయ సభలయందు అభిప్రాయ భేదములు ఏర్పడినచో

రాష్ట్రపతి దానియొక్క పరిష్కారము కొరకు పార్లమెంటు యొక్క ఉమ్మడి సమావేశములను ఆహ్వానించును. రాష్ట్రపతి వద్దకు సమ్మతి కొరకు పంపించబడిన సాధరణ బిల్లును పార్లమెంటునకు మరల ఆమోదము కొరకు పంపించబడును. బిల్లు పార్లమెంటు నందు ఈసారి ఆమోదము పొందినచో రాష్ట్రపతితప్పనిసరిగా తనయొక్క సమ్మతి ని తెలియ జేయవలయును. సాధారణ బిల్లును ఆమోదించుటకు పార్లమెంటునందు ఉభయ సభలకు అధికారములు సమానము.

**ఆర్థిక బిల్లు (Money Bill) :**

ఆర్థిక సంబంధీత బిల్లులు కేవలము లోకసభనందు ప్రవేశపెట్టబడును. ఆర్థిక బిల్లు పవేశపెట్టుటకు మునుపు రాష్ట్రపతి యొక్క ముందు అనుమతిని పొందుట చాలా అవసరము. ఒక బిల్లు అది ఆర్థిక బిల్లు ఔనా, కాదా, అను విషయము లోకసభనందలి స్పీకరు నిర్ణయించును. ఆర్థిక బిల్లు లోకసభనందు ఆమోదము పొందిన తరువాత స్పీకర్ దృవీకరణ పత్రము(Certificate)తో రాజ్యసభనందుఆమోదముపొందుట కొరకు ఆ సభకు పంపించ బడును. రాజ్యసభ 14 దినములలో బిల్లును ఆమోదించి లోకసభకు పంపించనియెడల, ఆర్థిక బిల్లు రాజ్యసభచే ఆమోదించబడినదని పరిగణించెదరు. ఆర్థక బిల్లు ఉభయ సభలలో ఆమోదము పొందిన తరువాత రాష్ట్రపతి యొక్క 'సమ్మతి' కొరకు పంపించబడును. ఆర్థిక బిల్లు రాష్ట్రపతి యొక్క ముందు అనుమతి ప్రకారము సభనందు ప్రవేశపెట్టబడనందు వలన రాష్ట్రపతి ఆర్థిక బిల్లునకు సమ్మతి తెలియజేయును.

రాజ్యసభ ఆర్థిక బిల్లును ప్రవేశ పెట్టుట లేదా సవరణ చేయలేదు.

**న్యాయ వ్యవస్థ :**

**భారతదేశ అత్యున్నత న్యాయస్థానము**

**(Supreme Cort of India) :**

అత్యున్నత న్యాయస్థానము సమాఖ్యదేశము యొక్క ఒక అత్యవసరమైన అంగము. కేంద్రము మరియు రాష్ట్రముల మధ్య ఏర్పడిన వివాదములయొక్క పరిష్కారమునకు మరియు రాజ్యంగమును విశ్లేషించుట ఈ అత్యున్నత న్యాయాలయము యొక్క ఒక ముఖ్యమైనపని. మనదేశమునందుగల అత్యున్నత న్యాయస్థానము రాజధానియైన ఢిల్లీలో గలదు. భారత దేశము యొక్క స్వతంత్ర మరియు నిష్పక్షపాతమైన కూడు స్థాయిలు గల న్యాయవ్యవస్థ యొక్క నిర్మాణము చూచుటకు ఒక పిరమిడ్ వలె యుండును. శీర్షమునందు సర్వోన్నత న్యాయాలయము ప్రతీ రాష్ట్రమునందు ఒక్కొక్క ఉన్నత న్యాయాలయము మరియు దిగువన జిల్లా స్థాయి మరియు తాలూకా స్థాయినందుగల న్యాయాలయములు లేదా క్రింది కోర్టులు గలవు.

**నిర్మాణము :**

మన దేశము యొక్క సర్వోన్నతన్యాయాలయము లేదా సుప్రీమ్ కోర్టు 1950వ సంవత్సరము జనవరి నెల 26వ తేదీన ప్రారంభమైయుండెను. దీనికి మునుపు ఈ న్యాయాలయము యొక్క పేరు సమాఖ్య న్యాయాలయము (Federal Court)గా యుండెను. ప్రస్తుతము సర్వోన్నత న్యాయాలయము నందు ముఖ్య న్యాయాధికారితో పాటు 32 మంది న్యాయాధికారులు గలరు. ఈ న్యాయాధికారులను రాష్ట్రపతి నియమించును. ఇప్పుడు గరిష్ఠ వయో పరిమితి కొలమానముగా సర్వోన్నత న్యాయాలయము



(భారతదేశము యొక్క సర్వోన్నత న్యాయాలయము)

యొక్క సీనియర్ న్యాయాధికారిని ముఖ్యన్యాయాధికారిగా నియమించును.

**అర్హతలు :**

సర్వోన్నత న్యాయాలయము యొక్క న్యాయాధికారి పదవినందు నియమించబడుటకు ఒక వ్యక్తి క్రిందనీయబడిన అర్హతలు కలిగియుండుట అవసరము.

1. అతను భారతీయ పౌరుడై యుండవలయును.

2. అతను ఒకటి లేదా ఒకటి కంటె అధికమైన ఉన్నత న్యాయాలయముల (High Court) యందు కనీసము 5 సంవత్సరములు న్యాయాధికారిగా పని చేసియుండవలయును. లేదా ఒకటి లేదా ఒకటి కంటె అధికమైన ఉన్నత న్యాయాలయములయందు కనీసము 10 సంవత్సరములు న్యాయవాది (Advocate)గా పనిచేసి యుండవలయును. లేదా రాష్ట్రపతి యొక్క అభిప్రాయము ప్రకారము అతను ఒక గొప్ప న్యాయవేత్త (Jurist)గా యుండవలయును.

**పదవీ కాలము మరియు పదవినుండి తొలగించుట :**

సర్వోన్నత న్యాయాలయము యొక్క న్యాయాధికారులు 65 సంవత్సరముల వయస్సులో పదవీ విరమణ చేయుదురు. ఒక న్యాయాధికారి యొక్క అక్రమములు రుజువైన యెడల లేదా శారీరక అసమర్థత కారణముల వలన పార్లమెంటు నందు ఆమోదముపొందిన యెడల రాష్ట్రపతి చే పదవినుండి తొలగింపబడును. కాని న్యాయాధికారులను పదవినుండి తొలగించు పద్ధతి చాలా కఠినమైనది. న్యాయాధికారి యొక్క తొలగించు తీర్మానము పార్లమెంటు నందలి ఉభయసభలలో ప్రతీ సభనందు మొత్తము సభ్యులలో సగము కంటె అధిక మెజారిటీ కలిగిన యెడల లేదా హాజరైన సభ్యులలో 2/3 వంతు మెజారిటీ సభ్యులచే ఆమోదించబడిన యెడల రాష్ట్రపతి న్యాయాధికారిని పదవినుండి తొలగింపవచ్చును. నాయాధికారి స్వహస్తములలో రాష్ట్రపతికి రాజీనామా పత్రమును వ్రాసియిచ్చి తన పదవినుండి తప్పుకో వచ్చును.

పదవీ విరమణ తరువాత సర్వోన్నత న్యాయాలయము యొక్క న్యాయాధికారి దేశములో ఏ న్యాయాలయమునందు కూడ న్యాయవాదిగా యుండరాదు. న్యాయాధికారుల యొక్క జీతభత్యములు చట్టము ద్వారా నిర్ణయించబడును.

**అధికారములు మరియు చేయు పనులు :**

సర్వోన్నత న్యాయాలయము యొక్క అధికారములను మూడు భాగములుగా విభజింపబడియున్నవి. అవి

1. మౌళికాధికాకారములు,
2. అభ్యర్థన పూర్వక అధికారములు, మరియు
3. సలహానిచ్చే అధికారములు.

1. **మౌళికాధికారములు :**

సర్వోన్నత న్యాయాలయము ఒక సమఖ్య న్యాయాలయము అగుటవలన కేంద్రము మరియు రాష్ట్రముల మధ్య వివాదములు ఏర్పడినయెడల వాటియొక్క న్యాయపరమైన పరిష్కారము ఈ సర్వోన్నత న్యాయాలయము చేయును. ఇది మౌళికఅధికారమునందు అంతర్భాగమై యున్నది. కేంద్రము మరియు రాష్ట్రముల మధ్య ఏర్పడు వివాదములు క్రిందనీయబడిన విధముగా యుండును. అవి

(క) కేంద్ర ప్రభుత్వము ఒక పక్షము మరియు ఒకటి లేదా ఒకటి కంటె అధికమైన రాష్ట్రప్రభుత్వములు మరియొక పక్షముగా గల వివాదములు, లేదా

(ఖ) కేంద్ర ప్రభుత్వము మరియు ఒకటి లేదా ఒకటి కంటె అధిక రాష్ట్రములు ఒక పక్షము మరియు ఒకటి లేదా ఒకటికంటె అధిక రాష్ట్రములు మరియొక పక్షముగా గల వివాదములు, లేదా

(గ) రాష్ట్రముల మధ్య వచ్చు వివాదములు.

సర్వోన్నత న్యాయాలయము పౌరుల యొక్క ప్రాథమిక హక్కులను కాపడును. రాజ్యాంగమునందలి 32వ అధికరణము ప్రకారము పౌరులు వారియొక్క ప్రాథమిక హక్కులకు భంగము వాటిల్లనయెడల వారు సర్వోన్నత న్యాయాలయమునకు న్యాయము కోరి వెళ్ళవచ్చును. మరియు సర్వోన్నత న్యాయాలయము న్యాయాదేశములు (రిట్) ద్వారా పౌరుల యొక్క ప్రాథమిక హక్కులను కాపాడును. సర్వోన్నత న్యాయాలయము యొక్క ఈ 'రిట్' ను కల్పించే అధికారము మౌలికాధికారములలో అంతర్భాగమై యున్నది. ఈ న్యాయాదేశములు లేదా 'రిట్సు' :-

(క) హావియస్ కార్పస్

(ఖ) మాండమస్

(గ) ప్రొహిబిషన్

(ఘ) సర్‌సియోరారి మరియు

(ఞ) కోవారెంట్

2. **నివేదన పూర్వక అధికారములు :**

సర్వోన్నత న్యాయాలయమునందు ఉన్నత న్యాయాలయము,సైనిక న్యాయాలయ మరియు కేంద్రపరిపాలనా న్యాయాలయము యిచ్చే తీర్పులకు వ్యతిరేకముగా నివేదన (Appeal) చేయవచ్చును. ఈ నివేదన పూర్వక అధికారములు మూడు రకములు అవి:- (క) రాజ్యాంగపరమైన, (ఖ) సివిల్ సంబంధించిన, (గ) క్రిమినల్ సంబంధిచిన

(క) **రాజ్యాంగపరమైన నివేదన :**

ఏదైన కేసు విచారణలో రాజ్యాంగము యొక్క వ్యాఖ్య సంక్లిష్టముని ఉన్నత న్యాయాలయము ప్రమాణ పత్రము యిచ్చినచో, ఉన్నత న్యాయాలయము యొక్క తీర్పునకు వ్యతిరేకముగా సర్వోన్నత న్యాయాలయమునందు నివేదన చేయవచ్చును. కారణమేమనగా, సర్వోన్నత న్యాయాలయము రాజ్యాంగముయొక్క అత్యున్నతమైన వ్యాఖ్యాత.

(ఖ) **సివిల్ సంబంధమైన నివేదన :**

ఏదైన సివిల్ కేసు నందు ఉన్నత న్యాయాలయము ఒక ప్రమాణ పత్రమును యిచ్చినయెడల ఆ కేసు విచారణతో సంబంధముగల ప్రాధాన్యతగలిగిన న్యాయపరమైన ప్రశ్నయొక్క వ్యాఖ్యనము కొరకు సర్వోన్నత న్యాయాలయముచే రాజ్యాంగము యొక్క తర్జుమా

అవసరమైన యెడల ఆకేసు విషయములో ఉన్నత న్యాయాలయము యొక్క తీర్పునకు వ్యతిరేకముగా సర్వోన్నత న్యాయాలయముల నివేదన చేయవచ్చును.

**(గ) క్రిమినల్ కు సంబంధించిన నివేదన :**

క్రిమినల్ కు సంబంధించిన కేసుల యందు కూడ ఉన్నత న్యాయాలయ ము యొక్క తీర్పునకు వ్యతిరేకముగా సర్వోన్నత న్యాయాలయము నందు నివేదన చేయవచ్చును. అవి :–

1. ఒక వ్యక్తికి క్రింది కోర్టులో నిర్దోషిగా ప్రకటించి ఉన్నత న్యాయాలయములో మరణ శిక్షను విధించినప్పుడు; లేదా
2. ఉన్నత న్యాయాలయము క్రింది కోర్టునందలి కేసును తన వద్దకు తెప్పుకొని విచారణజరిపిన తరువాత నేరస్థుని మరణ శిక్షను విధించి నప్పుడు; లేదా
3. ఉన్నత న్యాయాల.ము ఒక కేసు సర్వోన్నత న్యాయలయము నందు నివేదించు కొనుటకు అర్హత గలదని ప్రమాణ పత్రము యిచ్చిన యెడల నివేదన చేయవచ్చును.

**(ఘ) స్వతంత్ర నివేదన అధికారము :**

వీటితోపాటు సర్వోన్నత న్యాయాలయము కూడ తన తరపున సైనిక న్యాయాలయము మినహా ఏదైన యితర న్యాయాలయముల యొక్క తీర్పునకు వ్యతిరేకముగా నివేదించుటకు స్వతంత్ర అనుమతిని యిచ్చిన యెడల సరియైన న్యాయము లభించలేదని సర్వోన్నత న్యాయాలయము విచారణ జరుపును.

**3. సలహాపూర్వక అధికారములు :**

ఏదైన న్యాయపరమైన సందేహము లేక ప్రజా ప్రయోజనములతో కూడుకొనియున్న సమస్యలపై రాష్ట్రపతి సర్వోన్నత న్యాయాలయము యొక్క సలహాలను కోరవచ్చును. సరియైన విచారణ జరిపి సర్వోన్నత న్యాయాలయము రాష్ట్రపతికి తన యొక్క అభిప్రాయములను తెలియజేయవచ్చును. కాని రాష్ట్రపతి ఈ సలహాలను తప్పనిసరిగా స్వీకరించు అవసరము లేదు.

**తీర్పును మరల విచారణ చేయు అధికారము :**

సర్వోన్నత న్యాయాలయము అవసరమైన యెడల అంతకు మునుపు తనచే ఈయబడిన తీర్పును పునర్విచారణను చేయవచ్చును. ఏదైన సమయములో ఈయబడిన తీర్పునందు తప్పుయున్న విషయము తరువాత కాలములో తెలుసుకున్న యెడల, సర్వోన్నత న్యాయాలయము తాను యిచ్చిన తీర్పును పునర్విచారణ చేయవచ్చును.

**సర్వోన్నత న్యాయాలయము యొక్క స్వతంత్రత :**

సర్వోన్నత న్యాయాలయము యొక్క స్వతంత్రత క్రిందనీయబడిన విధనముగా నిరూపించబడియున్నది.

(క) న్యాయాధికారులు రాష్ట్రపతిచే స్వతంత్ర పద్ధతి ద్వారా నియమించుబడుదురు.

(ఖ) వారిని పదవినుండి తొలిగించు విధానము కుడ స్వతంత్రమైనది.

(గ) న్యాయాధికారుల యొక్క జీత భత్యములు చట్టము ద్వారా నిర్ణయంచబడును.

(ఘ) న్యాయాధికారుల యొక్క పదవీ విరమణ వయోపరిమితి రాజ్యాంగముచే నిర్ణయించబడియున్నది.

**రికార్డుకోర్టు :**

మొదట, సర్వోన్నత న్యాయాలయము ఒక రికార్డుల కోర్టు (Court of Records). ఈ న్యాయాలయము యొక్క తీర్పులు మరియు ఆదేశములను దేశమునందలి అన్ని యితర కోర్టులు మన్నించవలయును. సర్వోన్నత న్యాయాలయము యొక్క తీర్పును దిగువ కోర్టులయందు రుజువుగా చూపబడుబడును.

రెండవది, సర్వోన్నత న్యాయాలయము 'కోర్టు ధిక్కార ' నేరము కొరకు నేరస్థుని శిక్షంచవచ్చును.

**న్యాయ సమీక్ష (Judicial Review) :**

సర్వోన్నత న్యాయాలయము రాజ్యాంగము యొక్క రక్షణకర్త. అందువలన పార్లమెంటు లేదా రాష్ట్ర విధన మండలిచే తయరు చేయబడిన చట్టములు లేదా కార్యనిర్వాహక సంస్థ యొక్క ఆదేశములు రాజ్యాంమ యొక్క వ్యవస్థను ఉల్లంఘించిన యెడల సర్వోన్నత న్యాయాలయము ఆ చట్టము లేదా కార్య నిర్వాహక సంస్థ యొక్క ఆదేశములు రాజ్యాంగము యొక్క వ్యవస్థను ఉల్లంఘించిన యెడల సర్వోన్నత న్యాయాలయము ఆ చట్టము లేదా కార్యనిర్వాహక సంస్థ యొక్క ఆదేశములను 'రాజ్యాంగ విరుద్ధము' అని ప్రకటించి రద్దు చేయవచ్చును. దీనిని న్యాయ సమీక్ష అని అందురు.

**ప్రజా ప్రయోజన వ్యాజ్యము : (P:I:L)**

ముందునుండి ఎవరైన వ్యక్తియొక్క హక్కులకు భంగము వాటిల్లినయెడల కేవలము అతను మాత్రమే న్యాయాలయము నందు వ్యాజ్యము వేయగలుగు చుండెను. కాని ప్రస్తుతము 'ప్రజా ప్రయోజనము' లకు భంగను వాటిల్లినయెడల ,ఎవరైన చైతన్యవంతుడైన వ్యక్తి లేదా సామాజిక సంస్థ న్యాయాలయమును ఆశ్రయించవచ్చును. ఇటువంటివాటిని వార్తా పత్రకలు లేదా ప్రచార మాధ్యమములలో వెలువడిన మరియు ప్రచురించబడిన వార్తను విచారణకు చేపట్టి సర్వోన్నత న్యాయాలయము ప్రభుత్వమునకు

సముచితమైన ఆదేశములను ఈయవచ్చును. ఈ విధానము వలన అనేక రంగములలోన పీడితులు, దళితులు, అత్యాచారము కాబడినవారి సమస్యలు మరియు సాధారణ సమస్యలకు న్యాయ పరిష్కారములు లభించుటున్నవి. ఏ రంగములోనైనా పార్లమెంటు మరియు కార్యనిర్వాహక వ్యవస్థ తమయొక్క బాధ్యతలు మరియు కర్తవ్యములను సరియైన విధముగా నిర్వహించని యెడల ఆ రంగములలో సర్వోన్నత న్యాయాలయము వారికి అవసరమైన న్యాయ సూచనలను యిచ్చుచుండును. దీనిని న్యాయ క్రియాశీలత (Judicial Activitm) అని అందురు. దీనిద్వారా పార్లమెంటు మరియు కార్యనిర్వాహక సంస్థ తమ యొక్క బాధ్యతలను సక్రమముగా నిర్వహించును.

మన దేశము యొక్క సర్వోన్నత న్యాయాలయము సమాఖ్య న్యాయాలయముగా కేంద్రము మరియు రాష్ట్రముల మధ్య ఏర్పడు వివాదములను పరిష్కరించును. ఇది రాజ్యాంగము యొక్క రక్షణకర్త వ్యాఖ్యాత మరియు పౌరుల హక్కులను రక్షించునది. మొత్తమైన సామాజిక మరియు ఆర్థిక న్యాయమును అందించు రంగములలో సర్వోన్నత న్యాయాలయము గోప్ప ప్రాధాన్యత గల పాత్రను పోషించుచున్నది ప్రజాస్వామ్యము యొక్క సహాయకునిగా న్యాయవ్యవస్థ గ్రహించబడియున్నది. భారత దేశమువంటి సమాఖ్య దేశమునందు సర్వోన్నత న్యాయాలయము ఒక చురకైన పాత్రను పోషించుచున్నది.

♦ ~ ♦ ~ ♦

మనము ఏమి నేర్చుకున్నాము ?

- మన దేశమునందు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ వాడుకలో గలదు.
- రాష్ట్రపతి దేశము యొక్క సర్వోన్నత రాజ్యాంగ పరిపాలనా ముఖ్యుడు.
- ప్రధాన మంత్రి మరియు మంత్రి పరిషత్ యొక్క సలహా ప్రకారము రాష్ట్రపతి రాజ్యాంగపరమైన బాధ్యతలన్నియు నిర్వహించుచుండును.
- మనదేశము యొక్క వాస్తవమైన కార్యనిర్వాహకులు ప్రధాన మంత్రి మరయు మంత్ర పరిషత్.
- ప్రధాన మంత్రిని రాష్ట్రపతి నియమించును మరియు అతని సలహా ప్రకారము యితం మంత్రులను నియమించి వారి యొక్క శాఖలను కేటాయించును.
- మంత్రిపరిషత్ పార్లమెంటు వద్ద సామూహికముగా జవాబుదారిగా యుండును.
- లోకసభ, రాజ్యసభ మరియు రాష్ట్రపతితో కలసి పార్లమెంటు ఏర్పడియున్నది.
- లోకసభనందు మొత్తము సభ్యుల సంఖ్య అత్యధికముగా 552యుండ వచ్చును.
- వీరిలో వివిధ రాష్ట్రములనుండి 530మంది, కేంద్రపాలిత ప్రాంతములనుండి అత్యధికముగా 29 మంది ఓటిహక్కును కలిగియున్నవారిచే ఓటింగు నిధానము ద్వారా ఎన్నుకోబడుదురు. ఇద్దరు ఆంగ్లో-ఇండియన్ సభ్యులను రాష్ట్రపతి ఎంపిక చేయును ప్రస్తుతము లోకసభ యొక్క సభ్యుల సంఖ్య 545.
- రాజ్యసభనందు అత్యధికముగా సభ్యుల సంఖ్య 250. వీరిలో అత్యధికముగా 238 మంది వివిధ రాష్ట్ర మరియు కేంద్రపాలిత ప్రాంతములనుండి పరోక్షముగా ఎన్నుకోబడుదురు. మరియు 12 మంది సంభ్యులు రాష్ట్రపతిచే ఎంపిక చేయబడుదురు. ప్రస్తుతము రాజ్యసభనందు 245 మంది సభ్యులు గలరు.
- పార్లమెంటు కేంద్ర జాబితా,ఉమ్మడి జాబితా మరియు కొన్ని రంగములలో రాష్ట్ర జాబితానందు గల విషయములపై చట్టములను తయారు చేయును.
- భారతదేశమునందు సర్వోన్నత న్యాయాలయము లేదా సుప్రీం కోర్టు ఒక నిష్పక్షపాతముగల న్యాయ వ్యవస్థ. ఇది సమాఖ్య సర్వోన్నత న్యాయాలయము. ముఖ్య న్యాయాధికారితో సహా మొత్తము 32 మంది న్యాయాధికారులతో యిది ఏర్పడియున్నది.
- దీనికి మూడు రకములైన అధికారము గలవు. అవి (క). మౌళిక అధికారము, (ఖ). నివేదించు అధికారములు, (గ). సలహానిచ్చు అధికారములు.
- రాజ్యాంగము యొక్క రక్షణకర్తగా యిది న్యాయ సమీక్ష (Judicial Reviw) అధికారమును కలిగియున్నది.

- **లాభదాయక పదవి** :– ఒకవ్యక్తి రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి, గవర్నరు, కేంద్ర లేదా రాష్ట్ర మంత్రిపదవినందు యున్నయెడల అతను లాభదాయక పదవినందు యున్నట్లు భావించకూడదు.
- **అభిశంసన** :– రాష్ట్రపతిని పదవినుండి తొలించు పద్ధతిని అభిశంసన అని అందురు.
- **రాజ్యాంగము** :– దేశము యొక్క సర్వోన్నత చట్టము యొక్క సంకలనమును రాజ్యాంగము అని అందురు. దీనియందు దేశము మరియు ప్రభుత్వము యొక్క నిర్మాణము, వివిధ సంస్థలు మరియు కార్యకర్తల స్థితి, స్వభావము, అధికారములు మరియు చేయు పనులు గూర్చి వర్ణించ బడియుండును.
- **ప్రొరోగ్** :– పార్లమెంటు సమావేశములను రాష్ట్రపతి మరియొక సమావేశమువరకు నిలువుదల చేయుటను ప్రొరోగ్ అని అందురు.
- **ఉమ్మడి సమావేశములు** :– రాజ్యసభ మరియు లోకసభ యొక్క ఉమ్మడి సమవేశమును పార్లమెంటు యొక్క ఉమ్మడి సమావేశము అని అందురు. లోకసభ యొక్క స్పీకరు దీనికి అధ్యక్షత వహించును.
- **అత్యవసర పరిస్థితి** :– భారతదేశమునందు సమాఖ్య పరిపాలనా విధానము గలదు. అత్యవసర పరిస్థితి ఏర్పడిన యెడల వొడుకలు గల రాజ్యాంగ పరిపాలనా విధానము రద్దు చేయబడి పౌరులయొక్క మౌళిక హక్కులు మరియు రాష్ట్రముల యొక్క స్వాతంత్ర్యమును సంకోచితము చేయుటతో పాటు కేంద్ర ప్రభుత్వము యొక్క అధికారముల పరిమితి పెరుగును. కేంద్ర మంత్రిమండలి యొక్క సలహాతో కేవలము రాష్ట్రపతి మన దేశమునందు అత్యావసర పరిస్థితిని ప్రకటించును. దేశ రక్షణకు భంగమువాటిల్లిన లేదా భంగమువాటిల్ల సూచనలు కనిపించిన యెడల రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించ వచ్చును. ఇదిమేగాక అవసరమైనయెడల మరియొక్క రెండు రకముల అత్యావసం పరిస్థితులను కూడ ప్రకటించ వచ్చును. అవి:– రాష్ట్రపతి పాలన మరియు ఆర్థిక సంబంధిత అత్యావసర పరిస్థితి.
- **హంగ్ పార్లమెంటు** :– లోకసభనందు ఏదైన ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీ మెజారిటీని సాధించనియెడల హంగ పార్లమెంటు పరిస్థితి ఏర్పడును.
- **అవిశ్వాస తీర్మానము** :– కేంద్ర మంత్రి మండలి సామూహికముగా లోకసభవద్ద జవాబుదారీగా యుండును. ప్రతిపక్షము ప్రభుత్వపనితీరుపై అసంతృప్తి చెందిన యెడ వారు లోకసభనందు అవిశ్వాస తీర్మానమును ప్రవేశపెట్టును. తీర్మానము మెజారిటీ సభ్యులు అమోదమును పొందిన యెడల ప్రభుత్వము రాజీనామా చేయును.
- **సామూహిక భాధ్యత** :– మంత్రిమండలి యొక్క పనులన్నింటి కొరకు మంత్రులు అందరూ బాధ్యులు. మంత్రి మండలి నిర్ణయమునకు వ్యతిరేకముగా పోయి ఏ ఒక్క మంత్రికూడ కొనసాగలేడు. అదేవిధముగా ప్రతీ మంత్రియొక్క కార్యకలాపముల కొరకు మంత్రిమండలి అంతయూ సామూహికముగా బాధ్యులు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యము నందు మంత్రిమండలి లోకసభ వద్ద సామూహికముగా జవాబుదారీగా యుండును.
- **ప్రణళికా సంఘము** :– మన దేశము యొక్క విద్య, ఆరోగ్యము, వ్యవసాయము, పరిశ్రమలు మొదలగు అన్నింటి యొక్క అభివృద్ధి కొరకు అనేక ప్రణాళికలు తయారుచేయుట కొరకు కేంద్రస్థాయిలో ఒక సంఘము గలదు. దానిని ప్రణళికా సంఘము అని అందురు. ప్రధానమంత్రి దీనికి అధ్యక్షునిగా యుండును.
- **కోత తీర్మానము** :– బడ్జెట్‌పై చర్చ జరుగు. సమయములో ప్రతిపక్షము 'కోత తీర్మానము' (Cut Motion) ప్రతిపాదించును. దీని ద్వారా వివిధ శాఖల యొక్క ఖర్చు కోత కొరకు తీర్మానమును ప్రవేశపెట్టబడును. 'కోత

తీర్మానము' ఆమోదించబడియెడల ప్రభుత్వము లోకసభనందు మెజారిటీ కోల్పాయినదని రుజువగును. మరియు ప్రభుత్వము రద్దు అగును. సాధారణముగా మూడు రకములైన కోత తీర్మానమలు గలవు

- **ప్రశ్నోత్తర కార్యక్రమము** :– పార్లమెంటు సమావేశములలో సవిమావేశములో ప్రతీదినమునందలి మొదటి ఒక గంట (సాధారణముగా పగలు 11 గంటల నుండి 12 గంటల వరకు) కాలము ప్రశ్నోత్తర కార్యక్రమము (Quettion Hour) యుండును. ఈ కాలములో సభ్యులు మంత్రులకు వివిధ విషయములలో ప్రశ్నలు మరియు అనుబంధ ప్రశ్నలు అడిగి మంత్రులనుండి సమాధాన ములను రాబట్టెదరు.
- **బడ్జెట్** :– ప్రభుత్వము యొక్క వర్షిక ఆదాయ వ్యయముల అంచనాను బడ్జెట్ అని అందురు. ఇదిప్రతీ ఆర్థిక సవత్సరము యొక్క ప్రారంభమునకు ముందు కేంద్ర ఆర్థిక మంత్రిచే లోకసభనందు ప్రవేశపెట్టబడును.మరియు పార్లమెంటునందు ఆమోదింపబడును. బడ్జెట్‌నందు ప్రతిపాదించిన వివిధ శాఖల యొక్క ఖర్చులను పార్లమెంటుచే ఆమోదించబడిన తరువాత ప్రభుత్వము ఖర్చు చేయగలదు.
- **శూన్యకాలమ (Zero Hour)** :– పార్లమెంటు నిర్వహించుట కొరకు ఏర్పరచిన నియమములలో శూన్యకాలము (Zero Hour) గూర్చి ఏమియూ వ్రాయబడలేదు. ఇది ఒక పార్లమెంటరీ సాంప్రదాయము. శూన్యకాలము (Zero Hour) సాధారణముగా ప్రశ్నోత్తర కార్యక్రమము తరువాత ప్రారంభమగును. ఇది మధ్యాహ్నము 12 గంటల నుండి అపరాహ్నము 1 గంట వరకు లేదా మధ్యాహ్నము భోజన విరామము వరకు యుండుట వలన దీనిని శూన్యకాలము (Zero Hour) అని అందురు. అప్పుడప్పుడు ఇది 10 లేక 15 నిమిషములలో పూర్తి అగును. రెండవది, ఈ సమయములో సభనందు నిర్ధారించబడిన కార్యక్రమములను నిలిపివేసి సాధారణ ప్రయోజనములను దృష్టిలోయుంచి అత్యవసర విషయములపై ఏ సభ్యులైన ఏదైనా ప్రశ్నను అడుగవచ్చును. ఒకేసారి ఒకరు కంటె అధికమైన సభ్యుల చెప్పుచుండుట కూడ చూడవచ్చును. సభను నిర్వహించుటకు గల సాధారణ విధివిధానములను ఈ సమమయములో సభ్యులెవరూ పాటించరు.
- **సమాఖ్య దేశము** :– ఒక కేంద్రప్రభుత్వము మరియు అనేక రాష్ట్ర భుత్వములు యున్న దేశమును సమాఖ్య దేశమని అందురు. వీటి మధ్య లిఖిత రాజ్యాంగముచే అధికారముల పంపిణీ జరిగియుండును ప్రపంచములో అమెరికా మొట్ట మొదటి సమాఖ్య దేశము.
- **నామ మాత్రపు కార్య నిర్వాహకుడు మరియు వాస్తవ కార్యనిర్వాహకుడు** :– దేశమునందలి రాజ్యాంగ పరమైన కార్యనిర్వాహక అధికారములన్నియు యుండి మంత్రిపరిషత్ యొక్క సలహా లేనిదే తన యిష్టప్రకారము ఏ ఒక పనిని చేయలేని దేశముఖ్యుని నామమాత్రపు కార్యనిర్వాహకుడు అని అందురు. ఉదా:– భారతదేశ రాష్ట్రపతి మరియు ఇంగ్లాండు రాణి.
- వాస్తవముగా కార్యనిర్వాహక అధికారములన్నియు కలిగియుండి తన ఆదేశము ప్రకారము పనులన్నియు జరుగు దేశ ముఖ్యుని వాస్తవ కార్యనిర్వాహకుడని అందురు. ఉదా :– భారత దేశ ప్రధానమంత్రి మరియు మంత్రిమండలి, ఇంగ్లాండు యొక్క ప్రధానమంత్రి మరియు మంత్రి పరిషత్.
- సాధారణముగా పార్లమెంటరీ ప్రభుత్వము నందు పైన పేర్కొనబడిన రెండు రకముల కార్యనిర్వాహకులు యుందురు.
- రాష్ట్రపతి యొక్క ప్రభుత్వ నివాసమును "రాష్ట్రపతి భవనము" అని అందురు.

## ప్రశ్నావళి

1. ప్రతీ ప్రశ్నకు సుమారు 100 పదములలో జవాబును వ్రాయుము.

(క). రాష్ట్రపతిని పదవినుండి ఏ విధముగా తొలగించవచ్చును ?

(ఖ). రాష్ట్రపతి యొక్క పరిపాలనా అధికారములు గూర్చి వ్రాయుము.

(గ). రాష్ట్రపతి యొక్క అత్యవసర పరిస్థితి అధికారములు గూర్చి వ్రాయుము.

(ఘ). ఉపరాష్ట్రపతి యొక్క పనులను గూర్చి వ్రాయుము.

(ఙ). ప్రధానమంత్రి యొక్క పనులను గుర్చి వర్ణించుము.

(చ). కేంద్రమంత్రిమండలి యొక్క పనులను గుర్చి వ్రాయుము.

(ఛ). లోకసభ నిర్మాణము మరియు పనులను గూర్చి వర్ణించుము.

(జ). రాజ్యసభ యొక్క నిర్మాణము మరియు పనులను గూర్చి వర్ణించుము.

(ఝ). పార్లమెంటునందు సాధారణ బిల్లు ఏ విధముగా ఆమోదించబడును ?

(ఞ). లోకసభ స్పీకర్ యొక్క అధికారములు మరియు పనులను గూర్చి వ్రాయవము.

(ట). సర్వోన్నత న్యాయాలయము యొక్క మౌళిక అధికారములు గూర్చి వ్రాయుము.

2. క్రిందనీయబడిన ప్రతీ ప్రశ్నకు ఒక వాక్యములో జవాబును వ్రాయుము.

(క). భారతదేశమునందు రాజ్యాంగపరమైన దేశ ముఖ్యుడు ఎవరు ?

(ఖ). రాష్ట్రపతి రాజ్యసభకు ఎటువంటి వ్యక్తులను ఎంపికచేయును ?

(గ). రాష్ట్రపతి లోకసభకు ఎంతమంది సభ్యులను ఎన్నుకొనును మరియు వారు ఏ వర్గమునకు చెందినవారు ?

(ఘ). రాష్ట్రపతికి ఏ కారణము వలన తొలగించెదరు ?

(ఙ). రాష్ట్రపతి రాజ్యసభకు ఎంత మంది సభ్యులను ఎంపిక చేయును ?

(చ). లోకసభనందు అత్యధిక సభ్యుల సంఖ్య ఎంత ?

(ఛ). లోకసభకు ఎవరు అధ్యక్షతను వహించెదరు ?

(జ). రాజ్యసభ సభ్యుడగుట కొరకు కనీస వయోపరిమితి ఎంత ?

(ఝ). రాష్ట్రపతి యొక్క పదవీ కాలము ఎంత ?

(ఞ). కేంద్ర మంత్రిమండలి సమావేశమునకు ఎవరు అధ్యక్షతను వహించెదరు ?

(ట). హంగ్ పార్లమెంటు అనగా నేమి ?

(ఠ). రాష్ట్రపతి ఆర్డినెన్స్‌ను ఎప్పుడు జారీ చేయును ?

(డ). కోరమ్ అనగా నేమి ?

(ఢ). మంత్రిమండలి ఏ విధముగా ఏర్పడును ?

(ణ). పార్లమెంటు యొక్క ఉమ్మడి సమావేశములకు ఎవరు అధ్యక్షతను మహించెదరు ?

(త). రాజ్యసభ సభ్యులు ఎన్ని సంవత్సరముల కొరకు ఎన్నుకోబడుదురు ?

(థ). ఆర్థికబిల్లు పార్లమెంటునందలి ఏ సభలో ప్రవేశపెట్టెదరు ?

(ద). భారతదేశ ముఖ్య ఎన్నికల కమీషనర్‌ని ఎవరు నియమించెదరు ?

(ధ). భారతదేశమునందు అత్యవసర పరిస్థిని ఎవరు ప్రకటించెదరు ?

(న). రాష్ట్రపతి పాలన ఏ పరిస్థితిలో ప్రకటించెదరు ?

(ప). సర్వోన్నత న్యాయాలయము యొక్క న్యాయాధికారులను ఎవరు నియమించెదరు ?

(ఫ). సర్వోన్నత న్యాయాలయము యొక్క న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సు ఎంత ?

(బ). ఏ పరిస్థితులయందు రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడును ?

(భ). ఏ పరిస్థితియందు ఉపరాష్ట్రపతి రాష్ట్రపతి గా బాధ్యతలను స్వీకరించును ?

(మ). రాష్ట్రపతి ఏ వర్గమునకు చెందిన ఎంతమందిని లోకసభకు ఎంపిక చేయును ?

(య). రాజ్యసభ అధ్యక్ష్యుడు ఎవరు ?

(ర). ఏనిర్ధిష్టమైన కారణము వలన సర్వోన్నత న్యాయాలయము యొక్క న్యాయాధికారులను పదవినుండి తొలగించెదరు ?

(ల). సర్వోన్నత న్యాయాలయము యొక్క న్యాయాధికారి ఎవరిద్వారా మరియు ఏ విధముగా తొలగించబడును.

(వ). కోత తీర్మానము ఆమోదించబడిన యెడల ఏ పరిస్థితి ఏర్పడును ?

(శ). కేంద్ర ప్రభుత్వము యొక్క వార్షిక ఆదాయ వ్యయముల అంచనా (బడ్జెట్) ను ఎవరు ప్రవేశపెట్టెదరు ?

(ష). రాజ్యాంగసవరణ బిల్లు ఎవరి ద్వారా ఆమోదించబడును ?

(స). లోకసభ సభ్యుడగుట కొరకు కనీస వయోపరిమితి ఎంత యుండవలయును ?

(హ). ఎవరికి వ్యతిరేకముగా మరియు ఏ సభనందు అవిశ్వాస తీర్మానము ప్రవేశ పెట్టబడును ?

(ళ). పార్లమెంటునందు ఎవరు మరియు ఎప్పుడు ప్రొరోగ్ ను ప్రకటించెదరు ?

(క్ష). ఏ పరిస్థితినందు పార్లమెంటు యొక్క ఉమ్మడి సమావేశములు ఆహ్వానించబడును.

(ఱ). ప్రణాళికా సంఘము యొక్క మార్పబడిన పేరేమిను ?

3. బ్రాకెట్లునందలి సరియైన జవాబునెంచి ఖాళీలను పూరింపుము.

(క). ———— మన దేశము యొక్క మొదటి రాష్ట్రపతి.

(జ్ఞానీ జైల్‌సింగ్, అబ్దుల్ కలమ్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్)

(ఖ). కేంద్ర మంత్రిమండలి యొక్క ముఖ్యుని ————అందురు.

(ప్రధానమంత్రి, రాష్ట్రపతి, స్పీకర్, ముఖ్యమంత్రి)

(గ). ————సంవత్సరమునందు మన దేశ సర్వోన్నత న్యాయాలయము ప్రారంభించబడినది.

(1926, 1950, 1903, 1909)

(ఘ). ఉపరాష్ట్రపతి ———— నెలల కొరకు తాత్కాలిక రాష్ట్రపతిగా పనులను నిర్వహించును.

(3, 4, 5, 6)

(ఙ). ———— ఒక తాత్కాలిక సభ.

(లోకసభ, రాజ్యసభ, విధానసభ, వీటియందు ఏదీకాదు)

❖❖❖

# రెండవ అధ్యయము

## రాష్ట్ర ప్రభుత్వము

## కార్యనిర్వాహక వ్యవస్థ

**ఉపోద్ఘాతము :**

మన రాజ్యాంగమునందు పేర్కొనబడిన సమాఖ్య పరిపాలన విధానము ప్రకారము కేంద్రమునందు కేంద్ర ప్రభుత్వము మరియు ప్రతీ రాష్ట్రమునందు ఒకటి చొప్పున్న రాష్ట్ర ప్రభుత్వములు గలవు. భారత దేశమునందు గల మొత్తము 29 రాష్ట్రములలో కేవలము జమ్మూ కాశ్మీర్ కు విడిచిపెట్టి మిగిలిన అన్ని రాష్ట్రములయందు ఒక రకమైన పరిపాలనా విధానము గలదు. కేవలము జమ్మూ-కాశ్మీర్ రాష్ట్ర పరిపాలన కొరకుప్రత్యేక విధానము గలదు. మన రాజ్యాంగము నందలి 370 అధికరణమునందు ఈ విధానము గలదు.

వాస్తవమునకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వముల యొక్క పరిపాలనా విధానము సమానముగా యుండును. కేంద్ర ప్రభుత్వము వలె ప్రతీరాష్ట్రమునందు ఒక పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిపాలన విధానము గలదు. కేంద్ర ప్రభుత్వము వలె రాష్ట్ర ప్రభుత్వమునందు కూడ కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ మరియు న్యాయ వ్యవస్థలు గలవు. ప్రతీ రాష్ట్రమునందు రాజ్యాంగపరమైన పరిపాలనా ముఖ్యుడు గవర్నర్. రాష్ట్ర విధానసభ వద్ద జవాబుదారీగా యున్న రాష్ట్ర మంత్రి పరిషత్ యొక్క సలహాలు మరియు ఆదేశముల ప్రకారము అతను తన యొక్క బాధ్యతలను నిర్వర్తించు చుండును. అవసరమైన కొన్ని రంగములలో గవర్నరుకు స్వతంత్ర అధికారములు గలవు. అవి రాజ్యాంగముచే ఈయబడియున్నవి. అటువంటి పరిస్థితులయందు గవర్నరు మంత్రి పరిషత్ యొక్క ఆదేశములను తప్పనిసరిగా తీసుకోవలసిన అవసరము లేదు.

గవర్నర్, ముఖ్యమంత్రి మరియు మంత్రి పరిషత్ తో కలసి రాష్ట్ర ప్రభుత్వము యొక్క కార్యనిర్వాహక సంస్థ ఏర్పడును. రాష్ట్రము యొక్క పరిపాలన ఈ రాష్ట్ర కార్యనిర్వాహక వ్యవస్థ నందు ఒక ప్రాధాన్యతగల అంగము. అదేవిధముగా రాష్ట్ర శాసనవ్యవస్థ అనగా గవర్నరు మరియు ఒకటి లేదా రెండు సభలుగల రాష్ట్ర విధానమండలికు తెలియజేయును. భారత దేశమునందలి 29 రాష్ట్రములలో 7 రాష్ట్రములు (అవి బీహారు, మహారాష్ట్ర, కార్ణటక, ఉత్తర ప్రదేశ్, జమ్మూ-శ్మీర్, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా) యందు ఉభయవిధాన సభ మరియు విధాన పరిషత్ లు గలవు.

> మీకు తెలుసా ?
> ఒడిశా కు చెందిన ద్రౌపది ముర్ము (ప్రస్తుతము జార్ఖండ్ గవర్నరు) భారతదేశములో మొదటి ఆదివాసి మహిళా గవర్నరు.

మిగిలిన రాష్ట్రములలో మరియు రెండు కేంద్ర పాలిత ప్రాంతములైన ఢిల్లీ మరియు పుదుచ్చేరిలయందు కేవలము విధాన సభ మాత్రమే గలదు.

**గవర్నరు :**

రాష్ట్రము యొక్క రాజ్యాంగపరమైన పరిపాలనా ముఖ్యుడు గవర్నరు. అతని పేరుమీదుగా రాష్ట్ర పరిపాలనా నిర్వహణ జరుగుచుండును.

**నియామకము మరియు పదవీకాలము :**

రాజ్యాంగ విధానము నను సరించి ప్రతీ రాష్ట్రము కొరకు ఒక గవర్నరు నియమించబడియుండును. అవసరమైనచో ఒక గవర్నరు ఒకటి కంటె అధిక రాష్ట్రముల గవర్నరుగా భాధ్యతను నిర్వహించుచుండును. గవర్నరు రాష్ట్రపతిచే ఐదు సంవత్సరముల కొరకు నియమించబడును. అతను ఎన్నుకోబడడు. పదవీ కాలము ముగియక మునుపు అతను రాష్ట్రపతికి తన రాజీనామా పత్రమును వ్రాసి యిచ్చి రాజీనామా చేయవచ్చును లేదా రాష్ట్రపతిచే పదవినుండి తొలగించ వచ్చును.

> మీకు తెలుసా ?
> సాంప్రదాయము ప్రకారము ఏదైనా వ్యక్తి అదే రాష్ట్రానికి గవర్నరుగా నియమించబడడు.

ఒక వ్యక్తి ఒకటి కంటె ఎక్కువ సార్లు గవర్నరుగా నియమించవచ్చును. గవర్నరు యొక్క ఐదు సంవత్సరములు పదవీ కాలము గడువు ముగిసినప్పటికీ క్రొత్త గవర్నరు యొక్క నియామకము కానియెడల క్రొత్తగా నియమించబడినగవర్నరు పదవిలో చేరినంతవరకు అతను తన యొక్క బాధ్యతలను నిర్వహించును. రాష్ట్రపతి యొక్క సమ్మతి యున్నంతవరకు గవర్నరు తన పదవిలో కొనసాగును.

ఎప్పుడైనా గవర్నరు సెలవులపై వెళ్ళినా లేదా యితర ఏదైనా కారణముల వలన గవర్నరు పదవి ఖాళీఅయినచో పొరుగు రాష్ట్రము యొక్క గవర్నరు లేదా ఆ రాష్ట్రము యొక్క ఉన్నత న్యాయాలయము యొక్క ముఖ్య న్యాయాధికారి తాత్కాలికముగా గవర్నరు యొక్క బాధ్యతలను వహించును.

క్రొత్తగా నియమించబడిన గవర్నరుకు రాష్ట్రమునకుచెందిన ఉన్నత న్యాయాలయము యొక్క ముఖ్య న్యాయాధికారి ప్రమాణ స్వీకారము చేయించును. ప్రమాణ స్వీకరము చేసిన గవర్నరు రాజ్యాంగము మరియు చట్టాన్ని కాపాడుటతోపాటు ఆ రాష్ట్ర ప్రజల సేవ కొరకు మరియు అందరి యొక్క క్షేమము కొరకు పని చేయుదునని ప్రమాణము చేయును.

**అర్హతలు :-**

గవర్నరు నియామకము పొందుట కొరకు రాజ్యాంగమునందు క్రిందనీయబడిన అర్హతలు నిర్ణయించబడియున్నది. అవి

1. అతను భారతీయ పౌరుడై యుండాలి.
2. అతను 35 సంవత్సరముల వయస్సు కలిగియుండవలయును.
3. అతను ఏదైనా లాభదాయకమైన పదవిలో యుండరాదు.
4. అతను పార్లమెంటునందు లేదా ఏదైనా రాష్ట్ర విధానమండలి నందు సభ్యునిగా యుండరాదు. కేంద్ర పార్లమెంటు లేదా ఏదైన రాష్ట్ర విధాన మండలి యొక్క సభ్యుడు గవర్నరుగా నియమితుడై ప్రమాణ స్వీకారము చేసినయెడల వెంటనే అతని సభ్యత్వము రద్దు అగును.

**గవర్నరు యొక్క అధికారములు :-**

1. **కార్యనిర్వాహక అధికారములు** : రాజ్యాంగము రాష్ట్ర ప్రభుత్వము యొక్క కార్యనిర్వాహక అధికారములన్నియు గవర్నర్‌కు యిచ్చియున్నది. గవర్నరు కేవలము రాజ్యాంగ పరమైన పరిపాలనా ముఖ్యుడగుట వలన ఈ అధికారములన్నియు అతను పేరు మీదుగా మంత్రి పరిషత్తు చేయుచుండును.

గవర్నరు యొక్క కార్యనిర్వాహక అధికారములలో నియామకము చేయు అధికారము చాలా ప్రాధాన్యత గలది. రాష్ట్రమునందు క్రొత్త విధానసభ ఏర్పాటు కొరకు ఎన్నికలు పూర్తియైన తరువాత ఫలితములు ప్రకటించిన తరువాత గవర్నరు ముఖ్యమంత్రిని మరియు అతని సలహాతో మంత్రిపరిషత్ యొక్క యితర మంత్రులను నియమించును. విధాన సభనందు మెజారిటీ సభ్యులుగల పార్టీ నాయకుని గవర్నరు ముఖ్యమంత్రిగా నియమించును. విధానసభనందు ఏదైన ఒక పార్టీ అవసరమైన మెజారిటీ సభ్యులను పొందనియెడల ఒకటి కంటె అధిక పార్టీలు కలసి కూటమి మంత్రి మండలిని ఏర్పాటు చేయుదురు మరియు ఈ కూటమి నాయకుని గవర్నరు ముఖ్యమంత్రిగా నియమించును. ఏదైన ఒక రాజకీయ పార్టీకి అవసరమైన మెజారిటీ సభ్యులు లేనియెడల లేదా కూటమిగా ఏర్పడిన పార్టీల సభ్యుల సంఖ్య విధాన సభయందు సగముకంటె అధికము లేనియెడల లేదా ఒకరికంటె అధికముగా నాయకులు తమకు సభయందు మెజారిటీ నాయకులు తమకు సభయందు మెజారిటీ సభ్యుల బలముగలదని గవర్నర్‌కు విన్నవించిన యెడల గవర్నరు తన యొక్క ప్రత్యేక అధికారమును వినియోగించి ముఖ్యమంత్రిని నియనించును మరియు అతనికి కొంత గడువని యిచ్చి విధాన సభయందు మెజారిటీని నిరూపించు కొనుటకు సలహానిచ్చును. అన్ని ప్రయత్నములు జరిపినకూడ రాష్ట్రమునందు స్థిరమైన ప్రభుత్వము ఏర్పడని యెడల గవర్నరు ఆ రాష్ట్రమునందు 'రాష్ట్రపతి పరిపాలన' విధించుటకు రాష్ట్రపతికి సలహానిచ్చును.

రాష్ట్రముయొక్క ఉన్నత న్యాయాలయము యొక్క న్యాయాధికారులను నియమించునపుడు రాష్ట్రపతి గవర్నర్‌ను సంప్రదించును. రాష్ట్రము యొక్క అడ్వకేట్ జనరల్ (Advocate General) మరియు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ యొక్క అధ్యక్షుడు మరియు సభ్యులు గవర్నరుచే నియమించబడెదరు. ఇదియేగాక గవర్నరు రాష్ట్రముయొక్క వివిధ కార్పొరేషన్లు యొక్క అధ్యక్షులను నియమించును. తనయొక్క పదవి అధికార బలముతో రాష్ట్రములోని

విశ్వవిద్యాలయముల అన్నింటియొక్క కులపతి (Chancellore) గా గవర్నరు యుండును. అతను కులపతిగా ఆ ఆ విశ్వవిద్యాలయముల యొక్క ఉప కులపతులను ( Vice-Chancellare) నియమించును. ఈ నియామకములన్నంటీ యందు గవర్నరు ముఖ్యమంత్రి యొక్క సలహా ప్రకారము చేయును.

రాష్ట్రమునందు రెండు సభలు గల విధానమండలి యున్నయెడల గవర్నరు కళలు, సాహిత్యము, విజ్ఞానము, సంఘసేవ మరియు సహకార రంగములలో విశేష కృషి చేసిన వారిలో కొందరిని రాష్ట్రవిధాన పరిషత్‌నందు 1/6 వ వంతు సభ్యులను ఎంపిక చేయును.

రాష్ట్ర విధాన సభయందు ఆంగ్లోఇండియన్‌ల ప్రాతినిధ్యము లేదని గవర్నరు భావించినయెడల అతను ఆ తెగకు చెందిన ఒక వ్యక్తిని విధానసభకు ఎంపిక చేయవచ్చును.

రాష్ట్రమునందు రాష్ట్రపతి పాలనను విధించినపుడు గవర్నరుకు రాష్ట్రపరిపాలన నిర్వహించుటకు సహాయపడుట కొరకు ప్రత్యేక సలహాదారు నియమింపబడును. రాష్ట్రపరిపాలనకు సంబంధించిన అన్ని నిర్ణయములు మరియు వివరములను గవర్నరును తెలియజేయుట అనునది ముఖ్యమంత్రియొక్క రాజ్యాంగపరమైన కర్తవ్యము. మంత్రివర్గముచే తీసుకోబడిన నిర్ణయములన్నింటిని మరియు చర్చలను గూర్చి గవర్నరు ముఖ్యమంత్రిని అడిగి తెలుసుకోవచ్చును.

**శాసనపరమైన అధికారములు :**

రాష్ట్ర విధానమండలియందు గవర్నరు ఒక విడదీయలేని అంగము వంటివాడు. రాష్ట్రవిధానమండలి అనగా గవర్నరు, విధానసభ మరియు విధానమండలికి తెలియజేయును, కాని అన్ని రాష్ట్రములయందు విధాన పరిషత్తు యుండదు. గవర్నరు విధానమండలి యొక్క ఒకటి లేదా ఉభయ సభలయొక్క సమావేశములకు ఆహ్వానించును. సమావేశములను వాయిదావేయుట లేదా 'ప్రోరోగ్' (Prorogue) ను ప్రకటించును మరియు అవసరమైనచో అతను కేవలము విధానసభను రద్దు చేయవచ్చును. సాధారణముగా ఈ అధికారములన్నింటిని అతను ముఖ్యమంత్రి సలహా ప్రకారము మాత్రమే చేయును. విధాన పరిషత్తు ఒక శాశ్వత సభ మరియు దీనిని రద్ద చేయలేరు.

ఎన్నికల తరువాత క్రొత్తగా ఏర్పడిన విధాన సభయొక్క మొదటి సమావేశమును మరియు ప్రతీసంవత్సరము మొదటి సమావేశము ప్రారంభమునందు గవర్నరు తనయొక్క లిఖిత ప్రసంగమును విధాన సభయందు చదువును. దీనియందుప్రభుత్వము యొక్క విధానములు మరియు పనిచేయు విధానము గూర్చి సూచించబడి యుండును. అవసరమైనచో గవర్నరు విధానసభకు పరిపాలనా సంబంధిత సందేశము (Message)ను అందజేయును. ప్రతీ బిల్లు విధాన సభయందు లేదా విధానమండలి యొక్క ఉభయ సభలయందు నిర్దిష్టమైన పద్ధతిలో ఆమోదించబడిన తరువాత గవర్నరు యొక్క సమ్మతి (assent) కొరకు అతని వద్దకు పంపించబడును. గవర్నరుయొక్క సమ్మతి పొందిన తరువాత బిల్లు ఒక పరిపూర్ణమైన చట్టము (Act) గా పరిగణించబడును. ప్రతీ ఆర్థిక బిల్లుకు గవర్నరు తప్పనిసరిగాసమ్మతిని తెలియజేయవలయును కారణమేమనగా ఆర్థిక బిల్లు విధాన సభయందు ప్రవేశపెట్టుటకు ముందు గవర్నరు యొక్క ముందు అనిమతిని పొందియుండును. మిగిలిన సాధారణ బిల్లులు గవర్నరుయొక్క 'సమ్మతి' ని పొందుట కొరకు అతని వద్దకు పంపించినయెడల అతను క్రిందివాటిలో ఏదోఒక ప్రత్యమ్నాయ విధానమును పాటించును.

1. అతను 'సమ్మతి' ని తెలియజేయు వచ్చును మరియు దానివలం బిల్లు ఒక పరిపూర్ణమైన చట్టముగా మారును.
2. విధానమండలి లేదా విధానసభయొక్క పునరాలోచనకు అతను బిల్లును తనయొక్క సందేశములో తిరిగి పంపిచును.
3. రాష్ట్రపతియొక్క పరిశీలనకొరకు అతను బిల్లును నిలిపి (Reserve) యుంచును.

విధాన మండలి లేదా విధానసభ యొక్క పునరాలోచన కొరకు తిరిగివచ్చిన సాధారణ బిల్లు విధానమండలి యొక్క పునరాలోచన తరువాత గవర్నరుయొక్క 'సమ్మతి' కొరకు పంపించిన అతను దానిని 'సమ్మతి'ని తెలియ జేయవలయును.

విధాన మండలి లేదా విధానసభ యొక్క సమావేశములు జరుగుచున్నపుడు అత్యవసర పరిస్థితిని ఎరుర్కొనుటకొరకు క్రొత్త చట్టము అమలుచేయు అవసరము ఏర్పడిన యెడల ముఖ్యమంత్రి మంత్రిపరిషత్తు యొక్క సలహామేరకు గవర్నరు నిర్ణయము (Ordinance) ను ప్రకటించును. ఆర్డినన్స్ అనునది ఒక

కార్యనిర్వాహక చట్టము (Executive Law) లేదా తాత్కాలిక లేక అల్పకాల చట్టము విధానమండలి యొక్క తరువాత సమావేశములు జరుగుటకు 6 వారముల లోపున ఆర్డినెన్సు విధానమండలిచే ఆమోదించబడుట అవసరము, లేనియెడల అది స్వతహాగా రద్దు అగునుఇదియేంగాక గవర్నరు కోరుకున్నయెడల ఆర్డినెన్సును ఎప్పుడైనా ఉపసంహరించు కొనవచ్చును. ఆర్డినెన్సు సంబంధిచిన విషయముపై ఒక శాశ్వత చట్టము విధాన మండలియందు ఆమోదించబడిన యెడల ఆర్డినెన్సు స్వతహాగా రద్దుఅగును.

**ఆర్థిక అధికారములు :**

గవర్నరు యొక్క ముందు అనుమతి లేనిదే ఏదైనా ఆర్థిక సంబంధిత బిల్లు విధాన సభయందు ప్రవేశట్టబడదు. ప్రతీ 'ఆర్థిక సంవత్సరము' యొక్క ప్రారంభమునకు ముందు గవర్నరు ఆర్థిక మంత్రిచే విధాన సభయందు రాష్ట్రము యొక్క ఆదాయ-వ్యయముల అంచనా లేదా 'బడ్జెట్' ను ప్రవేశపెట్టును. వీటితోపాటు 'అదనపు ఖర్చుల డిమాండు'ను కూడ గవర్నరు ఆర్థికమంత్రిచే విధానసభ యందు ప్రవేశపెట్టించును.

**న్యాయాధికారములు :**

జిల్లాస్థాయి న్యాయాలయముల యొక్క న్యాయాధికారులను నియమించుట గవర్నరు యొక్క న్యాయాధికారములయందు ఒక భాగము. రాష్ట్ర ఉన్నత న్యాయాలయము యొక్క న్యాయాధికారులను నియమించునప్పుడు కూడ రాష్ట్రపతి గవర్నరు సలహాను తీసుకొనును. గవర్నరు రాష్ట్రమునందు వాడుకలోయున్న చట్టముచే శిక్షించబడిన నేరస్థులయొక్క శిక్షను తగ్గించవచ్చును లేదా శిక్షను 'నిలుపుదల' చేయ వచ్చును.

**ఇతర అధికారములు :**

1. గవర్నరు రాష్ట్రమునందు కేంద్ర ప్రభుత్వము యొక్క ప్రతినిధిగా పని చేయుచుండును. అందువలన ప్రతీ 15దినములకు ఒకసారి రాష్ట్రపరిపాలనకు సంబంధించి అతని రాష్ట్రపతికి 'పక్షనివేదిక' ను పంపించుచుండును.
2. రాజ్యాంగ విధానము ప్రకారము ఏదైనా రాష్ట్రములో రాష్ట్ర పరిపాలన జరుగనప్పుడు ఆ రాష్ట్రమునందు రాష్ట్రపతి పాలనను విధించుట కొరకు గవర్నరు రాష్ట్రపతికి సలహాను యిచ్చును.
3. రాష్ట్రమునందుగల విశ్వవిద్యాలయముల యొక్క స్నాతకోత్సవముల యందు అతను కులపతిగా అధ్యక్షతను వహించి ప్రసంగించును. అతను విశ్వవిద్యాలయముల యొక్క సక్రమ నిర్వాహణ కొరకు అవసరమైన సూచనలను యిచ్చుచుండును.
4. గవర్నరు రాష్ట్రముయొక్క రెడ్‌క్రాస్ సంస్థకు ముఖ్యుడుగా యుండును.
5. వివిధ సభలు, సమావేశములు మరియు సాంస్కృతిక కార్యక్రమములయందు అతను ముఖ్య అతిథిగా పాల్గొనును.
6. గణతంత్ర దివసమునాడు గవర్నరు జాతీయ పతాకమును ఎగురవేసిన తరువాత రాష్ట్రస్థాయి సైనిక వందనమును స్వీకరించును.
7. అతను రాష్ట్రము యొక్క వివిధ సమస్యల పరిష్కారము కొరకు వివిధ సమయములలో ముఖ్యమంత్రితో చర్చించుచుండును.
8. అతను రాష్ట్ర ఉన్నత న్యాయాలయము యొక్క ముఖ్య న్యాయాధికారి చే ప్రమాణ స్వీకారమును చేయించును.
9. రాష్ట్రపతిచే నిర్వహించబడు గవర్నర్ల యొక్క వార్షిక సమావేశమునందు గవర్నరు పాల్గొని చర్చలలో పాలుపంచుకొనును.

**స్వేచ్ఛా అధికారములు :**

రాజ్యాంగ విధానమునను సరించి ఏ అధికారమును వినియోగించునప్పుడు గవర్నరు ముఖ్యమంత్రిమరియు మంత్రి పరిషత్తు యొక్క సలహాలను పాటించక తనయొక్క బుద్ధి బలముతో నిర్వహించునో ఆ అధికారమును గవర్నరు యొక్క స్వేచ్ఛా అధికారము అని అందురు. అయితే ఏ ఏ రంగములో స్వేచ్ఛాధికారములను వినియోగించునో దానిని గవర్నరు స్వయముగా నిర్ణయించును. గవర్నరు యొక్క స్వేచ్ఛాధికారముల విషయములో న్యాయాలయములయందు ప్రశ్నించరాదు. ఈ అధికారముయొక్క పరిధిని గూర్చి రాజ్యాంగమునందు విపులముగా లేదు. దీనికి సంబంధించి గవర్నరుదే తుదినిర్ణయము.

**గవర్నరు యొక్క పాత్ర :**

గవర్నరు ముఖ్యముగా రెండు రకముల పాత్రలను పోషించుచున్నాడు. ఒక ప్రక్క అతను రాష్ట్రపరిపాలనయందు

రాజ్యాంగ పరమైన పరిపాలనా ముఖ్యుడు. రాష్ట్రము యొక్క రాజ్యాంగ పరమైన పరిపాలనా ముఖ్యుని పాత్రలో తనయొక్క బాధ్యతలను నిర్వహించునపుడు గవర్నరు పార్లమెంటరీ ప్రజాస్వామ్య సాంప్రదాయము ప్రకారము ముఖ్యమంత్రి యొక్క సలహా ప్రకారము పని చేయును. మరియొక ప్రక్క గవర్నరు రాష్ట్రమునందు కేంద్ర ప్రభుత్వము యొక్క ప్రతినిధి. రాష్ట్రము మరియు కేంద్రము మధ్య గవర్నరు వారధిగా పనిచేయును. అతను కేంద్ర ప్రభుత్వమునకు రాష్ట్ర పరిపాలనకు సంబంధించి సరియైన విధముగా తెలియజేసి జాతీయ సమైక్యత మరియు సమగ్రతను కాపాడుటయందు మరియు కేంద్ర రాష్ట్రముల మధ్య మంచి సంబంధము కలిగియుండుట కొరకు సహాయపడుచుండును. ఈ పాత్రను నిర్వహించునపుడు గవర్నరు యితరుల సలహాలను పాటించకుండా తన యిష్టప్రకారము పనిచేయును. గవర్నరు పదవి గౌరవప్రదమైనది మరియు రాజ్యాంగపరమైనది. అందువలన తనయొక్క నైపుణ్యము రాజ్యాంగపరమైన బాధ్యత, రాజకీయ మరియు పరిపాలనా పరిపక్వత మరియు అన్నింటికంటె గొప్ప వ్యక్తిత్వము కలిగియుండుట అనునది గవర్నరు పదవికి మరింత గౌరవము కలుగజేయును. తనయొక్క ద్విపాత్రాభినయనము (Dual role) వలన గవర్నరు వివాదరహితునిగా యుండుట అవసరము.

## మంత్రి పరిషత్ మరియు ముఖ్యమంత్రి

**మంత్రి పరిషత్ :**

కేంద్ర ప్రభుత్వము వలె ప్రతీ రాష్ట్రమునందు ఒక్కొక్క మంత్రి పరిషత్తు యుండును. రాష్ట్రమునందు ముఖ్యమంత్రి మంత్రి పరిషత్తు యొక్క ముఖ్యునిగా యుండును. రాష్ట్ర పరిపాలన యొక్క అధికారములన్నియు రాజ్యాంగముచే గవర్నరు చేయియందు యున్ననూ పార్లమెంటరీ ప్రజాస్వామ్య సాంప్రదాయము ప్రకారము వాస్తవమునకు అధికారములన్నియు మంత్రి పరిషత్తుయొక్క సలహా ప్రకారము ప్రయోగించును.

**నిర్మాణము :**

ప్రతీ రాష్ట్రము యొక్క విధానసభకు ఎన్నికలు పూర్తియైన తరువాత విధానసభయందు మెజారిటీ స్థానములు పొందిన పార్టీ నాయకుని గవర్నరు ముఖ్యమంత్రిగా నియమించును. ముఖ్యమంత్రి యొక్క సలహా ప్రకారము గవర్నరు యితర మంత్రులను నియమించును. విధాన మండలినందు సభ్యునిగా లేని వ్యక్తిని కూడ ముఖ్యమంత్రి తనయొక్క మంత్రి పరిషత్తునందు స్థానము యివ్వవచ్చును. ఇటువంటి పరిస్థితులలో ఆ వ్యక్తి 6 నెలల గడువులో విధాన మండలి యొక్క విధాన పరిషత్తు లేదా విధానసభకు ఎన్నిక కావలసియుండును. లేని యెడల అతని మంత్రి పదవి పోవును. మంత్రి పరిషత్తు సభ్యుల సంఖ్య రాష్ట్ర విధానసభ లేదా విధానమండలి యొక్క సంభ్యుల సంఖ్యలో 15 శాతమునకు మించరాదు. ఏదైన ఒక పరిస్థితి వలన ఏ ఒక్క పార్టీకి లేదా ఎన్నికలముందు ఏర్పడిన కూటమి లేదా ఎన్నికల తరువాత ఏర్పడిన కూటమికి విధానసభ యందు మెజారిటీ లేనియెడల గవర్నరు ఒక వ్యక్తికి ముఖ్యమంత్రిగా నియమించును. ఆ వ్యక్తి ఒక నిర్దిష్టమైన కాలపరిమితిలో తన బలమును విధానసభయందు నిరూపించుకోవలయును.

రాష్ట్ర మంత్రిపరిషత్తు నందు సాధారణముగా మూడు రకములైన మంత్రులు యుందురు. వారు 1. కేబినెట్ మంత్రులు, 2. రాష్ట్రమంత్రులు, మరియు 3. ఉపమంత్రులు. వయస్సు, అనుభవము మరియు సామర్థ్యముగల వ్యక్తులను కేబినెట్ మంత్రులుగా నియమించును. వారు ప్రభుత్వము యొక్క ఒకటి లేదా ఒకటి కంటె అధికమైన శాఖలను నిర్వహించెదరు. ఈ కేబినెట్ హోదగల మంత్రులతో కేబినెట్ ఏర్పడును. ఇది ప్రభుత్వము యొక్క అత్యుత్తమమైన అధికారికసంస్థ. మంత్రి పరిషత్‌నందు కేబినెట్ ఒక ప్రాధాన్యతగల అంగము. కేబినెట్ మంత్రుల తరువాత రాష్ట్రమంత్రులు యుందురు. వీరు సాధారణముగా కేబినెట్ మంత్రులను సహాయపడుట కొరకు నియమించబడుదురు. కొన్నిసార్లు రాష్ట్రమంత్రులకు ఒక్కొక్క శాఖయొక్క స్వతంత్ర బాధ్యతలను కూడ యిచ్చుచుందురు. వారి తరువాత ఉపమంత్రులు యుందురు. ఉపమంత్రులు కేబినెట్ మంత్రులు మరియు రాష్ట్రమంత్రులకు కర్తవ్యము నిర్వహించుటయందు సహాయపడుదురు. కేబినెట్ సమావేశమునందు కేవలము కేబినెట్ హోదాగల మంత్రులు మాత్రమె పాల్గొనెదరు. అవసరమైనచో రాష్ట్రమంత్రులు ఈసమవేశములకు ప్రత్యేకముగా ఆహ్వానించబడి పాల్గొనెదరు-

కేబినెట్ సమావేశములు ముఖ్యమంత్రిచే ఏర్పాటు చేయబడును. కేబినెట్ సమావేశమునకు ముఖ్యమంత్రి అధ్యక్షత వహించును మరియు దీనియొక్క కార్యక్రమములు తయారుచేయును. కేబినెట్

సమావేశములయందు తీసుకోబడిన పరిపాలనా సంబంధిత నిర్ణయములన్నియు ఏకాభిప్రాయము పై ఆధారపడి యుండును. కేబినెట్ సమావేశము యొక్క తేదీ, సమయము మరియు స్థలము ముఖ్యమంత్రి నిర్ణయించును.

**మీ కొరకు పని :**
మీ రాష్ట్ర మంత్రిపరిషత్‌నందలి మంత్రుల అందరియొక్క పేర్లతో జాబితాను తయారుచేయుము.

రాష్ట్ర విధానసభ వద్ద మంత్రిపరిషత్తు తమయొక్క పనులన్నింటి కొరకు వ్యక్తిగతముగా మరియు సామూహికముగా జవాబుదారిగా యుండును. విధానసభయందు మెజారిటీ యున్నంతవరకు లేదా విశ్వాసము యున్నంత వరకు మంత్రిపరిషత్తు యుండును విధాన సభయందు సగమునకు ఎక్కువమంది సభ్యుల విశ్వాసము కోల్పోయిన యెడల మంత్రి పరిషత్తు రాజీనామా చేయును.

ముఖ్యమంత్రి రాష్ట్రమంత్రి పరిషత్తు యొక్క ముఖ్యుడు. ముఖ్యమంత్రి రాజీనామా చేసినయెడల రాష్ట్రమంత్రి పరిషత్తు పడిపోవును. మంత్రుల యొక్క శాఖల విభజన మరియు శాఖల మార్పులు చేర్పులను ముఖ్యమంత్రి చేయుచుండును. ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులు రాజీనామానుచేయుదురు. అవసరమైనచో మంత్రిని తొలగించుటకొరకు ముఖ్యమంత్రి గవర్నరును కోరవచ్చును. ముఖ్యమంత్రి యొక్క సిఫారసు మేరకు గవర్నరు మంత్రుల యొక్క రాజీనామా లేఖలను స్వీకరించును.

**చేయు పనులు :**

వాస్తవముగా రాష్ట్రపరిపాలన యందు రాష్ట్రమంత్రిమండలి అత్యున్నత విధివిధానములను నిర్ధారించును. విధివిధాన ములను నిర్ధారించుటతో పాటు వాటిని అమలుచేయుట మరియు దానికిసంబంధించిన చర్యలన్నింటిని మంత్రిపరిషత్తు తీసుకొనును. మంత్రులు తాము నిర్వహించు శాఖల యందు పనిచేయు

**మీ కొరకు పని :**
స్వాతంత్ర్యము తరువాత ఒడిశా యొక్క మొదటి ముఖ్యమంత్రి పేరును వ్రాయుము.

అధికారులచే ప్రభుత్వవిధివిధానములను ప్రజాసేవ కొరకు అమలు చేయుదురు.

మంత్రిమండలి యొక్క సమావేశములో అర్థిక విభాగముచే తయరిచేయుబడిన 'బడ్జెట్' పై విశేషముగా చర్చ జరుగును మరియు ఆమోదించబడును. మంత్రిపరిషత్ సమావేశములో చర్చలు జరిగిన తరువాత వివిధ సమస్యల యొక్క తుది నిర్ణయమును ముఖ్యమంత్రి తీసుకొనును.

రాష్ట్రముయొక్క అన్నివిధముల అభివృద్ధి కొరకు వివిధ రకముల ప్రణాళికలను తయారుచేయుట మరియు వాటిని విజయవంతముగా అమలుచేసి సాధారణ ప్రజల సర్క్షేమమును సాధించుట అనునది మంత్రిపరిషత్ యొక్క మొదటి మరియు ముఖ్యమైన పని. మంత్రిపరిషత్ సమావేశమునందు తీసుకో బడిన 'సామూహిక నిర్ణయము' లకు మంత్రిమండలి అంతా తప్పనిసరిగా మన్నించవలయును. ఎవ్వరైన ఒక మంత్రి సామూహిక నిర్ణయమునకు వ్యతిరేకించిన .యెడల అతను మంత్రిపరిషత్‌కు రాజీనామా చేయవలయును.

**ముఖ్యమంత్రి :**

ముఖ్యమంత్రి యొక్క నాయకత్వములో ఏర్పడిన మంత్రిమండలి రాష్ట్రాయినందు పరిపాలన పనులను నిర్వహించును. ముఖ్యమంత్రి విధానసభ యొక్క నాయకుడు మరియు రాష్ట్రప్రజల యొక్క నాయకుడు.

**నియామకము మరియు పదవీకాలము :**

సాధారణ ఎన్నికల తరువాత విధాన సభయందు మెజారిటి సభ్యులు కలిగియున్న పార్టీ నాయకుని గవర్నరు ముఖ్యమంత్రిగా నియమించును. అప్పుడప్పుడు విధానసభకు సభ్యునిగా లేని వ్యక్తికూడ విధానసభ యందు మెజారిటీ సభ్యుల పార్టీ నాయకునిగా ఎన్నుకోబడి ముఖ్యమంత్రిగా నియమించవచ్చును .కాని అతను 6 నెలల వ్యవధిలో విధానసభకు ఎన్నిక కానియెడల అతను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయవలయును.

ముఖ్యమంత్రితో పాటు మంత్రిపరిషత్ విధానసభయందు మెజారిటి సభ్యుల విశ్వాసమును పొందునంత వరకు తమ పదవులయందు యుండెదరు. ముఖ్యమంత్రి ఎప్పుడైననూ గవర్నరుకు తన రాజీనామా లేఖను సమర్పించ పదవినుండి తొలగవచ్చును. ఇదియెగాక

రాష్ట్రమునందు రాష్ట్రపతి పాలనను ప్రకటించిన యెడల ముఖ్యమంత్రితో పాటు మంత్రిపరిషత్‌ను కూడ రద్దు చేయను. ముఖ్యమంత్రి రాజీనామా చేసినయెడల మంత్రిమండలి రద్దు అగును.

**ముఖ్యమంత్రి యొక్క పనులు :**

ముఖ్యమంత్రి యొక్క పనులు వివిధ రకములుగాను మరియు విస్తృతముగా యుండును.

1. **ముఖ్యమంత్రి మరియు మంత్రి పరిషత్ :**

ముఖ్యమంత్రి మంత్రిపరిషత్ యొక్క సృష్టి, స్థితి మరియు లయకారకుడు ముఖ్యమంత్రి సలహానుసరించి యితర మంత్రులను నియమించును. మంత్రులయొక్క హోదా మరియు వారియొక్క శాఖల విభజన ముఖ్యమంత్రి యిష్టముపై జరుగును. ముఖ్యమంత్రి కావాలనుకొన్న యెడల ఏదైనా మంత్రి యొక్క శాఖను మార్చవచ్చును. ఏదానా మంత్రికి రాజీనామా చేయుటకు ఆదేశించును మరియు అతని సలహా ప్రకారము గవర్నరు ఆ మంత్రి యొక్క రాజీనామాను ఆమోదించును. అతను వివిధ శాఖలమధ్య సమన్వయమును కాపాడును మరియు మంత్రుల మధ్య ఏర్పడిన వివాధములను పరిష్కరించును. ముఖ్యమంత్రి మంత్రి పరిషత్ యొక్క అధ్యక్షుడు. మంత్రిమండలి యొక్క సమావేశములను ముఖ్యమంత్రి ఆహ్వానించును, కార్యక్రమములను నిర్ధారణ చేయును మరియు సమావేశములకు అధ్యక్షతను వహించును. వివిధ ప్రాధాన్యతగల సమస్యలపై అతను మంత్రులతో చర్చించును. మంత్రిమండలి సమావేశమునందు తీసుకున్న నిర్ణయములను అతను గవర్నరుకు తెలియజేయును.

2. **ముఖ్యమంత్రి మరియు గవర్నరు :**

గవర్నరు మరియు మంత్రి పరిషత్ మధ్య ముఖ్యమంత్రి సమన్వయకర్తగా యుండును. ముఖ్యమంత్రి మరియు తనయొక్క పనులను నిర్వహించుచుండును. మరియొక ప్రక్క గవర్నరు యిచ్చిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి మంత్రిమండలి యొక్క సమావేశములలో మంత్రులతో ఆలోచించి చర్చలు జరుపును. ముఖ్యమంత్రి రాష్ట్ర పరిపాలన గూర్చి గవర్నరుకు అప్పుడప్పుడు తెలియజేయుచుండును.

3. **ముఖ్యమంత్రి మరియు విధానసభ :**

ముఖ్యమంత్రి విధానసభ యొక్క నాయకుడు. విధానసభ యొక్క నాయకునిగా ముఖ్యమంత్రి విధానసభ సభ్యులయొక్క వివిధ ప్రశ్నలకు సమాధానమునిచ్చును. విధానసభయందు అతను ప్రభుత్వము యొక్క క్రొత్త విధానములు మరియు ప్రణాళికలను విధానసభ యొక్క కార్యక్రమములను నిర్ధారించునపుడు స్పీకరు ముఖ్యమంత్రి యొక్క సలహాను తీసుకొనును. రెండు సభలు గల విధానమండలి గల రాష్ట్రమునందు ముఖ్యమంత్రి విధాన పరిషత్ తో కూడ సమన్వయకర్తగా యుండును. విధాన సభయందు ప్రతిపక్ష నాయకుడు మరియు యితర పార్టీల నాయకులతో ముఖ్యమంత్రి చర్చలు జరుపుచుండును.

4. **ముఖ్యమంత్రి మరియు అధికారపార్టీ :**

ముఖ్యమంత్రి తనయొక్క పార్టీ మరియు అధికార పార్టీ యొక్క నాయకుడు అప్పుడప్పుడు ముఖ్యమంత్రి తన పార్టీ యొక్క అధ్యక్షునిగా కూడ యుండును. అతను అధికార పార్టీ సభ్యులతో వివిధ సమస్యలను గూర్చి చర్చించుటతోపాటు పార్టీనందు సమన్వయమును కాపాడును.

5. **ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర పరిపాలన :**

ముఖ్యమంత్రి యొక్క వ్యక్తిత్వము మరియు నైపుణ్యముచే రాష్ట్ర పరిపాలన అనేక విధములుగా ప్రభావితమగుచున్నది. రాష్ట్రప్రభుత్వము యొక్క ముఖ్య పరిపాలకునిగా వాస్తవమునకు ముఖ్యమంత్రి వివిధ విధివిధానములను తయారు చేయుట కొరకు నాయకత్వమును వహించుటతో పాటు అవి ఏ విధముగా సరిగా అమలు జరుగుచున్నవో దానిపట్ల జాగ్రత్త వహించును. రాష్ట్రమునందు దైవికముగా విపత్తులు లేదా అత్యవసర పరిస్థితి ఏర్పడినయెడల ముఖ్యమంత్రి పాలనా యంత్రాంగమును చైతన్యపరచి సమస్యలను ఎదుర్కొని, ఆ సమస్యలను పరిష్కరించును, అతను రాష్ట్రములో వివిధ ప్రాంతములను పర్యటించి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వాటియొక్క పరిష్కరమునకు చర్చలు తీసుకొనును. అవసరమైనచో ప్రధానమంత్రి మరియు కేంద్ర ప్రభుత్వముతో చర్చలు జరిపి రాష్ట్రమునందలి వివిధ సమస్యలను పరిష్కరించుటకు ప్రయత్నించును.

6. **ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ప్రజలు :**

రాష్ట్రములో అత్యున్నత పరిపాలకునిగా మరియు రాష్ట్ర ప్రజల ప్రియతమ నాయకునిగా రాష్ట్రము మరియు ప్రజల యొక్క ప్రయోజనములను కేంద్ర ప్రభుత్వము యొక్క దృష్టికి తీసుకొని

వెళ్ళుట ముఖ్యమంత్రి యొక్క ముఖ్యమైన పని. రాష్ట్రము కొరకు కేంద్రము నుండి నిధులను రాబట్టుట మరియు యితర జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థల ద్వారా రాష్ట్రము యొక్క అభివృద్ధి ప్రణాళికలును అమలు జరిపి ప్రజల యొక్క సర్వతోముఖాభివృద్ధిని సాధించుట ముఖ్యమంత్రి యొక్క మరియొక పని.

ముఖ్యమంత్రి ప్రణాళికా సంఘము ప్రాంతీయ పరిషత్తు జాతీయాభివృద్ధి పరిషత్తు జాతీయ సమైక్యతా పరిషత్తు మరియు ముఖ్యమంత్రుల సదస్సులయందు పాల్గొని రాష్ట్ర ప్రయోజనములను గూర్చి కేంద్రము వద్ద తెలియజేయును.

**ముఖ్యమంత్రి యొక్క పాత్ర :**

ముఖ్యమంతి రాష్ట్ర ప్రభుత్వముయొక్క పరిపాలనా ముఖ్యుడు. అతను మంత్రి పరిషత్ సహాయముతో రాష్ట్ర పరిపాలన కొరకు వివిధ విధానములను తయారుచేసి శాఖల అధికారులచే వాటిని అమలు జరుపును మరియు శాఖల యొక్క కార్యక్రమములను సమీక్షంచును.

ముఖ్యమంత్రి మంత్రిపరిషత్ యొక్క ముఖ్యునిగా, గవర్నరు యొక్క ముఖ్య సలహాదారుగా, రాష్ట్రవిధానసభ నాయకునిగా మరియు ఒక ప్రజానాయకునిగా తన యొక్క బాధ్యతలను నిర్వహించుచుండును.

ముఖ్యమంత్రి వివిధ ప్రభుత్వ మరియు సాంస్కృతిక కార్యక్రమములయందు పాల్గొని ప్రజల నుద్దేశించి ప్రసంగించును. స్వాతంత్ర్యదినోత్సవము. కార్యక్రమములో ముఖ్యమంత్రి రాష్ట్రస్థాయి జాతీయ పతాకమును ఎగురవేయు ఉత్సవములో పాల్గొని సైనిక వందనమును స్వీకరించును. క్రిందనీయబడిన కొన్ని పరిస్థితులపై ముఖ్యమంత్రి యొక్క విజయము ఆధారపడియుండును. అవి (క) ముఖ్యమంత్రి యొక్క వ్యక్తిత్వము మరియు బలమైన నాయకత్వము, (ఖ) ముఖ్యమంత్రి పట్ల పార్టీకి షరతులు లేని సమర్థన, (గ)ముఖ్యమంత్రీ నియామక ప్రక్రియ, (ఘ) కేంద్రము మరియు రాష్ట్రము మధ్య గల రాజకీయ సమీకరణలు మరియు, (ఙ) జాతీయ స్థాయిలో ముఖ్య మంత్రి యొక్క పాత్ర.

**రాష్ట్ర విధాన మండలి (State Legislature) :**

భారతదేశమునందలి ప్రతీ రాష్ట్రములో ఒక్కొక్క విధాన మండలి గలదు ఇది ఒకే సభ గలది లేదా రెండు సభలు కలిగి యున్నది కావచ్చును. విధాన మండలి యొక్క దిగువ సభకు విధాన సభ అనియు మరియు ఎగువ సభకు విధాన పరిషత్తు అనియు అందురు. గవర్నరు విధాన మండలి యొక్క విడదీయరాని అంగము బీహారు, మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా మరియు జమ్మూ–కాశ్మీర్ ల యందు ఉభయ విధాన సభ మరియు విధాన పరిషత్తులు గలవు. మిగిలిన అన్ని రాష్ట్రములయందు కేవలము దిగువ సభ లేదా విధాన సభ మాత్రమే గలదు. మన ఒడిషానందు కేవలము విధాన సభ మాత్రమే గలదు.

**విధాన సభ**

**నిర్మాణము మరియు కాల పరిమితి :**

రాజ్యాంగ విధానము ప్రకారము విధాన సభయొక్క సభ్యుల సంఖ్య500 కు అధికము లేదా 60 కు తక్కువగా యుండరాదు కాని తక్కువ జనాభా వలన సిక్కిం విధానసభ యందు 32 స్థానములు గలదు. గోవా, అరుణాచల ప్రదేశ్ మరియు మిజోరమ్ విధాన సభయందు సంఖ్యుల సంఖ్య 40 మాత్రమే. వాటిలో



ఒడిషా విధాన సభ భవనము

22స్థానములు షెడ్యులు జాతులు (S.C) మరియు 34 స్థానములు షెడ్యుల్ తెగలు (S.T) కొరకు కౌటాయించబడి యున్నవి. మిగిలిన 92 స్థానములు సాధారణ వర్గమున కొరకు కేటాయించబడినవి. విధాన సభ యొక్క సభ్యులు రాష్ట్రమునందలి ఓటు హక్కు గల వారిచే ప్రత్యక్షముగా వయోజన ఓటింగు విధానము ద్వారా ఎన్నుకోబడుదురు. 18 సంవత్సరముల వయస్సు దాటిన పౌరులు ఓటర్లుగా తమ ఓటు హక్కును వినియోగించుకొని

ఎన్నిక ప్రక్రియ ద్వారా తమతమ నియోజక వర్గము నందు ఒక అభ్యర్థిని విధాన సభ సభ్యుడు (M.L.A) గా ఎన్నుకొందురు. సాధారణముగా ప్రతీ ఐందు సంవత్సరములకు ఒకసారి విధానసభ ఏర్పాటు చేయుటకు ఎన్నికలు జరుగును.

> **మీ కొరకు పని** :
> మీ జిల్లానందలి నియోజక వర్గములు మరియు విధాన సభ సభ్యుల పేర్లు తో ఒక జాబితాను తయారు చేయుము.

సాధారణముగా విధానసభ యొక్క కాలపరిమితి 5 సంవత్సరములు జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించినపుడు దీని యొక్క కాలపరిమితి పార్లమెంటు చట్టము ద్వారా అధికముగా 1 సంవత్సరము వరకు పొడిగించవచ్చును. ముఖ్యమంత్రి యొక్క సలహా ప్రకారము గవర్నరు ఐదు సంవత్సరములకు ముందు విధాన సభ రద్దు చేయవచ్చును.

**విధాన సభ సభ్యునకు యుండవలసిన అర్హతలు** :

విధాన సభ సభ్యునిగా యుండుటకు ఒక వ్యక్తికి దిగువ నీయబడిన అర్హతలు యుండుట అవసరము.

1. అతను భారతీయ పౌరుడై యుండవలయును.
2. అతని వయస్సు 25 సంవత్సరములకు తక్కువగా యుండరాదు.
3. పార్లమెంటుచే తయారు చేయబడిన ఎన్నికల చట్టముచే నిర్ధారించబడిన యితర అర్హతలన్నియు అతనికి యుండవలయును.

ఏదైనా లాభదాయక పదవిలో యున్నయెడల లేదా అనారోగ్యము తో మరియు మానసిక రోగములో బాధపడుచున్న యెడల విధాన సభకు అభ్యర్థిగా పోటీచేయుటకు అనర్హుడగును.

**సమావేశములు** :

ముఖ్యమంత్రి యొక్క సలహామేరకు గవర్నరు విధాన సభ సమావేశములను ఆహ్వానించును. రాజ్యాంగము ప్రకారము విధానసభ యొక్క రెండు సమావేశములకు మధ్య వ్యవధి 6 నెలలు కంటె అధికము యుండరాదు. అందువలన ప్రతీ సంవత్సరము విధాన సభ కనీసము రెండు సార్లు తప్పనిసరిగా సమావేశమగును. వాస్తవముగా ప్రతీ సంవత్సరము విధాన సభకు మూడుసార్లు సమావేశమునకు ఆహ్వానించబడును. అవి:- బడ్జెట్ సమావేశములు, వర్షాకాల సమావేశములు మరియు శీతాకాల సమావేశములు.

**కోరమ్** :

విధాన సభయొక్క ప్రతీరోజు వారీ సమావేశములు జరుగుటకు రాజ్యాంగము ప్రకారము అతి తక్కువగా సభనందలి మొత్తము సభ్యులలో 110వ వంతు సభ్యులు సభయందు హాజరు అగుట అవసరము. ఈ కనీస సంఖ్యగల సభ్యుల హాజరును కొరమ్ అని అందురు.

**స్పీకరు** :

లోకసభ వలె విధానసభ సమావేశములకు స్పీకరు అధ్యక్షతను వహించును. విధాన సభ యొక్క మొదటి సమావేశము నందు సభయందలి సభ్యులలో ఒకరిని స్పీకరుగా ఎన్నుకొందురు. సాధారణముగా స్పీకరు అధికార పార్టీనుండి మరియు డెప్యూటీ స్పీకరు ప్రతిపక్ష పార్టీ నుండి ఎన్నుకొందురు.

విధాన సభను విధివిధానముల ప్రకారము నిర్వహించుట మరియు సమావేశముయందు శాంతి భద్రతలను కాపాడుటతో పాటు సజావుగా సభను నడిపించుట స్పీకరుయొక్క ముఖ్య కర్తవ్యము. క్రమశిక్షణారాహిత్యము కొరకు స్పీకరు సభ్యులను సభనుండి బహిష్కరణ (Exonlain) లేదా సస్పెండు చేయవచ్చును. స్పీకరు యొక్క అనుమతి ప్రకారము సభ్యులు విధాన సభయందు తమయొక్క వాదనలను వినిపించెదరు. విధానసభ యొక్క కార్యక్రమములను స్పీకరు నిర్ధారించును. అతను విధాన సభ యొక్క పనులకు సంబంధించిన నియమములను తయారు చేయించును. ఈవిషయములో అతను యొక్క నిర్ణయము (Ruling) తుది నిర్ణయము. సభ్యుల యొక్క హక్కులు మరియు గౌరమును కాపాడుట స్పీకరు యొక్క ముఖ్య కర్తవ్యము. సభయందు స్పీకరు వివాదరహితుడు మరియు నిష్పక్షపాతమైన అధ్యక్ష్యుడు స్పీకరు మరియు డెప్యుటి స్పీకరు యిరువురు లేనపుడు సమావేశము నిర్వహించుట కొరకు ఒక అధ్యక్ష మండలి యుండును. స్పీకరు

విధానసభయందు ప్రవేశపెట్టబడిన వివిధ ప్రతిపాదనల యొక్క విధివిధానములను నిర్వయించును.

విధాన సభ సమావేశములు జరుగుచున్నప్పుడు శాంతిభద్రతల కు ఆటంకము కలిగినా లేదా నియమము ప్రకారము సభాకార్యక్రమములు జరుగని యెడల స్పీకరు సభను వాయిదా (adjourn) వేయవచ్చును.

ఏదైనా ఒక బిల్లు ఆర్థిక బిల్లు ఔనా ? కాదా ? అను విషయము స్పీకరు నిర్ణయించును మరియు అదే తుది నిర్ణయమగును.

స్పీకరు పార్టీలకు అతీతముగాయుండి నిష్పక్షపాతముగా విధానసభ సమావేశములను నిర్వహించును. అతను సాధారణముగా ఏదైనా బిల్లుకు అనుకూలముగా లేదా ప్రతికూలముగా ఓటు వేయడు. కాని బిల్లుకు అనుకూలముగా మరియు ప్రతికూలముగా సమానమైన ఓట్లు లభించిన యెడల స్పీకరు తనయొక్క 'నిర్ణయిక ఓటు' ద్వారా బిల్లు యొక్క అదృష్టమును నిర్ణయించును. స్పీకరు మరియు డిప్యుటీ స్పీకరు విధానసభ సభ్యులచే ఎన్నుకోబడుదురు మరియు తొలగించబడుదురు. వారు లిఖితపూర్వముగా రాజానామా లేఖను సమర్పించి కూడ తమ పదవినుండి తొలగిపోవుదురు.

**విధాన సభ యొక్క పనులు :**

1. **చట్టములను తయారుచేయు పని :**

చట్టములను తయరు చేయుటు విధాన సభయొక్క ముఖ్యమైన పని. రాష్ట్ర జాబితా మరియు ఉమ్మడి జాబితానందు గల అంశలపై విధానసభ చట్టములను తయరుచేయును. సాధారణ బిల్లు విధానసభయందు నిర్ధారించబడిన పద్ధతిలో ఆమోదించబడిన తరువాత గవర్నరు యొక్క 'సమ్మతి' కొరకు పంపిచబడును మరియు గవర్నరు యొక్క 'సమ్మతి' లభించిన యెడల అది చట్టముగా మారును.

2. **ఆర్థిక నియంత్రణాధికారము :**

విధాన సభయొక్క ఆమోదము లేకుండా ప్రభుత్వము ఒక పైసాకూడ ఖర్చు పెట్టలేదు. వార్షిక బడ్జెట్ ను విధాన సభయందు ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టును. బడ్జెట్ పై చర్చ ముగిసిన తరువాతా వివిధ శాఖల మంత్రులు తమ శాఖలకు అవసరమైన ఖర్చులను విధాన సభకు తెలియజేయుదురు. విధాన సభయందు ఖర్చుల మొత్తము ఆమోదించబడిన తరువాత ప్రభుత్వము ధనమును ఖర్చుచేయును. ఈ విధముగా ఆర్థిక సంబంధిత నియంత్రణ ద్వారా విధానసభ మంత్రమండలిని నియంత్రించును. విధానసభ యొక్క ఆమోదము లేకుండా ప్రభుత్వము పన్నులను వసూలు చేయలేదు. ఆర్థిక సంబంధిత బిల్లు కేవలము విధానసభ యందు ప్రవేశపెట్టబడును.

3. **కార్యనిర్వాహక వ్యవస్థపై నియంత్రణ అధికారము :**

ప్రజలుచే ప్రత్యక్షముగా ఎన్నుకొబడిన ప్రతినిధులచే విధానసభ ఏర్పడును. అందువలన విధాన సభ సభ్యులు మంత్రి పరిషత్ పై వివిధ రకములైన నియంత్రణను కలిగియుందురు. మంత్రి పరిషత్ విధానసభ వద్ద సామూహికముగా జవాబుదారీగాయుండును విధాన సభ సభ్యులు ప్రశ్నోత్తర కార్యక్రమము ద్వారా, వాయిదా ప్రతిపాదన మరియు దృష్టిని ఆకర్షించు తీర్మానముల ద్వారా మంత్రిమండలిని నియంత్రించును. వీటితోపాటు బడ్జెట్ పై చర్చ జరుగు సమయములో సభ్యులు మంత్రులకు వారి శాఖలకు సంబంధించిన వివిధ ప్రశ్నలను అడిగెదరు. వివిధ 'కోత తీర్మానములు' ద్వారా విధాన సభ మంత్రిమండలి పై నియంత్రణాధికారము కలిగియుండును. ఇది యేగాక బడ్జెట్పై చర్చ జరుగు సమయములో మరియు ఖర్చుల వివరములు ఆమోదించ బడిన సమయములో సభ్యులు మంత్రులకు వారిశాఖల నిర్వాహణ విషయములో వివిధ ప్రశ్నలను అడిగెదరు. విధాన సభయందు అవిశ్వాస తీర్మానము ఆమోదించ బడినయెడల మంత్రి పరిషత్ రాజీనామా చేయును.

4. **వాద-ప్రతివాద అధికాములు :**

విధాన సభయందు రాష్ట్రముయొక్క సర్వతోముఖాభివృద్ధి కొరకు విద్య, ఆరోగ్యము, వ్యవసాయము, పరిశ్రమలు, వ్యాపారము మొదలగు వివిధ అంశములపై సభ్యులు వాదోపవాదములు చేయుదురు. దీని వలన ప్రభుత్వము యొక్క వివిధ దోషములు ప్రజల దృష్టికి వచ్చును మరియు ప్రభుత్వము పొరపాటును తెలుసుకొనును.

5. **రాజ్యాంగ సవరణ సంబంధిత అధికారము :**

రాజ్యంగమునందలి కొన్ని అధికరణముల సవరణ కొరకు

ప్రవేశపెట్టబడిన తీర్మానములు సగము కంటె అధిక రాష్ట్రముల విధాన మండలిలయొక్క ఆమోదము (Ratification) అవసరమగును.

6. **ఎన్నికల సంబంధిత అధికారములు**

(క) 'విధాన సభయొక్క సభ్యులు మొదటి సమావేశమునందు తమలో ఒకరిని స్పీకరుగా మరియు మరియొకరిని డెప్యూటీ స్పీకరుగా ఎనికొందురు.

(ఖ) ప్రతీ 2 సంవత్సరములకు ఒకసారి రాజ్యసభనందలి 1/3 వ వంతు సభ్యులు తమ తమ రాష్ట్ర విధానసభ సభ్యులచే ఎన్నికొబడుదురు.

(గ) విధాన సభకు ఎన్నుకోబడిన సభ్యులు రాష్ట్రపతి ఎన్నికయందు కూడ పాల్గొనెదరు. విధాన పరిషత్ యొక్క అధ్యక్ష్యుడు మరియు ఉపాధ్యక్ష్యుడు విధాన పరిషత్ యొక్క సభ్యులచే ఎన్నుకోబడుదురు.

7. **ఇతర అధికారములు :**

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ యొక్క వార్షిక రిపోర్టులు విధాన సభయందు గల సభ్యులు తెలుసుకొనుటకు యుంచబడును.

**విధాన ,భయందు చట్టములను తయారుచేయు పద్ధతి :**

ఒక చట్టము తయారుచేయుట కొరకు తీర్మానము మొదట బిల్లు రూపములో ప్రభుత్వము తరపున శాఖా మంత్రి చే సభయొక్క అనుమతిచే విధాన సభయందు ప్రవేశపెట్టబడును. ముఖ్యముగా బిల్లులు రెండు రకములు. అవి :- 1. సాధారణ బిల్లు, 2. ఆర్థిక సంబంధిత బిల్లు. ముఖ్యముగా ఆర్థిక బిల్లు ఆర్థిక సంబంధిత అంశముపై మరియు సాధారణ బిల్లు యితర అన్ని అంశములపై తయరు చేయుట కొరకు సభయందు ప్రవేశ పెట్టబడును. ప్రతీ బిల్లు విధానసభ యందు మొదటి రీడింగు, రెండవ రీడింగు మరియు మూడవ రీడింగు ద్వారా పోవుచుండును. మూడవ రీడింగు స్థాయిలో బిల్లు ఆమోదము కొరకు సభయొక్క సభ్యుల అభిప్రాయములను తీసుకొనును. బిల్లు మెజారిటీ సభ్యుల యొక్క ఆమోదము పొందిన తరువాత గవర్నరు యొక్క 'సమ్మతి' కొరకు అతనివద్దకు పంపబడును. గవర్నరు యొక్క 'సమ్మతి' పొందిన తరువాత బిల్లు 'చట్టము' గా మారును.

విధాన పరిషత్తు

**విధాన పరిషత్తు :**

రాష్ట్ర విధాన మండలి యొక్క ఎగువ సభను విధాన పరిషత్తు అని అందురు ఇది ఒక శాశ్వత సభ. ఇది రద్దు కాదు. విధాన పరిషత్తు యొక్క సభ్యుల పదవీ కాలము 6 సంవత్సరములు మరియు ప్రతీ 2 సంవత్సరములకు దీని యందలి 1/3 వ వంతు సభ్యులు పదవీ విరమణ చేయుదురు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక, బీహారు, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర మరియు జమ్మూ-కాశ్మీర్ లకు మినహా యితర రాష్ట్రములయందు విధాన పరిషత్ లేదు. ఆ రాష్ట్రములయందు కేవలము విధాన సభలు మాత్రమే గలవు. ఒడిషా నందు విధాన పరిషత్ లేదు, కేవలము విధాన సభ మాత్రమే గలదు.

**నిర్మాణము :**

విధాన పరిషత్ కొంతమంది పరోక్షముగా ఎన్నుకోబడిన సభ్యులు మరియు కొంతమంది ఎపిక చేయబడిన సభ్యులు చే ఏర్పడును. విధాన పరిషత్ యొక్క సభ్యుల సంఖ్య 40 కంచె తక్కువ లేదా ఆ రాష్ట్ర విధాన సభ సభ్యుల సంఖ్యలో 1/3 వ వంతు కంటె అధికము యుండరాదు.

క్రిందనీయబడిన విధముగా విధాన పరిషత్ నందు 5/6 వ వంతు సభ్యులు ఎన్నిక ద్వాగా మరియు 1/6 వ వంతు సభ్యులు ఎంపిక ద్వారా సభ్యులగుదురు.

1. సభలో 1/3 వ వంతు సభ్యులు మున్సిపాలిటీ, జిల్లా బోర్డు మొదలగు స్థానిక స్వపరిపాలనా సంస్థలయొక్క సభ్యులచే ఎన్నుకొబడుదురు.
2. సభలో1/12 వ వంతు సభ్యులు రాష్ట్రములోకనీసము 3 సంవత్సరములుగా యున్న గ్రాడ్యుయెట్లు (Graduate) ద్వారా ఏర్పడిన నియోజకవర్గముచే ఎన్నుకొబడుదురు.
3. సభలో1/12 వ వంతు సభ్యులు మాధ్యమిక పాఠశాల యందు కనీసము 3 సంవత్సరములు బోధించుచున్న ఉపాధ్యాయులచే ఏర్పడు నియోజక, వర్గముచే ఎన్నుకోబడుదురు.
4. సభయందు 1/3 వ వంతు సభ్యులు రాష్ట్ర విధాన సభ సభ్యుల చే ఎన్నుకోబడుదురు.
5. సభయందు మిగిలిన 1/6 వ వంతు సభ్యులను గవర్నరు సాహిత్యము, విజ్ఞానము, కళలు, సహకారోద్యమము మరియు

సమాజ సేవ రంగములో గుర్తింపబడిన వ్యక్తులను ఎంపికోచేయును.

**అర్హత :**

రాష్ట్ర విధాన పరిషత్ సభ్యులు అగుటకొరకు క్రిందనీయబడిన అర్హతలు కలిగియుండుట అవసరము.

1. అతను భారతీయ పౌరుడై ముండవలయును.
2. అతను కనీసము 30 సంవత్సరముల వయస్సు కలిగియుండ వలయును.
3. పార్లమెంటుచే ఆమోదించబడిన చట్టమునందు నిర్ధారించబడిన యితర అన్ని అర్హతలను కలిగి యుండవలయును.

రాష్ట్ర విధాన పరిషత్ సమావేశములను నిర్వహించుట కొరకు ఎన్నుకోబడిన ఒక అధ్యక్ష్యుడు మరియు ఉపాధ్యక్ష్యుడు యుండును. విధాన మండలియందు రెండు సభలు యున్నయెడల విధాన సబ మరియు విధాన పరిషత్ రెండింటియందు కూడ బిల్లు ఆమోదము పొందిన తరువాత గవర్నరు ఆమోదము కొరకు పంపుచుడును. రాష్ట్ర విధాన సభ రాష్ట్ర విధాన పరిషత్ కంటె అధిక అధికారములు కలిగి యుండును.

## రాష్ట్ర న్యాయ వ్యవస్థ

దేశమునకు సర్వోన్నత న్యాయాయలయము (సుప్రీం కోర్టు) రాష్ట్రమునకు ఉన్నత న్యాయాలయము (హైకోర్టు) మరియు జిల్లా స్థాయిలో జిల్లా కోర్టులతో దేశము నందు మూడు స్థాయిల న్యాయవ్యవస్థ గలదు. ఉన్నత న్యాయాలయము మరియు జిల్లాస్థాయి కోర్టుతో రాష్ట్రన్యాయ వ్యవస్థ ఏర్పడియున్నది.

**ఉన్నత న్యాయాలయము (హై కోర్టు) :**

రాజ్యాంగమునందులి 214 వ అధికరణము ప్రకారము ప్రతీ రాష్ట్రమునందు ఒక ఉన్నత న్యాయాలయము యుండును. కాని రెండు లేదా అంతకంటె అధికము రాష్ట్రముల కొరకు ఒక ఉన్నత న్యాయాలయము ఏర్పాటు చేయు అధికారము పార్లమెంటుకు గలదు.

ఒడిషా యొక్క ఉన్నత న్యాయాలయము కటక్ నందు గలదు. ఇది 1948 వ సంవత్సరము స్థాపించబడినది. అంతకు ముందు బీహారు మరియు ఒడిషా రాష్ట్రముల కొరకు బీహారు నందలి పాట్నా వద్ద ఒక ఉన్నత న్యాయాలయము యుండెను.



(ఒడిషా ఉన్నత న్యాయాలయము)

**నిర్మాణము :**

ప్రతీ ఉన్నత న్యాయలయము ఒక ప్రధాన న్యాయామూర్తి మరియు ఒకటి కంటె అధికమైన న్యాయమూర్తులతో ఏర్పడును. వారు భారతదేశ రాష్ట్రపతిచే నియమించ బడుదురు. క్రొత్తగా నియమితులైన న్యాయమూర్తులు గవర్నరుచే ప్రమాణ స్వీకారము చేయుదురు.

> మీ కొరకు పని :
> ఒడిషా ఉన్నత న్యాయాలయము యొక్క ప్రధాన న్యాయమూర్తి మరియు యితర న్యాయమూర్తుల పేర్లును సేకరించుము.

ప్రస్తుతము దేశమునందు పనిచేయుచున్న ఉన్నత న్యాయాలయముల జాబితాను తయారు చేయును.

**న్యాయమూర్తుల అర్హతలు :**

ఉన్నత న్యాయాలయము యొక్క న్యాయమూర్తులుగా నియామకము ఆగుటకు ఒక వ్యక్తి క్రిందనీయబడిన అర్హతలు కలిగియుండుట అవసరము.

1. అతను భారతతీయ పౌరుడై యుండవలయును.
2. ఏదైన ఒకటి లేదా ఒకటికంటె అధికమైన ఉన్నత న్యాయాలయములలో కనీసము పది సంవత్సరములు న్యాయవాది లేదా రెజిష్టర్ గా పనిచేసియున్న అనుభవము కలిగి యుండవలయును. లేదా భారతదేశమునందు ఎచ్చటనైనా కనీసము పది సంవత్సరములు న్యాయ విభాగము యొక్క పదవియందు అతను పనిచేసియున్న అనుభవము కలిగి యుండ వలయును.

> మీకు తెలుసా ?
> ఒడిషా ఉన్నత న్యాయాలయమునందు ముఖ్య న్యాయాధికారితో కలిపి మొత్తము 27 మంది న్యాయాధికారులు యుండగలరు.

**పదవీకాలము :**

ఉన్నత న్యాయాలయము యొక్క న్యాయాధికారులు ఒకసారి నియమితులైన 62 సంవత్సరముల వయస్సు వరకు పనిచేయుదురు మరియు 62 సంవత్సరముల వయస్సులో పదవీ విరమణ చేయుదురు. తన యిష్టప్రకారము న్యాయాధికారులు లిఖిత పూర్వకముగా రాష్ట్రపతికి తమ రాజీనామాను సమర్పించి పదవినుండి తొలగిపోవచ్చును. ఉన్నత న్యాయాలయము యొక్క న్యాయాధికారులు ఒక రాష్ట్రము నుండి మరియొక రాష్ట్రమునకు బదిలీ అగుచుండును. అత్యున్నత న్యాయాలయము మరియు ఉన్నత న్యాయాలయముల యొక్క న్యాయాధికాలను పదవినుండి తొలగించు విధానము సుమారు సమానము గా యుండును. పార్లమెంటు నందలి ఉభయ సభలయందు అవసరమైన 2/3 మంతు సభ్యుల ఆమోదముతో న్యాయాధికారులను పదవినుండి తొలగించు తీర్మానముచే రాష్ట్రపతిచే న్యాయాధికారులను పదవినుండి తొలగింపవచ్చును.

**రాష్ట్ర ఉన్నత న్యాయాలయము యొక్క అధికార పరిధిలు :**

1. **మౌళికాధికార పరిధి :**

ఉన్నత న్యాయాలయములు ఏ ఏ విషయములలో నేరుగాకేసును నమోదుచేయ వచ్చునో అవి మౌళికాధికారముల పరిధికి వచ్చును. ఒక పౌరుని యొక్క ప్రాథమిక హక్కులను భంగము వాటిల్లిన యెడల అతను నేరుగా ఉన్నత న్యాయాలయమునందు రిట్ (ఆదేశము) ను నివేదించుకొన వచ్చును. (అధికరణము 226). పార్లమెంటు విధానసభ మొదలగు ఎన్నికలు సంబంధించిన కేసులను ఉన్నత న్యాయాలయము స్వీకరించుచుండును. కోర్టు ధిక్కారము , వివాహము, విడాకులు మొదలగు కేసులుకూడ ఉన్నత న్యాయాలయము యొక్క మౌళికాధికారమున అంతర్భాగములగును.

2. **నివేదనాపూర్వక అధికార పరిధి :**

(Appellate Jurisdiction)

నివేదనా పూర్వక అధికార పరిధి ఉన్నత న్యాయాలయము యొక్క ప్రాధాన్యత గల అధికారము. వివిధ జిల్లాస్థాయి సివిల్ మరియు క్రిమినల్ కేసులకు సంబధించి జిల్లా కోర్టులు యిచ్చిన తీర్పులకు వ్యతిరేకముగా ఉన్నత న్యాయాలయములో అప్పీలు చేయవచ్చును.

3. **పర్యవేక్షణాధికర పరిధి :**

రాష్ట్రమునందలి జిల్లాస్థాయి క్రింది కోర్టులన్నియు ఉన్నత న్యాయాలయము యొక్క నియంత్రణలో యుండును. ఉన్నత న్యాయాలయము యొక్క ప్రధాన న్యాయా ధికారి జిల్లా స్థాయి క్రింది కోర్టులను పర్యవేక్షించుచుండును మరియు అవసరమైన అదేశములను యిచ్చు చుండును. క్రింది కోర్టుల యొక్క కార్య నిర్వాహణ పద్ధతులను ఉన్నత న్యాయాలయము నిర్ధారించును. క్రింది కోర్టుల యొక్క కార్య నిర్వాహణ పద్ధతులను ఉన్నత న్యాయాలయము నిర్ధారించును. క్రింది కోర్టులయందు విచారణలో యున్న ఏదైనా కేసులను ఉన్నత న్యాయాలయమునకు తెప్పించుకొని విచారణచేయు అధికారము ఉన్నత న్యాయాలయమునకు గలదు. ఇవియేగాక ఉన్నత న్యాయాలయము నందు పనిచేయు ఉద్యోగులయొక్క ఉద్యోగ నియమావళి ఉన్నత న్యాయాలయముచే నిర్ధారించబడును. అదేవిధముగా జిల్లా జడ్జ్ ల యొక్క నియామకము మరియు పదోన్నతి సమయములలో గవర్నరు ఉన్నత న్యాయాలయము యొక్క ప్రధాన న్యాయాధికారి యొక్క సలహాను తీసుకొనును.

**క్రింది కోర్టులు :**

రాష్ట్రస్థాయినందు ఉన్నత న్యాయాలయము వలె జిల్లా మరియు సబ్‌డివిజన్ స్థాయిలో రెండు రకముల న్యాయాలయములు పని చేయుచున్నవి. అవి (క) సివిల్ కోర్టులు, (ఖ) క్రిమినల్ కోర్టులు.

**(క) సివిల్ కోర్టులు :-**

భూమికి సంబంధించిన మరియు యితర స్థిర మరియు అస్థిర సంపదలకు సంబంధించి విచారణ చేయు కోర్టులను సివిల్ కోర్టులు అని అందురు. జిల్లాస్థాయి జడ్జి మరియు సెసన్స్ (Sessions) కోర్టు జిల్లాలో అత్యున్నత సివిల్ మరియు క్రిమినల్ కోర్టు అగును. అందువలన జిల్లా జడ్జిని జిల్లా సెసన్స్ జడ్జి అని కూడ అందురు. సివిల్ కేసులను విచారణ చేయుటకు జిల్లాస్థాయి నందు జిల్లా జడ్జి, అదనపు జిల్లా జడ్జి కోర్టులు మరియు సబ్ డివిజన్ స్థాయినందు సబ్‌జడ్జి కోర్టులు మరియు మునిసిఫ్ కోర్టులు గలవు.

**క్రిమినల్ కోర్టులు :**

దొంగతనము, దోపిడీ, అరాచకము, హత్య మొదలగు అపరాధములను విచారణచేయు కోర్టులను క్రిమినల్ కోర్టులు అని అందురు. ఈ కేసులను విచారణ చేయుటకై జిల్లు స్థాయినందు జిల్లా సెషన్స్ జడ్జ్, అదనపు జిల్లా సెషన్స్ జడ్జి మరియు సబ్‌డివిజన్ సెషన్స్ జడ్జి మరియు సబ్‌డివిజన్ స్థాయిలో సబ్‌డివిజినల్ జూడిషయల్ మెజిస్ట్రేట్ మరియు మొదటి తరగతి, రెండవ తరగతి అధికారములుగల మెజిస్ట్రేట్ కోర్టులు గలవు.

**లోక్ అదాలత్ :**

కోర్టులకు వెలుపల న్యాయాధికారులు వివిధా ప్రాంతములలో పర్యటించి లోక్ అదాలత్ లను నిర్వహించి వాటి ద్వారా విచారణను జరిపి కొన్ని కేసులను పరిష్కరించు చుందురు. ఈ విధానమును లోక్ అదాలత్ అని అందురు. దీని వలన గ్రామ ప్రాంతములయందు గల పేద ప్రజలు అనవసరపు ఖర్చులతో కోర్టుల చుట్టు తిరుగుచుండు అవసరము యుండదు.

**కేంద్ర – రాష్ట్ర సంబంధములు :**

భారతదేశ సమాఖ్యవిధానము నందు ఉభయ కేంద్ర మరియు రాష్ట్రములకు రాజ్యాంగము ద్వారా ప్రత్యేక పరిస్థితి సమ్మతించబడి ఈయబడి యున్నది. ఉభయ ప్రభుత్వముల మధ్య సమన్వయము మరియు సహకారము నేలకొల్పుట కొరకు మరియు అవి తమ తమ పరిధిలలో స్వతంత్రముగా పని చేయుట కొరకు రాజ్యాంగమునందు కొన్ని నిర్దిష్టమైన విధానములు గలవు. భారతదేశములో అమలులో యున్న కేంద్ర–రాష్ట్ర సంబంధములు మూడు రకములు అవి–(క) విధానపరమైన సంబంధములు, (2) పాలనాపరమైన సంబంధములు మరియు (3) ఆర్థిక్స పరమైన సంబంధములు.

1. **విధానపరమైన సంబంధములు :**

కేంద్ర పార్లమెంటు మరియు రాష్ట్ర విధాన మండలలు ఏ ఏ విషయముల యందు చట్టములను తయారుచేయుదురో అది రాజ్యాంగముచే నిర్ధారించబడి యున్నది. రాజ్యాంగమునందు మూడు జాబితాలు గలవు. అవి (క) కేంద్ర జాబితా, (ఖ) రాష్ట్ర జాబితా మరియు (గ) ఉమ్మడి జాబితా.

సాధారణముగా కేంద్ర జాబితానందు గల విషయములు. రక్షణ, రైల్వే, తపాలా విభాగము సంబంధించి కేంద్ర పార్లమెంటు చట్టములను తయారు చేయును. రాష్ట్రజాబితానందు గల విషయములు వ్యవసాయము మరియు అరణ్య విభాగమునకు సంబంధించి రాష్ట్ర విధానమండలి చట్టములను తయారు చేయును. ఉమ్మడి జాబితానందు గలవిషయములు వివాహము, విడాకులు పైఉభయ కేంద్ర పార్లమెంటు మరియురాష్ట్ర విధానమండలి చట్టములనుతయారుచేయును. ఉమ్మడి జాబితా విషయమునందు కేంద్ర పార్లమెంటు మరియు రాష్ట్ర విధాన మండలిచే తయారు చేయుబడిన చట్టముల మధ్య వివాదము ఏర్పడినచో, కేంద్ర పార్లమెంటుచే తయారు చేయబడిన చట్టము బలవంతమగును. కాని రాష్ట్రవిధాన మండలిచే తయరు చేయబడి రాష్ట్రపతి ఆమోదమును పొందిన యెడల రాష్ట్ర విధాన మండలిచే తయారుచేయు బడిన చట్టము బలవంతమగును.

క్రిందనీయబడిన కొన్ని ప్రత్యేక పరిస్థితుల యందు కావాలనుకొన్నచో పార్లమెంటు చట్టములను రాష్ట్రముల కొరకు తయారు చేయగలదు. అవి (క) 352 వఅధికరణ ప్రకారము దేశమునందు జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించునప్పుడు, (ఖ) ఏదైనా రాష్ట్రమునందు 356 వ అధకరణము ప్రకారము రాష్ట్రపతి పాలనను ప్రకటించునపుడు, (గ) రాజ్యసభనందు 2/3 వంతు సభుల ఆమోదముతో గల ఒక తీర్మానము ప్రకారము జాతీయ ప్రయోజనము దృష్టితో పార్లమెంటు రాష్ట్ర జాబితానందు గల విషయములపై చట్టము తయారుచేయు అవసరము ఏర్పడునపుడు, (ఘ) రెండులేదా అంతకంటె అధికమైన రాష్ట్రములు యొక్క విధాన మండలిలు ఒక తీర్మానమును స్వీకరించి, పార్లమెంటు వాటికొరకు చట్టమును తయారుచేయు అవసరము ఏర్పటునప్పుడు, (ఙ) ఏదైనా అంతర్జాతీయ ఒడంబడకను అమలు చేయుట కొరకు రాష్ట్ర జాబితా విషయము పై చట్టమునుతయరుచేయు అవసరము ఏర్పడునప్పుడు.

2. **పాలనా పరమైన సంబంధములు :**

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వములు విషయములపై చట్టములను తయారుచేయునో ఆ విషయములపై వాటియొక్క సరియైన పాలనాపరమైన నియంత్రణ యుండును. అందువలన కేంద్రప్రభుత్వము మరియు రాష్ట్రప్రభుత్వముల యొక్క పాలనపరమైన అధికార పరిధిలు వేర్వేరుగా యుండును. మరియు ఉభయ ప్రభుత్వములు తమయొక్క పరిధిలయందు సుమారుగా స్వతంత్రముగా మరియు స్వపరిపాలకులుగా యుండును. కాని

కొన్ని పరిస్థితులయందు సమాఖ్య సమస్వయమును కాపాడుట కొరకు కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వములపై వివిధ పాలనాపరమైన నియంత్రణలను కలిగియుండును.

క. కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వములకు పాలనా రంగమునందు అవసరమైన ఆదేశములకు యిచ్చుచుండును. రాష్ట్ర భ్రుత్వము యొక్క పాలనాధికారములను ప్రయోగించినపుడు కేంద్ర ప్రభుత్వముయొక్క చట్టములకు వ్యతిరేకముగా పోకుండుట మంచిది.

ఖ. జాతీయ మరియు సైనిక ప్రాధాన్యతల దృష్టియందు రాష్ట్రములయందుగల రవాణా వ్యవస్థ, రైల్వే మరియు నీటి మార్గముల నిర్మాణము మరియు రక్షణ కొరకు రాష్ట్రపతి రాష్ట్రములకు ఆదేశాలను యిచ్చును.

గ. రాష్ట్రముల మధ్యగల వివాదములు పరిష్కరించుట మరియు వాటిమధ్య సమన్వయమును కాపాడుట కొరకు రాష్ట్రపతిచే అంతఃరాష్ట్ర పరిషత్ ఏర్పడియున్నది.

ఘ. దేశమంతటి యొక్క పాలనా ఐక్యత మరియు సమన్వయము కాపాడుట కొరకు కొన్ని కమీషన్లు స్థాపించుట కొరకు రాజ్యాంగ విధానము గలదు. అవి - యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ మరియు ఆర్థిక కమీషన్ మెదలగునవి.

ఙ. అఖిల భారత పరిపాలనా సేవ (IAS) మరియు అఖిల భారత పోలీస్ సేవ (IPS) వంటి అఖిల భారత సేవల ద్వారా కేంద్ర పరిపాలన మరియు రాష్ట్ర పరిపాలన యందు కూడ సంబంధము గలదు.

చ. గవర్నర్ల సమావేశములు ముఖ్యమంత్రుల సమావేశములు మరియు స్పీకర్ల సమావేశముల ద్వారా కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వములకు వివిధ ఆదేశాలను యిచ్చి దేశమంతా ఒక సమస్వయ పరిపాలనా విధానమును స్థాపించియున్నది.

3. **ఆర్థిక పరమైన సంబంధములు :**

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వముల మధ్య ఆర్థిక సంబంధములు రాజ్యాంగపరమైనవి. సాధారణముగా సామర్థ్యము, ప్రాచుర్యము మరియు అర్హతలను ఆధారము చేసుకొని కేంద్రమరియు రాష్ట్ర ప్రభుత్వముల మధ్య వనరులు విభజిన చేయుదురు. సాధారణముగా కేంద్ర జాబితానందుగల విషయములపై వచ్చెడి 'పన్ను' లేదా Tax ను కేంద్ర ప్రభుత్వము పొందును. రాష్ట్ర జాబితా నందుగల విషయములపై వచ్చెడి. పన్నులను రాష్ట్ర ప్రభుత్వము పొందును. కాని కేంద్ర ప్రభుత్వము తనయొక్క వనరులలో కొంత భాగము రాష్ట్ర ప్రభుత్వముల మధ్య పంపకము చేయును.

క. కొన్ని పన్నులను కేంద్ర ప్రభుత్వము విధించును కాని రాష్ట్ర ప్రభుత్వము వసూలు చేసి ఖర్చు చేయును. అవి :- స్టాంప్ డ్యూటి.

ఖ. కొన్ని పన్నులను కేంద్ర ప్రభుత్వము విధించి వసూలు చేయును. కాని వసూలైన సొమ్ము కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వముల మధ్య పంపకము జరుగును- అవి :- ఆదాయపు పన్ను.

గ. కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వముల సంవత్సర (గ్రాంట్స్- ఇన్-ఎయిడ్ (Grants-in-Aid) మరియు మ్యాచింగ్ గ్రాంట్ (Metching Grant) ను యిచ్చును-

ఘ. కేంద్ర ప్రభుత్వము పేద రాష్ట్రములకు ప్రత్యేక గ్రాంటును యిచ్చును.

ఙ. షెడ్యూలు జాతులు మరియు కులముల యొక్క సంక్షేమము కోరకు కేంద్ర ప్రభుత్వము రాష్ట్రములకు ప్రత్యేక సహాయమును యిచ్చుచుండును.

చ. రాష్ట్రములయందు వివిధ ప్రాజెక్టులు మరియు ప్రణాళికలను అమలుచేయుట కొరకు కేంద్ర ప్రభుత్వము ప్రత్యేక ఆర్థిక సహాయమును యిచ్చును.

ఛ. రాజ్యాంగమునందు 280 అధికరణమ ప్రకారము రాష్ట్రపతి ప్రతీ వెదు సంవత్సరములకు ఒకసారి 'ఆర్థిక కమిషన్' ను నియమించును. ఆర్థిక కమిషన్ కేంద్రము మరియు రాష్ట్ర ప్రభుత్వముల మధ్య వనరుల విభజన యొక్క విధానమును నిర్ధారించును.

భారత దేశమునందు కేంద్ర రాష్ట్ర సంబంధములను గూర్చి పరిశీలించిన కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వము కంటె అధిక అధికారములు గలిగినదని తెలియును. విధానపరమైన, పాలనా పరమైన మరియు అర్థిక సంబంధిత రంగములయందు రాష్ట్ర ప్రభుత్వముపై కేంద్ర ప్రభుత్వము యొక్క ఆధిపత్యము అధికముగా గలదు. అందువలన భారతదేశమునకు 'ఒక అర్థ-సమాఖ్య దేశము" లేదా 'కేంద్రీయ-సమాఖ్య దేశము' (Centralzed Federetion) అందురు.

**మనము ఏమి నేర్చుకున్నాము :**

1. రాష్ట్రమునందు గవర్నరు రాజ్యాంగ పరమైన పరిపాలనా ముఖ్యుడు.
2. రాష్ట్ర విధాన సభకు జవాబుదారీయైన రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రి పరిషత్ యొక్క ఆదేశములు మరియు సలహాల ప్రకారము అతను తన బాధ్యతలను నిర్వహించుచుండును.
3. కొన్ని రంగములయందు అతనికి స్వేచ్ఛా అధికారములు గలవు. వాటిని అతను తన యిష్ట ప్రకారము వినియోగించును. దానికి మంత్రి పరిషత్ యొక్క సలహాలు తీసుకొను అవసరము లేదు.
4. రాష్ట్ర పరిపాలనయందు రాజ్యాంగము యొక్క ముఖ్యునిగా మరియు కేంద్ర ప్రభుత్వము యొక్క ప్రతినిధిగా గవర్నరు తన పాత్రను పోషించుచుండును.
5. విధాన సభయందు మెజారిటీ స్థానములను పొందిన పార్టీ యొక్క నాయకుని ముఖ్యమంత్రిగా గవర్నరు నియమించును మరియు అతని సలహా ప్రకారము యితర మంత్రులను నియమించును మరియు వారియొక్క శాఖలను కేటాయించును.
6. రాష్ట్ర మంత్రిమండలి విధాన సభకు జవాబుదారిగా యుండును. విధాన సభయందు అవిశ్వాస తీర్మానము ఆమోదించబడిన యెడల మంత్రిమండలి రాజీనామా చేయును.
7. మంత్రిమండలి యొక్క కార్యక్రమములు అనేకము మరియు విస్తారముగా యుండును.
8. గవర్నరు, విధానసభ మరియు విధాన పరిషత్ తో రాష్ట్ర విధాన మండలి ఏర్పడియుండును. భారతదేశములో 7రాష్ట్రముల యందు విధాన పరిషత్‌లు గలవు–
9. రాష్ట్ర జాబితానందుగల విషయములతో విధాన మండలి చట్టములను తయారు చేయును. ఉమ్మడి జాబితానందు గల విషయములతో ఉభయ కేంద్ర పార్లమెంటు మరియు రాష్ట్ర విధానమండలిలు చట్టములను తయారు చేయుగలవు.
10. విధాన మండలినందు గల రెండు సభలలో దిగువసభయైన విధాన సభ ఎగువ సభయైన విధాన పరిషత్ కంటె శక్తివంతమైనది.
11. రాజ్యాంగము యొక్క 214 వ నిబంధన ప్రకారము ప్రతీ రాష్ట్రమునందు ఒక ఉన్నత న్యాయాలయము యుండును. అవసరమైనచో ఒకటి కంటె అధిక రాష్ట్రముల కొరకు ఒక ఉన్నత న్యాయాలయమూ యుండును. ప్రతీ ఉన్నత న్యాయాలయము ఒక ప్రధాన న్యాయాధికారి మరియు ఒకటి కంటె అధికమైన న్యాయాధికారులతో ఏర్పడును. న్యాయాధికారులు 62 సంవత్సరముల వయస్సులో పదవీ విరమణ పొందుదురు.
12. ఒడిషానందలి ఉన్నత న్యాయాలయము 1948లో స్థాపించబడినది. ప్రధాన న్యాయాధికారితో కలపి 27 మంది న్యాయాధికారులు యుందురు. ఒడిషా ఉన్నత న్యాయాలయము కటక్ నందు గలదు.
13. రాష్ట్ర ఉన్నత న్యాయాలయము యొక్క ముఖ్యన్యాయాధికారి మరియు యితర న్యాయాధికారులు రాష్ట్రపతి ద్వారా నియమించబడుదురు.
14. ఇది మౌళిక అధికార పరిధి మరియు పునర్విచారణ అధికార పరిధి (Appellate Jurisidiction) కలిగియుండును.
15. ఇది క్రింది కోర్టులయొక్క పనులను పర్యవేక్షించుచుండును.
16. భారత దేశము ఒక సమాఖ్య దేశము. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వముల మధ్య సమన్వయము పరచుట కొరకు కేంద్ర మరియు రాష్ట్ర సంబంధములను మూడు భాగములుగా విభజింపవచ్చును. అవి– 1. వ్యవస్థాపిక, 2. పాలనా పరమైన మరియు 3. ఆర్థిక పరమైన.
17. కేంద్ర పార్లమెంటు కేంద్ర జాబితా, ఉమ్మడి జాబితా మరియు కొన్ని నిర్దిష్టమైన రంగములలో రాష్ట్ర జాబితా నందుగల విషయముల గూర్చి చట్టములను తయారు చేయుచుండును.
18. రాష్ట్రవిధాన మండలి నందు రాష్ట్ర జాబితా మరియు ఉమ్మడి జాబితా విషయముల గూర్చి చట్టమును తయారు చేయచుందురు.
19. పాలనా పరమైన రంగములయందు కేంద్ర ప్రభుత్వము యొక్క ఆదేశములను రాష్ట్ర ప్రభుత్వము తప్పని సరిగా పాటించ వలయును.
20. ఆర్థిక పరమైన రంగమునందు కేంద్ర ప్రభుత్వము రాష్ట్రములకు వివిధ రకమువైన ఆర్థిక సహాయము చేయుచుండును. మరియు ఆర్థిక కమీషను సిఫారసు మేరకు వనరులను పంచిపెట్టును.

**తెలుసుకోవలసినవి**

- రాష్ట్ర కార్యనిర్వాహకము :– భారతదేశము నందలి ప్రతీ రాష్ట్రమునందు ఒక రాష్ట్రప్రభుత్వము గలదు. గవర్నరు మరియు మంత్రిపరిషత్‌లతో రాష్ట్ర కార్యనిర్వాహక వర్గము ఏర్పడియున్నది.
- కేంద్రపాలిత ప్రాంతము :– ప్రస్తుతము భారతదేశమునందు ఏడు కేంద్రపాలిత ప్రాంతములు గలవు. ఈ కేంద్రపాలిత ప్రాంతములపై కేంద్రము యొక్క నియంత్రణ అధికముగా యుండును. ఢిల్లీ, పుదుచ్చేరి మరియు అండామాన్ నికోబర్ దీవులు మినహా మిగిలిన నాలుగు ప్రాంతములయందు రాష్ట్రపతిచే నియమించబడి అడ్మినిస్ట్రేటర్‌లు పరిపాలనా ముఖ్యులుగా యుండురు. ఢిల్లీ, పుదుచ్చేరి మరియు అండామాన్ నికోబర్ దీవులయందు లెఫ్టినెంట్ గవర్నరు పరిపాలనా ముఖ్యులుగా యుండురు.
- గవర్నరు యొక్క స్వేచ్ఛాధికారములు:– మంత్రిమండలి యొక్క సలహాలు లేకుండా గవర్నరు వినియోగించు అధికారములను గవర్నరు యొక్క స్వేచ్ఛాధికారములని అందురు. ఇది రాజ్యాంగముచే ఆమోదింపబడినది. అవి:– 1. విధాన సభయందు ఏదైనా ఒక పార్టీ లేదా కూటమియందు మెజారిటీ లేనప్పుడ ముఖ్య మంత్రిని ఎన్నుకొనుట. 2. రాష్ట్రపతి పాక్షిక రిపోర్టు యిచ్చుట.
- స్నాతకోత్సవము :– ప్రతీ విశ్వవిద్యాలయము నందు నిర్వహింపబడు వివిధ పరీక్షల యందు ఉత్తీర్ణులైన విద్యార్థునీ విద్యార్థులు మరియు పరిశోధనచేయువారి పట్టా (Deegree) లు లేదా సర్టిఫికేట్ లు యిచ్చుటకొరకు ప్రతీ సంవత్సరము చేయు ఉత్సవమును స్నాతకోత్సవము (Convocation) అని అందురు.
- వాయిదా :– సమయాన్నిబట్టి సభా కార్యక్రమములను నిలుపుదల చేయుటకు వాయిదా అని అందురు.
- అర్థిక కమీషను :– కేంద్రము మరియు రాష్ట్రముల మధ్య వనరులు లేదా సొమ్మును పంచుట మరియు వివిధ రాష్ట్రములకు యిచ్చు నిధుల పరిమాణమును నిర్ధారణ చేయుట కొరకు రాష్ట్రపతి ప్రతీ 5సంవత్సరములకు ఒకసారి ఒక కమిషన్ ను నియమించును. దానిని అర్థిక కమీషను అని అందురు.

## ప్రశ్నావళి

1. **ప్రతీ ప్రశ్నకు 100 పదములతో జవాబును వ్రాయుము.**

   క. గవర్నరు యొక్క కార్యనిర్వాహక అధికారములు ఏమి ?

   ఖ. ముఖ్యమంత్రి యొక్క పనులను గూర్చి వ్రాయుము.

   గ. విధాన సభ ఏవిధముగా ఏర్పడును ?

   ఘ. ఉన్నత న్యాయాలయము యొక్క అధికారములను గూర్చి వ్రాయుము.

   ఙ. మంత్రి పరిషత్ ఏ విధముగా ఏర్పడును ?

2. **ప్రతీ ప్రశ్నకు 40 పదములలో జవాబును వ్రాయము.**

   క. రాష్ట్రపతి యొక్క ఇష్టనుసార అధికారములను గూర్చి వ్రాయుము.

   ఖ. విధాన సభయందు చట్టములను తయారుచేయు విధానమును వ్రాయుము.

గ. ఉన్నత న్యాయాలయమునందు పునర్విచారణాధికారములను గూర్చి వ్రాయుము.

ఘ. స్పీకరు ఎప్పుడు తన నిర్ణాయక ఓటును వేయవచ్చును ?

ఙ. క్రింది కోర్టులు అనగా నేమి ?

చ. సివిల్ కోర్టులు అనాగా నేమి ?

ఛ. క్రిమినల్ కోర్టులు అనాగా నేమి ?

3. **క్రిందనీయబడిన ప్రతీ ప్రశ్నకు ఒకే వాక్యములో జవాబును వ్రాయుము.**

క. గవర్నరును ఎవరు నియమించెదరు ?

ఖ. గవర్నరు యొక్క పదవీ కాల ము ఎంత ?

గ. ముఖ్యమంత్రిని ఎవరు నియమించెదరు ?

ఘ. రాష్ట్ర మంత్రి మండలి సమావేశమునకు ఎవరు అధ్యక్షతను వహించెదరు ?

ఙ. విధాన సభయందు ఎవరు అధ్యక్షతవహించెదరు ?

చ. ఒడిషా యొక్క ఉన్నత న్యాయాలయము ఎచ్చట గలదు ?

ఛ. ఉన్నత న్యాయాలయము యొక్క న్యాయాధికారుల ఏ వయస్సునందు పదవీ విరమణ చేయుదురు ?

4. **కింద ప్రశ్నలక్రింద నీయబడిన జవాబులలో సరియైన జవాబునెంచి వ్రాయము.**

క. జమ్ము-కాశ్మీర్ రాష్ట్రము కొరకు రాజ్యాంగమునందలి ఏ నిబంధన ప్రకారము ఒక ప్రత్యేక విధానము కల్పించబడియున్నది.

(క) 370, (ఖ) 374, (గ) 378, (ఘ) 372

ఖ. భారతదేశములో ఎన్ని రాష్ట్రములయందు రెండు సభల విధానమండలి గలవు.

(క). 4, (ఖ). 5, (గ). 6, (ఘ). 8

గ. గవర్నరు ఎన్నిదినములకు ఒకసారి రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన రిపోర్టును రాష్ట్రపతికి పంపించును.

(క). 15 దినములు, (ఖ). 20 దినములు, (గ). 30 దినములు, (ఘ). 6నెలలు

ఘ. రాష్ట్ర ప్రభుత్వము యొక్క ఏ శాఖ బడ్జెట్‌ను తయారుచేయును

(క). విద్యాశాఖ, (ఖ). అర్థిక శాఖ, (గ). ఆరోగ్య శాఖ, (ఘ). గృహశాఖ

ఙ. రాష్ట్ర విధాన సభయందు ఎన్ని స్థానములు సాధారణ వర్గమునకు కేటాయించబడియున్నవి.

(క). 90, (ఖ). 91, (గ) 94. (ఘ). 95.

❖❖❖

# మూడవ ధ్యాయము

## జిల్లా పరిపాలన

పరిపాలనా సౌలభ్యము కొరకు ప్రతీ రాష్ట్రము కొన్ని జిల్లాలుగా విభజించబడియున్నది. ప్రస్తుతము ఒడిషానందు 30 జిల్లాలు గలవు. జిల్లా కలెక్టరు జిల్లా యొక్కపరిపాలనా ముఖ్యుడు. భారతదేశమునందు ఈ జిల్లా కలెక్టరు పదవి వారన్‌హేష్టింగ్స్‌చే




1772 వసంవత్సరము ఏర్పడి యుండెను. బ్రిటీష్ వారి పరిపాలనా కాలములో జిల్లా కలెక్టర్ కు ముఖ్యముగా రెండు పనులు యుండెడివి. ఒకటి, 'కలెక్టర్' గా భూమి శిస్తును వసూలు చేయుట మరియు మరియొకటి 'మెజిస్ట్రేట్' గా కేసులను విచారణ చేయుట. స్వాతంత్ర్యము తరువాత కాలములో జిల్లా కలెక్టర్ యొక్క అధికార పరిధి పెరిగియుండెను. భారత దేశము ఒక ప్రజా సంక్షేమ దేశము అగుటవలన దేశాభివృద్ధి మరియు సాధారణ ప్రజల అవసరాలను తీర్చెడి కార్య క్రమములయందు జిల్లా కలెక్టర్ యొక్క పాత్ర చాలా ప్రాధాన్యత గలిగియుండుట మరియు పనిచేయు పరిధికూడ చాలా రెట్లు అయియున్నది.

జిల్లా యొక్క అభివృద్ధి యందు జిల్లా కలెక్టర్ కు పూర్తి సంబంధము గలదు. జిల్లా కలెక్టర్ కు మినహాయించిన యెడల జిల్లా యొక్క అభివృద్ధి విషయములను ఊహించుకోలేము.

జిల్లా కలెక్టర్ యొక్క కార్యాలయము (కలెక్టరేట్) జిల్లా యొక్క ముఖ్య పట్టణము యందు యుండును. జిల్లా కలెక్టర్ జిల్లా పరిపాలన యొక్క అత్యున్నత అధికారి.

పరిపాలనా సౌలభ్యము కొరకు ప్రతీ జిల్లాను కొన్ని ఉపవిభాగములు(సబ్‌డివిజన్) మరియు ప్రతీ సబ్‌డివిజన్ లను కొన్ని తహసిల్‌లుగా విభజించబడియున్నవి. ప్రతీ తహసిల్ వందల గ్రామాలతో కలసి ఏర్పడియుండును. జిల్లా ముఖ్య కార్యాలయమునందు జిల్లా కలెక్టర్ కు పరిపాలనయందు సహాయ పడుట కొరకు ఒకరు లేదా ఒకరికంటె అధికముగా అదనపు కలెక్టర్లు మరియు యితర జిల్లా స్థాయి అధికారులు, డెప్యూటీ కలెక్టర్‌లు పని చేయుచుందురు. జిల్లానందు గల ప్రతీ సబ్‌డివిజన్ యందు ఒక్కొక్క 'ఉప విభాగ అధికారి' (సబ్-లెక్టర్) మరియు తహసిల్ బాధ్యతలయందు ఒక 'తహసిల్దార్' పని చేయుచుందురు. సబ్-కలెక్టర్ ముఖ్యముగా భూమి శిస్తులు మరియు జమాబందికి సంబంధించిన బాధ్యతలను నిర్వహించుచుండును.

జిల్లా కలెక్టర్ పదవినందు ఒక సర్వ భారతీయ పరిపాలనా సేవ (I.A.S) అధికారి నియమించబడును. ఒడిషాలలో కొన్ని జిల్లాలయందు రాష్ట్రస్థాయి సీనియర్ పరిపాలనా సేవ అధికారలును కూడ జిల్లా కలెక్టర్‌లుగా బాధ్యతలను నిర్వహించుచున్నారు.

**జిల్లా కలెక్టర్ యొక్క పనులు :**

జిల్లా కలెక్టర్ యొక్క పనులను ముఖ్యముగా నాలుగు భాగములుగా విభజింప వచ్చును. అవి :-

1. భూమి శిస్తు వసూలు మరియు జమాబందికి సంబంధించిన పనులు
2. శాంతి భద్రతలను కాపాడుట మరియు చట్టములను సంరక్షంచ పని
3. అభివృద్ధి కార్యక్రమములు.
4. విభిన్న కార్యక్రమములు.

1. **భూమి శిస్తు వసూలు మరియు జమాబంది సంబంధిత పనులు :-**

భూమి శిస్తులను వసూలుచేయుట జిల్లా కలెక్టర్ యొక్క ముఖ్యమైన కర్తవ్యము. సెబ్‌డివిజన్ అధికారి మరియు తహసిల్దార్ యొక్క ప్రత్యక్ష పర్యవేక్షణలో జిల్లానందలి భూమి శిస్తులను వసూలు చేయు బాధ్యతలను జిల్లా కలెక్టర్ నిర్వహించుచుండును. వీటితో పాటు జమాబంధి సంబంధించిన పత్రముల భద్రత, భూ-సంస్కరణ కార్యక్రమముల నిర్వహణ, వ్యవసాయాభివృద్ధితో పాటు రైతుల భద్రత, భూ-సేకరణ (Land Acquisition) మొదలగు పనులను కూడ జిల్లా కలెక్టర్ పర్యవేక్షించు చుండును. వరదలు, కరువుల, వలన పంటలు నష్టమైనయెడల కలెక్టర్ తగిన చర్యలను తీసుకొనును. జమాబంధికి సంబంధించిన కొన్ని కేసులను కూడ జిల్లా కలెక్టర్ విచారణ చేయును.

2. **శాంతి భద్రతలను కాపాడుట మరియు చట్టములను సంరక్షించు పనులు :-**

జిల్లానందు శాంతి భద్రతలను కాపాడు భద్యత జిల్లా కలెక్టర్ పై గలదు. జిల్లా పోలీసు సూపరించెండ్ంట్ మరియు అతని ఆధీనమునందు గల పోలీసు విభాగము సహాయముతో జిల్లా కలెక్టర్ జిల్లానందలి శాంతి భద్రతలను కాపాడుచుండును. జిల్లా కలెక్టర్ తాను స్వయముగా ఒక కార్య నిర్వాహక మెజిస్ట్రేట్ (Executive Magistrate). శాంతిభద్రతలకు భంగము కలుగునని భావించినచో, జిల్లా కలెక్టర్ వెంటవెంటనే అచ్చట పోలీసు బందోబస్తు ను నెలకొల్పి పరిస్థితిని చక్కదిద్దును. ఈ విషయము నందు భారతీయ పోలీసు చట్టము జిల్లా కలెక్టర్ నకు ప్రత్యేక అధికారములు యిచ్చియున్నది. జిల్లానందుగల జిల్లాస్థాయి కారాగారములు మరియు ఉపకారాగారయలను అతను చూచి వాటి యొక్క నిర్వాహణను పర్యవేక్షించును. వీటిపాటు జిల్లాలో నెలయందు జరిగిన నేరములకు సంబంధించిన రిపోర్టులను జిల్లాకలెక్టర్ ప్రభుత్వము వద్దకు పంపించుచుండును.

3. **అభివృద్ధి కార్యక్రమములు :-**

స్వతంత్ర్యము తరువాత కాలములో జిల్లా కలెక్టర్ యొక్క అభివృద్ధి కార్యక్రమముల పరిధి పెరిగియున్నది. సాధరణ ప్రజల కొరకు విద్య, ఆరోగ్యము, నివాసగృహములు, రహదారులు, గ్రామిణ విద్యుతీకరణ, ఉద్యోగ నియామకము వంటి వివిధ అభివృద్ధి కార్య్రక్రమములు కలెక్టర్ యొక్క నాయకత్వములో జరుగుచుండును. ఈ కార్యక్రమముల పరిపాలనా నియంత్రణ జిల్లా కలెక్టర్ చేతిలో యుండును. వివిధ అభివృద్ధి కార్యక్రమములు ముందుకు నడిపించుట కొరకు ఆయా పనులయందు నియమించబడియున్న జిల్లాస్థాయి ఉద్యోగులకు కలెక్టర్ ఆదేశించుచుండును.

జిల్లా గ్రామణ అభివృద్ధి సంస్థ (D.R.D.A) యొక్క ముఖ్య కార్య నిర్వాహణ అధికారి గా జిల్లా కలెక్టర్ జిల్లా అంతటా అభివృద్ధి కార్యక్రమములన్నింటిని వేగవంతము చేయును. మండల అభివృద్ధి అధికారి (R.D.O) లు జిల్లా కలెక్టర్ యొక్క ఆదేశానుసారము పంచాయితీ సమితిస్థాయిలో వివిధ రకమువైన అభివృద్ధి కార్యక్రమములను నిర్వహించుచుందురు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వములచే ఆమోదించబడు అభివృద్ధి ప్రణాళికలన్నింటిని జిల్లా స్థాయిలో సరియైన విధముగా అమలుచేయు బాధ్యత జిల్లా కలెక్టర్ నకు గలదు.

**విభిన్న కార్యక్రమములు :-**

జిల్లా కలెక్టర్ యొక్క యితర కార్యక్రమములు క్రింద పేర్కొనబడియున్నవి.

(క). తన జిల్లానందుగల లోకసభ మరియు రాష్ట్ర విధానసభయొక్క నియోజకవర్గముల కొరకు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ ఆఫిసర్ గా పనిచేయును మరియు ఎన్నికలపనులను పర్యవేక్షించును. జిల్లాయొక్క ఎన్నికల అధికారి ఈ పనులయందు అతనికి సహాయపడును.

(ఖ). జిల్లి కలెక్టర్ జిల్లాస్థాయి జనాభావెక్కల యొక్క ముఖ్యఅధికారి.

(గ). జిల్లా కలెక్టర్ జిల్లాస్థాయి ముఖ్యప్రోటోకాల్ అధికారి.

(ఘ). జిల్లా కలెక్టర్ జిల్లానందలి పట్టణప్రాంత మరియు గ్రమీణ ప్రాంతమునందు గల స్వపరిపాలనా సంస్థల యొక్క పరిపాలనా విధానమును పర్యవేక్షించును మరియు అవసరమైనచో రాష్ట్రప్రభుత్వమునకు అన్ని విషయములను గూర్చి రిపోర్టు ద్వారా తెలియచేయును. పురపాలక సంస్థలు రద్దు చేయబడిన యెడల జిల్లా కలెక్టర్ పురపాలక సంస్థ యొక్క నిర్వాహణ భాధ్యతలను చేపట్టును.

(ఙ). జిల్లా కలెక్టరు సాధారణ ప్రజలు మధ్య ప్రభుత్వము మధ్యవారధిగా యుండును.

(చ). ప్రజా సంబంధములు మరియు సమాచార రవాణా మరియు పర్యవేక్షణ రంగములలో కూడ జిల్లాకలెక్టర్ యొక్క పాత్ర ప్రాధాన్యత కలిగియుండును.

(ఛ). ప్రమాదములు మరియు ప్రకృత విపత్తుల సమయములో జిల్లా కలెక్టర్ యొక్క బాధ్యతలు మరింత ఎక్కువగును. ఆసమయములో ఆపత్కాల సహాయము (రిలీఫ్) ను పంచిపెట్టు పనులు జిల్లా కలెక్టర్ యొక్క ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగును.

(జ). అవసరమైనచో జిల్లాకలెక్టర్ వివిధ సభలు, సమావేశములు, సాంస్కృతిక కార్యక్రమములు మరియు ఉత్సవములలో పాల్గొనును.

(ఝ). జిల్లానందు అత్యావసరమైన సామగ్రిను సమకూర్చుట మరియు 'సాధరణ ప్రజలకు సరిమైన విధముగా అందుజేయు' బాధ్యత కూడ జిల్లా కలెక్టర్‌కు యుండును.

(ఞ). సైనికేతర రక్షణ (Civil Defence) పనులు జిల్లాకలెక్టర్ యొక్క అధీనములో యుండును.

(ట). జిల్లానందు వివిధ విద్యా సంస్థలు స్థాపించుట వలన ఎర్పడు పరిసరముల మరియు యితర సమస్యలను పరిష్కరించు బాధ్యత ముఖ్యముగా జిల్లా కలెక్టర్ పై యుండును.

(ఠ). సర్వశిక్షా అభియాన్ జాతీయగ్రామీణ ఆరోగ్య మిషన్, మహాత్మాగాంధీ స్వయం పోషక పథకము, మధుబాబు, ప్రధానమంత్రి గ్రామీణ రహదారి పథకము, భారత నిర్మాణ పథకము, బిజుకె.బి.కె.పథకము,గోపబంధు గ్రామీణ పథకము, మధుబాబు పెన్షన్ పథకము మొదలుగు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వము యొక్క అన్ని ప్రజా సంక్షేమ పథకముల సక్రమముగా అమలు చేయు బాధ్యత జిల్లా కలెక్టర్ కు గలదు.

**జిల్లా కలెక్టర్ యొక్క పాత్ర :-**

జిల్లా కలెక్టర్ యొక్క వివిధ బాధ్యతలు చూడగా జిల్లాకలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వము యొక్క కళ్ళు, చెవుళ్ళు మరియు ముక్కు లాంటివాడు అతను కేవలము రాష్ట్ర ప్రభుత్వము యొక్క జిల్లా స్థాయి ప్రతినిధి మాత్రమే కాదు, అతను సాధారణప్రజలకు ఒక నమ్మకము కలిగిన సేవలను కల్పించువాడు (Service Provider) జిల్లాకలెక్టర్ వాస్తవముగా ఒక కార్యక్రమములను నిర్వహించు పదాధికారి. తనయొక్క వ్యక్తిత్వము, సమయానుకూలత, కార్యనిర్వాహణ, కార్యసామర్థత, ప్రజలలో కలసిపోవుట మరియు ప్రజా సహాయసహకారములు మరియు తనయొక్క సేవచేయు

**మీకొరకు పని :-**
1. మీ ప్రాంతములో ఒక వారము రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమములు చేయాలని భావించు చున్నరు. దీనికొరకు జిల్లా కలెక్టర్ యొక్క అనుమతి కోరుతూ ఒక దరఖాస్తును వ్రాయుము.
2. మీ జిల్లా యొక్క జిల్లా కలెక్టర్ పేరును వ్రాయుము.

స్వభావము వలన జిల్లాకలెక్టర్లు విజయపతాకములో శీర్షస్థానమును చేరుకోనగడు అనుటలో సందేహము లేదు.

**జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ :-**

(District Rural Development Agency) DRDA.

స్వయంపోషణ, ఉపాధి కల్పన ద్వారా పేదరికమును నిర్మూలించుట గ్రామీణాభివృద్ధి సంస్థయొక్కఉదేశ్యము. వివిధ పేదరిక నిర్మూలనప్రణాళికలకు అవసరమైన కార్యక్రమముల పర్యవేక్షణ చేయుటకొరకు ప్రతీ జిల్లాస్థాయినందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఏర్పడియున్నది. 1980 వ సంవత్సరము ఏప్రియల్ 1వ తేదీనుండి ప్రతీ జిల్లానందు ఒక్కోక్క గ్రామీణాభివృద్ధి సంస్థ పనిచేయుచున్నవి.

ప్రస్తుతము జిల్లా గ్రామీణా భివృద్ధిసంస్థ ఒక స్వయంపోషక సంస్థ. దీనిని స్వయముగా నిర్వాహణ సంస్థ గలదు. భారతీయ సంస్థల రిజిష్టర్ చట్టము, 1960 (Indian Socialact Registretion1960) ప్రకారము ఈ సంస్థలు రిజిష్టర్ చేయబడినవి. మొదటినుండి జిల్లా యొక్క జిల్లా కలెక్టర్ ఈ సంస్థయొక్క అధ్యక్షునిగా పనిచేయు చుండును. కాని 1993వ సంవత్సరము నందు 73వ రాజ్యాంగ సవరణబిల్లు ప్రకారము జిల్లా పరిషత్ అధ్యక్షుడు (చైర్మేన్) ఈ సంస్థ యొక్క నిర్వాహణ సంస్థ (Governing Body) యొక్క అధ్యక్షునిగా మరియు జిల్లా కలెక్టర్ దీని యొక్క ముఖ్యకార్య నిర్వాహణ అధికారి ( Chief Executive Officer) గా పనిచేయుచున్నారు.

**నిర్మాణము :-**

జిల్లా పరిషత్ అధ్యక్షుడు ఈ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్యక్షునిగా యుండును. ఈ సంస్థ నిర్వాహణ యొక్కయితర సభ్యులు -

(క). ఆ జిల్లా యొక్క పార్లమెంటు మరియు విధాన సభ సభ్యులందరూ.

(ఖ). జిల్లానందుగల పంచాయితీ సమితిలు అన్నింటియొక్క 1/3 వంతు అధ్యక్షులు, వీరి పదవీకలము ప్రతీ సంవత్సరము వారి పేరునందలి అక్షర క్రమములో మార్పు చెందుచుండును. వారిలో మహిళ, హరిజన మరియు ఆదివాసీ సభ్యులు ఒక్కొక్కరు యుందురు.

(గ). ఇతర సభ్యులలో జిల్లా కలెక్టర్, సహకార కేంద్ర బ్యాంకు యొక్క ముఖ్య అధికారి, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు అధ్యక్షుడు,రిజర్వ్ బ్యాంకు యొక్క జిల్లా స్థాయి ప్రతినిధి, జిల్లానందలి హరిజన్ మరియు ఆదివాసి అభివృద్ధి అధికారి, గ్రామీణ మహిళలలో ఒక ప్రతినిధి, జిల్లా స్థాయి స్త్రీ మరియు శిశు సంక్షేమ అధికారి, ప్రభుత్వేతర సంస్థల (N.G.O) యందు ఇద్దరు ప్రతినిధులు, ఖాదీ మరియ గ్రామోద్యోగ సంస్థయొక్క ఒక ప్రతినిధి.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థయొక్క ప్రాజెక్టు డైరెక్టరు ఈ నిర్వాహణ సంస్థ యొక్క సభ్య-కార్యదర్శి (Member-Secretery) గా పని చేయును.

**ఈ సంస్థ యొక్క ముఖ్య లక్ష్యములు మరియు ఉద్దేశ్యములు:-**

1. గామీణాభివృద్ధి సచివాలయముచే నిర్ధారించబడిన గ్రామీణాభివృద్ధి ప్రణాళికలను మండల ఆభివృద్ధి అధికారి (B.D.O) ల సహాయముతో నిర్దేశించబడిన నియమానుసారము అమలు చేయించుట.
2. వివిధ ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలు, పంచాయితీ రాజ్ సంస్థ, సహకార బ్యాంకులు మరియు జాతీయ బ్యాంకులు వివిధ సంస్థలతో సమన్వయముతో పాటు సహకారముతో వివిధ వర్గములకు చెందిన ప్రజల ప్రత్యక్ష లేదా పరోక్షముగా లబ్ధిని పొందుట కొరకు ఉద్దేశించబడిన ప్రణాళికలను విజయవంతము చేయుట.
3. జిల్లా స్థాయినందు వివిధ పేదరిక నిర్మూలన కార్యక్రమములను సరిపైన విధముగా అమలు చేయుట మరియు వాటికొరు వివిధ ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలతో సమస్వయమును కాపాడుట కొరకు అనుసంధానము (Liasioning) చేయుట 4. ప్రభుత్వము యొక్క నిర్ణయమును గ్రహించు ప్రక్రయనందు గ్రామములనందలి నిరుపేద వర్గ ప్రజలకు భాగసామ్యము చేయుటయందు సహాయపడుట.
5. నిర్దిష్టమైన తెగ మరియు వర్గమునకు చెందిన వ్యక్తుల సంక్షేమము మరియు అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టబడిన గ్రామణాభివృద్ధి ప్రణాళికలను అమలు చేయుటయందు పర్యవేక్షించుట.
6. వివిధ గ్రామణాభివృద్ధి ప్రణాళికలయొక్క విధానములను తయారుచేయుట మరియు అమలుచేయు రంగములో ఆర్థిక స్వచ్ఛతను పాటించుటతో పాటు దానియందలి ఉద్యోగుల పనులను సమీక్షించుట.
7. జిల్లా స్థాయినందు అమలు చేయుచున్న గ్రామిణాభివృద్ధి ప్రణాళికలన్నింటి యొక్క పురోగతి (Progress) ను సమీక్షంచుట మరియు ఆ వర్గపు ప్రజలు ఏ విధముగా లాభపడుచున్నరో దానిని పరిశీలన చేయుట.

**సంస్థ యొక్క కార్యాలయ నిర్వాహణ విధానము :- (Office Management)**

ప్రతీ జిల్లాస్థాయి గ్రామిణా భివృద్ధి సంస్థల యందు క్రిందనీయబడిన ఏడు శాఖలు (Sections) గలవు. అవి-

1. స్వయం ఉపాధిశాఖ (Self-Employment Section)
2. వేతన ఉపాధి శాఖ (Wage Employment Section)
3. మహిళా శాఖ (Women Section)
4. ఇంజనీరింగ్ శాఖ (Engineering Section)
5. లెక్కంపు శాఖ (Accounts Section)
6. నియంత్రణ మరియు మూల్యాంకన శాఖ (Manitorring & Evalnation Sectiion)
7. సాధారణ పరిపాలనా శాఖ (General Administration Section)

పైన పేర్కొనబడిన ప్రతీ శాఖ ను ఒక్కొక్క సహాయ ప్రాజెక్ట్ డైరెక్టర్ (Assistant Project Director / Officer) యుందురు. వారు ప్రాజెక్ట్ డైరెక్టర్ యొక్క ప్రత్యక్ష పర్యవేక్షణలో పనిచేయుదురు. మరియు వివిధ అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయుదురు. వారు సంస్థ యొక్క నిర్వాహణకమిటీ వద్ద జవాబు దారిగా యుందురు.

**మీ కొరకు పని :–**
మీ ప్రాంతమునందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ తరపున అమలు చేయుచున్న ప్రణాళికలను గూర్చి వ్రాయుము.

**జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ యొక్క పాత్ర :**

ఈ సంస్థ ఒక కార్యనిర్వాహక సంస్థ కాదు. ఈ సంస్థ స్వయముగా ఏదైనా పేదరిక నిర్మూలన ప్రణాళికలను అమలు చేయదు. మరియొక ప్రక్క వివిధ పేదరిక నిర్మూలన ప్రణాళికలు ఏ విధముగా సరియైన విధముగా అమల చేయబడునో వాటిమధ్య ఏవిధముగా మంచి సంబంధము మరియు సమన్వయము ఏర్పరడగలదో ప్రణాళికలు అమలు చేయుట కొరకు లభించు ఆర్థిక సహాయము ఏవిధముగా సద్వినియోగము జరుగునో మరియు దాని యందు ఏవిధముగా శాంతి భద్రతలు మరియు స్వచ్ఛతను కాపాడుకొగలుగునో, మొత్తమ్మైన ప్రజలు మధ్య వివిధ అభివృద్ధి ప్రణాళికలు గూర్చి ఏ విధముగా అధిక చైతన్యవంతులను చేయగలుగుదురో, ఈ బాధ్యతలన్నియు గ్రామీణాభివృద్ధి సంస్థకు గలవు.

చివరగా, గ్రామీణాభివృద్ధి ప్రణాళికలు విజయవంతమగుట కొరకు ఎల్లప్పుడూ ఒక సమర్థవంతమైన కార్య నిర్వాహక సంస్థ యొక్క అవసరము గలదు. సరియైన ఉద్దేశ్యము మరియు అంకితభావము లేనిదే పేదరిక నిర్మూలన ప్రణాళికలు విజయవంతము కాలేవు. అందువలన వివిధ గ్రామీణాభివృద్ధి మరియు పేదరిక నిర్మూలన ప్రణాళికల యొక్క విజయవంతము కొరకు జిల్లా గ్రామణాభివృద్ధి సంస్థ యొక్క పాత్ర చాలా ప్రాధాన్యతను కలిగియున్నది.

---

**మనము ఏమి నేర్చు కున్నాము :**

1. జిల్లా కలెక్టరు జిల్లానందలి అత్యున్నత పరిపాలకుడు.
2. అతను రాష్ట్ర ప్రభుత్వము యొక్క కళ్ళు మరియు చెవుళ్ళుగా పని చేయును.
3. జిల్లా కలెక్టరు భూమి శిస్తు ఆదాయము, జమీబంధి పనులు, శాంతిభద్రతలను కాపాడును, చట్టములను కాపాడును, అభివృద్ధి పనులను చేయుచుండును.
4. వివిధ పేదరిక నిర్మూలన ప్రణాళికలను సంబంధించిన కార్యక్రమములను పర్యవేక్షించుట జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ యొక్క ముఖ్యమైన పని.

**తెలుసుకోవలసినవి**

**పోలీసు కమీషనరేట్ :**

ఏ జిల్లానందు పోలీసు కమీషనరేట్ విధానము గలదో, అచ్చట జిల్లా కలెక్టర్ పోలీసు కమీషనర్ యొక్క సహాయముతో శాంతి భద్రతలను కాపాడును.

1. ఉప విభగము :– ఒక జిల్లాకు పరిపాలనా సౌలభ్యము కొరకు కొన్ని భాగములుగా విభజించెదరు. వీటిని ఉపవిభాగములు (Sub Division) అందురు.
2. సర్వభారతీయ పరిపాలనా సేవ :– I.A.S మరియు I.P.S కు సర్వ భారతీయ పరిపాలనా సేవ అని అందురు. ఈ సేవల కొరకు భారతదేశమంతటకూ ఒక సంస్థ యుండును. అది కేంద్ర ప్రజా సేవా కమీషన్ (U.P.S.C) ద్వారా ఎంపిక చేయుదురు.
3. సూపరింటెండంట్ ఆఫ్ పోలీసు – జిల్లానందలి అత్యున్నత పోలీసు అధికారిని సూపరింటెండంట్ ఆఫ్ పోలీసు (Superintendent of police) అని అందురు.

# ప్రశ్నావళి

1. ప్రతీ ప్రశ్నకు సుమారు 100పదములలో జవాబును వ్రాయుము.
   (క). జిల్లా కలెక్టర్ యొక్క పనులను గూర్చి వర్ణించుము.
   (ఖ). జిల్లా కలెక్టర్ యొక్క పాత్రను గూర్చి వివరించుము.
   (గ). శాంతిభద్రతలను కాపాడుటయందు జిల్లా కలెక్టర్ యొక్క పాత్రను గూర్చి క్లుప్తముగా వ్రాయుము.
   (ఘ). ప్రకృతి వైపరీత్యములు సమయములో జిల్లా కలెక్టర్ ప్రజలకు ఏ విధముగా సహాయము చేయును.
   (ఙ). జిల్లా కలెక్టర్ యొక్క అభివృద్ధి పనులు ఏమి ?
2. ప్రతీ ప్రశ్నకు ఒకే వాక్యములో జవాబును వ్రాయుము.
   (క). జిల్లా నందలి పరిపాలనా ముఖ్యుడు ఎవరు ?
   (ఖ). జిల్లా కలెక్టర్ ను రాష్ట్ర ప్రభుత్వము యొక్క కళ్ళు, చెవులు మరియు ముక్కు అని ఎందుకు అందురు ?
   (గ). జిల్లా కలెక్టర్ ఎవరిసహాయముతో జిల్లానందు శాంతి భద్రతలను కాపాడును ?
   (ఘ). జిల్లా కలెక్టర్ ను ఎందుకు 'కలెక్టర్' అని అందురు ?
   (ఙ). జిల్లా కలెక్టర్ పదవి ఎప్పుడు ఏర్పడి యుండెను ?
3. క్రిందనీయబడిన ప్రతీ ప్రశ్నకు సుమారు 75 పదములలో జవాబును వ్రాయుము.
   (క). జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ యొక్క పనులు ఏమి ?
   (ఖ). జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఏవిధముగా ఏర్పడును ?
   (గ). జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఎందుకు ఏర్పడినది ?
   (ఘ). జిల్లా పేదరిక నిర్మూలనయందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థయొక్క పాత్ర ఏమిటి ?
   (ఙ). జిల్లా పరిషత్ మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మధ్య గల సంబంధమేటి ?
   (చ). జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ యొక్క ముఖ్య కార్య నిర్వాహణ అధికారి ఎవరు ?
   (ఛ). ప్రతీ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థయందు ఎన్ని విభాగములు గలవు ? వాటి పేర్లను వ్రాయుము ?
   (జ). జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ యొక్క సభ్య-కార్యదర్శి ఎవరు ?
4. (క) స్తంభమునందుగల పదములను (ఖ) స్తంభమునందు గల సరియైన పదములతో జతపరచుము.

| (క) స్తంభము | (ఖ) స్తంభము |
|---|---|
| జిల్లా కలెక్టర్ పదవి | ప్రజా సంక్షేమ పని |
| గ్రామీణాభివృద్ధి సంస్థ | సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు |
| రిలీఫ్‌ను పంచుట | వారన్ హేస్టింగ్స్ |
| జిల్లానందలి అత్యున్నత పోలీసు అధికారి | పేదరికము నిర్మూలన |

# నాల్గవ అధ్యాయము

## భారత దేశమునందు రాజకీయ పార్టీలు మరియు ఒత్తిడి వర్గములు

రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య విధానము నందు వేరుచేయులేని అంగముల వంటివి రాజకీయ పార్టీలు లేకుండా ప్రజాస్వామ్య ప్రభుత్వము ఏర్పాటుకాదు. సాధరణ ప్రజల యొక్క రాజకీయ అభిప్రాయములు వెల్లడించుటకు రాజకీయ పార్టీలు సరియైన మాధ్యమములు.

**రాజకీయ పార్టీలు యొక్క ప్రాదాన్యతలు :-**

1. కొంతమంది వ్యక్తులు కలసి పార్టీని ఏర్పాటు చేయుదురు.
2. వారు కొన్ని నిర్దిష్టమైన విధానములపై ఏకాభిప్రాయము కలిగియుందురు.
3. వారు జాతీయ లాభాపేక్షను కలిగి యుందురు.
4. ఎన్నికల ద్వారా వారు అధికారమునకు వచ్చుట మరియు అధికారము కొరకు ప్రయత్నించుచుందురు.
5. ప్రతీ రాజకీయ పార్టీ నిర్మాణము, విధివిధానములు, పతాకము మరియు గుర్తు మొదలగువాటిని కలిగియుండును.
6. భారతదేశ ఎన్నికల కమీషన్ రాజకీయ పార్టీలకు గుర్తింపునిచ్చును మరియు అవసరమైనచో గుర్తింపు రద్దు చేయును.

**రాజకీయ పార్టీలు యొక్క పనులు :-**

1. దేశము యొక్క సామాజిక, అర్థిక మరియు రాజకీయ సమస్యలను సాధారణ ప్రజల దృష్టికి తీసుకొని వెళ్ళి ప్రజాభిప్రాయము మరియు రాజకీయ చైతన్యమును కలిగించుట మరియు రాజకీయ ప్రక్రియనందు క్రియాశీలనముగా పాల్గోని ప్రజలను ఉత్సాహపరచుట రాజకీయ పార్టీల యొక్క ముఖ్యమైన పని.
2. రాజకీయ పార్టీలు ప్రజలయొక్క న్యాయపరమైన అవసరములను ఒక్కటిగా చేసి సరియైన విధముగా సరియైన సమయములో ప్రభుత్వము దృష్టికి తీసుకొనిపోవుట.
3. రాజకీయ పార్టీలు సాధారణ ప్రజలలో వారియొక్క సభ్యులను ఎంపిక చేయుదురు మరియు సభ్యులకు పార్టీ యొక్క విధి విధానముల గూర్చి శిక్షణ యిచ్చుటతోపాటు రాబోవు తరమునందు రాజకీయ నాయకులను తయరు చేయుటకు సహాయపడును.
4. రాజకీయ పార్టీలు అధికారములోకి వచ్చుట కొరకు ఎన్నికలలో పాల్గోనెదరు. వారు ఎన్నికల సమయముల సభలు సమావేశములు మరియు ప్రచారము ద్వారా సాధారణ ప్రజల వద్ద వివిధ రాజకీయ ప్రత్యమ్నాయముల ను కల్పించమని కోరెదరు.
5. ఎన్నికలయందు రాజకీయ పార్టీలుమెజారిటీని సంపాదించిన యెడల ప్రభుత్వమును ఏర్పాటు చేయుదురు. మరియు దేశమును పరిపాలించెదరు. మెజారిటీని పొందనియెడల ప్రతిపక్షముగా యుండి ప్రభుత్వము యొక్క తప్పులను ఎత్తిజూపి ప్రభుత్వమును విమర్శించుట మరియు నియంత్రించుట కూడ చేయును.
6. రాజకీయపార్టీల యొక్క సభ్యులు వరదలు, తుఫానులు, కరువుమొదలగు ప్రకృతి వైపరీత్యముల కాలములో ప్రజలకు సహాయాన్ని అందజేయుదురు.

**పార్టీ విధానము :-**

సాధారణముగా మూడు రకమువైన పార్టీ విధానములు కనిపించును. అవి :-

(క). ఏక పార్టీ విధానము, (ఖ). ద్విపార్టీ విధానము మరియు మరియు (గ). బహు పార్టీ విధానము.

- ఏ దేశములలో కేవలము కేవలము ఒకే ఒక రాజకీయ పార్టీ యుండును. దానిని ఏక-పార్టీ విధానము అని అందురు. ఉదా :- చైనా, రష్యా.
- ఏ దేశములలో రెండు ముఖ్యమైన పార్టీలు యుండునో దానిని ద్వి-పార్టీ విధానము అని అందురు. ఉదా :- ఇంగ్లాండు, అమెరికా.
- ఏ దేశములో రెండు కంటె అధికమైన రాజకీయ పార్టీలు

యుండునో, దానిని బహు-పార్టీ విధానమని అందురు. ఉదా:- భారత దేశము, ఫ్రాన్సు. భారత దేశము నందు అనేక రాజకీయ పార్టీలు గలవు. అవి :- కాంగ్రెస్, భారతీయ జనతాపార్టీ, భారతీయ కమ్యునిష్టు పార్టీ, భారతీయ కమ్యూనిష్టు పార్టీ(మార్కిస్టు), సమాజవాది పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్ పార్టీ, అన్నా డి.ఎమ్.కె. డి ఎమ్.కె, అకాళీదళ్, శివసేన మొదలగునవి.

**జాతీయ పార్టీలు మరియు ప్రాంతీయ పార్టీలు :-**

మనదేశమందలి రాజకీయ పార్టీలు సాధారణముగా రెండు భాగములు గా విభజింపబడియున్నవి. అవి :- (1) జాతీయ పార్టీలు, (2) ప్రాంతీయ పార్టీలు.

ఒక రాజకీయ పార్టీకి గుర్తింపును యిచ్చుటకు ఎన్నికల కమీషన్ ఆ పార్టీకి లభించిన ఓట్లు నిష్పత్తి మరియు స్థానములు సంఖ్యను తీసుకొని నియమములను స్థిరపరచును.

**ప్రాంతీయ పార్టీలు :-**

(క). ఏదైన రాజకీయ పార్టీ ఒక రాష్ట్రమునందు అంతకు ముందుజరిగిన విధాన సభ ఎన్నికలలో మొత్తము సరియైన ఓట్లు (Valid Vote) లో కనీసము ఆరు శాతము ఓట్లును పొందియుండునో మరియు విధాన సభయందు కనీసము రెండు స్థానములయందు విజయము పొంది యుండిన యెడల అది ఒక ప్రాంతీయ పార్టీగా గుర్తింపు పొందును.

(ఖ). ఏదైన రాజకీయ పార్టీ రాష్ట్ర విధాన సభాకు ముందు జరిగిన ఎన్నికలలో విధాన సభనందలి మొత్తము స్థానములలో కనీసము మూడు శాతము లేదా కనీసము మూడు (ఈ రెండంటివ ఏది అధికము) స్థానములను గెలిచినయెడల దానిని కూడ ఒక ప్రాంతీయ పార్టీ గా గుర్తింపు లభించును. బి.జే.డి, డి.ఎమ్.కె, తెలుగుదేశము మొదలగునవి ఒక్కొక్క ప్రాంతీయ పార్టీలు.

**జాతీయ పార్టీలు :-**

(క). ఏరాజకీయ పార్టీ అంతకు ముందు జరిగిన లోకసభ ఎన్నికలు లేదా ఏదైనా నాలుగు రాష్ట్రముల విధాన సభ ఎన్నికల యందు ప్రతీ రాష్ట్రమునందు మొత్తము సరియైన ఓట్లు (Valid vote) లలో ఆరు శాతము ఓట్లు పొందియున్న యెడల మరియు లోకసభనందు కనిసము నాలుగు స్థానములు గెలిచియున్నయెడల అది ఒక జాతీయ రాజకీయ పార్టీగా గుర్తింపును పొందును.

(ఖ) లేదా, ఏదైన రాజకీయ పార్టీయొక్క అభ్యర్థులు లోకసభ కొరకు జరిగిన అంతకు ముందు సాధారణ ఎన్నికలయందు మొత్తము దేశమంతటా గల పార్లమెంటు నియోజకవర్గములలో కనీసము రెండు శాతము స్థానములలో గెలుపొందియున్నయెడల మరియు ఆ అభ్యర్థులు లోకసభకు కనీసము మూడు రాష్ట్రములనుండి ఎన్నిక కాబడియున్న యెడల ఆ పార్టీని కూడ జాతీయ పార్టీగా గుర్తింపు లభించును. భారతీయ జాతీయ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ(భాజపా) మొదలగునవి జాతీయ పార్టీలు.

ముఖ్యముగా జాతీయ పార్టీలు సర్వ భారతీయ సమస్యలు, జాతీయ హితముపై అధిక ప్రాధాన్యతను యచ్చును. వాటి కార్యక్రమములు కూడ ముఖ్యముగా జాతీయ స్థాయిలో యుండును. జాతీయ పార్టీల యొక్క ఉనిక భారతదేశములో ప్రతీ రాష్ట్రమునందు గలదు. సర్వభారతీయ పార్టీ రాష్ట్రపార్టీని నియంత్రించును మరియు రాష్ట్రస్థాయిపార్టీ జిల్లా, సబ్‌డివిజన్ మరియు బ్లాకుస్థాయి పార్టీని నియంత్రించును. సర్వభారతీయ పార్టీలు సమారుగా ప్రతీ రాష్ట్రమునందు ఎన్నికలయందు పోటీ చేయును. భారతీయ జాతీయ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ, భారతీయ కమ్యూనిష్టు పార్టీ మొదలగునవి జాతీయ రాజకీయ పార్టీలు.

సాధారణముగా ప్రాంతీయ పార్టీలు ఒక రాష్ట్రమునకు మాత్రము పరిమితము. అవి ముఖ్యముగా రాష్ట్రస్థాయి సమస్యల పరిష్కారము కొరకు ఉద్దేశంపబడినవి. బి.జే.డి.ఏ.ఐ.డి.ఎమ్.కె, తెలుగు దేశము మొదలగునవి ఒక్కొక్క ప్రాంతీయ పార్టీలు.

ప్రాంతీయ పార్టీలు తమ తమ రాష్ట్రములయందు ఎన్నికలలో పోటీ చేయును. ఇప్పుడు కూటమి ప్రభుత్వ విధానమునందు ప్రాంతీయ పార్టీలు అప్పుడప్పుడు కేంద్ర ప్రభుత్వములో కలియుచుండను. కేంద్రప్రభుత్వము వద్ద తమయొక్క

అవసరములను యుంచుట తోపాటు ఆ పార్టీలు అధికముగా రాష్ట్ర ప్రత్యేకత కోరుచుండును.

ఒత్తిడి వర్గములు :- (Pressure Groups)

ఒత్తిడి వర్గములు దేశ రాజకీయ ప్రక్రియ మరియు పరిపాలనయందు ఒక ముఖ్యమైన పాత్రను పోషించుచున్నవి. ఈ

వర్గములు ప్రత్యక్ష రాజకీయము లేదా ఎన్నికల రాజకీయము నందు సంబంధము లేకుండా తమ వర్గము యొక్క శ్రేయస్సును పొందుట కొరకు ప్రభుత్వము యొక్క విధివిధానములు మరియు పరిపాలనా విధానమును విశేషముగా ప్రభావితము చేయును. అందువలన ఒత్తిడి వర్గములను స్వార్థముకోరు వర్గములు (Interest Groups) అని కూడ అందురు.

నిర్వచనము :-

హారీష్ యొక్క అభిప్రాయము ప్రకారము స్వార్థము కోరు వర్గములు తమయొక్క సదుపాయములు పొందుట కొరకు ప్రభుత్వ విధివిధాములపై వివిధ రకములైన ఒత్తిడిని కలుగజేయు వర్గములను ఒత్తిడి వర్గములు అని అందురు.

టర్నర్ చెప్పిన ప్రకారము ఏ రాజకీయేతర వర్గములు ప్రభుత్వ విధానములను ప్రభావితము చేయునో వాటిని ఒత్తిడి వర్గములని అందురు.

ఒత్తిడి వర్గమును గూర్చి ఎకక్టిన్ ఒకగొప్ప నిర్వచనము యిచ్చియున్నాడు. అతని అభిప్రాయముననుసరించి ఒకే విధమైన మనోభావములుగల, ఒకే రకమైన విలువలుగల మరియు స్వప్రయోజనములపై నమ్మకము, ఒక సరియైన సామజిక సంస్థ, ప్రత్యక్షముగా ప్రభుత్వ పదవులను పొందకుండా తమ ప్రయోజనముల కొరకు ప్రభుత్వ విధానమును ప్రభావితము చేయు వర్గమును ఒత్తిడి వర్గము అని అందురు.

**ఒత్తిడి గ్రూపుల యొక్క లక్షణములు :-**

1. ఇది సమానమైన మనోభావములు గల మరియు సమానమైన ప్రయోజనముగల వ్యక్తుల యొక్క ఒక వర్గము.
2. ఇది ఏ రాజకీయ పార్టీతో కూడ ప్రత్యక్షముగా సంబంధము కలిగి యుడదు.
3. ప్రయోజనములను సాధించు లక్ష్యముతో యిది ఒక తాత్కాలిక లేదా శాశ్వతమైన సంస్థగా యుండును.
4. ఈ ఒత్తిడి వర్గములు ప్రత్యక్ష రాజకీయ రంగ ప్రవేశము చేయకుండా తెరచాటు నుండి పనులను చేయును.

**ఒత్తిడి మర్గముల తరగతి విభజన :-**

ఒత్తిడి వర్గముల నిర్మాణము మరియు వాటియొక్క పనితీరునుబట్టి నాలుగు భాగములుగా విభజింపబడియున్నవి. అవి :-

1. **అనుబంధ వర్గములు** (Associational Groups)

ఒక నిర్దిష్టమైన కార్యసాధన కొరకు నియమింపబడు వ్యక్తులు సంఘముగా ఏర్పడి వారియొక్క ప్రయోజనములను సాధించుట కొరకు ప్రభుత్వముపై ఒత్తిడినికలుగ జేయుదురు. వీటిని అనుబంధ వర్గములని అందురు. అనుబంధ వర్గముల సభ్యులు ఒక నిర్దిష్టమైన వృత్తిగల సభ్యులైనందు వలన దీనికి వృత్తిపరమైన సంఘము అని కూడ అందురు. ఉదా :- వర్తక సంఘము, శ్రామిక మహాసంఘము.

2. **అనుబంధముకాని వర్గములు:-** (Non-Associational Groups)

ఈ వర్గములు రక్త సంబధము, మత సంబంధము మరియు నైపుణ్యముగల వృత్తి సంబంధము వలన ఒకటిగా ఏర్పడి వారి పనులను మరియు ప్రయోజనములను సాధించుట కొరకు ప్రభుత్వ విధానములను ప్రభావితము చేయుదురు. ఉదా :- బౌద్ధభిక్షువుల వర్గము, యాదవ మహాసభ, స్వర్ణకారుల వర్గము.

3. **సంస్థాగత వర్గము:-** (Institretional Groups)

వివిధ సంస్థల యందు పనిచేయు వ్యక్తులతో ఈ వర్గము ఏర్పడును. వారు సంస్థాగత ప్రయోజనములచే తమయొక్క ప్రయోజనములను సాధించుట కొరకు ప్రభుత్వముపై ఒత్తిడి చేయుదురు. ఉదా :- ఉద్యోగ సంఘములు.

4. **సాంఘిక విలువలుకు వ్యతిరేక ఒత్తిడి వర్గము:-** (Anomic Groups)

ఈ వర్గము ఏదైన నిర్దిష్టమైన సాంఘిక విలువలపై నమ్మకము లేక హింసాత్మక మార్గముద్వారా తమయొక్క ప్రయోజనములను సాధించుటకు పనిచేయుచుంచుదురు. ఉదా:- ఉల్ఫా (ULFA), జమ్ము-కాశ్మిర్ లిబరేషన్ ఫ్రంట్ (JKLF)

అదే విధముగా ఒత్తిడి వర్గములు వారి యొక్క ఉద్దేశ్యములు ప్రకారము కూడ రెండు భాగములుగా విభజింపబడి యున్నవి. అవి :-

1. స్వప్రయోజన వర్గములు మరియు
2. ప్రజా సంక్షేమ వర్గములు.

సాధరణ ప్రజల యొక్క ప్రయోజనమును పట్టించుకోకుండ తమ యొక్క స్వార్ధప్రయోజనములు పొందుట కొరకు ప్రయత్నించు వర్గములను స్వప్రయోజన వర్గములని అందురు.

సాధారణ ప్రజలయొక్క ప్రయోజనములను సాధించుట కొరకు ప్రయత్నించు వర్గములను ప్రజాసంక్షేమ వర్గములని అందురు. ఉదా :- మురికివాడల అభివృద్ధి సంఘము.

అవి పనిచేయు కాలమును బట్టి కూడ ఒత్తిడి వర్గములను రెండు భాగములుగా విభజింపవచ్చును. అవి :– దీర్ఘ కాలిక వర్గములు మరియు తాత్కాలిక వర్గములు. తమయొక్క శాశ్వత ప్రయోజనములను సాధించుట కొరకు పనిచేయు వర్గములను దీర్ఘకాలిక వర్గములు అని అందురు. ఉదా :– సర్వభారతీయ ఉపాధ్యాయ మహా సంఘము.

తాత్కాలిక ప్రయోజనములను పొందుట కొరకు మరియు నిర్దిష్టమైన ప్రయోజనములు సాధించిన తరువాత రద్దైన వర్గములను తాత్కలిక వర్గములు అని అందురు. ఉదా :– మహానది బోంచావో సమితి, నర్మదా బోంచావో సమితి.

**రాజకీయ పార్టీలు మరియు ఒత్తిడి వర్గముల మధ్య సమానత్వము మరియు భేదములు** :–

ఒత్తిడి వర్గములు మరియు రాజకీయ పార్టీలు రెండునూ తమ తమ సభ్యుల ప్రయోజన ములను పొందుట కొరకు పనిచేయు చుండును. రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనములు లేదా అధికారమును పొందుట కొరకు ప్రయత్నించుచుండును కాని ఒత్తిడి వర్గములు తమయొక్క రాజకీయేతర ప్రయోజనములు పొందుట కొరకు ప్రయత్నించు చుండును.

1. ఆకారములో రాజకీయ పార్టీలు ఒత్తిడి వర్గములు కంటె చాలా పెద్దవి. రాజకీయ పార్టీల యొక్క సభ్యుల సంఖ్య కూడ చాలా అధికము. రాజకీయ పార్టీలు అనేక రకమ్ములైన కార్యక్రమమును చేపట్టుచుండగా ఒత్తిడి వర్గములు కేవలము తమయొక్క ప్రయోజనములు సాధించుట కొరకు పరిమితమైన కార్యక్రమములు చేయుచుండును.

2. రాజకీయ పార్టీలు నిర్దిష్టమైన ప్రకటన పత్రము (మెనిఫెస్టో) యుండును. దీనియొక్క సభ్యులు విధివిధానముగా నమోదు చేయబడుదురు మరియు వారికి నిర్దిష్టమైన నియమములకు లోబడి యుండుటకు చెప్పెదరు. దీనిని అతిక్రమించిన వారికి పార్టీనుండి బహిష్కరించెదరు. రాజకీయ పార్టీలకు నిర్దిష్టమైన పార్టీ పతాకము, పార్టీ రాజ్యాంగము మరియు పార్టీ గుర్తులు యుండును. మరియొక ప్రక్క ఒత్తి వర్గముల సభ్యుల సంఖ్యపరిమితముగా యుండును. వారికి నిర్దిష్టమైన పతాకము లేక ఎంపిక పద్ధతి యుండదు. ఒత్తిడి వర్గముల ఎక్కువ సమయము తెరచాటున యుండి పనులను చేయుదురు.

3. రాజకీయ పార్టీలు ఎన్నికల యందు పోటీచేసి అధికారములోకి వచ్చుటకు ఎల్లవ్పుడూ ప్రయత్నించుచుందురు ప్రభుత్వమును ఏర్పాటు చేయుట లేదా ప్రభుత్వమునందు భాగస్వామ్యము అగుట వారియొక్క ముఖ్య ఉద్దేశ్యము. రాజకీయ పార్టీలు గుర్తింపు పొందని యెడల ఎన్నికలలో పోటీచేయలేవు.

కాని ఒత్తిడి వర్గములు ప్రత్యక్ష రాజకీయ ములకు దూరముగా యుండును. అవి ఎన్నికలయందు పోటీచేయవు. అధికార వలయమునకు బయటయుండి ప్రభుత్వ విధానములను ప్రభావితము చేయుట వాటి యొక్క ముఖ్య ఉద్దేశ్యము.

4. ఒక వ్యక్తి ఒకే సమయములో కేవలము ఒకే రాజకీయ పార్టీ సభ్యునిగా యుండగలడు. కాని ఒక వ్యక్తికి వివిధ రకమువైన ప్రయోజనములు యుండుట వలన అతను ఒకే సమయములో ఒకటికంటె అధికమైన ఒత్తిడి వర్గములకు సభ్యునిగా యుండవచ్చును.

భారతదేశములో పనిచేయుచున్న కొన్ని ముఖ్యమైన ఒత్తిడి వర్గములు :

సర్వభారతీయ శ్రామిక సంఘము, సర్వభారతీయ ఉపాధ్యాయ మహాసంఘము, ఒడిషా డాక్టర్ల సేవా సంఘము, ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయ సంఘము మరియు అఖిల ఉత్కల ఉపాధ్యాయ మహాసంఘము మొదలగునవి.

ఒత్తిడి వర్గముల యొక్క పాత్ర చాల ప్రాముఖ్యతను కలిగియున్నది. ఒత్తిడి వర్గముల వివిధ రకములైన వ్యతిరేక మార్గములైన నిరసనలు, బంధులు, రాస్తారోకో మొదలగు వాటి ద్వారా ప్రభుత్వమునకు తమ భాధ్యతలను తేలిటుజే యుటకు చెతన్యవంతము చేయును.

మనము ఏమి నేర్చుకున్నాము :-

1. రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య విధానమునందు విడదీయలేని అంగము లాంటివి.
2. కొంతమంది సమాన భావముల గల ఒక నిర్దిష్టమైన జాతీయ ప్రయోజనము విధానముతో ఒక్కటిగా మారి ఎన్నికల ద్వారా అధికారమును పొందుట కొరకు ప్రయత్నించిన, అది ఒక రాజకీయ పార్టీగా రూపొందును.
3. ప్రతీ రాజకీయ పార్టీ యొక్క నిర్మాణము, నియమములు, పతాకము మరియు గుర్తులు యుండును.
4. రాజకీయ పార్టీలు రెండు రకములు : జాతీయ మరియు ప్రాంతీయ పార్టీలు.
5. ఎన్నికల కమీషన్ రాజకీయ పార్టీలకు గుర్తింపునిచ్చును.
6. ఒత్తిడి వర్గము ఒక సామూహిక పరమైన వర్గము మాత్రమే. వీరు తమయొక్క నిర్దిష్టమైన లక్ష్యములు లేక ప్రయాజనములు సాధించుట కొరకు ప్రభుత్వముపై ఒత్తిడిని చేసి పోరాడుచుందురు.

**తెలుసుకోవలసిన విషయములు**

1. ఒత్తిడి వర్గములు ఎన్నికలయందు పాల్గొనవు.
2. భారత దేశమునందు క్రిందనీయబడిన ఒత్తిడి వర్గములు పనిచేయుచున్నవి.
   (క). సర్వభారతీయ శ్రామిక సంఘము
   (ఖ). సర్వభారతీయ ఉపాధ్యాయ మహాసంఘము.
   (గ). ఒడిషా డాక్టర్లు సేవా సంఘము.
   (ఘ). ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయ సంఘము.
   (ఙ). ప్రాథమిక మరియు మాధ్య మిక ఉపాధ్యాయ సంఘము.

## ప్రశ్నావళి

1. పతీ ప్రశ్నకు సుమారు 60 పదములలో జవాబును వ్రాయుము.
   (క). రాజకీయ పార్టీల లక్షణములను వర్ణించుము.
   (ఖ). ప్రజాస్వామ్య విధానమునందు రాజకీయ పార్టీల పాత్రను గూర్చి వివరింపుము.
   (గ). ఒత్తిడి వర్గముల లక్షణములను గూర్చి వ్రాయుము.
   (ఘ). ఒత్తిడి వర్గముల ఎన్ని రకములు, వాటిని గూర్చి వ్రాయుము.
2. ప్రతీ ప్రశ్నకు 30 పదములలో జవాబును వ్రాయుము.
   (క). రాజకీయ పార్టీ అని దేనినందురు ?
   (ఖ). జాతీయ రాజకీయ పార్టీ అనగా నేమి దీనికి కోన్న ఉదాహారణలను యిమ్ము.
   (గ). ప్రాంతీయ రాజకీయ పార్టీ అనగా నేమి ? దీనికి కొన్ని ఉదాహారణలను యిమ్ము.
   (ఘ). ఒత్తిడి వర్గములు ముఖ్యముగా ఎన్ని రకములు ?
3. ప్రతీ ప్రశ్నకు ఒక్కొక్క వాక్యములో జవాబును వ్రాయుము.
   (క). రెండు జాతీయ రాజకీయ పార్టీల పేర్లను వ్రాయుము.
   (ఖ). ఒత్తిడి వర్గములు ముఖ్యముగా ఎటువంటి పద్ధతులను అవలంబించి ప్రభుత్వముపై ఒత్తిడిని వేయును ?

(గ). భారత దేశమునందు రాజకీయ పార్టీలకు ఏ సంస్థ గుర్తింపును యిచ్చును.

4. గీతలున్న భాగమును మార్చకుండా తప్పులను సరిదిద్దుము.

(క). ఒత్తిడి వర్గములకు ఒక్కొక్క పతాకము యుండును.

(ఖ). ఒత్తిడి వర్గములు ఎన్నికలయందు పోటీచేయును.

(గ). భారత దేశమునందు ద్వి-పార్టీ విధానము గలదు.

(ఘ). సర్వభారతీయ శ్రామిక సంఘము ఒక ప్రాంతీయ రాజకీయ పార్టీ.

5. దిగువనీయబడిన పదములలో సరియైన జవాబునెంచి వ్రాయుము.

(క). ఇంగ్లాండునందు ఏ పార్టీ విధానము గలదు.

ఏక-పార్టీ, ద్వి-పార్టీ, బహు పార్టీ, సర్వ పార్టీ

(ఖ). మన దేశమునందు క్రిందివానిలో ఏది ఒక జాతీయ పార్టీ ?

భారతీయ జాతీయ కాంగ్రెస్. బి.జే.డి, తృణమూల్ కాంగ్రెస్, తెలుగుధేశము

(గ). క్రింది వాటిలో ఏ దేశమునందు ఏక-పార్టీ విధానము గలదు ?

పాకిస్తాన్, చైనా, అమెరికా, ఇంగ్లాండ్.

❖ ❖ ❖

## అధికముగా తెలుసుకోవలసిన విషయములు

1. భారత దేశము యొక్క మొదటి రాష్ట్రపతి - డా.రాజేంద్ర ప్రసాద్
2. భారత దేశము యొక్క మొదటి ఉపరాష్ట్రపతి - డా. సర్వేపల్లి రాధాకృష్ణన్
3. భారత దేశము యొక్క మొదటి ప్రధానమంత్రి - పండిత జవహారలాల్ నెహూరు
4. భారత ధేశము యొక్క మొదటి మహిళా రాష్ట్రపతి - శ్రీమతి ప్రతిభా దేవీసింహ పాటిల్
5. భారత దేశము యొక్క మొదటి మహిళా ప్రధానమంత్రి - శీమతి ఇందిరా గాంధీ
6. భారత దేశ రాష్ట్రములలో మొదటి మహిళా ముఖ్యమంత్రి - శ్రీమతి సుచేత క్రిపాలినీ
7. భారత దేశ రాష్ట్రములలో మొదటి మహిళా గవర్నర్ - శ్రీమతి సరోజిని నాయుడు
8. సుప్రీమ్ కోర్టు యొక్క మొదటి ముఖ్యన్యాయాధికారి - శ్రీ హెచ్. ఎల్. కానిథా
9. ఒడిషా యొక్క మొదటి మహిళా ముఖ్యమంత్రి - శ్రీమతి నందినీ శథపథి
10. ఒడిషా యొక్క మొదటి గవర్నర్ - సర్ జాన్ అష్టిన్ హావాక్
11. లోకసభ యొక్క మొదటి స్పీకరు - శ్రీ గణేశ వాసుదేవ మౌళంకర
12. దేశములో మొదటి సాధారణ ఎన్నికలు (లోకసభ) - 1951-52
13. మొదటి లొకసభ యొక్క మొదటి సమావేశముల తేది - 13-05-1952
14. మొదటి రాజ్యసభ ఏర్పాటు - 04-04-1952
15. రాజ్యసభ యొక్క మొదటి సమావేశములు - 13-05-1952
16. ప్రస్తుతము లోకసభలో ఒడిషానందలి సభ్యుల సంఖ్య - 21
17. ప్రస్తుతము రాజ్యసభలో ఒడిషానందలి సభ్యులు సంఖ్య - 10
18. కేవలము ఢిల్లీ (కేంద్రపాలిత ప్రాంతము) కొరకు ఒక ఉన్నత న్యాయాలయము గలదు.
19. గోవా, మణిపూర్, మేఘాలయు, నాగాలాండ్, త్రిపుర, మిజోరామ్, అరుణాచల ప్రదేశ్ ల కొరకు స్వతంత్ర ఉన్నత న్యాయలయములు లేవు.
20. లొకసభ యొక్క అధ్యక్షమండల స్పీకర్ ద్వారా ఎంపిక చేయుబడును.
21. ఒక పార్లమెంటు సభ్యుడు ఒకేసారి ఉబయ లోకసభ, రాజ్యసభ మరియు రాష్ట్ర విధాన సభ సభ్యునిగా యుండలేడు.
22. పార్లమెంటు యొక్క దైనిక సమావేశములలో 1వ గంటకు ప్రశ్నకాలముఅని అందురు. ఈ సమయములో ప్రశ్నోత్తర కార్యక్రమము జరుగును.
23. కేవలము రెండు కేంద్రపాలిత ప్రాంతముమైన ఢిల్లీ మరియు పుదుచ్చేరీల కొరకు లేఫ్టినెంట్ గవర్నరు రాష్ట్రపతిచే నియమించబడును.
24. ప్రత్యేక ఒడిషా రాష్ట్ర ఏర్పాటు - 01 ఏప్రియల్ 1936.
25. 2000 వ సంవత్సరములో జార్ఖండ్, ఉత్తరాఖండ్ మరియు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రముల కొరకు క్రొత్త ఉన్నత న్యాయాలయములు స్థాపించుట వలన ఉన్నత న్యాయాలయముల సంఖ్య 18 నుండి 21కి పెరిగినది.

❖ ❖ ❖